
శ్రీ అరవింద జీవన రేఖాచిత్రం




అఖిల

అఖిల భారత పత్రిక

ఆగస్టు 2021

విషయ సూచిక




సంపాదకీయం సూచన

మనలోని మానవ సంబంధమైన దానిని దివ్యీకరించడం, మన ఐహిక మానవ జీవితాన్ని ఒక దివ్య జీవనంలోకి మార్చడం ఎలా అనే దానికి శ్రీ అరవిందుల జీవితం ఒక ఉదాహరణ. ఆయన విశ్వమంత విశాలం. ఆయన జీవన విభిన్న ముఖాలను అన్నింటినీ స్పృశించడం అసాధ్యం. వారి రచనల నుండి బహిర్గతమైన కొన్ని పార్శ్వాలను స్పృశించడానికి ప్రయత్నించాం.

అనువాదం - కె.వి. రావు

9849929254



నిశ్చలనీరవ పర్వత శిఖరాలకు

అనంత సాగరాల మీదుగా నిశ్చలనీరవ పర్వతాగ్రాలకు
సువర్ణ ఛాయతో ఆతడరుదెంచె
జ్వాలాయుధుడై
ఆతని మహనీయత, అమిత కారుణ్యం స్వేచ్ఛనివ్వగల
ప్రపంచమ్ముపై దృష్టి సారించె

CWSA 2-649

శ్రీ అరవిందులు

అనువాదం : కె.వి.రావు

శ్రీఅరవింద సంక్షిప్త జీవిత దర్శనం

బాల్యం మరియు ప్రారంభసంవత్సరాలు

అది 1872వ సంవత్సరం. ఆగస్టు 15వ తారీఖున కలకత్తాలో శ్రీఅరవిందులు జన్మించారు. ఆయనకి ఇద్దరు అన్నయ్యలు ఉన్నారు. వాళ్ళతోపాటు శ్రీఅరవిందులను చదువు నిమిత్తం 1879లో అంటే ఆయన 7వ ఏట ఇంగ్లాండుకి తీసుకువెళ్లారు. అక్కడ 14 సంవత్సరాలు ఉన్నారు. మాన్‌చెస్టర్‌లో ఉన్న ఒక ఆంగ్లకుటుంబంలో ఆయన పెరిగారు. 1884లో లండన్ సెయింట్‌పాల్ స్కూలులో చేరారు. ఆ తరువాత 1890లో అక్కడి నుంచి ఉత్తమ శ్రేణి ఉపవేతనంతో కేమ్ బ్రిడ్జిలో ఉన్న కింగ్స్ కాలేజీలో రెండేళ్లు చదివారు. 1890లో పోటీపరీక్షలో భారతీయ సివిల్ సర్వీసెస్‌లో కూడా ఉత్తీర్ణులయ్యారు. కానీ, రెండు సంవత్సరాల శిక్షణాకాల అంతంలో గుర్రపు స్వారీ పరీక్షకు హాజరుకానందు వల్ల ఆ సర్వీసెస్‌కి అనర్హులయ్యారు. ఆ సమయంలో లండన్‌లో బరోడా గైక్వాడ్. అక్కడ ఉన్నారు. శ్రీవారు ఆయనని చూసి బరోడాసర్వీస్‌లో ఒక ఉద్యోగాన్ని పొందారు. జనవరి 1893లో ఇంగ్లాండును వదిలేసారు.

బరోడా ఉద్యోగంలో శ్రీఅరవిందులు 1893 నుండి 1906 వరకు అంటే 13 సంవత్సరాలపాటు మొదట రెవిన్యూశాఖలో తరువాత మహారాజావారి సచివాలయ పనిలో గడిపారు, ఆ తరువాత బరోడా కాలేజీలో మొదట ఇంగ్లీషు ప్రొఫెసర్‌గా తరువాత వైస్ ప్రిన్సిపాల్‌గా చేసారు. ఈ సంవత్సరాలన్ని స్వీయ సంస్కృతి మరియు సాహిత్య కార్యకలాపాల్లో గడిచాయి. తరువాత రోజుల్లో ఎక్కువ శాతం పాండిచ్చేరి నుంచి ముద్రించబడిన పద్యసాహిత్యం అంతా ఈ 13 సంవత్సరాల కాలంలో వ్రాయబడిందే! ఆయన భవిష్యత్ కార్యాలకి శ్రీకారం చుట్టబడింది. ఇంగ్లాండులో శ్రీఅరవిందుల నాన్నగారి అత్యవసర సూచన మేరకు అనుగుణంగా పూర్తిగా తూర్పుభారతదేశ సంస్కృతితో సంబంధంలేని విద్యలో ఆయనకి శిక్షణ ఇవ్వబడింది.

బరోడాలో ఆయనకా కొరత తీరింది. సంస్కృతం, అనేక ఆధునిక భారతీయ భాషలను నేర్చుకొన్నారు. గతంలోని వర్తమాన, భారతీయ

నాగరికత సారాన్ని రూపాలను జీర్ణించుకొన్నారు.

ఈ కాలంలోని చివరి సంవత్సరాల ఎక్కువ భాగం రహస్య రాజకీయ కార్యకలాపాల్లో సెలవులపై గడిపారు. ఎందుకనంటే బరోడాలో ఆయన ఉద్యోగం ఆయనను ప్రజాచర్య, ప్రజాసేవనుండి నిషేధించింది.

గ్రీకు లాటిన్ భాషలలో ఆయన ప్రతిభాశాలి. మాన్‌చెస్టర్‌లో ఉండగా ఆయన బాల్యంలోనే ఫ్రెంచ్ నేర్చుకున్నారు. జర్మన్, ఇటాలియన్ మాత్రం ఆయన స్వయంగా గోత్ మరియు డాంటేల రచనలని వాటి మాతృభాషలో చదవడానికి తగినంతగా నేర్చుకొన్నారు.

కేమ్‌బ్రిడ్జ్ యూనివర్సిటీ వారు పెట్టే ప్రావీణ్యా పరీక్షలో శ్రీ అరవిందులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై, భారతీయ సివిల్ సర్వీస్ పరీక్షలో వెనుకటి వాటినన్నింటిని అధిగమించిన మార్కులతో గ్రీకు, లాటిన్ భాషలలో సాధించారు.

భారతీయ విప్లవోద్యమంలో

1905లో బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనకరమైన ఉద్యమం వల్ల శ్రీ అరబిందోకి బరోడా సర్వీస్‌ని వదిలిపెట్టే అవకాశం లభించింది. ఆయన ఇక చాలా బహిరంగంగానే రాజకీయ ఉద్యమంలో పాల్గొన్నారు. **1906**లో బరోడాని వదిలి ఆయన కలకత్తాలో క్రొత్తగా స్థాపించిన బెంగాల్ నేషనల్ కాలేజీకి ప్రిన్సిపాల్‌గా చేరారు. వారి రాజకీయ కార్యక్రమం **1902** నుండి **1910** వరకు సుమారు **8** సంవత్సరాలు కొనసాగింది. ఈకాలం మొదటి భాగంలో కొంతమంది సహోద్యోగులతో కలిసి స్వదేశీ ఉద్యమానికి తెరవెనుక ఉండి నాంది పలికారు. వాళ్లతో కలిసి స్వదేశీ (ఇంటియన్ సిన్‌ఫెయిన్) ఉద్యమం ప్రారంభించారు. అప్పటివరకు భారత జాతీయ కాంగ్రెస్ మతం అయిన మిత సంస్కరణ వాదం కంటే మరింత ముందుకు మరింత ప్రత్యక్ష రాజకీయ చర్య బహిరంగ దీక్షకు బెంగాల్ ఒక వేదిక అయింది.

1906లో శ్రీ అరబిందో ఈ ఉద్దేశంతో బెంగాల్‌కు వచ్చి కొత్త పార్టీలో చేరారు. ఇది అభివృద్ధి చెందిన విభాగం తక్కువ సంఖ్యలో ఉంది. ప్రభావం చూపడంలో అంత బలమైనది కాదు. ఇది ఇటీవలే కాంగ్రెస్‌లో ఏర్పడింది.

ఈ పార్టీ రాజకీయ సిద్ధాంతం సహాయ నిరాకరణకు సంబంధించిన ఒక అస్పష్ట సూత్రం. 'సబ్జెక్ట్స్ కమిటీ' గోప్యత ముసుగువెనుక వార్షిక కాంగ్రెస్ సమావేశంలో మితవాదుల నాయకులతో కొన్ని నిరర్థక ఘర్షణల కంటే ఇది ముందుకుపోయే కార్యరూపం దాల్చలేదు. శ్రీ అరబిందో ఒక నిర్ణయాత్మక మరియు సవాల్‌తో కూడిన కార్యక్రమంతో అఖిల భారత పార్టీగా బహిరంగంగా ముందుకు రావాలని బెంగాలులో పెద్దలను ఒప్పించారు. దీనికి మరాఠీ నాయకుడు అయిన తిలక్‌గారిని పార్టీకి పెద్దగా వ్యవహరించాలని, అప్పటి మితవాద (సంస్కరణవాది లేదా లిబరల్) అల్పసంఖ్యాక వ్యవస్థను ఎదుర్కొని ఈ దేశాన్ని, కాంగ్రెస్‌పార్టీని రక్షించమన్నారు.

మితవాదులకు జాతీయవాదులకు (ప్రత్యర్థి పార్టీ వాళ్ళు వీళ్లను అతివాదులు అంటారు) మధ్య జరిగిన చారిత్రాత్మక పోరాటానికి మూలం ఇది. మొత్తం భారతీయ రాజకీయాలని ఈ రెండేళ్ళలో ఇది మార్చివేసింది. కొత్తగా ఆవిర్భవించిన ఈ జాతీయ పార్టీ లక్ష్యం సంపూర్ణ స్వరాజ్యం (స్వాతంత్ర్యం). సంస్కరణద్వారా చాలా నిదానంగా జరిగే పురోగతి ద్వారా ఎప్పుడో ఒకటి రెండు శతాబ్దాల తర్వాత వలస, స్వపరిపాలన సిద్ధిస్తుంది అన్న మితవాదుల ఆసక్తికి వ్యతిరేకంగా ఈ పూర్తి స్వాతంత్ర్యం అనే లక్ష్యాన్ని అమలుపరచడం అనేది ఒక కార్యక్రమంగా ప్రతిపాదించింది. ఈ రాజకీయ స్వాతంత్రోద్యమం సవివరంగా కాకపోయినా కొన్ని సంవత్సరాల తరువాత అభివృద్ధి చెంది, తరువాత ఐర్‌లాండ్‌లో విజయవంతమైంది. దీనిని పోలినదే అని ప్రతిపాదించిన సిద్ధాంతం. కొత్త విధానం సూత్రం స్వయంసేవ. దీని లక్ష్యం దేశ శక్తులను సమర్థవంతంగా వ్యవస్థీకరించడం, మరోప్రక్క ప్రభుత్వాన్ని పూర్తిగా వ్యతిరేకించడం; సహాయ నిరాకరణ కలిగి ఉండటం.

బ్రిటిషు, విదేశీ వస్తువుల బహిష్కరణ వాటి స్థానంలో స్వదేశీ పరిశ్రమలను ప్రోత్సహించడం, బ్రిటీష్ కోర్టులను బహిష్కరించడం వాటి బదులు మధ్యవర్తిత్వంతో కూడిన న్యాయస్థానాల వ్యవస్థకి పునాది వేయడం, అలాగే ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను, కళాశాలలను బహిష్కరించడం - ఆ స్థానంలో జాతీయ కళాశాలలను, పాఠశాలలను సృష్టించడం, యువజనులతో కూడిన ఒక సంఘం ఏర్పడి ఎక్కడైతే అవసరముందో అక్కడ పోలీసు మరియు

రక్షణ పనులు చేసేటట్టుగా సత్యాగ్రహం అనే విధానం ఇవన్నీ ఈ కార్యక్రమం లోని తక్షణ అంశాలు. శ్రీ అరబిందో కాంగ్రెస్‌ని స్వాధీనపరచుకొని దానిని వ్యవస్థీకృత జాతీయ చర్యలను నిర్వహించడానికి ఒక దర్శకత్వ కేంద్రంగా తయారుచేయాలని, స్వేచ్ఛకోసం పోరాటం చేసి, ఆ గెలుపు వచ్చేంతవరకు రాష్ట్రంలో ఒక అనధికారిక స్థితిని కొనసాగించాలని ఆశించారు. శ్రీ అరబిందో క్రొత్తగా స్థాపించిన దిన పత్రిక 'బందేమాతరం'ని ఒక గుర్తింపు పొందినదిగా చేయాలని ఫైనాన్సు చేయమని పార్టీని చేపట్టమని ఒప్పించారు. ఆ సమయంలో ఆయన దానికి సంపాదకుడిగా చేస్తున్నారు. బందేమాతరం **1907**లో స్థాపించారు. కానీ **1908**లో దానిని ఆకస్మికంగా మూసివేసేంత వరకు దాని విధానానికి మాత్రం పూర్తిగా శ్రీఅరవిందులే దర్శకత్వం వహించారు. అది దాదాపు మొత్తం భారతదేశమంతా త్వరితంగా పంపిణీ చేయబడేది.

దాని సంక్షిప్త, చిరస్మరణీయ ఉనికిలో, ఇది అప్పటినుండి ప్రాథమికంగా సంరక్షించబడిన ఇండియా రాజకీయ ఆలోచనను మార్చివేసింది. అదే అప్పటినుంచి ప్రాథమికంగా నిలిచిఉంది. దాని తరువాత పరిణామాల మధ్య కూడా దాని మీద పడిన ఆ ముద్ర చెరిగిపోలేదు. కానీ ఈ మార్గాల్లో ప్రారంభించిన పోరాటం, భవిష్యత్తు ప్రాముఖ్యతలపై ఉన్నప్పటికీ, ఆ సమయంలో ఎక్కువ కొనసాగలేదు. ఇంత ధైర్యమైన కార్యక్రమంకోసం దేశం ఇంకా సిద్ధంగా లేదు.

1907లో శ్రీ అరబిందోని రాజద్రోహం నేరం మోపి విచారణ చేసారు. వెంటనే నిర్దోషిగా ప్రకటించారు. ఇప్పటివరకు ఒక రచయితగా మరియు నిర్వాహకుడిగా ఉండి ఈ సంఘటన వల్ల అంటే పార్టీ నాయకుల జైలుశిక్ష మరియు వారి అదృశ్యం వల్ల బెంగాల్‌లో ఒక గుర్తింపు పొందిన పార్టీ అధిపతిగా మొదటి సారి వేదిక మీద వక్తగా నిలబడవలసి వచ్చింది.

1907లో సూరత్‌లో జరిగిన జాతీయవాద సమావేశంలో శ్రీ అరబిందో అధ్యక్షత వహించారు. ఆ సమయంలో రెండు సమాన పార్టీల మధ్య ఘర్షణ చోటుచేసుకొని కాంగ్రెస్ ముక్కలుగా విడిపోయింది. మే నెల **1908**లో ఆయనని ఆలీపూర్ కుట్రకేసులో అరెస్ట్ చేసారు. వారి సోదరుడైన బరీంద్ర ఒక విప్లవ బృందాన్ని నడిపించారని, ఆ పనులలో సంబంధం కల్గిఉన్నారని

నిర్బంధించారు. కానీ ఎటువంటి విలువైన సాక్ష్యాలు ఆయనకి వ్యతిరేకంగా దొరకక, ఈ కేసులో కూడా ఆయనని నిర్దోషిగా ప్రకటించారు. ఖైదీల విచారణ నిమిత్తం శ్రీ అరబిందోని ఒక సంవత్సర కాలం ఆలీపూర్ జైలులో నిర్బంధించారు. 1909 మేలో ఆయన బయటికి వచ్చి పార్టీ సంస్థ అంతా చీలిపోయి ఉండటం, జైలుశిక్ష వల్ల పార్టీ నాయకులు చెల్లాచెదురు అయి ఉండటం స్వయంగా విధించుకున్నటువంటి బహిష్కరణ ఇవన్నీ చూశారు. పార్టీ అప్పటికి కొనసాగుతోంది. కానీ చాలా మూగగా, చెదరగొట్టినట్టుగా ఉంది అస్తిత్వం కలిగి ఉంది కానీ బలంగా పనిచేయలేని నిస్సహాయతతో ఉంది. ఉద్యమాన్ని పునరుద్ధరించడానికి భారతదేశంలో జాతీయవాదులలో మిగిలిన ఏకైక నాయకుడు శ్రీఅరబిందో! దాదాపు ఒక సంవత్సరంపాటు ఒంటిచేత్తో ఈయన ఉద్యమాన్ని నడిపించారు. ఈ సమయంలో ఆయన ప్రయత్నానికి సహాయంకోసం ఆంగ్ల వారపత్రిక అయిన 'కర్మయోగి' మరియు బెంగాలీ వార పత్రిక 'ధర్మ'ని ప్రచురించారు. కానీ చివరికి ఈ దేశం ఆయన సిద్ధాంతాలు, కార్యక్రమాలని చేపట్టి తగినంత శిక్షణ లేనిదైనదని ఆయన గుర్తించవలసి వచ్చింది.

దక్షిణ ఆఫ్రికాలో గాంధీగారు సృష్టించిన తక్కువ అభివృద్ధి చెందిన స్వపరిపాలన ఉద్యమం సత్యాగ్రహంతో కూడిన ఉద్యమాల ద్వారా మొదలు శిక్షణ ఇవ్వాలని ఒకానొక కాలంలో శ్రీ అరవిందులు ఆలోచించారు. ఈ ఉద్యమాల సమయం ఇది కాదని, తాను వారి సరియైన నాయకుడు కాదని అనుకున్నారు. పైగా ఆలీపూర్ జైలులో 12 నెలల పాటు నిర్బంధంలో ఉన్నప్పటి నుంచి, అక్కడ పూర్తిగా సమయమంతా యోగసాధనలో గడపడం వల్ల, ఆయన అంతర్గత ఆధ్యాత్మిక జీవితం ఏదో ఒక ప్రత్యేక ఏకాగ్రత మీద శ్రద్ధ పెట్టమని బలవంతం చేస్తోంది.

అందువల్ల ఆయన కూడా కనీసం కొన్ని రోజులు రాజకీయ క్షేత్రం నుంచి ఉపసంహరించుకోవాలని నిర్ణయించుకొన్నారు.

అనువాదం - ఎ. శ్రీదేవి

9491374268

పాండిచ్చేరికి ప్రయాణం

1910 సం॥ ఫిబ్రవరిలో ఆయన చందర్ నాగూర్‌లో ఒక రహస్య ఏకాంతవాసానికి రాజకీయాల నుండి ఉపసంహరించుకొన్నారు. ఏప్రిల్ మాస ప్రారంభంలో ఫ్రెంచి పాలిత భారత భూభాగమైన పాండిచ్చేరికి ఓడలో పయనమయ్యారు. ఇదే సమయంలో ఆయన కల వ్యతిరేకంగా కర్మయోగిలో ఆయన సంతకంతో ప్రచురితమైన వ్యాసంపై మూడవ విచారణ కోర్టులో ప్రవేశపెట్టబడింది. ఆయన ఆచూకీ లేని కారణంగా పత్రిక ముద్రణకర్తపై దోషారోపణ చేయబడింది. కానీ అప్పీలు మేరకు ఆ దోష నిర్ధారణ కలకత్తా ఉన్నత న్యాయస్థానంలో కొట్టివేయడింది. మూడవసారి ఆయనకు విరుద్ధంగా చేసిన విచారణ కూడా విఫలమై పోయింది. శ్రీ అరొబిందో మంచి సానుకూలమైన పరిస్థితులు ఏర్పడిన పిమ్మట రాజకీయ క్షేత్రంలోకి తిరిగి రావచ్చుననే తలంపుతో బెంగాల్‌ను వదిలిపెట్టారు; కానీఅతి త్వరగానే తానుచేపట్టిన ఆధ్యాత్మిక కార్యమహత్వం ఆయనకు ప్రస్ఫుటమయ్యింది. అంతేకాక ఆయనలోని సర్వశక్తులనూ దానిపైనే కేంద్రీకరించవలసిన అవసరాన్ని ఆయన గమనించారు. తుదకు రాజకీయాలతో గల సంబంధాన్ని త్రెంచివేసుకొన్నారు. జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్ష బాధ్యతను స్వీకరించడాన్ని అనేకమార్లు తిరస్కరించారు. పూర్తిగా రాజకీయాలనుంచి విరమించుకొన్నారు. 1910 నుండి ఈ క్షణం వరకూ పాండిచ్చేరిలో ఉన్న సమయంలో అధికంగా కేవలం తమ ఆధ్యాత్మిక కార్యానికే తమ సాధనకే అర్పించారు.

నాలుగు సంవత్సరాల అంతర్గత నిశ్శబ్ద యోగం తరువాత 1914 సం॥లో తత్వసంబంధమైన మాసపత్రిక 'ఆర్య'ను ప్రచురించడం ప్రారంభించారు. ఆయన ప్రముఖ రచనల్లో చాలా మట్టుకు అప్పటి నుండి పుస్తకరూపంలో ప్రచురించబడిన ఈశాఉపనిషత్తు, గీతావ్యాసాలు, ఇంకా అప్పటికి ప్రచురితం కాని దివ్యజీవనం, యోగ సమన్వయం ధారావాహికంగా 'ఆర్య'లో వెలుగుచూచినాయి. ఈ రచనలు ఆయన యోగసాధనలో కల్గిన ఆంతరిక జ్ఞానం ద్వారా బాగా రూపుదిద్దుకొన్నాయి. మిగిలిన రచనలు ఆధ్యాత్మ మరియు భారతీయ సంస్కృతీ నాగరికతల వైశిష్ట్యానికి, వేదాల నిజమైన

అర్థం, మానవ సమాజ వికాసం, కవిత్వ పరిణామం, స్వభావం, మానవజాతి సమైక్యతా సంభావ్యతలకు సంబంధించినవి. ఇదే సమయంలో తాను ఇంగ్లాండులోనూ, బరోడాలోనూ ఉండగా వ్రాసిన కవితలు, రాజకీయ కార్యరంగంలోఉండగా వ్రాసిన కొన్ని పాండిచ్చేరీలో ఉన్న మొదటి సంవత్సరాలలో వ్రాసిన వాటితో కలిపి 'ఆర్య'లో ప్రచురించసాగారు. ఆరున్నర యేళ్ళు నిరంతరాయంగా సాగిన 'ఆర్య' ప్రచురణ **1921**లో ఆగిపోయింది. శ్రీ అరొబిందో రాజకీయాల నుండి విరమించుకొన్న పిదప పాండిచ్చేరిలో మొదట్లో నలుగురైదుగురు సాధకులతో ఉన్నారు. తరువాత కాలంలో అధికాధికంగా జనులు ఆయన ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించడానికి ఆయన వద్దకు రాసాగారు. ఆ సంఖ్య బాగా పెద్దయింది. ఒక సాధక సమూహంగా కలిసి జీవించడానికి ఒక ఉన్నత జీవనం కోసం సర్వాన్నీ వదిలివేసిన వారి సామూహిక మార్గదర్శనం కోసం సంఘటితం కావాల్సి వచ్చింది. ఇది శ్రీ అరొబిందో ఆశ్రమానికి పునాది. ఇది సృష్టించబడింది అనే కంటే ఆయనను దాని కేంద్రంగా చేసుకొని అదేతయారై ఎదిగింది.

యోగసాధన

శ్రీ అరొబిందో తమ యోగసాధనను **1905** సం॥లో ప్రారంభించారు. మొదట్లో ఆయన భారతదేశంలో ఇప్పటివరకూ అనుసరించిన ఆధ్యాత్మిక సిద్ధి, దైవంతో ఏకమయ్యే వివిధ మార్గాల ద్వారా పొందిన ఆధ్యాత్మిక అనుభవంలోని ప్రముఖ అంశాలను సంగ్రహించుకొంటూ పదార్థం ఆత్మల రెండు కొనలను కలుపుతూ, వాటిమధ్య సామరస్యతను తెస్తూ సాగిపోయే బహుసంపూర్ణ అనుభవ అన్వేషణలోకి సాగిపోయారు. చాలా యోగమార్గాలు ఆవలి ఆత్మలోకి నడపుకొంటూ పోయి, చివరికి జీవితం నుండి తప్పుకుపోయాయి; శ్రీ అరొబిందో యోగం ఆత్మలోకి ఉద్గమించి దాని ఉపలబ్ధులతో పాటు ప్రకాశంతో, శక్తితో, ఆత్మానందంతో జీవితాన్ని రూపాంతీకరించేందుకు మళ్ళీ దిగిరావడమై ఉన్నది. మనిషి ప్రస్తుత ఉనికి

భౌతిక ప్రపంచంలో ఈ దృష్టితో లేదా ఈ దృక్పథంతో చూస్తే కన్పించేది, నిశ్చేతనను ఆధారంగా చేసుకొన్న అజ్ఞానంలో ఉన్నజీవితం, కాని దీని అంధకారం, నిశ్చేతన కూడా దైవ సన్నిధి, దాని సంభావ్యతలు కలిసే ఉన్నాయి. ఈ సృష్టించబడిన లోకం ఒక ప్రక్కకు నెట్టివేసి అంతరాత్మ ద్వారా స్వర్గంలోకో, లేదా నిర్వాణంలోకో తిరిగెళ్ళి పోయే ఒక దోషమో లేదా ఒక డొల్లయో లేదా భ్రాంతియోకాదు, కాని ఆధ్యాత్మిక పరిణామ ఘట్టం ద్వారా ఈ పదార్థమయ నిశ్చేతనలో నుండే, ఈ సమస్త వస్తు జాలంలో ఉన్న దివ్యచేతన వికాసోన్ముఖంగా అభివ్యక్తపర్చబడాలి. ఈ జరిగిన పరిణామంలో ఉచ్చతమ స్థాయికి మనస్సు చేరి ఉన్నది. కానీ ఇది ఉచ్చతమం అన్నదానికి తగినది సమర్థవంతమైనది కాదు. దీనికింకా పైన అతిమానసం లేదా చిరంతన సత్య చేతన ఉన్నది. అది స్వభావతః ఒక దివ్య ప్రజ్ఞకు చెందిన శక్తి, స్వయం నిర్ణయాత్మక ప్రకాశంగా, శక్తిగా, స్వయం సచేతనమైనది ఉంది. మనస్సు సత్యాన్ని అన్వేషించే ఒక అజ్ఞానం, కానీ అది తన శక్తులకు, రూపాలకు చెందిన కేళిని లయబద్ధంగా ప్రకటింపజేస్తున్న స్వయంస్థిత జ్ఞానం. అతి మానస అవతరణ ద్వారా మాత్రమే మానవజాతిలో మొత్తం అత్యున్నత మైనదిగా కలలు కనే ఆ పరిపూర్ణత సంప్రాప్తమౌతుంది. దివ్యచేతనకు తెరుచుకోవడం ద్వారా ఆనందానికి, ప్రకాశానికి చెందిన ఈ శక్తిలోకి ఉ ద్గమించడం, వ్యక్తిలోని నిజఆత్మను కనుగొనడం, దైవంలో నిరంతరం మమేకమై ఉండడం, శరీరాన్ని, ప్రాణాన్ని, మనస్సును రూపాంతరీకరించడం కోసం అతి మాసన శక్తిని క్రిందకు దింపుకు రావడం సాధ్యమే. ఈ సంభావ్యతను సిద్ధింపజేసుకోవడమే శ్రీ అరొబిందో యోగ క్రియాశీలమైన లక్ష్యం.

CWSA 36: 6-9

శ్రీ అరొబిందో

అనువాదం - సిహెచ్. హర్షవర్ధన్

9441519210

ఆర్య

శ్రీ అరవిందుల దివ్యజీవనం, యోగ సమన్వయం, పలు తదితర వ్యాసంగాలు తొలుత ఎందులో వెలువడినవో అది ఓ మాసపత్రిక **(1914-1921).** ఈ వ్యాసంగాలు వేరువేరు గ్రంథాలుగా ముద్రింపబడక ముందు అవి అన్నీ కలిపి 'ఆర్య' అని ఉటకించబడేవి. - ఎడిటర్

ఆర్యయోచన :

ఇదిగాక భారతదేశంలోని ప్రజలు ద్వితీయశ్రేణికి చెందిన ఆలోచనలకు మాత్రమే - పరిచయమున్న షట్‌దర్శనాలు, పతంజలి వగైరావగైరాల పాత భావాలకు అలవాటు పడ్డారు. జీవితం, ఆలోచన, యోగాల గురించి ఏ నూతన ప్రకటనయినా వారాశిస్తున్న వాటిని తలక్రిందులు చేస్తుంది. వారికి అస్పష్టంగా ఉంటుంది. ఆర్య యోచన పాఠకుడి నుండి నిశితమయిన ఆలోచనానాశిస్తుంది. ఆలోచించడము, అవగాహన జేసుకోవడమనే శ్రమ నుండి మినహాయించదు. ప్రజల మనసులు ఆలోచించే శ్రమనుండి మినహాయింపబడడానికి అలవాటు పడినవి. వారి మనసులనెలా యథేచ్ఛగా ఉంచాలో వారికి తెలుసు. వాటినెలా ఉపయోగించాలో మరచిపోయారు.

యోగసాధనజేస్తున్న ప్రజలు పఠించుతూ, లాభపడుతున్నంత వరకు ఇప్పటికిప్పుడది పెద్ద విషయమేమీగాదు. ఆర్య ఓ నూతన తత్వాన్ని, ఒక నూతన పద్ధతిని సమర్పిస్తుంది. క్రొత్తదయిన ప్రతిదాని గురించి ప్రాథమిక విచారణ జేయడానికి కొంత సమయం పడుతుంది.నిజానికి కేవలం పాత దానిని తిరిగి వెనుకకు తీసుకుని రావడం, కాని అదెంత పాతదంటె దానిని మరచిపోయారు. సాధనజేస్తూ దానిననుభవించిన వారు మాత్రమే మొదట అర్థం చేసుకోగలరు. ఒక విధంగా ఇది మంచిదే, ఎందుకంటే ఇది ప్రజల జీవితాలను మార్చడానికి ఉద్దేశింపబడింది. కేవలం బుద్ధిని సంతృప్తి పరిచేందుకు గాదు. ఫ్రాన్సులో సత్యాన్వేషణ చేస్తున్న వారిచేత ఇది హర్షింపబడింది, ఎందుకంటే ఈ ప్రజలు స్వీకరించిన పాత భావాలలో మూసివేసుకుని లేరు. అంతరంగ బాహ్య జీవితాన్ని మార్చగల్గిన దేనికోసమో చూస్తున్నారు. అటువంటి మానసిక స్థితిని ఇక్కడ గూడా తీసుకురాగలిగితే

ఆర్యను హర్షించడమారంభమవుతుంది. ప్రస్తుతం బెంగాలు రాజకీయాలను, సన్యాసిత్వాన్ని మాత్రమే అర్థం చేసుకుంటూ హర్షిస్తున్నది. దానికి ఆర్య కేంద్రీయ భావాలు గ్రీకులాగా ఉంటాయి.

ఆర్య ఆరంభమయినవెంటనే ఉన్నత విద్యనభ్యసించిన కొందరినుండి వారికి కావలసింది "మానవుని-తయారుజేయడం" అంటూ నాకొక ఉత్తరమొచ్చింది. మానవుని తయారుచేయడం పట్ల నా వంతు నేను చేశాను, అదిప్పుడు ఎవరయినా చేయగలిగే విషయం; మిగిలినచోట్ల కంటే భారతదేశంలో ఎంతో నెమ్మదిగా జరుగుతున్నప్పటికీ ప్రకృతి తనకు తానే ప్రపంచవ్యాప్తంగా శ్రద్ధగా దాని విషయంజూస్తున్నది. ఇప్పుడు నా పనేమిటంటే మానవుని తయారుచేయడంగాదు, కాని దివ్యమానవుని తయారుజేయడం. ప్రపంచం ఓ నూతన అభివృద్ధికోసం, ఓ నూతన పరిణామం కోసం సంసిద్ధమవుతున్నదన్నదే ప్రస్తుత నా బోధన.

ఏ జాతయినా, ఏ దేశమయినా ఆ నూతన పరిణామ రేఖలపై పట్టు సాధించి, ఫలవంతంజేస్తే అది మానవాళికి నాయకురాలవుతుంది. ఏ యోచనపై నేను చూసిన విధంగా ఈ నూతన పరిణామం ఆధారపడుతుందో, ఏ యోగపద్ధతి వలన ఇది నెరవేర్పబడుతుందో వివరిస్తాను.

ఆర్యలోని ఉద్దేశం :

మానవాళి దాని మహామార్పువైపుకు నడుస్తున్నది, అది నూతన జాతి నూతన జీవితానికి గూడా దారి తీస్తుందన్న భావాన్నుండి మనమారంభిస్తాం. - మనుషులెక్కడ ఆలోచిస్తారో అక్కడ అన్ని దేశాలలో ఆ భావం, ఆ ఆశ వివిధ రూపాలలో ఉన్నదిప్పుడు - ఈ నడక, ఈ ప్రయత్నంలో జాతికి ఏది జ్ఞానజ్యోతిని, మార్గదర్శకతను ఇవ్వగలదో ఆ ఆధ్యాత్మిక, మత, ఇతర సత్యంకోసం అన్వేషించడం మన లక్ష్యం. వేటిపై అటువంటి ప్రయత్నం ఆధారపడగలదో ఆ ఆధ్యాత్మిక అనుభవాలు, సాధారణ సత్యాలు ఇప్పటికే మన ముందున్నవి, లేకుంటే ఈ ప్రయత్నం జేయడానికెంత మాత్రం మనకు హక్కుండదు; కాని వాటి పూర్తి బౌద్ధిక ప్రకటన, వాటి ఫలితాలు, వివాదాంశాలను కనుగొనాలి. దీనర్థం నిరంతర ఆలోచన, పలు విధాల

ఉన్నతంగా, సూక్ష్మంగా, క్లిష్టంగా ఆలోచించడం, మనపై దేనిని విధించుకోవాలో ఆ ప్రయాసను మన పాఠకుల మీద గూడా విధించడానికి బద్ధులమయాము. ధారావాహిక రూపమనుసరించడానికి ఇదిగూడా ఒక కారణం, తాత్త్వికజ్ఞాన విషయంలో ఎంతో అనివార్యమయిన అనుకూలతలుంటాయి. కాని అదొక్కటే సాధ్యం. మన మౌలిక ఉద్దేశం మానవ ఆలోచన విభజించిన, ఇప్పుడు వాటి శిఖర స్థాయిలో కలుసుకొంటున్న పశ్చిమదేశాల జ్ఞానం తూర్పుదేశాల జ్ఞానం ఆరంభ కేంద్రం నుండి మొదలుపెట్టి ఆ సంస్కృతుల సంయోజనం దగ్గరకు చేరడం.

కాని యుద్ధ అత్యవసర పరిస్థితుల కారణంగా ఇది సఫలీకృతంగాలేక పోయింది. ధారావాహికలో అసంపూర్ణమైన ఒకటి తప్ప తక్కిన ఆర్య భారతీయుని మనస్తత్వం, భారతీయుని ఆధ్యాత్మికానుభవ దృష్టినుండి ఉన్నతంగా సమస్తానికి సంధికుదిర్చే గొప్ప సత్యం దగ్గరకు చేరుకుంది. ఆ స్థానాన్నుండి 60 పశ్చిమ దేశాల జ్ఞానాన్ని విచారణ చేసింది. మా రచననేది పాలించిందో ఆ ప్రధాన భావం ఇక్కడ సమస్య అసలయిన పరిస్థితుల వలన మాపై రుద్దబడింది. తాత్త్విక జ్ఞానమంతా రెండు విషయాల మధ్య గల సంబంధాల పట్ల శ్రద్ధ గల్గింది, దీనికి మౌలిక సత్యం పట్ల, ఉనికి తన నెందులో మన అనుభవానికి సమర్పించుకుంటుందో ఆ రూపాల పట్ల, లోతయిన అనుభవం ఆధ్యాత్మ సత్యాన్ని మౌలిక సత్యంగా చూపుతుంది; రెండవది జీవితసత్యం, రూపం సత్యం, రూపుదిద్దే శక్తి, సజీవభావం, క్రియలు. ఇక్కడ పశ్చిమం, తూర్పు విభిన్న రేఖలననుసరించినవి. జీవితసత్యం మీద పశ్చిమమెంతో వత్తిడినుంచింది. రాబోయే కొంతకాలంపాటు దాని ఉనికి మొత్తం జీవితమనే సత్యంపైన మాత్రమే ఉన్నట్లు, ఆధ్యాత్మ ఉనికిని నిరాకరించడానికి లేక తెలియనిదని, తెలుసుకోలేనిదన్న ప్రాంగణంలోనికి దానిని పంపివేయడానికి కొంతకాలం పాటున్నది; ఆ అతిశయాన్నుండి పాశ్చాత్యం వెనుదిరగడమిప్పుడు ఆరంభమవుతున్నది. తూర్పు అధ్యాత్మ సత్యంపైన ఎంతో ఒత్తిడినుంచింది. కనీసం భారతదేశంలో ఆ సత్యం మీదనే దాని ఉనికి మొత్తం ఘణంగా రాబోయే కొంతకాలంపాటు పెడ్తుంది. జీవిత సంభవతలను అశ్రద్ధజేసింది, లేక ఎంతో ఇరుకయిన అభివృద్ధికి లేక దానినొక

నిర్దిష్టస్థాయికి పరిమితంజేసింది; తూర్పుగూడా ఈ అతిశయాన్నుండి వెనుకకు రావడమారంభమయినది. పశ్చిమం ఆధ్యాత్మ సత్యానికి, జీవితం ఆధ్యాత్మిక సంభవతలకు తిరిగి మేల్కొంటున్నది, తూర్పు జీవితసత్యానికి మేల్కొంటున్నది. అది తన ఆధ్యాత్మిక జ్ఞానాన్ని నూతనంగా అన్వయించే పోకడలో ఉన్నది. మా దృష్టికి వాటి మధ్య సృష్టింపబడిన తత్త్వ వైరుధ్యం అసత్యం. ఉనికి మౌలిక సత్యం అధ్యాత్మ, జీవితం కేవలం దాని అభివ్యక్తి; అధ్యాత్మ జీవితానికి మూలమే గాక దానికాధారం, దాని వ్యాపక సత్యం, దాని ఉన్నతోన్నత సంపూర్ణ ఫలితం గూడా. అయితే జీవరూపాలు మనకు కన్పించుతున్నట్లు దాని మారువేషాలు, దాని స్వీయ అభివ్యక్తికి పరికరాలు.

CWSA 13:105

అనువాదం - డా॥ జి. అరుణామోహన్

9866117137

"ఆర్య" - దాని ప్రాముఖ్యత

ప్రశ్న : "ఆర్య" పేరుకున్న ప్రాముఖ్యత ఏమిటి?

ప్రశ్న ఒక దృక్పథం కంటే మించి సంధింపబడింది. మన అట్టమీద ఉన్న పేరును చూసిన ఐరోపా పాఠకులకు అదేదో చిత్రలిపిగా అనిపించవచ్చు (ఆర్య అనే పదం - 'ఆర్య' మంత్లీ రివ్యూ - పత్రిక అట్ట మీద దేవనాగరి లిపి (సంస్కృత భాష)లో ముద్రించబడింది. అది ఆకర్షించనూ వచ్చు లేదా వికర్షించనూ వచ్చు) అదంతా వారి వారి స్వభావ ధోరణిని బట్టి ఉంటుంది. భారతీయులకు ఆ పదం తెలుసు. దానికి వారి పూర్వీకులిచ్చిన ప్రాముఖ్యతను వారిప్పుడు కోల్పోయారు. పాశ్చాత్య శబ్ద ఉత్పత్తిశాస్త్రం దానిని ఒక జాతికి పరిభాషగా మార్చివేసింది. తెలియని ఒక అవ్యక్తరాశిగా, దానిమీద అనేక ఊహాగానాలు విభిన్న విలువలను ఆపాదించాయి. ఇప్పుడు, ఆ శబ్ద ఉత్పత్తి శాస్త్రజ్ఞుల (భాషావేత్తల)లో కూడా కొంతమంది ఆ పదాన్ని దాని మూలవినియోగంలో అది జాతిలో ఉన్న భేదాన్ని వ్యక్తపరిచేది కాదనీ, కానీ సంస్కృతిలో వ్యత్యాసాలను చూపించేదనీ గుర్తించడం ప్రారంభించారు. కారణం, వేదాలలోని ఆర్య ప్రజలు ఎవరంటే, ఒక ఆదర్శం ఒక ఆకాంక్ష

అంతరంగ, బాహ్య ఆచరణకు సంబంధించి ఒక ప్రత్యేకమైన తమదైన - నాగరికతను ఆమోదించినవారు. ఆర్య దేవతలు అది భౌతిక (భౌతికతను మించిన) దేవతా ఆధిపత్య శక్తులు. వారు మర్త్యునికి (మానవునికి) దేవతా ప్రకృతి వైపు అతడు సాగించే సంఘర్షణలో సహకారం అందించేవారు. తొలి మానవజాతి ఉన్నతోన్నతమైన ఆకాంక్షలన్నీ, దాని అత్యంత ఆదర్శవంతమైన అభిలాషలు ఈ ఒక్క శబ్దం (పదం) యోచనలో సంక్షేపింపబడి ఉన్నాయి.

తరువాతి కాలంలో ఆర్య అనే పదం ఒక ప్రత్యేకమైన నైతిక, సామాజిక ఆదర్శానికి, ఒక మంచి నడవడిక కలిగిన జీవితానికీ, నిష్పాక్షికత, మర్యాద, ఉదారత, ఋజుమార్గంలో (న్యాయబద్ధంగా) వ్యవహరించడం, ధైర్యం, లాలిత్యం, పవిత్రత, మానవత్వం, కారుణ్యం, బలహీనుల సంరక్షణ, దాతృత్వము, సామాజిక విధులను నిర్వర్తించడం, జ్ఞానాసక్తి, పండితులనూ, విజ్ఞులనూ గౌరవించడం, సామాజిక కార్యాసాధ్యాలు అనే వాటి పరంగా వ్యక్తీకరించబడింది. అది సమిష్టిగా బ్రాహ్మణ, క్షత్రియ ఆదర్శం. ఈ ఆదర్శం నుంచి పక్కకు తొలగిన ప్రతి ఒక్కటీ అధమము, నీచము, అస్పష్టము, అసభ్యము, క్రూరము లేదా అనృతముల వైపు మొగ్గే ప్రతి ఒక్కటీ ఆర్యమర్యాదకు విరుద్ధమైనదిగా (తగనిదిగా) పేర్కొనబడింది. మానవ భాషలో ఇంతకంటే ఎక్కువ ఉదారచరిత్ర కలిగిన పదం మరొకటి లేదు.

తొలినాళ్ళలోని తులనాత్మక (మరొక దానితో సరిచూచి చెప్పే) భాషాశాస్త్రంలో, పదాల చరిత్రకోసం పండితులు ఐతిహాసిక (చారిత్రక) యుగానికి పూర్వచరిత్రను శోధించే క్రమంలో, ఆర్య అనే పదం "అర్" అనే మూల శబ్దం నుంచి వచ్చిందని, దాని అర్థం దున్నటం కాగా, ఆ విధంగా వాయువ్యం (ఉత్తర పశ్చిమం) నుంచి, ఎవరైతే వ్యవసాయాన్ని అసహ్యించుకొని పశుకాపరులుగా, వేటగాళ్ళుగా మిగిలిపోయారో అటువంటి తమ సజాతీయులనుంచి వేరుపడిన వారే వేదకాలపు ఆర్యులుగా పిలవబడ్డారని ఊహించబడింది. ఇటువంటి చమత్కారమైన ఊహ కొంచెమైనా, లేదా ఏ మాత్రమూ దానిని సమర్థించదు. కాని ఒక అర్థంలో ఆ వ్యుత్పత్తిని మనం ఆమోదించవచ్చు. ఎవరైనా సరే, పరమోత్కృష్ట పరాత్పరుడు అతడికి ఏర్పాటుచేసిన క్షేత్రం, అంతరంగంలో మరియు బాహ్యంలోను, పుష్కలంగా

ఉన్నటువంటి తన భూమి ఏదయితే ఉందో, దానిని సాగుచేస్తాడో, దానిని బంజరు భూమిగా వదిలివేయడో లేదా అజాగ్రత్తగా వదిలివేయడో, సరికదా దాని సంపూర్ణ దిగుబడికి (ఫలసాయానికి) కచ్చితంగా శ్రమిస్తాడో, అటువంటి ఆ కృషి వల్లనే అతడు ఒక ఆర్యుడు.

ఆర్య గనుక పూర్తిగా జాతికే సంబంధించిన పదం అయితే, చాలా ఎక్కువ సంభావ్యతతో దాని వ్యుత్పత్తి, "అర్" అవుతుంది. దాని అర్థం బలం లేదా శౌర్యం, 'అర్' నుంచి యుద్ధం చేయడం ప్రకటితమవుతుంది. ఏ కారణాలైనా కాని మనకి గ్రీకు యుద్ధదేవత "ఆరిస్" కనపడుతుంది. ఇంకా 'ఆరియోస్' అనగా సాహసి లేదా శౌర్యముగల, బహుశా 'ఆరెటే' సైతం, 'వర్చ్యూ' (సద్గుణం)కు లాటిన్ 'విర్టస్' పదం ఎలాగో అలా, మొదట భౌతికబలం, ధైర్యం తరువాత నైతికశక్తి ఘనత (ఔన్నత్యం) కనపడతాయి. ఈ భావనలో కూడా ఈ పదాన్ని మనం అంగీకరించవచ్చు. "మహనీయమైన మహా వివేకాన్ని గెలవటానికి మనం పోరాడుతాం, కాబట్టి మనుష్యులు మనల్ని యోధులని పిలుస్తారు". కారణం, 'మహావివేకం' ఏదైతే అత్యుత్తమము, అత్యంత ఉదారత్వము, అత్యంత కాంతిమంతము, అత్యంత దివ్యమో అది దాని ఎంపికతో పాటుగా జ్ఞానాన్ని సూచిస్తుంది. కచ్చితంగా, అన్నింటి యొక్క జ్ఞానము, దానశీలత, అన్నింటికీ పూజ్యభావం, అత్యంత నీచంగా, అసహ్యంగా లేక నిరాశామయంగా కనపడేవన్నీ కూడా, ఎవరైతే సమస్తమునందు సమానంగా నివసించడానికి నిర్ణయించుకున్నాడో ఆ సార్వజనీన దేవతామూర్తి కోసమే అనే అర్థం స్ఫురిస్తుంది. అంతేకాకుండా, సరియైన (యుక్తమైన) చర్య ధర్మసూత్రం, ఒక ఎంపిక, దైవాన్ని వ్యక్తపరచే దానిని ఏదైతే మెరుగుపరుస్తుందో (రహస్యంగా దాచి ఉంచుతుందో) అటువంటి దానినే మేలని ఎంచుకోవడము శ్రేష్టము. ఆ ఎంపిక ఒక యుద్ధానికీ, ఒక సంఘర్షణకూ పరిణమిస్తుంది (దారితీస్తుంది) అది అంత తేలికగా చేయబడేది కాదు, అది అంత తేలికగా ఆచరణలో పెట్టబడేదీ కాదు.

దేనికీ భయపడకుండా, ఎవరైతే ఒక స్థాయినుంచి పై స్థాయికి దైవం యొక్క పర్వత శిఖరాగ్రానికి ఆరోహణ చేయాలనుకుంటారో, మాంద్యం తోటి లేదా ఓటమితోటి భయపడిపోయి వెనక్కి తగ్గరో, ఎంతటి విస్తారతకూ

కుచించుకపోకుండా, ఎందువల్లనంటే అది ఆతని మేధస్సుకు చాలా బృహత్తరం గనుక, ఏ ఎత్తుకూ కుచించుకుపోకుండా ఎందువల్లనంటే అది అతని సమర్థతకు (స్వీయశక్తికి) చాలా ఎత్తులో ఉంది కనుక, ఎంతటి గొప్పతనానికీ కుంచించుకు పోకుండా ఎందువల్లనంటే అతి ఆతని శక్తికీ, ధైర్యానికీ చాలా గొప్పది గనుక ఎవరైతే ఆ ఎంపికను చేసుకుంటారో అతడే ఆర్యుడు, దివ్యయోధుడు, గెలుపొందే వాడు, ఔదార్యము గల మనిషి, "ఆరిష్టోస్", అత్యుత్తముడు, గీత చెప్పినట్లు శ్రేష్టుడు.

వాస్తవంగా, అత్యంత మౌలికమైన దాని భావనలో, ఆర్య పదానికి అర్థం ఒక ప్రయత్నం లేదా ఆరోహణం. ఆర్యుడు అంటే శ్రమిస్తూ, తనకు బాహ్యంలోను, తనకు అంతరంగంలోను మానవపురోగమనాన్ని వ్యతిరేకిస్తూ అడ్డుగా ఉండే వాటన్నింటిని అధిగమించేవాడు. ఆత్మ-జయమే (తన మీద తాను గెలుపు సాధించటమే) అతడి ప్రకృతి మొదటి ధర్మం. అతడు భూమినీ, శరీరాన్నీ తన ఆధీనంలోకి తెచ్చుకుంటాడు. ఇతర సాధారణ మానవుల మాదిరి మాంద్యానికీ, జడత్వానికి ఉత్సాహరహితమైన రోజువారీ కార్యక్రమాలకూ, తామసిక పరిమితులకూ సమ్మతి నొసగడు. అతడు జీవితమునూ, దాని శక్తులనూ అధిగమిస్తాడు, వాటి ఆకలికీ (కోరికలు), వాటి తృష్ణలకూ (తీవ్రవాంఛలు) లేదా వాటి రాజసిక కామనలకూ బానిసకాడు. అతడు మనస్సునూ, దాని అలవాట్లనూ అధిగమిస్తాడు. అతడు అజ్ఞానమనే గుల్ల (పెంకు)లో, వారసత్వంగా పొందిన దురభిమానాలలో (పక్షపాతాలు) సంప్రదాయ భావనలలో, ప్రియం కలిగించే భావనలలో జీవించడు. కాని ఏ విధంగా కోరుకోవాలో, ఎంచుకోవాలో అతనికి తెలుసు. తన ఇచ్ఛలో స్థిరంగాను, దృఢంగాను ఉంటూనే మేధస్సులో విశాలంగా ఉండటం, మృదువుగా ఉండటం అతనికి తెలుసు. కారణం అతడు ప్రతి ఒక్క దానిలో సత్యాన్నీ, ప్రతి ఒక్క దానిలోను ఋజుత్వాన్నీ, ప్రతి ఒక్క దానిలోని ఔన్నత్యాన్నీ, స్వేచ్ఛనూ అన్వేషిస్తాడు.

స్వీయ-పరిపూర్ణత అనేదే అతని ఆత్మవిజయం (తనమీదే తాను జయం సాధించడం) లక్ష్యం. కావున, దేనిని అతడు జయిస్తాడో దానిని అతడు నాశనం చేయడు. కాని దానికి ఉన్నతిని కల్పించి, సుసంపన్నం కావిస్తాడు.

అతడి శరీరము, ప్రాణము మరియు మనస్సులు వాటిని మించినటువంటి ఏదో ఉన్నతమైన దానికి చేరడానికై ఇవ్వబడినవనే విషయం. అతనికి తెలుసు కాబట్టి వాటిని తప్పక మించిపోవడంతో పాటు అధిగమించి పోవాలి. వాటి పరిమితులు నిరాకరించబడాలి. వాటి సంతుష్టులతో (సంతృప్తులతో) ఏకీభవించటాన్ని తిరస్కరించాలి. కాని మహోన్నతమైనదేదో ప్రపంచంలో వట్టిది (శూన్యం) కానిదనీ, కాని ఎక్కువెక్కువగా (వర్ధమాన రీతిలో) ఇక్కడ తనకు తాను వ్యక్త పరచుకొంటుందని అతనికి తెలుసు - కనుగొన్నప్పుడు, దివ్యమహదేచ్ఛ దివ్య చైతన్యం, దివ్యప్రేమ, దివ్యానందములను కనుగొన్నవాని మీద మరియు దానిని గ్రహించగలిగిన అతని పరిసరాలలోని అన్నింటిమీద ధారగా కుమ్మరించుకుంటుంది. అతడు దానికి సేవకుడు, ప్రియుడు, అన్వేషకుడు. దానిని పొందినప్పుడు అతడు దానిని మానవజాతి మీది బాహ్య, ధర్మ, ప్రేమ, హర్షానంద, జ్ఞానాలలో కుమ్మరిస్తాడు. కారణం, ఆర్యుడు ఎల్లప్పుడు శ్రామికుడు, యోధుడు. అతడు తనకు తానుగా ఎటువంటి మానసిక, శారీరకశ్రమకు వెనుకడుగు వేయడు. అది మహోన్నతానికి అన్వేషణకు గాని లేదా దానికి సేవ చేయడానికి గాని. అతడు ఎటువంటి కష్టాన్నైనా తప్పించుకోవటానికి ప్రయత్నించడు. అతడు ఎటువంటి అలసట వలన కాని విశ్రమించడు. తన అంతరంగంలోను, బాహ్య ప్రపంచంలోను రాబోయే ఆ రాజ్యం కోసం అక్కడ ఎల్లప్పుడూ పోరాటం సలుపుతూనే ఉంటాడు.

పరిపూర్ణుడైన ఆర్యుడే 'అర్హత్'. విశ్వాన్ని అధిగమించిపోయే అతీత చైతన్యం అక్కడ ఉంది, దానికి ఈ లోకాలన్నీ కేవలం అప్రధాన - అంశం మరియు ఒక అప్రధాన-ఘటన (అప్రధాన-క్రీడ). ఆ చైతన్యానికి అతడు ఆకాంక్షిస్తాడు, దానిని పొందుతాడు. అక్కడ ఒక చైతన్యం ఉంది, అది అతీతం, అయినప్పటికీ అది విశ్వమూ మరియు విశ్వం కలిగి ఉన్న సమస్తమూ.

ఆ చైతన్యంలోకి అతడు తన పరిమితమైన అహంకారాన్ని విస్తరింపజేస్తాడు. అతడు ఒక్క స్వకీయ-ఎరుకలో ప్రేమ, ఆనందము మరియు అన్నింటినీ హృదయానికి హత్తుకొనే శక్తితో అన్ని అస్తిత్వాలతో,

జీవంలేని వస్తువులన్నింటిలో ఏకమైపోతాడు. అతీతము, విశ్వజనీనము రెండూ అయినటువంటి చైతన్యం అక్కడ ఉంది. అయినప్పటికి అది దివ్యప్రభువు క్రీడ కోసం ఆయన సృష్టులతో వ్యక్తి కనబడే పరిమితులను కర్మల కోసమూ, జ్ఞానం దృక్పథాల కోసమూ ఆమోదిస్తుంది. కారణం అహంకారం అక్కడ ఉన్నదంటే, చిట్టచివరే అది తనకు తాను దివ్యకర్మకూ, దివ్యక్రీడకూ ఒక స్వేచ్ఛాకేంద్రంగా మార్పుచెందుతుందనే ఉద్దేశంతోనే. ఆ చైతన్యంతో కూడి అతడికి స్వీకరించడానికి తగినంతగా ప్రేమ, ఆనందము, జ్ఞానములు ఉంటాయి. ఆ మార్పు ఈడేరాలంటే (సఫలం కావాలంటే) అతడు తగినంత సామర్థ్యంతో ఉండాలి.వ్యక్తిత్వానికి అతీతమైపోయిన తర్వాత వ్యక్తిత్వాన్ని హత్తుకొని ఉండటమనేది చిట్టచివరిదైన దివ్య పరిత్యాగం. పరిపూర్ణుడైన అర్హత్ ఎవరంటే ఒకేసారి ఈ కనబడే మూడు స్థాయిలలోను నివసించగలిగిన సామర్థ్యం కలిగినవాడు. నిమ్నతరమైన స్థాయిని ఉన్నతోన్నతమైన దానిలోనికి ఉద్ధరించే వాడు, ఉన్నతోన్నతమైన దానిని నిమ్నతరమైన దానిలోనికి గ్రహించేవాడు. ఆ విధంగా అతడు ప్రపంచ ప్రతీకలలో పరిపూర్ణంగా ప్రాతినిధ్యం వహించవచ్చు. వాటితో అతడి అస్తిత్వంలోని అన్ని భాగాలలోను అతడు గుర్తించబడతాడు - త్రిగుణాత్మక, త్రిపుటి పరబ్రహ్మము.

CWSA 13:441-44 *శ్రీ అరవిందులు*

అనువాదం - డా॥ త్రిపురారిభట్ల సన్నకృష్ణ,
8639106913

ఏకచేతన

శ్రీమాత చేతన మరియు నా చేతన మధ్యనున్న వ్యతిరేకత పూర్వ రోజులకు సంబంధించిన ఆవిష్కరణగా పరిగణించవచ్చు. (ప్రధానంగా X,Y మరియు ఆ కాలంలోని ఇతరుల కారణంగా) ప్రారంభంలో ఇక్కడ ఉన్న కొందరు శ్రీమాతని పూర్తిగా గుర్తించలేదు, అంగీకరించలేదు. వారు ఆమెను గుర్తించిన తరువాత కూడా ఈ అర్ధరహిత వ్యతిరేకతను కొనసాగించారు, వారికి ఇతరులకు చాలా హాని చేశారు. శ్రీమాత చేతన మరియు నా చేతన ఒకటే రెండుగా నివసిస్తున్న ఏక దైవిక చేతన. ఇది జగన్నాటకానికి చాలా అవసరమైనది. ఆమె జ్ఞానం శక్తి ఆమె చేతన లేకుండా ఏమీ చేయలేము. ఎవరైనా నిజంగా ఆమె చేతనను అనుభూతి చెందితే నేను కూడా దాని వెనుక ఉన్నానని అతను తెలుసుకోవాలి. నన్ను భావిస్తే తనని భావించినట్టే. ఒకవేళ అలా విభజన జరిగితే (ఈ విషయాల మీద బలంగా ఉంచిన వారి మనస్సులను నేను పక్కన పెడతాను) సత్యం ఎలా స్థిరపడుతుంది సత్యం నుండి అలాంటి విభజన లేదు.

ఏకశక్తి

మీ పనిలో మరియు శ్రీమాత పనిలో ఏమైనా తేడా ఉందా అంటే శక్తి లేదా ప్రభావంలో ఏదైనా తేడా ఉందా?

లేదు ఇది ఒకే శక్తి.

మేము ఒకటేనని చెప్పడంలో మీరు చెప్పేది నిజం. ఏదైనా మా ఇద్దరి నుండి ఇవ్వబడుతుంది. నేను ఇచ్చేదానితో మదర్ శక్తి వెళుతుంది. లేకపోతే సాధకుడు ఏమీ పొందలేడు. మరియు శ్రీమాత ఇస్తే నా మద్దతు దానితోనే ఉంటుంది. అది నా కాంతిని ఇస్తుంది. అలాగే శ్రీమాత కూడా. ఇది ఒక అవినాభావ చర్యకు గల రెండు ముఖాలు ఒకదానితో ఒకటి తీసుకువెళు తుంది. మదర్ శక్తినిస్తుంది, శాంతిని కూడా ఇస్తుంది.

శ్రీమాత నుండి ఏది వచ్చినా నా నుండి కూడా వస్తుంది. తేడా ఉండదు. కాబట్టి నేను ఏదైనా ఇస్తే అది శ్రీమాత శక్తి చేత సాధకుల వద్దకు వెళుతుంది.

ఏక మార్గం

శ్రీమాత చేతన దివ్య చేతన, దాని నుండి వచ్చే ప్రకాశం దైవిక సత్య ప్రకాశం. ఆమె దించే శక్తి దివ్య సత్యం, శక్తి. శ్రీమాత వెలుగును స్వీకరించి అంగీకరించి జీవించేవాడు. మానసిక ప్రాణిక శారీరకమైన అన్ని విషయాలలో సత్యాన్ని చూడటం ప్రారంభిస్తాడు. దివ్యం కానివన్నీ తిరస్కరిస్తాడు. అదైవికం అన్నది అసత్యం అజ్ఞానం. చీకటి శక్తుల లోపం. అది అస్పష్టంగా దివ్య సత్యాన్ని - దాని ప్రకాశాన్ని, శక్తిని అంగీకరించడానికి ఇష్టపడదు. అందువల్ల అదైవికం అన్నది మదర్ కాంతిని శక్తిని కూడా అంగీకరించడానికి ఇష్టపడదు. అందుకే శ్రీమాతతో ఆమె ప్రకాశం, శక్తితో సంప్రదించమని నేను ఎప్పుడూ మీకు చెప్తున్నాను. తద్వారా మీరు మీ గందరగోళం అస్పష్టత నుండి బయటపడగలరు. పై నుండి దిగి వచ్చే సత్యాన్ని స్వీకరించగలరు.

శ్రీమాత ప్రకాశం లేదా నా కాంతి గురించి ప్రత్యేక అర్థంలో మాట్లాడేటప్పుడు మేము ఒక ప్రత్యేకమైన మానవాతీతమైన చర్య గురించి మాట్లాడుతున్నాము. అతిమనస్సు నుండి వచ్చే కాంతి గురించి మాట్లాడుతున్నాము. ఈ చర్యలో శ్రీమాతది తెల్లని కాంతి. ఇది శుద్ధి చేస్తుంది, ప్రకాశిస్తుంది. సత్యం మొత్తం సారాన్ని, శక్తిని క్రిందకి తీసుకువస్తుంది. పరివర్తనను సాధ్యం చేస్తుంది. కానీ వాస్తవానికి పైనుండి అత్యున్నత దివ్య సత్యం నుండి వచ్చే ప్రకాశం శ్రీమాతదే. శ్రీమాత మార్గం నా మార్గం మధ్య తేడా లేదు. ఎల్లప్పుడూ ఒకే మార్గం ఉంది. ఆధిపత్య మార్పుకు దైవిక సాక్షాత్కారం కోసం దారితీసే మార్గం చివరిలో మాత్రమే కాదు మొదటి నుండి అవి ఒకే విధంగా ఉన్నాయి. ఈ రకమైన విభజన మరియు వ్యతిరేకతను నెలకొల్పే ప్రయత్నం శ్రీమాతని ఒక వైపు మరియు నన్ను మరొక వైపు వ్యతిరేకమైన లేదా చాలా భిన్నమైన వైపు ఉంచడం అన్నవి సాధకుడిని సత్యం వైపు వెళ్ళకుండా నిరోధించడానికి ఎల్లప్పుడూ ఉన్నత

శక్తులు చేసే ప్రయత్నం. అలాంటి అబద్ధాలన్నింటినీ మీ మనస్సు నుండి తొలగించాలి.

మా మధ్య, మా మార్గాల మధ్య వేర్పాటు ఉండడం లేదా మా లక్ష్యం భిన్నంగా ఉండటం గురించిన ఆలోచనలు చాలా తప్పు. ఇంతకు ముందు ఒకసారి వ్రాశాను మా మార్గం ఒకటే, మా లక్ష్యం కూడా అదే. అతి మానస దైవం.

శ్రీ అరవిందులను తెలుసుకోకముందే, కలుసుకొనకముందే శ్రీమాత యోగం చేస్తున్నారు. కానీ వారి వారి సాధనా పద్ధతుల ద్వారా స్వతంత్రంగా ఒకే మార్గాన్ని అనుసంచేవారు. వారు కలిసిన తరువాత వారు సాధనను పరిపూర్ణంగా చేయడంలో ఒకరికొకరు సహాయపడ్డారు. శ్రీ అరొబిందోయోగా అని పిలువడేది శ్రీ అరవిందులు శ్రీమాతల ఉమ్మడి సృష్టి అని ఇప్పుడు పూర్తిగా గుర్తించబడింది. ఆశ్రమంలోని సాధన మరియు అన్ని ఏర్పాట్లు నేరుగా శ్రీమాత చేత చేయబడతాయి. శ్రీ అరబిందో వెనుక నుండి ఆమెకు మద్దతు ఇస్తారు. యోగాభ్యాసం కోసం ఇక్కడకు వచ్చిన వారందరూ తమకు ఎల్లప్పుడూ సహాయపడే ఆధ్యాత్మిక జీవితాన్ని నిర్మించే మదర్‌కి తమను తాము అర్పించాలి.

తక్కువ కాదు ఎక్కువ కాదు

నేను ప్రతిచోటా దైవాన్ని అధ్యాత్మగా నన్ను ఆయన వైపుకు లాగుతున్నదిగా భావిస్తున్నాను. అతను అందరి ఆత్మ. అందరికీ అధిపతి. అతను శ్రీమాత కంటే గొప్పవాడని నేను భావిస్తున్నాను. నా తండ్రి శ్రీ అరబిందోలో మూర్తీభవించిన దైవమే ఆయన అని నేను భావిస్తున్నాను.

ఇది దైవం ఒక అంశం. కాని దైవం పరమాత్మగా ప్రభువుగా ఆ దైవమే శ్రీమాతగా ఉండటం ఒకటే. తక్కువ అంతకంటే ఎక్కువ కాని ఒకే అంశం.

ఇక్కడ కొంతమంది మిమ్మల్ని శ్రీమాత కంటే గొప్పగా ఎందుకు భావిస్తారు, మీరిద్దరూ ఒకే లోకం నుండి వచ్చినవారు కాదా, అలాంటి వ్యత్యాసాన్ని కలిగించేది కేవలం మన మానవ దృష్టిపై ఒక ముసుగు కాదా,

మనస్సులు ఉపరితల విషయాలను మాత్రమే చూస్తాయి తప్ప వాటి వెనుక ఉన్న దాన్ని చూడలేవు.

CWSA 32:79-82

ఒకరే రెండు శరీరాలుగా

శ్రీమాత నేను ఒకటే కానీ రెండు శరీరాలుగా ఉన్నాం. రెండు శరీరాలు ఎల్లప్పుడూ ఒకే పని చేయవలసిన అవసరం లేదు. దీనికి విరుద్ధంగా, మేము ఒకటి అయినందున ఒకరు సంతకం చేయడానికి సరిపోతుంది, అదే విధంగా ఇంకొకరు ప్రణామాన్ని స్వీకరించడానికి లేదా ధ్యానాన్ని ఇవ్వడానికి సరిపోతుంది.

శ్రీమాత నేను ఒకటే, సమానమే. అలాగే ఆమె ఇక్కడ యజమాని, పనికి ఉత్తమమైనదిగా భావించే ఒక పనిని ఏర్పాటు చేసే హక్కు ఆమెకు ఉంది. ఒక వ్యక్తికి ఇవ్వబడే ఏ పనిపైనా మరొకరికి హక్కు లేదా, అధికారం, యాజమాన్యం లేదు. ఆశ్రమం శ్రీమాత సృష్టి కేవలం ఆమె కోసమే ఉనికిలో ఉంది, ఆమె చేసే పని ఆమె సృష్టి, అది ఆమెకు ఎవరిచేత ఇవ్వబడలేదు. అలాగే ఆమె నుండి తీసుకోబడదు. మీరు శ్రీమాత పట్ల సరైన సంబంధం లేదా ధోరణి కలిగి ఉండాలనుకుంటే, ఈ ప్రాథమిక సత్యాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి.

CWSA 32:82-83

శ్రీ అరబిందో ఆశ్రమ ప్రారంభం

మొదట్లో ఆశ్రమం అన్నది లేదు. కొద్దిమంది మాత్రమే శ్రీ అరబిందో సమీపంలో నివసించడానికి యోగ సాధన చేయడానికి వచ్చే వారు. శ్రీమాత జపాన్ నుండి వచ్చిన కొంత కాలం తరువాత ఇది ఆశ్రమ రూపాన్ని సంతరించుకుంది. సాధకుల కోరిక మేరకు వారి అంతర్గత బాహ్య జీవితాన్ని శ్రీమాతకి అర్పించాలని కోరుకునే వారి కోసం జరిగింది తప్ప శ్రీమాత శ్రీ అరవిందుల ఉద్దేశ్యం లేదా ప్రణాళిక నుండి కాదు.

ఈలోగా శ్రీమాత ఫ్రాన్స్ జపాన్లలో సుదీర్ఘకాలం గడిపిన తరువాత **1920** ఏప్రిల్ **24**న పాండిచేరికి తిరిగి వచ్చారు. అప్పుడు శిష్యుల సంఖ్య వేగంగా పెరగడం జరిగింది. ఆశ్రమం అభివృద్ధి చెందడం మొదలయినపుడు దానిని నిర్వహించే బాధ్యత శ్రీమాతమీద పడింది. శ్రీ అరబిందో ఏకాంతంలోకి విరమించుకున్నారు. దాని మొత్తం భౌతిక ఆధ్యాత్మిక భారం ఆమె మీద పడింది.

CWSA 36 : 102-03

శ్రీ అరవిందులు


అనువాదం - ఎ.జి. సునీల్ నాథన్

9052057595



శ్రీ అరవిందుల కారుణ్యం

అగణనీయం, నిరంతరం సన్నిహితం
ప్రతివిషయంలో ప్రభావవంతం
(మదర్ యిచ్చిన పుష్ప విశిష్టత, వివరణ)
శాస్త్రీయ నామం : పోర్చులా రౌగాంఢ్రిఫ్లోరా



హక్కులకై రోదించు గొంతులాతనిలో మూగవోయె తన హృదయం, మనసు, శ్వసించు చట్రంలోనికి ఆమె సన్నిధిని, శక్తిని, ఆకర్షించడమే ఆతని తపన

ప్రేమ, సత్యం, ఆనందాల స్వాస్థ్యస్పర్శను సతతమూ క్రిందికి బాధాతప్త ప్రపంచం అంధకారంలోనికి

పిలుచుటకు మాత్రమే అతడు పరితపించు.

సావిత్రి 316 *శ్రీ అరవిందులు*

అనువాదం : కె.వి. రావు

శ్రీ అరవింద ప్రబోధం

విశ్వంలోని ఆకారాల వెనుక ఒక సత్, చిత్‌ల సత్యత ఉంది. ఏకము శాశ్వతమూ అయిన సమస్త వస్తువుల పరమాత్మ వున్నాడనే భారత ప్రాచీన ఋషుల బోధన దగ్గర్నుండి శ్రీ అరవిందుల బోధన ప్రారంభమౌతుంది. సమస్త జీవులు ఆయేకైక పరమాత్మ, పరమ ఆధ్యాత్మలో ఒకటై వున్నాయి. కాని చేతనకు సంబంధించిన ఒకానొక ప్రత్యేకతతో, మనఃప్రాణ దేహాలలో వాటి యదార్థ పరమాత్మ, సత్యతల అజ్ఞానం చేత విభజనకు లోనైనాయి. ఒకానొక మనోవైజ్ఞానిక క్రమశిక్షణచే, ఈ ప్రత్యేకత కలిగించే చేతన తెరను తొలగించి యథార్ధ ఆత్మను, మనలోనూ, సమస్తంలోనూ ఉన్న దివ్యత్వాన్ని తెలుసుకోగలగడం సాధ్యమే.

ఈ యేకైక సత్, చిత్, యిచ్చట పదార్ధంలో అంతర్వలనమై ఉన్నాయని శ్రీ అరవిందుల బోధన తెలుపుతోంది. అది తనను తాను ముక్తం చేసుకొనే పద్ధతి పరిణామం. నిశ్చేతనగా కన్పించే దానినుండి చేతన ప్రత్యక్షమౌతుంది. ఒకసారి ప్రత్యక్షమైన తరువాత ఉన్నతోన్నతంగా యెదగడానికి తనను తాను నెట్టుకుంటుంది. అదే సమయంలో మహనీయాతి మహనీయమైన పరిపూర్ణతవైపు విస్తరించుకొంటుఉంది, అభివృద్ధి అవుతుంది. ఈ చేతన విడుదలలో మొదటి అడుగు ప్రాణం, మనస్సు రెండోది. కానీ పరిణామం మనస్సుతో పూర్తికాదు. మరేదో మహనీయమైన దానిలోనికి, అంటే ఆధ్యాత్మిక, అతి మానసిక చేతనలోనికి విడుదలయ్యేందుకు వేచి వున్నది. సచేతన అస్తిత్వంలో పెత్తనం చేసే శక్తిగా అతిమనస్సు, అధ్యాత్మ అభివృద్ధివైపు పరిణామం తదుపరి అడుగు. ఎందుకనంటే అపుడు మాత్రమే వస్తువులలో అంతర్లీనమైన దివ్యత్వం తనను తాను పూర్తిగా విడుదల చేసుకొంటుంది, పరిపూర్ణతను అభివ్యక్తం చేయడానికి సాధ్యపడుతుంది.

కానీ పరిణామంలో మొదటి అడుగులు, మొక్కలో, జంతు జీవితంలో ఒక సచేతన సంకల్పం లేకుండా ప్రకృతియే వేసింది. మనషి విషయంలో, పరికరంలోని ఒక సచేతన సంకల్పంచే పరిణమించగలిగేటట్లు ప్రకృతి

తయారైంది. ఏదేమైనప్పటికీ మనిషిలోని మానసిక సంకల్పంచే, యిది మొత్తం జరుగదు. ఎందుకనంటే మనసు ఒకానొక బిందువు వరకే వెళ్తుంది. ఆ తరువాత వృత్తాకారంలో పరిభ్రమించడం మాత్రమే చేస్తుంది. ఒక మార్పిడి జరగాలి. మనస్సు ఉన్నతతర సూత్రంలోనికి పరివర్తన చెందగల విధంగా చేతన మలుపుదిరగాలి. ప్రాచీన మనోవైజ్ఞానిక శిక్షణ ద్వారా, యోగాభ్యాసం ద్వారా యీ విధానాన్ని కనుగొనవలసి ఉంది. గతంలో ప్రపంచం నుండి తనను తాను యెడం చేసుకొనడం ద్వారా ప్రయత్నం జరిగింది. ఆత్మ లేక అధ్యాత్మ ఔన్నత్యంలో అంతర్ధానం అవ్వడం ద్వారా ప్రయత్నించారు.

ఒక ఉన్నత సూత్ర అవతరణ సాధ్యమని శ్రీ అరవిందులు బోధిస్తున్నారు. అది ప్రపంచం నుండి ఆధ్యాత్మిక ఆత్మను కేవలం విడుదల చేయడమే గాకుండా, ప్రపంచంలోనే దానిని విడుదల చేస్తుంది అని బోధిస్తున్నారు. అది మనస్సు అజ్ఞానం స్థానంలో, లేక దాని చాలా పరిమితమైన జ్ఞానం స్థానం అతిమానస సత్య చేతనను స్థాపిస్తుంది. అది ఆంతరిక ఆత్మకు తగినంత పరికరంగా తయారై, మానవజీవి తనను తాను గతిశీలిగా తెలుసుకోగలిగేటట్లు చేసి అలాగే ఆంతరంలో కూడా చేసి అతనిని అతని జంతు మానవత నుండి ఒక దివ్యతర జాతిలోనికెదిగేటట్లు చేస్తుంది. అస్తిత్వపు అన్ని భాగాలను ఒక మార్పిడి లేక రూపాంతరీకరణకు, అవతరణ ద్వారా, యింకాదాగియే ఉన్న అతిమానస సూత్రం పనిచేయడం ద్వారా తెరచేందుకు, మనోవైజ్ఞానిక యోగశిక్షణను ఉపయోగించవచ్చు.

ప్రకృతిలో ఒక ఆరోహణాత్మక పరిణామం ఉన్నది. అది శిల నుండి మొక్కకు, మొక్క నుండి జంతువుకు, జంతువు నుండి మనిషికి సాగిపోతుంది. ఎందుకనంటే, ప్రస్తుతానికి మనిషి ఆరోహణా పరిణామ శిఖరపు చివరి మెట్టు. ఆరోహణలో తాను చివరి దశ అనుకుంటున్నాడు. తనకంటే ఉన్నతమైనది భువిపై ఉండదని నమ్ముతున్నాడు. అలా అనుకోవడంలో అతను పొరబడుతున్నాడు. ఆతని భౌతిక స్వభావంలో ఇంకా అతను దాదాపు మొత్తంగా ఒక జంతువే. ఆలోచించే సంభాషించే జంతువు. కానీ ఇంకా అతని పదార్ధ సంబంధ అలవాట్లలోనూ, సహజాతాలలోను ఒక జంతువే.

అటువంటి అపరిపూర్ణ ఫలితంతో ప్రకృతి, నిస్సందేహంగా సంతృప్తి చెందదు. జంతువుకు మనషేమిటో, మనిషికలా అయ్యే ఒక జీవిని వెలువరించడానికి ప్రకృతి కృషి చేస్తుంది. అతని బాహ్యరూపంలో మనిషిగానే ఉండే జీవి అయినప్పటికీ అతని చేతన, మానసిక, దాని అజ్ఞానానికి బానిసత్వానికంటే చాలా యెత్తున ఉండే జీవిని వెలువరించడానికి ప్రకృతి కృషి చేస్తుంది.

ఈ సత్యాన్ని మనుషులకు బోధించడానికి శ్రీ అరవిందులు భువిపైకి వచ్చారు. మనిషి మానసిక చేతనలో నివసిస్తున్న ఒక మార్పుచెందే జీవి మాత్రమేననీ, కానీ ఒక నూతన చేతన, పరమ సత్యంచే తనను సముపార్జించుకోగల సంభవత ఉన్నవాడనీ, పరిపూర్ణ సామరస్యత గల మంచి, అందమైన, సుఖ ప్రదమైన, యెరుకగల జీవితాన్ని జీవించగల సామర్థ్యం కలవాడనీ, వారికి ఆయన చెప్పారు.

భువిపై తమ జీవిత కాలమంతటిలో తమ కాలాన్నంతా తమలో యీ చేతనను పాదుకొలుపడానికి ఆయన అతిమానసాన్ని ఆవాహన చేసి దానిని సిద్ధింపచేసుకునేందుకు తమ చుట్టూ చేరిన వారందరికీ సహాయంచేయడానికి వెచ్చించారు.

CWM 12:116


పృథ్విపై ఒక నూతన సృష్టి

చేతన ఒక నిచ్చెన లాంటిది. ప్రతి గొప్ప శకంలోనూ, ఆ నిచ్చెనకు మరోమెట్టును జత చేయగల, సాధారణ చేతన యెన్నడూ చేరుకోలేని ఒక స్థలానికి చేరుకొనగల ఒక గొప్ప పురుషుడు ఉండి ఉన్నాడు. ఒక గొప్ప స్థాయిని అందుకొని పూర్తిగా పదార్థ సంబంధ చేతననుండి బయట పడడం సాధ్యమే. కాని అప్పుడతడు నిచ్చెననుంచుకోడు. కానీ ఇక్కడ పదార్థంతో సంపర్కాన్ని కోల్పోకుండా నిచ్చెనకు మరోమెట్టును జతచేయగల సామర్థ్యాన్ని వివిధ భూమికల మధ్య సమస్త సంబంధాలను త్రుంచివేసి ఒక విధమైన శూన్యాన్ని చేరనీయడానికి బదులుగా అట్టడుగు భాగాన్ని పైభాగంతో అదే సమయంలో కలుపగల అత్యున్నత శిఖరానికి చేరగల సామర్థ్యాన్ని సాధించడం

అనేది విశ్వానికి సంబంధించిన గొప్ప శకాలలోని గొప్ప సంఘటన. పైకి క్రిందకు సంచరించడం, పైభాగాన్ని అడుగుభాగాన్ని కలుపడం, ఉపలబ్ధి మొత్తంరహస్యం. అదే అవతార కార్యం. నిచ్చెనకు ఒక మెట్టును జతచేసిన ప్రతిసారీ భువి ఒక నూతన సృష్టి జరుగుతుంది. ఇప్పుడు జతచేయబడిన మెట్టును శ్రీ అరవిందులు అతిమానసం అన్నారు. తత్ఫలితంగా చేతన అతిమానస లోకంలోనికి ప్రవేశించగలిగినప్పటికీ, తన వ్యక్తిగత రూపాన్ని నిలుపుకొంటుంది. తన వ్యక్తిత్వీకరణను నిలుపుకొని యిచట నూతన సృష్టిని ప్రతిష్ఠించడానికి క్రిందికి వస్తుంది. తప్పకుండా ఇది చివరిదికాదు, ఎందుకనంటే అస్తిత్వంలో చాలా దూర ప్రాంతాలున్నాయి. కానీ ప్రస్తుతం మనం అతిమానసాన్ని క్రిందికి తీసుకు రావడానికి ప్రపంచ పునఃవ్యవస్థీకరణ జరిపేందుకు, తిరిగి యధార్ధ దివ్యక్రమ పద్ధతిలోనికి ప్రపంచాన్ని వెనక్కు తీసుకు రావడానికి పనిచేస్తున్నాం. సారతః ఒక క్రమపద్ధతిని సృజించి ప్రతిదానిని, దాని యధార్ధ స్థలంలో పెట్టడానికి పనిచేస్తున్నాం. ప్రస్తుతం క్రియాశీలంగా వున్న ప్రధాన తత్త్వం, లేక క్రియాశక్తి, మహాశక్తి, పరిపూర్ణ వ్యవస్థీకరణకు అధిదేవత, మహాసరస్వతి.

పైకి, క్రిందకు వెళ్ళిరావడం, పైనున్న దానిని పదార్ధంలోనికి తీసుకురావడం అనే పనిని అనుమతించే నిరంతర ప్రక్రియ చేతన లోపల జరుగుతుంది. ఆ పని చేయడానికుద్దేశింపబడిన వారు అవతారం. ఆయన జైలులో బంధింపబడినా, యెవ్వర్నీ చూడకపోయినా, బయటికెన్నడూ వెళ్ళకపోయినా, ఆయన ఇంకా పనిచేస్తూనే ఉంటాడు. ఎందుకనంటే అది చేతనలో జరిగే పని. అది అతిమనసు, పదార్ధ జీవి మధ్య సంబంధాన్నేర్పాటు చేసే పని. ఆయనకు గుర్తింపబడవలసిన అవసరం లేదు. ఈ సచేతన సంబంధాన్ని ప్రతిష్టించగలగడానికి బాహ్య అధికారం అవసరం లేదు. ఏదేమైనప్పటికీ ఒకసారి ఈసంబంధం యేర్పడితే ఒక నూతన సృష్టి రూపంలో ఒక నమూనా నగరంతో మొదలై, ఒక పరిపూర్ణ ప్రపంచంతో అంతమయ్యే ప్రభావాన్ని కలిగి ఉంటుంది.

ది మదర్



దైవం సర్వశక్తివంతమని, సవివరంగా, పరిపూర్ణంగా చెప్పలేం. ఎందుకనంటే దైవం వివిధ భూమికల నుండి పనిచేస్తాడు. ఆయన అతిమానస స్థాయి నుండి పనిచేసినపుడు ఆయన శక్తి సర్వశక్తివంతం.

సారతః దైవం సర్వశక్తి వంతుడు గాకపోతే, ఎక్కడా ఆయన సర్వశక్తివంతుడుగాలేడు. అది అతిమానసిక స్థాయి లేక మరేదైనా సరే. ఎందుకనంటే, తన కర్మను పరిస్థితులచే పరిమితీకరించడాన్ని లేక నిర్దేశించడాన్ని ఆయన యెంచుకొంటాడు. అది ఆయనను సర్వశక్తివంతుడుగాకుండా చేయుగలదు. ఆయన స్వీయ పరిమితీకరణయే సర్వశక్తివంత ఒక పని.

CWSA 34:433

శ్రీ అరవిందులు

అనువాదం - కె.వి. రావు

9849929254

అవతారము

అవతారమునకు వ్యక్తిగత ఉదాహరణ

ఇక్కడ ఈ ప్రశ్న కూడ ఇమిడి ఉన్నది. వ్యక్తి ఈ జీవితంలోకి తనతోపాటుగా తీసుకువచ్చిన స్వభావము, శీలములకు బద్ధుడై ఉంటాడా - యోగం వలన ఒక నూతన వ్యక్తి కాలేడా? నా సాధనలో నేను దానిని కూడా ఋజువు చేసాను. కేవలం నేను ఒక అవతారమును గనుక ఇది చేయగలిగానని నువ్వు అన్నప్పుడు (!) ఎవరి విషయంలోనైనా ఇది అసాధ్యమే అవుతుంది. నీవు నా సాధనను, అవతారతత్వమును ఒక అసంగతత్వానికి తగ్గించడమవుతుంది. ఎందుకంటే నా యోగాన్ని నా కోసం చేయలేదు. నాకు ఏదీ అవసరం లేదు. ముక్తి గానీ, మరింకేదైనా అవసరం లేదు. కేవలం భూచైతన్యం కొరకు, భూచైతన్యం పరివర్తన చెందడానికి ఒక మార్గాన్ని తెరవడానికి యోగం జరిగింది. తాను ఇది గానీ, అది గానీ చేయగలనని ఋజువు చేయడానికి భగవంతుడు క్రిందకు దిగివచ్చే అవసరమున్నదా? లేక దీనిని చేయడంలో ఆయనకు ఏదైనా వ్యక్తిగత అవసరమున్నదా? నేను ఒక అవతారం కాదని, కేవలం ఒక గొప్ప మానవత్వం గల వ్యక్తినని నీ వాదన నిరూపిస్తుంది. ఒక యధార్థతగా ఇది బాగానే ఉండవచ్చు. కానీ నీ వాదనను నీవు ఇంకొకదాని ఆధారంగా ప్రారంభిస్తున్నావు. అదనంగా, ఒకవేళ నేను గొప్ప మానవుడిని మాత్రమే అయినా, నేను సాధించిన విజయం మానవజాతికి సాధ్యం అవుతుందని చూపుతుంది. ఒకవేళ ఏ వీధి భిక్షగాడయినా దీనిని చేయగలడా లేక చేసాడా అన్నది దీనికి సంబంధం లేని విషయమే. ఒకవేళ వీధి భిక్షగాళ్లుగా అయ్యే ఆర్థిక దురదృష్టం లేని వాళ్ళు చేయగలిగితే చాలు.

మానవజాతి మొత్తం చరిత్రలో మనం కేవలం ఒక్క క్రీస్తును, ఒక్క బుద్ధుడిని, ఒక్క కృష్ణుడిని, ఒక్క శ్రీ అరవిందులను, ఒక్క మదర్‌ను చూస్తున్నాము. ఈ విషయానికి ఎటువంటి భంగమైనా ఉన్నదా? అది ఇంతవరకు జరుగలేదు కాబట్టి అది జరుగదు.

ఎంత అద్భుతమైన వాదన! ఇది ఇంతవరకు జరుగలేదు గనుక అది జరుగదు. అలా అయితే భూసమస్త చరిత్ర ప్రోటోప్లాజమ్‌కు ఎంతో ముందే

ఆగిపోయి ఉండేది. ఇది ఒక వాయువుల ముద్దగా ఉన్నప్పుడు, ఏ జీవము జన్మించలేదు గనుక ఇహ జీవము జన్మించదు - జీవితం మాత్రమే ఉన్నపుడు మనసు జన్మించలేదు కాబట్టి మనసు జన్మించదు. మనసు ఉంది కాబట్టి దానికి అతీతంగా ఏదీ లేదు గనుక, ఎవరిలో అతిమనసు అభివ్యక్తం కాలేదు గనుక అతిమనసు ఎప్పటికీ జన్మించదు.

అల్లాకు శుభమగు గాక!

ఆహా! మానవ హేతుబుద్ధికి జయము, జయము, జయము. అదృష్టవశాత్తు దివ్య ఆత్మ లేక విశ్వ ఆత్మ లేదా ప్రకృతి ఎవరైతే ఉన్నారో వారు మానవ హేతుబుద్ధిని లెక్కచేయరు. అతడు లేక ఆమె లేక అది చేయవలసి ఉన్నదానిని, అది చేయగలిగినా, చేయలేకపోయినా, అతడు లేక ఆమె లేక అది దానిని చేస్తారు.

అవతారము ఒక మార్గము

నా గురించి, మదర్ గురించి ఇలా అనేవాళ్లు ఉన్నారు, "ఒకవేళ అతిమానసం దిగిరావలసి ఉంటే, అది అందరిలో దిగి రావాలి. ఎందుకు వారిలోనే ముందు వస్తుంది? వాళ్ళు చేయకముందే మనం ఎందుకు తెచ్చుకోలేము? వారి ద్వారానే ఎందుకు జరుగుతుంది, ప్రత్యక్షంగా రాదా?" ఇలా అనడం హేతుబద్ధంగా, తార్కికంగా, వాదించదగినదిగా ఉంది. ఇందులో కష్టమేమంటే ఈ హేతువు స్థితులను అలక్ష్యం చేస్తూ, వ్యక్తి అతిమానసమంటే ఏంటి అన్న కనీసజ్ఞానం లేకుండానే అతిమానసాన్ని క్రిందకు తనలోకి తెచ్చుకోగలనని మూర్ఖంగా ఆరోపిస్తాడు, అలాగే తలక్రిందులుగా ఒక అద్భుతాన్ని ఊహించుకుంటాడు - దీనిని ప్రయత్నించే ప్రతి ఒక్కరు ఒక భయంకర విఫలతకు తనను తాను గురిచేసుకుంటారు - ఇంతవరకు దీనిని ప్రయత్నించిన వారందరికి అదే జరిగింది. ఇది వ్యక్తి ఒక మార్గనిర్దేశకుడిని అనుసరించవలసిన అవసరం లేదు, కానీ అలా గాలిలోకి దూకడం ద్వారా ఎత్తైన కొండచరియ అంచుపైన ఉన్న, ఒక ఇరుకైన మార్గాన్ని అనుసరిస్తూ, దానినుండి పర్వతశిఖరాన్ని చేరవచ్చు అన్నట్లుగా ఉంటుంది. దానికి తగిన ఫలితం ఉంటుంది.

నీవు ఏది సాధిస్తావో దానిని సాధించడం మానవజాతికి సాధ్యమని, నీ సిద్ధులు ఇతరులు అనుసరించడానికి మార్గాన్ని తెరుస్తాయని నువ్వు అన్నపుడు నువ్వు ఏమంటున్నావో నేను అర్థంచేసుకోలేకపోతున్నాను. అంత చిన్న విషయాన్ని నువ్వు అర్థం చేసుకోలేదంటే అది ఒక విపరీతం. నాకు నాలోని ఆధ్యాత్మికత వైపు ఎటువంటి ప్రేరేపణ లేదు, ఆధ్యాత్మికతను నేను వృద్ధి చేసుకున్నాను. అధిభౌతిక శాస్త్రాన్ని అర్థం చేసుకోగల సామర్థ్యం నాకు లేదు, ఒక తత్త్వవేత్తగా అభివృద్ధి చెందాను. చిత్రలేఖనము గురించి నాకు తెలియదు - యోగంతో దానిని వికసింపచేసుకున్నాను. నా స్వభావాన్ని ఎలా ఉండేదో దాని నుంచి, ఎలా ఉండలేదో దానికి రూపాంతరం చెందించాను. దానిని నేను ఒక అద్భుతంతో కాకుండా ఒక ప్రత్యేక రీతిలో చేశాను. ఏది చేయాలి, ఎలా చేయాలి అన్నది చూపించడానికి ఇలా చేశాను. ఎటువంటి స్వంతవ్యక్తిగా అవసరంతో గానీ, ఏ పద్ధతి లేకుండా ఒక అద్భుతంచేతగాని దీనిని నేను చేయలేదు. అది అలా కాకపోతే నా యోగం నిరర్థకం, నా జీవితం ఒక పొరపాటు - అర్థము, పర్యవసానము లేని ప్రకృతి కేవల అసంగత చేష్ట అవుతుంది. నేను చేసినది నాకు తప్ప ఎవరికీ అమలు జరుపదగినది కాదని చెప్పడం నాకు ఒక గొప్ప అభినందన అని మీరంతా భావిస్తున్నట్టుగా కనిపిస్తున్నారు - ఇది నేను చేయవలసిన కార్యానికి అత్యంత ఎక్కువ చెరుపుచేసే విమర్శ.

అవతార జీవితము, అద్భుతాలు :

నేను ప్రారంభిచినపుడు నాకు ఆచరణాత్మకంగా తెలిసినదేమిటంటే దానికి అవసరమైన శక్తులు నాకు లేవని, యోగం ద్వారా వాటిని నేను వికసింపజేసుకోవాలని, కనీసం నేను ప్రారంభిచినపుడు వాటిలో చాలా నాలో ఉనికిలో లేనివి, ఒక ఉన్నత శ్రేణికి నేను శిక్షణనివ్వవలసినవి. అవతార జీవితం, చర్యలు అద్భుతాలు కాదనీ, ఒకవేళ అయితే అతడి అస్తిత్వం సంపూర్ణంగా వ్యర్థమని, ప్రకృతికి చెందిన ఒక కేవల అపరిమిత చేష్ట అని ఈ విషయంలో నా స్వంత భావన. అతడు ఐహిక స్థితులను అంగీకరిస్తాడు, అతడు సాధనలను ఉపయోగిస్తాడు. మానవజాతికి మార్గం చూపడమే కాక దానికి సహాయం

చేస్తాడు. అలా కాకపోతే అతడితో ప్రయోజనమేమిటి, అతను ఇక్కడ ఎందుకు ఉన్నట్లు?

అవతారము గురించి నేను ఏమి వ్రాసానో మీకు గుర్తుచేయనివ్వండి. అవతారతత్వ సంవిధానానికి రెండు పార్శ్వములు ఉన్నాయి. వెనుక ఉన్న దివ్యచైతన్యము, ఉపకరణాత్మక మూర్తిత్వం. దివ్యచైతన్యము సర్వశక్తిమంత మైనది, కానీ ఇది ప్రకృతిలో ఉపకరణాత్మక మూర్తిత్వాన్ని ప్రకృతి స్థితుల క్రింద, ముందుకు తీసుకువచ్చింది. ఆట నియమాలకు అనుగుణంగా దానిని ఉపయోగిస్తుంది. ఒకవేళ అవతారతత్వం కేవలం ఒక మెరిసే అద్భుతమైతే, నాకు దానితో అవసరము లేదు. ఒకవేళ అది ప్రకృతిలో సర్వశక్తిమంత దైవమును ఆయత్తపరచడంలో ఒక సుసంగత భాగమైతే, అప్పుడు దానిని నేను అర్థంచేసుకోగలను, అంగీకరించగలను.

CWSA 35:405-14

మానవజాతి భారము

ఈరాత్రి ఎక్స్ ప్రశ్నకు సమాధానంగా మీరు ఏమి చెబుతారో చూడడానికి నేను ఎంతో ఆసక్తిగా వేచిచూస్తున్నాను. మీరు మీ సమస్యలను మా వాటితో సమానంగా ఎందుకు చేస్తారో అని తరచుగా నేను ఆశ్చర్యపోతాను. మీరు ఎప్పుడైనా మాలా కోరికలు, ఆపేక్షలు, అజ్ఞానము, బంధము వగైరాల వలన మాలా బాధపడ్డారా?

మాకు బాధలు, సంఘర్షణలు ఉన్నాయి. వాటి ముందు మీవి బాలుడి ఆట మాత్రమే - నేను మా సమస్యలను మీ వాటితో సమానం చేయలేదు. మానవజాతికి ఒక ఉన్నత చైతన్యానికి మార్గం చూపడానికి వచ్చేది అవతారమని నేను చెప్పాను - ఒకవేళ ఆ మార్గాన్ని ఎవరూ అనుసరించకపోతే, ఆ విషయాన్ని గురించిన మా భావన ఏదైనా క్రీస్తు, కృష్ణుడు, బుద్ధుడు ఇదంతా తప్పే. లేదా అవతారం మొత్తం జీవితం, చర్య పూర్తిగా వ్యర్థం. అవతారము పడే బాధలు, సంఘర్షణలు అవాస్తవము, కపటము గనుక అనుసరించే మార్గము, సంభావ్యత అక్కడ లేవని చెప్పాలని ఎక్స్ చూస్తున్నట్లున్నాడు - దైవానికి ప్రాతినిధ్యం వహించేవారికి సంఘర్షణలకు అక్కడ సాధ్యత లేదు. అటువంటి

ఒక భావన అవతారతత్వం మొత్తం భావనను అర్థం లేనిదిగా చేస్తుంది. దాంట్లో హేతువు లేదు, దాని అవసరం లేదు. దాంట్లో అర్థం లేదు. సర్వశక్తిమంతుడుగా దైవం క్రిందకు భూమి మీదకు రావడానికి ఇబ్బంది పడకుండా మనుష్యులను ఉద్ధరించగలడు. కేవలం ప్రపంచ ఏర్పాటులో మానవజాతి భారాన్ని తనమీద వేసుకోవడం, దారి తెరవడం అనేవి ఒక భాగమైతే అవతారానికి ఏమైనా అర్థం అనేది ఉంటుంది.

.....నేను చెప్పాను, "నేను మార్గాన్ని తెరిచాను; ఇప్పుడు నీవు దైవ సహాయంతో అనుసరించవచ్చు" అని, "నేను చేసినట్లుగా నీవు మార్గాన్ని కనుక్కో" అని నేననలేదు.

CWSA 35:420-21

శ్రీ అరవిందులు

అనువాదం - సునీతశేఖర్

9346235468

దివ్యత్వాన్ని గుర్తించడం :

సహజమైన సంగతి. మానవ మనస్సు ఏది చెప్పినా దానిని అంతే అని చెప్పకపోతే ఆ మనసు కది దివ్యమైనది కాబోదు. సర్వసాధారణంగా ఇచ్చే తీర్పు సిద్ధాంతం అది. "దైవం తప్పకుండా నేను కోరినదే చేయాలి, నేను ఆలోచించినట్లే ఆలోచించాలి. నేను న్యాయనిర్ణయం చేసినట్లే చేయాలి. నా భావాలకూ, నా ఇష్టాలకూ లేదా ఇతరులకు వ్యతిరేకమైన నా అనుభూతులకూ దన్నుగా ఉండాలి. అలా కాని పక్షంలో అతడు దైవం ఎలా అవగలడు? ఎందుకంటే, నేనేది ఆలోచించినా, అనుభూతి పొందినా లేదా కోరుకున్నా తప్పకుండా అది మహాసత్యమే". అదే కనీసంగా ఆశ్రమంలో చాలామంది సాధకుల వైఖరిగా ఉంది.


CWSA 35:532

శ్రీ అరవిందులు

అనువాదం - డా॥ త్రిపురారిభట్ల సన్నకృష్ణ

8639106913






మీరు భగవద్దేహంలో అవతరించిన దైవం అని ఒక బలమైన విశ్వాసం నాలో ఉంది. అది సరైనదేనా?

నీ విశ్వాసాన్ని అనుసరించు - అది నిన్నుతప్పుదారి పట్టించకపోచ్చు.

CWSA 35:433 - శ్రీ అరవిందులు



శ్రీ అరవిందుల జీవిత ఘటనల క్రమం

1872	ఆగస్టు **15** - కలకత్తాలో జననం.
1872-1879	మొదట రంగాపూర్, ఈస్ట్ బెంగాల్‌లో తరువాత లోరెటొ కాన్వెంట్ స్కూల్, డార్జిలింగ్ పంపారు.
1878	ఫిబ్రవరి **21** - పారిస్ లో శ్రీమాత జననం.
1879	ఇంగ్లాండ్‌కు తీసుకువెళ్ళారు.
1879-1884	మాంచెస్టర్ **(84,** షేక్స్ పియర్ స్ట్రీట్)లో డ్రెవట్స్ కుటుంబ సంరక్షణలో ఉన్నారు. డ్రెవట్స్ ఇంటిలో బోధించేవారు.
1883	'లైట్' మొదటి గేయం వ్రాసారు.
1884	సెయింట్ పాల్ స్కూల్, లండన్‌లో చేరారు.
1887	ఆగస్ట్ - హేస్టింగ్స్‌లో సెలవులు. హేస్టింగ్స్ నుండి తిరిగి వచ్చిన తరువాత **128,** క్రామ్ వెల్ రోడ్ లండన్‌లో లాడ్జింగ్ తీసుకున్నారు.
1889	డిసెంబర్-సెయింట్ పాల్స్ నుండి మెట్రిక్యులేషలో ఉత్తీర్ణత.
1890	జులై - ఇండియన్ సివిల్ సర్వీస్‌కు ప్రొబేషనర్‌గా ప్రవేశం పొందారు. అక్టోబర్ **11,** కింగ్స్ కాలేజ్, కేంబ్రిడ్జి స్కాలర్‌షిప్ పొందారు. కేంబ్రిడ్జిలో ఉన్నప్పుడు ఇండియన్ మజ్లిస్‌లో చేరారు. భారత స్వాతంత్ర్యం గురించి అక్కడ ఉపన్యాసాలు ఇచ్చేవారు. 'హార్మనీ ఆఫ్ వర్ప్యూస్' నాటకం వ్రాసారు.
1892	ఆగస్టు - ఇండియన్ సివిల్ సర్వీస్ తుది పరీక్షలో ఉత్తీర్ణత పొందారు. అక్టోబర్ కేంబ్రిడ్జి - విడిచారు. లండన్‌లో 'లోటస్ అండ్ డ్యాగర్' అనే రహస్య సంఘం ఏర్పాటులో పాల్గొన్నారు. మొదటి 'యోగంలోకి రాకముందు జరిగిన ఆత్మ సంబంధ'

మానసిక అనుభవం, నవంబర్ - గుర్రపుస్వారీ పరీక్షకు, ఉద్దేశపూర్వకంగా హాజరుకానందున ఇండియన్ సివిల్ సర్వీస్‌లో అనర్హత పొందారు.

1892 డిసెంబర్-బరోడా మహరాజా గైక్వాడ్ దగ్గర ఉద్యోగం పొందారు.

1893 జనవరి 12 - ఎస్. ఎస్. కార్టేజ్ ద్వారా ఇంగ్లాండ్ విడిచారు. జిబ్రాల్టర్, పోర్ట్ సయ్యద్, ఏడెన్ మీదుగా ప్రయాణించారు

ఫిబ్రవరి 6 - భారతదేశం అపోలో బందర్, బొంబాయి చేరారు. భారత భూమిపై అడుగిడిన వెంటనే 'విస్తృత ప్రశాంతత' వారిలో అవతరించినది. కొన్ని నెలలపాటు అది అలాగే నిలిచి ఉన్నది.

ఫిబ్రవరి 18 - బరోడా స్టేట్ సర్వీస్ లో అధికారికంగా చేరారు. వారి మొదటి పని భూమి బందోబస్తు శాఖలో ఉన్నది. బరోడాలో వారు గడిపిన మొదటి సంవత్సర కాలంలో వాహన ప్రమాద దుర్ఘటనలో ఆయనలో నుండి దైవాకృతి వెలువడుతున్నట్లు దర్శనం పొందారు. మార్చి, ఏప్రిల్ - మహాభారతం నుండి అనువాద రచనలు.

ఇందుప్రకాష్, బొంబాయికి 'భారతదేశ మరియు బ్రిటిష్ పార్లమెంట్' వ్యాసం ఫ్రెంచ్‌లో

1897 పార్ట్‌టైమ్ లెక్చరర్‌గా బరోడా కళాశాలలో పని ప్రారంభించారు.

1898 కళాశాలలో ఇంగ్లీష్ తాత్కాలిక ప్రొఫెసర్‌గా నియమితులైనారు.

1899 ఇంగ్లీష్ తాత్కాలిక ప్రొఫెసర్‌గా, ఫ్రెంచ్ లెక్చరర్‌గా సేవలందించారు.

1900 కళాశాలలో ఇంగ్లీష్ తాత్కాలిక ప్రొఫెసర్‌గా పని చేసారు.

సి. 1900 మొదటి రాజకీయ కార్యాచరణ, విప్లవ సంస్థలో కార్యం నిమిత్తం వారి సహాయకునిగా బెంగాల్‌కు జతేంద్రనాథ్‌ను పంపారు.

1901 ఏప్రిల్ 17 - బరోడా రాష్ట్రంలో కళాశాల నుండి రెవెన్యూ శాఖకు బదిలీ అయినారు

ఏప్రిల్ 30 - మృణాళిని బోస్, భూపాల్ చంద్రబోస్ పెద్ద కుమార్తెను కలకత్తాలో వివాహమాడారు. తరువాత మృణాళిని ఆయన సోదరి సరోజినితో కలసి నైనిటాల్ వెళ్ళారు.

1902 బెంగాల్‌లో విప్లవ సంస్థ కార్యక్రమాల కోసం, ప్రత్యేకించి 1902 నుండి శ్రీ అరవిందులు తమ సెలవులు వాడుకున్నారు.

డిసెంబర్ - భారత జాతీయ కాంగ్రెస్ అహ్మదాబాద్ సమావేశంలో లోకమాన్య తిలక్‌తో సమావేశం.

1903 మే - ఆగస్టు - గైక్వాడ్‌తో కాశ్మీర్ పర్యటనలో వారి ప్రైవేట్ సెక్రటరీగా పర్యటించారు.

కాశ్మీర్‌లో తక్-ఎ-సులేమాన్ పై 'అనంత శూన్యానుభూతి'ని పొందారు. దానిపై అద్వైత అనే కవిత వ్రాసారు.

1904 గైక్వాడ్ కార్యదర్శిగా పని చేస్తున్నపుడు హుజూర్ కామ్‌దార్‌గా విధుల నిర్వహణ.

1904 యోగం, ప్రాణాయామం ప్రారంభించారు.

1905 జనవరి - కళాశాల వైస్ ప్రిన్సిపాల్ స్థానం పొందారు.

మార్చి 3 - కళాశాల తాత్కాలిక ప్రిన్సిపాల్ అయ్యారు.

అక్టోబర్ 16 - బెంగాల్ విభజన 'నెరవేరిన వాస్తవ'మయ్యింది. విభజనకు ముందు ఆందోళన కాలంలో 'నో కాంప్రమైజ్' మరియు 'భవానీ మందిర్' కరపత్రాలు వ్రాసారు.

1906 ఫిబ్రవరి 19 - ప్రత్యేక సెలవుపై బెంగాల్ వెళ్లారు.

మార్చి 11 - కలకత్తాలో జాతీయ విద్యామండలి ఏర్పాటుకి హాజరైనారు.

జూన్ 19 - బరోడా కళాశాల నుండి జీతం లేకుండా ఒక సంవత్సర సెలవుపై బెంగాల్ తిరిగి వెళ్ళారు.

ఆగస్టు 6 - 'వందేమాతరం' ప్రకటన మరియు సహాయక ఎడిటర్‌గా వందేమాతరంలో చేరారు.

ఆగస్టు 14 - శ్రీ అరవిందులు ప్రిన్సిపాల్‌గా బెంగాల్ నేషనల్ కాలేజ్, కలకత్తా......

1907 ఆగస్టు 23 - బెంగాల్ నేషనల్ కాలేజ్ విద్యార్థులకు ఉపన్యాసం, వందేమాతరం తిరుగుబాటు కేసు తరువాత, శ్రీ అరవిందులు బెంగాల్ జాతీయ పార్టీ నాయకునిగా ముందుకు వచ్చారు.

డిసెంబర్ 27 - రెండవరోజు సమావేశం - శ్రీ అరవిందులు ఇచ్చిన ఆదేశంతో కాంగ్రెస్‌లో విభజన ఏర్పడింది.

1908 జనవరి మాసం బరోడాలో విష్ణు భాస్కర్ లేలే, మహారాష్ట్ర యోగితో సమావేశం, లేలే సూచనలు పాటిస్తూ పూర్తిగా నిశ్శబ్ద బ్రహ్మానుభూతి పొందారు.

వివిధ ప్రదేశాలలో పద్దెనిమిది బహిరంగ ఉపన్యాసాలు.

మే2-వారి సోదరుడు బరీంద్ర నాయకత్వం వహించే తీవ్రవాద కార్యకలాపాల బృందం సంబంధమున్న అలీపూర్ బాంబు కేసులో శ్రీఅరవిందులను రహస్యంగా అరెస్టు చేసారు.

మే 5 - అలీపూర్ జైలుకు తీసుకువెళ్ళారు.

మే 5, 1908 - మే 6, 1909 అలీపూర్‌లో విచారణలో ఉన్న ఖైదీగా ఉన్నారు.

గీత, ఉపనిషత్తులు చదువుతూ, ధ్యానంలో, యోగం అభ్యసించుటలో వారి సమయం గడిపారు. అన్ని చరాచరాలుగా, అన్నింటా ఉన్నవానిగా సర్వాంతర్యామిగా (శ్రీకృష్ణుని) దర్శించారు. శ్రీమాత ఈ అనుభవాన్ని అతిమానస ఏకత్వంగా తెలిపారు.

1909 మే 6 - నిర్దోషిగా విడుదలైనారు.

మే30 - ఉత్తరపారాలో ఉపన్యాసం.

జూన్ 19 - కర్మయోగిన్ మొదటి సంచిక, బెంగాలీ వారపత్రిక, దీనిలో ఎక్కువగా శ్రీ అరవిందులు వ్యాసాలు వ్రాసారు.

వివిధ ప్రదేశాలలో 6 ఉపన్యాసాలు ఇచ్చారు.

ఆగస్టు 23 - ధర్మ మొదటి సంచిక, బెంగాలీ వారపత్రిక, సంపాదకత్వంలో ఎక్కువగా శ్రీ అరవిందులు వ్యాసాలు వ్రాసారు.

అక్టోబర్ 18 - 'దుర్గా స్తోత్రం ' ధర్మలో ప్రచురితమైంది.

1910 ఫిబ్రవరి - కలకత్తా విడచి ఫ్రెంచ్ ఇండియాలోని చందర్ నాగూర్ వెళ్ళారు.

మార్చి 31 - చందర్‌నాగూర్ నుంచి కలకత్తా పయనం.

ఏప్రిల్ 1 - ఎస్ ఎస్ డూప్లెక్స్ ద్వారా ఫ్రెంచ్ ఇండియాలోని పాండిచ్చేరి పయనం.

ఏప్రిల్ 4 - పాండిచ్చేరి రాక, కోమటి చెట్టి వీధి, శంకర్ చెట్టి ఇంటిలో బస.

శ్రీ అరవిందులు తమ నివాసాన్ని చాలా సార్లు మార్చినప్పటికీ పాండిచ్చేరి విడచి వెళ్ళలేదు.

× × × ×

1910 అక్టోబరు ర్యూడ పవిలియన్‌లోని సుందర్‌చెట్టి యింటికి మారారు.

1911 ఏప్రిల్ - ర్యూ సెయింట్ ల్యూయిస్‌లో నూతన లాడ్జింగ్ తీసుకున్నారు (రాఘవన్ హౌస్)

ఆగస్టు 15 మొదటిసారి పాండిచ్చేరిలో శ్రీ అరవిందుల జన్మదిన వేడుకలు.

1912	'పరబ్రహ్మ' సాక్షాత్కారం.
1913	ఏప్రిల్ - ర్యూ దే మిషన్స్ ఎత్రాజార్ (మిషన్ స్ట్రీట్)కు నివాసం మార్పు.
	అక్టోబర్ - ర్యూ ఫ్రాంస్వా మార్థాన్ 9 (గెస్ట్ హౌస్) కు నివాసం మార్పు.
1914	మార్చి 29 - శ్రీమాత, శ్రీ అరవిందుల మొదటి సమావేశం.
	జూన్ 21 - ఆర్య ప్రచురించాలనే నిర్ణయం వెల్లడి.
	ఆగస్టు 15 - ఆర్య మొదటి సంచిక. ది లైఫ్ డివైన్, ది సింథసిస్ ఆఫ్ యోగా, ది సీక్రెట్ ఆఫ్ ది వేదా, ది ఈశా ఉపనిషద్ మొదటి భాగాలు.
1915	ఫిబ్రవరి 21 - పాండిచ్చేరిలో మొదటిసారి శ్రీమాత జన్మదిన వేడుకలు.
	ఫిబ్రవరి 22 - శ్రీమాత ఫ్రాన్స్‌కు పయనం.
1916	శ్రీమాత ఫ్రాన్స్ నుండి జపాన్‌కు పయనం.
1918	డిసెంబర్ 17 - కలకత్తాలో మృణాళిని ఘోష్ మరణం.
1920	ఏప్రిల్ 24 - శ్రీమాత జపాన్ నుండి పాండిచ్చేరికి ఆగమనం.
	నవంబర్ 24 - శ్రీమాత, శ్రీ అరవిందులు నివసించే ర్యూ ఫ్రాంస్వా మార్థాన్‌లోని గృహానికి మారారు.
1921	జనవరి 15 - ఆర్య ఆఖరి సంచిక.
1922	శ్రీ అరవిందుల గృహ నిర్వహణ బాధ్యతను శ్రీమాత చేపట్టారు. క్రమగతమైన సాయంత్రపు సంభాషణ, బృంద ధ్యానాలు ఈ సంవత్సరం నుండి ప్రారంభమైనాయి.
	సెప్టెంబర్ - అక్టోబర్ - శ్రీ అరవిందులు, శ్రీమాత 9, ర్యూ దలా మారీన్ (ప్రస్తుత ఆశ్రమ బ్లాక్ లోని నైరుతివైపు) మారారు.

1926 నవంబర్ 24 - సిద్ధి దినోత్సవం (విక్టరీ డే) కృష్ణ భౌతికంలోకి అవతరించారు.

శ్రీ అరవిందులు సాయంత్రపు సంభాషణలు, అన్ని ఇతర ప్రత్యక్ష సంప్రదింపులు నిలిపివేసారు. వారు పూర్తిగా ఏకాగ్ర సాధనలో నిమగ్నులైనారు. అయితే సంవత్సరానికి మూడు సార్లు 'దర్శనం' ఇచ్చేవారు.

సాధకుల జీవన నిర్వహణలో శ్రీమాతకు అధికారమిచ్చారు. తద్వారా ఆశ్రమమేర్పడింది.

1927 ఫిబ్రవరి 8 - శ్రీ అరవిందులు, శ్రీమాత ర్యూ ఫ్రాంస్వా మార్టాన్‌లోని గృహానికి మారారు. (ప్రస్తుత ఆశ్రమ బ్లాక్‌లోని ఈశాన్య విభాగం) తమ జీవితాంతము అక్కడే గడిపారు.

1928 ది మదర్ ప్రచురణ.

1930-1938 శ్రీఅరవిందులు 1928లో విరమించుకున్న తరువాత శిష్యులతో పరిమితమైన ఉత్తరప్రత్యుత్తరాలు ఈ కాలంలో పెద్ద ఎత్తున ఎత్తున జరిగాయి. వాటిలో చాలా భాగం సేకరించి లెటర్స్ ఆఫ్ యోగా, లెటర్స్ ఆన్ ది మదర్, లెటర్స్ ఆన్ పొయెట్రి, సాహిత్యం, కళ మొదలైనవి ప్రచురించారు.

ఈ సంవత్సరాలలో శ్రీ అరవిందులు వారి కవిత్వంపై ప్రత్యేకించి సావిత్రి కావ్యంపై పనిచేసారు.

1938 నవంబర్ 24 - శ్రీ అరవిందుల కుడికాలికి ప్రమాదం.

సాధకులతో సాధారణ ఉత్తర ప్రత్యుతరాలు నిలిపివేసారు. కొద్దిమంది సాధకులు, వారి పరిచారకులతో వ్యక్తిగత సంభాషణ ప్రారంభమైనది.

1939 ఏప్రిల్ 24 - మొట్టమొదటిసారిగా ఈ రోజున దర్శనమిచ్చారు. తరువాత అది క్రమంగా దర్శన్ డే గా రూపొందినది.

1939-1940	ది లైఫ్ డివైన్ పుస్తక రూపంలో సరిజేత, ప్రచురణ.
1940	సెప్టెంబర్ **19** - **2**వ ప్రపంచ యుద్ధంలో మిత్రరాజ్యాలకు మద్దతుగా శ్రీఅరవిందులు, శ్రీమాత సంయుక్త ప్రకటన. డంకిర్క్ ఖాళీ చేయించుట నుండి శ్రీ అరవిందులు మిత్రదేశాల యుద్ధ ప్రయత్నాల వెనుక వారి ఆధ్యాత్మ శక్తిని ఉంచారు.
1942	మార్చి **31** - సర్ స్టాఫర్డ్ క్రిప్స్, బ్రిటీష్ ప్రభుత్వ ఎమిసరీ ప్రతిపాదనలకు శ్రీ అరవిందులు మద్దతు పలికారు. వాటిలో యుద్ధం తరువాత భారతదేశానికి స్వయంప్రతిపత్తి గల ప్రభుత్వం ప్రతిపాదించారు, యుద్ధసమయంలో భారతదేశ సహాయం కోరారు.
1943	డిసెంబర్ **2** - ఆశ్రమ పాఠశాల ప్రారంభమైనది.
1947	ఆగస్టు **15** - శ్రీ అరవిందుల **75**వ జన్మదినోత్సవాన భారతదేశానికి స్వాతంత్ర్యం. శ్రీ అరవిందుల సందేశం ఆల్ ఇండియా రేడియోలో ప్రసారం చేసారు.
1949	ఫిబ్రవరి **21** - శ్రీ అరవిందుల సందేశంతో ఫిజికల్ ఎడ్యుకేషన్ బులెటిన్ (ఇప్పుడు శ్రీ అరొబిందో ఇంటర్నేషనల్ సెంటర్ ఆఫ్ ఎడ్యుకేషన్ బులెటిన్ గా పిలుస్తున్నారు) మొదటి సంచిక. శ్రీ అరవిందులు వ్రాసిన మరో ఏడు వ్యాసాలు తదుపరి సంచికలలో వచ్చాయి. మదర్ ఇండియా కల్చరల్ రివ్యూ మొదటి సంచిక.
1950	సావిత్రి మొదటి భాగం పుస్తక రూపంలో ప్రచురణ. డిసెంబర్ **5** - మహాసమాధి. శ్రీ అరవిందులు వారి శరీరం నుండి ఉపసంహరించుకున్నారు.

డిసెంబర్ 9 - శ్రీ అరవిందుల పార్థివ దేహాన్ని ఒక పేటికలో ఉంచి ఆశ్రమ పెరటిలో సమాధిగావించారు.

1951 సావిత్రి రెండు, మూడు భాగాల ప్రచురణ.

ఏప్రిల్ 24 - శ్రీ అరొబిందో యూనివర్శిటీ సెంటర్ (ప్రస్తుతం శ్రీ అరొబిందో ఇంటర్నేషనల్ సెంటర్ ఆఫ్ ఎడ్యుకేషన్‌గా పిలుస్తున్నారు. ప్రారంభోత్సవ సమయంలో శ్రీమాత అధ్యక్షత వహించారు.

1956 ఫిబ్రవరి 29 - అతిమానస అవతరణ.

1962 శ్రీమాత పై గదులలోనే ఉండసాగారు.

1968 ఫిబ్రవరి 28 ఆరోవిల్లి శంఖుస్థాపన.

1972 ఆగస్టు 15 - ప్రపంచవ్యాప్తంగా శ్రీ అరవిందుల శత జయంత్యుత్సవ వేడుకలు ముప్పై సంపుటాలలో వారి పూర్తి రచనల ప్రచురణ.

1973 నవంబర్ 17 - శ్రీమాత మహాసమాధి.


నవంబర్ 20 - శ్రీమాత పార్థివ దేహాన్ని శ్రీ అరవిందులకు పైన విడిగా అరలో ఉంచారు.

అవతారం కష్టాలు, ఇబ్బందులు అన్నీ బూటకమైనవని, ఆపాదించబడినవని అనాలంటే అనగలను. అవి అవాస్తవమైనవి అయితే అవి ఇతరులకు గాని లేదా ఏదైనా వాస్తవ ప్రభావం కొరకుగాని ఎటువంటి విలువ కలిగియుండవు. ఇతరులకు లేదా ఏదైనా వాస్తవ ప్రభావం వాటికి లేకపోతే అవి పూర్తిగా అసంబద్ధమైనవి, అవాస్తవమైనవి, అర్థంలేనివి. దైవం అతని కోసం కష్టాలు లేదా ఇబ్బందులు పడనవసరం లేదు. అతను వీటినన్నింటినీ అనుభవిస్తే ప్రపంచ భారాన్ని మోయుటకు, ప్రపంచం, మానవాళికి సహాయ పడుటకు మాత్రమే. ఈ కష్టాలు, ఇబ్బందులు ఏవైనా సహాయకారి అయితే అవి తప్పనిసరిగా వాస్తవమైనవి కావాలి. ఒక బూటకం లేదా అసత్యం అయినవి ఏ విధంగాను సహాయం చేయవు. అవి తప్పనిసరిగా మానవుల కష్టాలు, ఇబ్బందుల మాదిరిగా వాస్తవమై వుండాలి. దైవం వాటిని భరిస్తాడు. అదే సమయంలో వాటి నుండి బయటపడే మార్గాన్ని చూపుతాడు. లేనిచో మానవ నైజంపట్ల అతని భావనకు ఏ విధమైన ప్రయోజనం మరియు విలువ వుండదు. అటువంటి సరళమైన, కీలకమైన అంశాన్ని మీరు అర్థం చేసుకొనలేక పోవుట లేదా అంగీకరించుటను నిరాకరించుట చాలా విచిత్రంగా వుంటుంది. అవతారం దాని నుండి పూర్తి అర్థం తీసివేసి అవతారాన్ని అంగీకరించుట వలన ఏమి ప్రయోజనం?

CWSA 35:417

శ్రీ అరవిందులు

అనువాదం - హోతా ఈశ్వరకృష్ణ
9866757576



Flower on the Cover:

Avatar-the Supreme Manifested in a Body upon Earth

The pink lotus is the flower of Sri Aurobindo.

(Significance and explanation of the flower given by the Mother)

Botanical name: Nelumbo nucifera

Common name: Sacred lotus, East Indian lotus

Vol. 51, No. 8
August 2021


Date of Publication:
1st August 2021

Registered: PY/41/2021-23
TN/PMG/(CCR)/ WPP No. 473/2021-23

AKHILA - Akhila Bharata Patrika (Telugu)

Registered with the Registrar of Newspapers for India: No. 23593/72 (monthly)

Matter shall reveal the Spirit's face. — Sri Aurobindo



Sachchidananda

Strong and pure, it stands erect with its creative power

(Significance and explanation of the flowers given by the Mother)

Owner: Sri Aurobindo Society
Printer: Swadhin Chatterjee for Sri Aurobindo Ashram press
Publisher: Pradeep Narang for Sri Aurobindo Society
Published from: Society House, 11 Saint Martin Street, Puducherry - 605001
Printed from: Sri Aurobindo Ashram Press,
No. 38, Goubert Avenue, Puducherry - 605 001, India
Editor: K. V. Rao

Single copy Rs. 30 **Annual Subscription Rs. 200 (in India)**


A Monthly Published by

SRI AUROBINDO SOCIETY-605001

అఖిల

అఖిల భారత పత్రిక

సెప్టెంబరు 2021



జంతు ప్రపంచం

(జంతువులపై మదర్)

విషయ సూచిక

సంపాదకీయం :

జీవితం యెడల మానవజాతికి, మానవుడు సమస్తానికీ కేంద్రమనే ఒక గట్టి దృక్పథం వుంది. భువి వనరులపై కేవలం దాదాపు పూర్తిగా హక్కు వున్న అత్యున్నత, అత్యుత్తమ జాతి మనమేనని నమ్ముతున్నాం. భువిపై వున్న సమస్త యితర వస్తువులు, జీవులు కేవలం మనకు సేవజేయడానికి, మనకు సుఖాన్నివ్వడానికే వున్నాయని కూడా మనం నమ్ముతున్నాం. మనమే కేంద్రమనీ, భగవంతుడు సైతం కేవలం మన అభిలాషలు, వాంఛలు నెరవేర్చడానికి, సంతృప్తి పరచడానికే వున్నాడని నమ్ముతున్నాం. ఈ అజ్ఞానం, పొగరుబోతుతనం పృథ్విని అధికంగా కొల్లగొట్టడానికి దారితీసాయి, అప్పుడప్పుడు, తీవ్రమైన విధానాల ద్వారా ప్రకృతి సరిదిద్దవలసిన, మనిషి తయారు చేసిన అసమతుల్యతలకు, క్షుద్రతలకు దారితీసాయి. జంతువులకు వృక్షాలకు, మొక్కలకు కూడా జీవించే హక్కున్నదని గ్రహించవలసిన సమయం బహుశా వచ్చిందేమో, మనకంటే అధికంగా గాకపోయినా మనలాగానైనా దైవంతో ప్రేమించబడే జీవులుగా వాటిని ఆదరించవలసిన సమయం బహుశా వచ్చిందేమో. జంతుజీవనాన్ని యధార్ధరీతిలో అర్ధం చేసుకొనడానికి, అలాగే, జంతువుల యెడల దివ్యమాతకు గల ప్రేమకు సంబంధించి ఉత్తేజం కలిగించే కథనాలకు యీ సంచిక అంకితం చేయబడింది.

అనువాదం : కె.వి రావు

9849929254



మహాలక్ష్మి - సర్వజీవుల అమృతమయి ప్రియమాతా ఇది నాకర్థంకావడం లేదు, “ఈ మహాలక్ష్మి శక్తికి మించి మూర్తీభవించిన జీవుల హృదయానికి ఆకర్షీయణమైన దివ్యశక్తి ఏదీ లేదు.”

అంటే మానవులు, మరొకవిధంగా చెప్తే భువిపై మానవులు భువిపై జీవులన్నీ అంటే... జంతువులన్నీ కూడా అని అర్థం. శ్రీమాత జంతువులను చాలా ఎక్కువగా ఆపేక్షిస్తారు, అవి కూడా శ్రీమాతను ప్రేమిస్తాయి, క్రూర మృగాలు సైతం వారితో సాధుత్వాన్ని ప్రదర్శిస్తాయి, అందుకే ‘మానవులకు’ బదులుగా దేహధారులైన జీవులు భువిపై శరీరంతో ఉన్న జీవులు అనే పదాన్నుపయోగించారు.

CWM 1 : 367

శ్రీమాత

జంతుజాతి

అంతరాత్మిక మౌలికాంశం

శ్రీ అరవిందులు : సృష్టిలో తానే గొప్ప జీవిననుకోవడం మనిషి అజ్ఞానమే. చాలా కుక్కలలో మనుషులకన్నా చురుకైన చైత్య పురుష ఉంటుంది. జంతువులు వ్యక్త పరచే ప్రేమలో అంతరాత్మిక మూలకం ఉందని నేను చెప్తే మీరు నమ్ముతారా? మన పిల్లినే తీసుకో "బిగ్‌బోయ్" కొరికి ముద్దాడితే అది భౌతిక ప్రేమ, బిడ్డను ప్రేమిస్తే ప్రాణికం, మిమిని ప్రేమిస్తే ఉద్వేగపూరితం, భావోద్వేగం, గర్లీని ప్రేమిస్తే అంతరాత్మికం.

శిష్యుడు : అలాంటప్పుడు సృష్టిలో మనిషినే ఉన్నత జీవి అని పరిగణిస్తారెందుకు?

శ్రీ అరవిందులు : అలా అనుకోవడం మనిషి అహంకారపు అజ్ఞానమే. అతనిలో దివ్యజీవితం పరిణామం చెందే అవకాశం ఉంది కాబట్టి గొప్ప. అతని మనస్సు అభివృద్ధి చెంది ఆ మనస్సే చేతన పరిణామానికి నాంది కావున ఉన్నతజీవి. కానీ మనిషి మానసిక జీవి పరిణామానికి ఆ మనస్సునే వాడాడు. ఖచ్చితంగా మనస్సుంది కాబట్టి పాశవికానికి కూడా అంతులేని సామర్థ్యం ఉంది. అందుకు మనస్సు సహాయాన్నదించాడు. పిశాచి కూడా మనిషంత చెడ్డదిగాదు, ఆ మనస్సుతోనే అతని సేవలను ప్రాణిక అస్తిత్వానికందించినప్పుడు అతని మనస్సుతో పిశాచి కూడా అంతకంటే చెడుగా ఉండలేదు.

శిష్యుడు : దైవిక, పైశాచికమైన రెండు మార్గాల్లో కూడా అంతులేని సంభావ్యతలు !

శ్రీఅరవిందులు : తీరా చూస్తే, నీవనుకున్నట్లు పెద్ద తేడా ఏముంది? జంతు శరీరానికి మనిషి శరీరానికి పెద్ద తేడా ఏముంది? జాగ్రత్తగా పరిశీలిస్తే, తోకను వదిలేశావు, నాలుగు కాళ్ళపై నడిచే బదులు రెండు మాత్రమే ఉపయోగిస్తున్నావు, మిగతా రెండు, చేతులుగా మారాయి. అక్కడక్కడా మెదడులో ముఖ్యమైన స్వల్ప మార్పులు జరిగినవి. కొమ్ములను రోమాలను వదలివేసావు.

శిష్యుడు : అందరూకాదు, కె.కు చాలా బొచ్చు ఉన్నది (నవ్వులు)

శ్రీఅరవిందులు : చూడు ! మనిషికి, జంతువుకి మధ్య అగాధాన్ని సృష్టించేంత గొప్పది కాదు భౌతిక మార్పు.

(ఎ.బి. పురాని శ్రీ అరవిందుల వారి సాయంకాలపు సంభాషణలు, రెండవ ముద్రణలు, మానసిక శాస్త్రము, పేజి 238 : 239)

> అంతరాత్మికమైన దానిలో వున్న దైవ సన్నిధియే బిడ్డలో వుండే చిన్ని యధార్ధ వస్తువు. మొక్కల్లో జంతువుల్లో కూడా ఉంది మొక్కల్లో సచేతనంగా లేదు. జంతువుల్లో చేతనావంతంగావడం మొదలౌతుంది. పిల్లల్లో చేతన చాలా యెరుకతో ఉంటుంది.
>
> *CWA 426* శ్రీమాత

జంతువుల సంభాషణలో సమాచార ఆదాన ప్రదానాలు

శ్రీ అరవిందులు : జంతువులు ఆలోచించలేవు, తర్కించలేవని మనుషులంటారు. అది ఎంత మాత్రమూ నిజముకాదు. వాటి ప్రజ్ఞ జీవితావసరాల నిమిత్తము ఒక పరిధిలో మాత్రమే పనిచేయడానికి పరిణితి చెందింది. వాటికి అభివృద్ధి చెందని నిగూఢ సామర్ధ్యాలున్నవి.

పిల్లులకు వాటి స్వంత భాష వాటికుంది. రకరకాల సందర్భాలలో రకరకాల శబ్దాలు చేస్తుంటాయి. ఉదాహరణకు తల్లిపిల్లి ఒక పెట్టె వెనుక పిల్లలు ఉంటే ఒక రకమైన శబ్దం, లయతో మ్యావ్ అంటాయి. అప్పుడు పిల్లలు ఆ స్థలం నుండి తల్లి తిరిగి వచ్చేవరకు కదలకూడదని అర్ధం చేసుకుని అవి కూడా అదే శబ్దాన్ని తిరిగి చేస్తాయి. తెలివి తక్కువగా ఉండే గాడిదలు కూడా కొన్నిసార్లు అసాధారణమైన తెలివితో ఉంటాయి. ఒకసారి గేటు మూసివేసి కొన్ని గుర్రాలను, గాడిదలను కలిపి నిర్బంధించితే ఎలా బయటకు వస్తాయో తెలుసుకోవడానికి ప్రయత్నించగా గుర్రాలు నిస్సహాయంగా నిలిచివుండగా గాడిద గొళ్ళాన్ని పైకెత్తి గేటు తెరచుకొని వెళ్ళింది. మన ఆశ్రమంలో శ్రీమాత పిల్లి చిక్కూ అసాధారణమైన తెలివిగలది. ఒకరోజు గదిలోనే ఉండిపోయింది. శ్రీమాత కిటికీ ఏవిధంగా తీశారో అదే విధంగా కిటికీ

తీయడం కనుగొన్నది. చిక్కా శ్రీమాతను ఎంత జాగ్రత్తగా గమనించినదనే దాని కదే నిదర్శనం.

ఆడకుక్క ఒకటి ఉండేది, మొదటి అంతస్తులో అద్దెకుండే వారు దానిని వదిలేసి వెళ్ళారు. ఒకరోజు తలుపు తాళం వేశారు. తలుపు తీసుకోవడానికి చాలా అసాధ్యమనిపించింది. నెమ్మదిగా ఆలోచించసాగింది. "లోపలికి ఎలా వెళ్ళాలా? అని అది కూర్చున్న ధోరణి చూస్తుంటే కళ్ళు తల స్పష్టంగా చెప్తున్నాయి ఆలోచిస్తున్నట్లుగా. ఒక్కసారిగా పైకిలేచి తనకు తానే, 'ఓహో' బాత్‌రూమ్ తలుపు తీయడానికి ప్రయత్నిస్తానని ఆ దిశగా వెళ్ళింది తలుపు తెరుచుకొని లోపలికి వెళ్ళింది.

యూరోపియన్లు మనిషికి జంతువుకు మధ్య చాలా తేడా ఉందని చెప్తారు. ఒకే ఒక తేడా జంతువులు భావాల నేర్పరచుకోవు. వేదాంతుల్లాగా వ్రాయలేవు, చదువలేవు.

యన్ : అది యోగం కూడా చేయలేవు.

శ్రీఅరవిందులు : ఆ విషయం నాకు తెలియదు. నేను, మదర్ కలసి ఒకసారి ధ్యానం చేస్తుండగా ఒక పిల్లి వచ్చింది. అది వింతగా ప్రవర్తిస్తున్నవని గమనించాం. అది సమాధిలోనికి పోయి దాదాపు శరీరాన్ని విడిచి వేసి, చనిపోయే స్థితిదాకా చేరి ఆకస్మికంగా తిరిగి స్పృహలో కొచ్చింది. అది దేన్నో తనలోనికి తీసుకొనడానికి ప్రయత్నిస్తున్నదనేది, దీని వల్ల స్పష్టమైంది.

శ్రీ అరవిందులతో సంభాషణలు : 223-224

దివ్య విస్ఫులింగం (నిప్పురవ్వ)

ప్రతి జంతువుకూ చైత్యపురుష ఉంటుందని ఎలా తిరస్కరించలేమో అలా ప్రతి మనిషికి చైత్యపురుష ఉంటుందని ఎవరూ చెప్పలేరు. మనిషి దగ్గరగా నివసించే జంతువులకు దాని ఆరంభాలుంటాయి. కొంతమంది మనుషులలో అనాగరికులకన్నా ఎక్కువ ఉండదని చూస్తూ ఉంటాము. ఇక్కడుకూడా సమంచేయడానికి ప్రయత్నం బాగానే ఉన్నది. మొత్తానికి మానవదశలోనే యథార్థ చైత్య పురుష స్థితి ప్రారంభ

మౌతుంది. కాథలిక్కు మతము అందుకే మనిషికి మాత్రమే ఒక అంతరాత్మ ఉంటుందని చెప్తుంది. చివరకు చైత్య పురుష పూర్తి స్థాయి కెదిగి పైనుండి దిగివచ్చే జీవి, ఒక అధిష్టాన దేవతను కలసి ఆతనితో యేకం కాగలదు. ఇది మనిషిలో మాత్రమే సాధ్యపడుతుంది.

CWM 3 : 151

చాలామంది ఆలోచించడం ఆరంభించినప్పుడే "చేతన" వుంది అంటారు. ఆలోచన చేయలేనలేప్పుడు చైతన్యం లేనట్లుగా అనుకొంటారు. ఆలోచన లేనప్పటికీ మొక్కల్లో పరిపూర్ణ చేతన ఉంటుంది. చేతనను వ్యక్తీకరించే, కచ్చితమైన భావోద్రేకాలు వాటికున్నాయి. కానీ ఆలోచించవు. జంతువుల్లో ఆలోచన మొదలైతే వాటి ప్రతి చర్యలు చాలా క్లిష్టంగా ఉంటాయి. కానీ మొక్కల్లో, జంతువుల్లో చైతన్యం ఉ ంటుంది. ఆలోచన లేకుండానే ఎవరైనా చైతన్యాన్ని మేల్కొలుపవచ్చు.

CWM 4 : 240-241

జాతుల ప్రధాన జాతి

కొన్ని మార్లు జంతువుల్లో తీక్షణ అంతరాత్మిక సత్యం ఉంటుంది. సహజంగా శిశువులో జంతువు కన్నా చైత్య పురుష ఎక్కువగా ఉంటుందని నేను నమ్ముతాను. ఈ విషయాన్ని తెలుసుకోవడానికి ప్రయోగం చేస్తే జంతువులలో కన్పించే అణుకువ మానవులలో అరుదుగా కనిపిస్తుందని నేను నొక్కి చెప్తాను. ఉదాహరణకు పిల్లులు, నేను ఎక్కువగా పిల్లులను అధ్యయనం చేశాను. అవి అద్భుత జీవులు. కొన్ని వాటి పిల్లలకోసం ఎంతో త్యాగం చేస్తాయి. తల్లి ప్రేమ గూర్చి మనము అదేదో మానవ హక్కులా ఎక్కువ మాట్లాడతాం.

తల్లి పిల్లి సాధారణ మానవీయతనధిగమించిన స్థాయిలో ప్రేమ వ్యక్తీకరిస్తుంది. పిల్లులు వాటికి సరిపడా ఆహారం తీసుకునే వరకూ ఆహారాన్ని ముట్టని తల్లి పిల్లిని చూశాను. మరొక పిల్లి పిల్లలు ఒంటరిగా ఉంటాయోమోనన్న భయంతో 8 రోజుల వరకూ ప్రక్కనే ఉంటుంది, మరొకటి యాభైసార్లు గోడపై నుండి కిటికీ మీదకు ఎలా దూకాలో చాలా శ్రద్ధతో, ప్రజ్ఞతో నేర్పిస్తుంది. అది నిరక్షరాస్య స్త్రీలలో లేని

నైపుణ్యం, ఎందుకిదంతా? ఎందుకంటే వాటికి ఆలోచన లేదు. అదంతా సహజ స్వభావమే. సహజ ప్రవృత్తి అంటే ఏమిటి? జాతులలో ఉండే దివ్య ఉనికే. జంతువులలో చైతన్యము సామూహికము, వ్యక్తిగతము కాదు.

మనుషులు చాలా గొప్పగా, గర్వంగా అనుభూతి చెందే ప్రతిచర్యలూ, భావావేశాలు, ప్రభావాలు, భావోద్వేగాలు జంతువులలో చూశాను. తేడా ఏమిటంటే జంతువులు వాటిగురించి మాట్లాడవు, వ్రాయవు. అందుకు మనం వాటిని తక్కువగా చూస్తాము, వాటి అనుభూతులను పుస్తకాలలో వ్రాసి వాటితో మనలను ముంచెత్తవు.

CWM 427 : 28

జాతుల ఆత్మ

జంతువుల్లో సూక్ష్మ జ్ఞానము మనుషులలో కన్నా ఎక్కువ పరిపూర్ణంగా ఉంటుంది. ఉదాహరణకు మనిషి జాడను కుక్క కనుగొనగలదని నేను గట్టిగా చెప్తాను. సర్పిలాకారం లేదా వక్రంగా ఉన్న పరిణామ రేఖలో జంతువులు ఆత్మతో అనుసంధించబడినవి. జాతుల ఆత్మకు విధేయులై ఉన్న ప్రత్యేక గుణం చీమలు తేనెటీగలలో కన్పిస్తుంది. జంతువులలో సహజ ప్రవృత్తి అంటే జాతులు ఆత్మకు విధేయులై ఏంచేయాలి ఏంచేయకూడదని ఎప్పుడూ తెలిసి వుండడం మీకు తెలుసు. ఇలా ఎన్నో ఉదాహరణలు. పచ్చిక బయళ్లలోని ఆవు ; చుట్టూ తిరుగుతూ అరుస్తూ, వాసన చూస్తూ ఒక్కసారిగా నాలుక బయటకు లాగి కొంత గడ్డి పరకలను తీసుకుంటుంది. మరోమారు ఇటూ అటూ తిరిగి వాసన చూసి, మరొక గడ్డి దుబ్బును తీసికొంటుంది, ఈ విధంగా ఆ ప్రక్రియ కొనసాగుతుంది. ఇలాంటి స్థితిలో ఆవు విషపూరితమైన గడ్డి తింటుందని ఎవరైనా అనుకోగలరా? గోశాలలో ఉన్న ఆవు ముందు గడ్డి ఉంటే మనిషికి విధేయులవడం వలన (క్షమించండి నన్ను) దాని సహజ ప్రవృత్తి కోల్పోయి దానితో సహా విషపూరిత గడ్డి తింటుంది. అలాంటి సంఘటనలు ఇది వరకే మూడు ఉన్నవి. విషపూరిత గడ్డితిని మూడు చనిపోయినవి. మనిషి ఆధిపత్యం కోసం అన్ని జంతువుల మాదిరిగానే దురదృష్ట జంతువులకూ గౌరవం ఉంది. (నిజమని తెలుపుటకు వీలుకాదు) అతడు విషపూరిత గడ్డి తినమంటే

తింటుంది ఆవుకే వదిలేస్తే! దానికి జాతుల ఆత్మకు మధ్య ఎలాంటి అంతరాయం లేకుంటే, ఎప్పటికీ అలా చేయదు. మనిషికి దగ్గరగా నివసించే అన్ని జంతువులూ వాటి సహజ ప్రవృత్తిని పోగొట్టుకుంటాయి. సౌకర్యంగా మనిషి ఆహారం నీడ యిస్తున్నాడనే గొప్ప భక్తి భావనతో ఉంటాయి. మనిషి చెప్పినట్లు చేయకపోతే కొడతాడేమోనన్న భయం.

జంతువులు వాటి సామర్థ్యాన్ని పోగొట్టుకుంటాయనేది విచిత్రం. కుక్కలు, ప్రత్యేకంగా కావలి కుక్కలు మనుషులకు దూరంగా గుంపులుగా నివసిస్తే స్వతంత్ర భావాన్ని కలిగి ఉంటాయి. (యజమానిని తరచుగా చూడనప్పటికీ ఎవరో తెలుస్తుంది ఎప్పటికప్పుడు యింటికి వస్తుంది) దానిని పాముకాటు వేస్తే ఒక మూలగా కూర్చుని పూర్తిగా కోలుకునే వరకూ నాకుతూ, అవసరానికి తగినట్లుగా ఉంటుంది. అదే కుక్క మనిషితో సహజీవనం చేస్తున్నప్పుడు పాముకాటువేస్తే నెమ్మదిగా మనిషిలాగా ప్రాణం విడిచిపెడుతుంది.

CWM 4 : 236-37

జాతుల సహజ ప్రవృత్తి

జాతులు సహజ ప్రవృత్తిని తమ కార్యకలాపాలను నియంత్రించేందుకు, మంచికోసం మాత్రమే ఉపయోగిస్తాయి. తెలిసి గాక సహజంగా సహజ స్వభావాలకు నిబద్ధులై జీవిస్తాయి. అన్ని జాతులు అలాగే ఉంటాయి. కారణం ఏదైనా ఆ జంతువులు స్వేచ్ఛగా జీవిస్తాయి. ఇంతకు ముందు అనుకున్నట్లుగా మనిషితో నివసించేవి తమకే, తమ సహజ స్వభావానికే విధేయులవ్వడానికి బదులుగా - అపసవ్యమై జాతిగుణాలను పోగొట్టుకుంటాయి. ఏదైనా జంతువు మానవ ప్రభావానికి లొంగక, స్వేచ్ఛ, సహజత్వాని కవకాశమిస్తే తగిన జీవిగా స్వభావానికి కనుగుణంగా మంచికోసమే జీవిస్తాయి. సహజంగా అది మిగతా అన్నీ జాతులతో ఎప్పుడూ యుద్ధం చేస్తూ ఉంటుంది. కానీ దానికై అదే ఎప్పుడూ తెలివి తక్కువగా ప్రవర్తించదు. అపసవ్యము, తెలివితక్కువ తనము మానవజాతి చేతనలో ప్రారంభమౌతుంది.

CWM 9 : 102

ఇప్పుడు కన్పించని మనిషిలా నడచిన తోకలేని కోతి


అవును, మొట్టమొదటగా జంతువులను మొక్కలనుండి వేరు చేయడం బహు కష్టం. దాదాపుగా చైతన్యంలేదు. నీకు తెలుసనుకుంటాను, తెలియదా జంతుజాతులన్నీ ఉన్నత జీవులు సైతం తెలివిగా ఉంటాయి. పూర్తి స్వతంత్ర స్వభావులై ఉంటాయి. చైతన్యంతో అద్భుత మేధాశక్తి కలిగి ఉంటాయి. ఉదాహరణకు ఏనుగులు, ఏనుగులు అద్భుత ప్రజ్ఞాజీవులని చాలా కథలు కూడా తెలుసు. అత్యంత గ్రహణశక్తి వాటికున్నది. ఈ పురోభివృద్ధిలో ఆకస్మికముగా మనము విలుప్తమైన జాతుల నుండి పరిణామం చెందాము. వాటి అవశేషాలు కనుగొనబడినాయి. కోతిలా లేదా కోతిలా అనిపించే కోతికి మధ్య జంతువులు-దగ్గరగా ఒకే విధంగా మనకు తెలిసిన కోతిలా గాక-ఇంతకు మునుపే రెండు కాళ్ళతో నడిచే జంతువు-అక్కడ నుండి మనం మానవ దశకు చేరాము.

CWM 9 : 212

శ్రీమాత

అనువాదం : జె. పద్మావతి

9295608568





ఆమెలోని దివ్యశక్తి భూమిపై అధో మానవస్థాయి జీవజాలాన్ని తనవైపు ఆకర్షించింది.

ఆమె తన ఆత్మ విస్తారతకు, స్వేచ్ఛాపూరిత ఆనందానికి పశుపక్ష్యాదుల, పుష్ప వృక్షాల తీవ్ర ఆకాంక్షతో కూడిన అద్భుత జీవితాలను కలుపుకుంది.

అవి సరళ హృదయంతో ఆమెకు ప్రతిస్పందించాయి.

మనిషిలో అస్పష్టంగా కలతపెట్టే అంశం కొంత నివసిస్తూ వున్నది;

దానికి తెలిసినప్పటికీ పతనానికి చెందిన అంధ అజ్ఞానాన్ని ఎంపిక చేసుకుంటూ దివ్యకాంతికి దూరంగా మళ్ళుతుంది.

సావిత్రి : 366 శ్రీ అరవిందులు

మానవుడు, జంతుజాతి

నిరంతర సమస్య

కొంతకాలం క్రితం నాకు జంతుజీవితంతో ఏకతానుభవం వుండేది. జంతువులు మనలను అర్థం చేసుకోవన్నది నిజం. వాటి చైతన్యం ఎలా వ్యవస్థీకరించబడి వుంటుందంటే వాటిని మనం పూర్తిగా పట్టించుకొనని విధంగా వుంటుంది. నాకు పిల్లులు, కుక్కల వంటి పెంపుడు జంతువుల గురించి తెలుసు, ప్రత్యేకంగా మనల్ని అర్థం చేసుకొనే చైతన్యం కోసం యౌగిక కృషి చేసే పిల్లుల గురించి తెలుసు. జీవించే జీవితాన్ని, చేసే పనిని గమనించినప్పుడు మనం వాటికి అర్థం అవ్వము, కానీ యౌగికి కృషి, మనల్ని మనలాగ చూడగ మన వలన అవి బాధ పడతాయి. వాటికి మనం ఎప్పటికీ ఒక జటిల సమస్యగానే ఉంటాము. కేవలం వాటి చైతన్యంలోని ఒక చిన్న భాగం మాత్రమే మనలను అనుబంధించుకుని వుంటుంది. మనం అతి మానస ప్రపంచం వైపు చూడటానికి ప్రయత్నించడం అదే విధంగా వుంటుంది. కేవలం చైతన్యానికి చెందిన అనుబంధం నిర్మితమైనపుడు మాత్రమే మనం దానిని చూడగలం. అప్పుడు కూడ మన అస్తిత్వంలో పరివర్తనకు గురైన భాగం మాత్రమే దానిని అదిగా చూడగల సామర్థ్యం కలిగి వుంటుంది. లేకుంటే ఈ రెండు ప్రపంచాలు జంతుప్రపంచం, మానవ ప్రపంచంలా వేరుగానే వుండి పోతాయి.

శ్రీమాత శిష్యునితో సంభాషణలు : ఫిబ్రవరి 3, 1958

విషాద సమయంలో వ్యవహరించే తీరు

ఇటీవల కాలంలో నేను దీనిని జాగ్రత్తగా గమనిస్తూవచ్చాను. ఒకే రకమైన సంఘటన మనుష్యులకు జరిగినపుడు, జంతువులకు జరిగినపుడు రెండింటి మధ్యన భేదాన్ని చూశాను. జంతువులు దానిని శోకంగా తీసుకోకపోవడాన్ని స్పష్టంగా తెలుస్తుంది. మనుష్యులతో అనుబంధంలోకి వచ్చినవి తప్ప : కానీ అది వాటి సహజ స్థితి కాదు, అది మధ్యంతర స్థితి. అవి మనిషికి జంతువుకు మధ్యన మధ్యంతర జీవులు... మనుష్యుల నుండి అవి నేర్చుకునే మొదటి విషయాలు వారి లోపాలు - లోపాలనేవి ఎప్పటికీ సులభంగా నేర్చుకునేవి కనుక - అవి ఏమీ లేకున్నా తమను తాము దు:ఖితం చేసుకుంటాయి.

CWM 10 : 147

సామరస్యతను అన్వేషించడం

నిజమైన జంతువులు ఇంకా మంచివిగా వుంటాయి. అలాగే అవి తమలో తాము ఇంకా ఎక్కువ సామరస్యంతో వుంటాయి. మనుష్యులలాగ అవి ఘర్షణ పడవు. అవి తమను తాము ఎక్కువ చేసుకుని కొన్నింటిని తక్కువగా పరిగణించి దూరం పెట్టవు.

జంతువులు మనముండే విధంగా అసలు దు:ఖంగా వుండవు. శ్రీఅరవిందులు అన్నట్లుగా కేవలం మనుష్యులతో జీవించడానికి కొన్ని తప్ప. కుక్కలకు పాపము, నేరము అనే అలవాటైన జ్ఞానముంటుంది. ఇది ఎందుకంటే వాటి మొత్తం ఆకాంక్ష మనిషిలాగ అవ్వాలనే వుంటుంది. వాటికి మనిషే దేవుడు-అప్పుడు వాటిల్లో కపటము, అసత్యము వుంటాయి. కుక్కలు అబద్ధ మాడతాయి. మనుష్యులు దానిని ఇష్టపడతారు; "అవి ఎంత తెలివైనవి" అంటారు. కానీ అవి తమ దివ్యత్వం కోల్పోయాయి.

CWM 15 : 347-48

దారి తప్పడం ఒక మానవ జబ్బు

దారితప్పడం అన్నది మానవుడికున్న ఒక జబ్బు. ఇది జంతువులలో చాలా అరుదుగా కనిపిస్తుంది, అది కూడ అవి మనుష్యులకు దగ్గరగా వుంటాయి గనుక అతడి తప్పుడు నడకతో అవి కలుషితమవుతాయి.

ఉత్తర ఆఫ్రికాలోని అల్జీరియాలో ఒక కోతిని పెంచుకున్న కొంతమంది అధికారుల గురించిన కథ ఒకటి వుంది. ఆ కోతి వారితో పాటే నివసించేది ఒకసారి రాత్రి భోజన సమయంలో వారికొక వింత ఆలోచన కలిగింది. ఆ కోతికి తాగడానికి మద్యం ఇచ్చారు. ఆ కోతి మొదట దానిని ఇతరులు త్రాగడం చూసింది, అది దానికి కొంత ఆసక్తికరంగా కనిపించింది, ఒక గ్లాసు మొత్తం మద్యం త్రాగింది. ఆ తర్వాత కోలుకుంది. కొంతకాలం తర్వాత మళ్ళీ ఒకసారి ఆ కోతిని, ఆరోగ్యంగా వుంది గనుక రాత్రి భోజన సమయంలో అనుమతించారు. ఎవరో ఒకరు ఒక గ్లాసు మద్యమును దాని ముందుంచారు. దానిని తీసుకుని ఎంతోకోపంతో తనకు గ్లాసు ఇచ్చిన తల మీద దానిని పోసింది... దీనిని బట్టి మనిషికన్నా అది తెలివైనదని ఋజువుచేసింది.

CWM 9 :101

జంతువులలో ప్రేమ

మనుష్యుల పట్ల, జంతువులు ఎటువంటి ప్రేమను కలిగివుంటాయి?

దైవానికి తెలివిలేని మనుష్యులెలాగో ఇదీ అలాంటిదే. ఇది ఆరాధనతో, విశ్వాసంతో, రక్షణకు చెందిన ఒక జ్ఞానంతో తయారయి వుంటుంది. ఆరాధన : ఇది యధార్ధంగా ఎంతో అందమైనదిగా కనిపిస్తుంది. దానికి కారణం వుండదు: చెప్పాలంటే అప్రయత్నంగా హృదయంలో ఆరాధన కలిగేది. ఉదాహరణకు కుక్కలలో హృదయంలో ఆరాధన తక్షణమే కలుగుతుంది. ఉదాహరణకు కుక్కలో ఇది అధిక స్థాయిలో వుంటుంది : కొంత ఆవశ్యకత, ఆధారపడటమనే భావనతో వుంటుంది. ఇది ఎలా అంటే నాకు ఆకలయినపుడు నన్ను చూసుకునే ఆ వ్యక్తి తినటానికి ఆహారమిస్తాడు, వాతావరణం సరిగాలేనపుడు నిలువనీడనిస్తాడు. ఇది అంత మంచి విషయం కాదు. దురదృష్టవశాత్తు ఇది ఒక రకమైన భయంతో మిళితమయినదని అనుకుంటున్నాను-(ఇది పూర్తిగా మనిషి తప్పుగా పరిగణిస్తాను) ఆధారపడటమనే భావన, ఒక రకమైన భయం కొంత, ఎంతో బలమైనది, చైతన్యవంతవమైనది నీకు హాని చేసేది... అప్పుడు నిన్ను నువ్వు రక్షించుకోలేవు. ఇది దయనీయం, కానీ మొత్తానికి ఇది మనిషి తప్పు.

కానీ నిజంగా మనిషి జంతువుల ప్రేమకు అర్హత కలిగివుంటే, అది అద్భుత భావనతో, రక్షణ జ్ఞానంతో తయారయ్యివుంటుంది. ఇది కొంత మంచిదే, నిన్ను కాపాడగల రక్షణాజ్ఞానము నీకు అవసరమైనదంతా ఇస్తుంది, ఒకవిధంగా శాశ్వత ఆశ్రయాన్ని కనుగొంటావు.

మొత్తానికి జంతువులకు ప్రాథమిక మనసు వుంటుంది. మానవులలాగ అవి ఆలోచనా పరంపరతో వేదనకు గురికావు. ఉదాహరణకు జంతువులు వాటి పట్ల చూపే ఒక దయాపూరిత చర్యకు తక్షణ కృతజ్ఞతను చూపుతాయి. మనుష్యులలో నూటికి తొంభైఎనిమిది మంది దానికి కారణాన్ని వెదుకుతూ, అలా మంచిగా వుండటంలో వ్యక్తికి ఏ ఆసక్తి వుంది అని అడగడం ప్రారంభిస్తారు. ఇది మానసిక కార్యకలాపంలో గొప్ప దౌర్భాగ్యం. జంతువులు దీనినుండి స్వేచ్ఛగా వుంటూ, వాటి పట్ల నువ్వు దయ చూపినపుడు సహజంగానే కృతజ్ఞతను చూపుతాయి. వాటికి

విశ్వాసం కూడా వుంటుంది. వాటి ప్రేమ దానినుండి తయారయ్యి వుంటుంది గనుక అది బలమైన అనుబంధంగా, నీకు దగ్గరగా వుండాలనే అనివార్య ఆవశ్యకతగా మళ్ళుతుంది.

అంతేకాదు ఇంకేదోవుంది. ఒకవేళ యజమాని నిజంగా మంచివాడైతే, జంతువు విశ్వాసంగా వుంటే, వారి మధ్య అంతరాత్మిక, ప్రాణిక శక్తుల మార్పిడి వుంటుంది. ఈ మార్పిడి జంతువుకు అద్భుతంగా తీవ్ర ఆనందాన్ని ఇచ్చేదిగా అవుతుంది. ఆ విధంగా అవి నీకు దగ్గరగా వుండటాన్ని ఇష్టపడినపుడు, నువ్వు దానిని పట్టుకుని వుంటే, అవి అంతరంలో స్పందిస్తాయి. వాటికి నువ్వు ఇచ్చే శక్తి-ఆప్యాయతకు, మృదుత్వానికి, రక్షణకు చెందిన బలం, ఇవన్నీ కూడ అవి అనుభూతి చెందుతాయి. ఇది వాటిలో ఒక గాఢమైన అనుబంధాన్ని సృష్టిస్తుంది. కుక్కలు, ఏనుగులు ఇంకా గుర్రాల వంటి ఉత్తమ జాతి జంతువులలో ఇది ఆరాధనకు చెందిన ఒక గుర్తించదగిన ఆవశ్యకతను, (మనసు చేసే అన్ని కారణాలు, వాదనల చేత నిరోధించబడనిది) తనలో సహజంగా, ఎంతో స్వచ్ఛంగా వున్న దానిని, కొంత అందమైన దానిని సృష్టిస్తుంది.

తన మౌలిక నిర్మాణంలోనే మనిషిలో మనసు పని విధానము దాని అభివ్యక్తి ఎంతో నాణ్యంగా వున్న చాలా విషయాలను చెరిపివేసింది.

సాధారణంగా మనిషి ఒక ఉన్నతస్థాయికి ఎదిగి, తన మేధను యుక్తంగా ఉపయోగిస్తే అప్పుడు విషయాలు ఇంకా గొప్ప విలువను ఆపాదించుకుంటాయి. కానీ ఈ రెండింటి మధ్యన సాగే బాటలో అతడు తన మేధను అతి నీచంగా, తక్కువగా ఉపయోగిస్తాడు : దానిని అతడు అంచనా వేయడానికి, అధికారానికి, వంచనకు సాధనంగా ఉపయోగిస్తాడు గనుక అది వికారంగా మారుతుంది. నా జీవితంలో చాలామంది మనుష్యుల కన్నా జంతువులను ఉత్తమంగా పరిగణించాను. ఎందుకంటే వాటిలో అంచనా వేయడం, మోసం చేయాలని, లాభం పొందాలనే కోరిక, అసలు కనిపించదు. కొన్ని జంతువులు మనుష్యులతో సంపర్కంలో వుండడం వలన దానిని పట్టుకుంటాయి. కానీ కొన్నింటికి ఇది వుండదు.

CWM 5 : 238-40

మాతృప్రేమ

అందమైన వాక్యాలలో విషయం గురించి మాట్లాడే సామర్ధ్యం వుంటే ముఖ్యంగా ఉత్తమజాతి జంతువుల ప్రేమను గురించి చెప్పాలి. ముఖ్యంగా తమ పిల్లలకు పాలిచ్చే క్షీరదాలలో ఖచ్చితంగా అదే స్వభావముంటుంది. అదే ఆరాధన, అదే స్వీయ-విస్మృతి, స్వీయ-తిరస్కారము, నేర్పుకోసం అదే శ్రద్ధ, అదే ఓర్పు అంతా అలాగే వుంటుంది. అద్భుతమైన విషయాలను నేను గమనించాను. వాటిని ఒక పిల్లికి బదులు ఒక స్త్రీకి అనువర్తిస్తే మహత్తైన నవలలు తయారవుతాయి. మనుష్యులు ఇలా అనవచ్చు. "ఎటువంటి స్త్రీ ఈమె? ఈ స్త్రీలు ఎంత అద్భుతంగా తల్లి ప్రేమకు అంకితమవుతారు !" అచ్చు అదేలాగ, పిల్లులు అందమైన భాషను ఉపయోగించలేవు, అంతే అవి పుస్తకాలువ్రాయలేవు. ఉపన్యాసాలు ఇవ్వలేవు. అంతే తేడా, కానీ పూర్తి ఆశ్చర్యకరమైన విషయాలను చూశాను. అటువంటి ఆత్మ-సమర్పణ, ఆత్మ-విస్మృతి ప్రేమ ప్రారంభమైనపుడు వస్తాయి. మనుష్యులు మానసికశక్తితో, వారికి గల విచారణ చేసే, కారణం వెతికే, వివేచించే, చదివే సామర్ధ్యంతో ఆలోచించినట్లుగా జంతువులు ఆలోచించవు గనుక వాటిలో ఒక గొప్ప స్వచ్ఛత వుంటుందని నేను చదివిన జ్ఞానం ద్వారా విశ్వసిస్తున్నాను. అలా మనుష్యులు అత్యంత ప్రేమాస్పద క్షణాన్ని చెడిపివేస్తారు. అంచనావేయడం, కారణం వెదకడం, సంశయించడం, వ్యవస్థీకరించడం ప్రారంభిస్తారు.

CWM 6 : 10

జంతువులలో, మనుష్యులలో స్వీకరణ శక్తి

అత్యంత చైతన్యజీవులలో మానసిక స్వీకరణ లోపించడం వలన ప్రతిఘటన అధికాధికంగా వుంటుంది, శ్రీఅరవిందులు అన్నట్లుగా మనసు విషయాలను తన అజ్ఞాన విధానంలో కొనసాగించడం వలన ఇది జరుగుతుంది. జడపదార్ధమనేది వీరి కన్నా ఎంతో ఎక్కువ సులభంగా ప్రతిస్పందిస్తుంది. అది ప్రతిఘటించదు. ఉదాహరణకు మొక్కలలో, లేదా జంతువులలో, మనుష్యులలో కన్నా తొందరగా ప్రతిస్పందన వుంటుందని నేను అంగీకరిస్తున్నాను. వ్యవస్థీకరించబడిన మనసు మీద చర్య తీసుకోవడం చాలా కష్టం. పూర్తిగా ఒక

స్ఫటికంలా వ్యవస్థీకరించబడిన మానసిక చైతన్యంలో నివసించే జీవులు రాయిలా గట్టిగా వుంటారు. అది ప్రతిఘటిస్తుంది. నా అనుభవం ప్రకారం అచైతన్యంగా వున్నది తప్పకుండా సులభంగా అనుసరిస్తుంది. కుళాయి నుండి నీరు రావటము, సీసాలో నోటిని శుభ్రం చేసుకునే ద్రవాన్ని, గ్లాసు, స్పాంజీ వీటన్నింటినీ చూడటము ఆనందంగా వుంటుంది. ఇవన్నీ కూడా ఒక సంతోష వాతావరణాన్ని, సమ్మతిని కలిగివుంటాయి. అక్కడ తక్కువ అహంకారము వుంటుంది, అది చైతన్యవంతమైన అహంకారము కాదు.

జీవి వృద్ధి చెందేకొద్దీ అహంకారము ఇంకా ఇంకా చైతన్యవంతంగా, నిరోధకంగా అవుతుంది. ఒక సంఘటిత అహంకారము లేకపోవడం వలన ప్రాథమిక జీవులు, సరళమైనవి. చిన్నపిల్లలు ముందుగా ప్రతిస్పందిస్తారు. కానీ తమమీద తాము ఆధిపత్యాన్ని సాధించిన పెద్దవాళ్ళు, వ్యవస్థీకరించబడిన వారు, ఉక్కుతో తయారైన అహంకారముతో వుండటం వలన వారికి ప్రతిస్పందించడం కష్టమవుతుంది.

ఒకవేళ వారు దీనంతటికి అతీతమైతే, అహంకారాన్ని సమర్పించడానికి తగినంత ఆధ్యాత్మిక జ్ఞానముంటే వారిలో వాస్తవికరణ సహజంగానే ఎంతో గొప్పగా వుంటుంది. దీనిని సఫలం చేసుకోవడం చాలా కష్టం, కానీ ఫలితం మాత్రం ఇంకా సంపూర్ణంగా వుంటుంది.

శ్రీమాత శిష్యునితో సంభాషణలు : జూన్ 6, 1958

మనిషి ప్రతివిషయాన్ని కలుషితం చేశాడు

కేవలం మనిషి మానసిక చైతన్యమే సమస్త ప్రకృతిని పాపపు ఆలోచనతో, అది తెచ్చే దుఃఖంతో నింపింది. మనం ఇప్పుడున్న విధంగా జంతువులు అసలు దుఃఖంగా లేవు. శ్రీఅరవిందులు అన్నట్లుగా కేవలం కలుషితమైన జంతువులు తప్ప. ఇలా కలుషితమైనవి కూడా మనుష్యులతో నివసించేవే. కుక్కలకు మనిషిని పోలి వుండడమే తమ పూర్తి ఆకాంక్ష గనుక పాపము, నేరము అన్న జ్ఞానముటుంది. వాటికి మనిషే దేవుడు అందువలన అక్కడ వంచన, కపటము వుంటుంది; కుక్కలు అబద్ధాలాడతాయి. కానీ మనుష్యులు దానిని ఇష్టపడతారు. "అవి ఎంత తెలివైనవి !"

అంటారు.

ఇలా అవి తమ దివ్యత్వాన్ని పోగుట్టుకున్నాయి. నిజంగా మానవజాతి అభివృద్ధి చక్రంలో ఏమంత అందంగా లేని కేంద్రం వద్ద వుంది.

కానీ ఒక కుక్క ఒక పులి కన్నా ఎక్కువ చైతన్యం కలది. ఎక్కువ పరిణమించినది లేదా అభివృద్ధి చక్రంలో ఇంకా గొప్పది దైవానికి దగ్గరగా వున్నది కాదా?

ఇక్కడ చైతన్యంగా వుండడమనేది ప్రశ్నకాదు. పులికన్నా మనిషి ఎక్కువ అభివృద్ధి చెందాడనడంలో సందేహం లేదు. కానీ దివ్యత్వం విషయంలో పులి మనిషి కన్నా ఎక్కువ. నువ్వు ఈ విషయాలలో తికమకపడగూడదు. ఇవి రెండు పూర్తిగా భిన్నమైనవి.

దైవం ప్రతి చోటా వున్నాడు. ప్రతిదానిలో వున్నాడు అన్నది మనం ఎప్పటికి మరువకూడదు. ఒక్క క్షణం కూడ మనం దీనిని మరిచిపోకూడదు. అచైతన్యంలో కూడ వున్నాడు కానీ సహజంగా వున్నాడు కనుక మానసిక ప్రకటనకు క్రింద వున్నదంతా నిజాయితీగా వున్నది. మిశ్రమం లేకుండా దైవానికి చెందినది. ఒకరకంగా ఇది తన ప్రకృతితో సహజంగా, సామరస్యతతో జీవిస్తుంది. తన మనసుతో పాటు నేరము అన్న ఆలోచనను పరిచయం చేసినది మనిషే. సహజంగానే అతడు ఇంకా చైతన్యంతో వుంటాడన్న దానిలో సందేహం లేదు, ఇది నిజం. మనం చైతన్యం అనిపిలిచేది ("మనం" అని పిలువబడేది, వ్యక్తి చైతన్యంగా పిలుస్తాడు) విషయాలను వాస్తవీకరించి, మానసికం చేసే శక్తి వున్నప్పటికి అది నిజమైన చైతన్యం కాదు. కానీ మనుష్యులు దీనినే చైతన్యం అని పిలుస్తారు. కనుక మనిషి జంతువు కన్నా చైతన్యం కలవాడన్నది స్పష్టం. కానీ మానవుడు మనం చైతన్యంగా పిలిచే స్థితికి ఆవల పాపాన్ని, వైపరీత్యాన్ని తీసుకువస్తాడు. నిజానికి ఇది చైతన్యం కాదు. ఇది కేవలం విషయాలను మానసీకరిస్తూ, వాటిని వాస్తవీకరించే సామర్థ్యాన్ని కలిగివుండడం మాత్రమే.

ఇది ఒక ఆరోహణా మలుపు, కానీ అది భ్రష్టమయ్యి దైవం నుండి దూరం చేసే మలుపు. కాబట్టి సహజంగానే వ్యక్తి ఒక ఉన్నత దైవాన్ని కనుగొనాలంటే, అది ఒక చైతన్యవంతమైన దైవం గనుక ఇంకా ఉన్నతానికి ఆరోహించాలి. ఇతరులంతా దాని గురించిన చైతన్యం లేని సహజమైన, యాదృచ్ఛిక దైవాలు, మంచి, చెడులకు

సంబంధించిన మన నైతిక భావనలన్నీ కూడా మనం మన విరూపం కాబడిన, విపరీత ప్రవృత్తి గల చైతన్యంతో సృష్టి మీద విసిరినవి. ఇవి కనిపెట్టినది మనమే. మనం జంతువు స్వచ్ఛతకు, దేవుళ్ళు దివ్యస్వచ్ఛతకు మధ్యన మధ్యవర్తులం.

శ్రీమాత శిష్యునితో సంభాషణ జూలై 1958

నేను దివ్యమాతను

ఒకరోజున శ్రీమాత ఆటస్థలంలో భిన్న విషయాల గురించి చర్చించారు. ఆమె మాతో ఇలా అన్నారు; "ప్రతి సాయంత్రం నేను కొంత దూరం కారులో విహారానికి వెళ్ళేదాన్ని. పవిత్ర కారు నడిపేవాడు, అనుకున్న స్థలం చేరగనే అతడు కారును ఆపి, కారు తలుపు తెరచి తన సాయంత్ర వ్యాహాళి కోసం బయటకు వెళ్ళేవాడు. అటువంటి ఒక సందర్భంలో నేను కారులో కూర్చుని వున్నాను. అక్కడ గాలి ప్రశాంతంగా వుంది, నేను కారులో నుండి ఎన్నో అందమైన దృశ్యాలను చూశాను. హఠాత్తుగా ఒక చోటు నుండి ఒక పెద్ద నాగుపాము కారులోకి వచ్చింది. అది నేరుగా నావద్దకు వచ్చి తన పెద్దపడగను ఊపుతూ నా కాలు దగ్గరగా నిలబడింది. నేను కొంత సమయం పాటు దాన్ని చూశాను. తర్వాత దానితో అన్నాను.
"సరె, ఇంక నువ్వు వెళ్ళవచ్చు."

ఒక్కసారిగా పాము తన తలను దించి జారుతూ బయటకు వెళ్ళిపోయింది. శ్రీమాత ఇలా పాముతో ఆడుకోవటం నాకు నచ్చలేదు, అని అనుకున్న విషయాన్ని బయటకు వెళ్ళగక్కాను.

"మీరు ఇలా పామును ప్రోత్సహించకూడదు, దానిని ప్రత్యక్షంగా చంపి వుండవలసింది"

ఒక్కసారిగా శ్రీమాత ఆశ్చర్యం చెంది ఇలా అన్నారు.
"లేదు, అది జరగదు, నేను ఎలా చంపగలను? నేను దివ్యమాతను."
ప్రీతిదాస్ గుప్త, మోమెంట్స్ ఎటర్నల్ పి. 248

అనువాదం : వి. సునీత శేఖర్
9346235467

జంతువులతో వ్యవహరించడం

పరిపూర్ణ సమచిత్తత

పాములు, తేళ్ళు వంటి కొన్ని జంతువుల పట్ల సహజ వికర్షణ కలగడానికి కారణ మేమిటి?

తప్పకుండా దీన్నో, మరిదేన్నైనా అసహ్యించుకోవలసిన అవసరమేమీ లేదు. యోగం మౌలికంగా సాధించవలసిన వాటిలో ఒకటి ఎంతమాత్రం వికర్షణ లేకపోవడం నీవు మాట్లాడుతున్న వికర్షణ భయాన్నుండి వస్తున్నది. భయం లేకుంటే దాని ఉనికే ఉండదు. ఈ భయం హేతువు మీద ఆధార పడింది గాదు, ఇదొక సాధారణ సలహో, మొత్తం మానవుని చేతనకు చెందినది. తాను మానవ దేహాన్ని తీసుకున్నప్పుడు, దానితో పాటు ఈ సాధారణ సలహోలు, మానవజాతి భావాలు, జాతి అనుభూతులు, సంబంధాలు, ఆకర్షణలు, వికర్షణలు, భయాల రాశిని ఆమోదించుతాడు మనిషి.

కాని మరొక దృష్టికోణాన్నుండి ఆకర్షణ లేక వికర్షణల స్వభావంలో అమిత వ్యక్తిగతమైన దేదో ఉన్నది, ఎందుకంటే ప్రతి ఒక్కరికీ ఈ కదలికలు ఒకేవిధంగా ఉండవు, విభిన్న ప్రజలలో ప్రాణికజీవి ప్రకంపనల గుణాలమీద ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. కొందరు మనుషులకు పాములవంటి జీవులపట్ల వికర్షణ లేకపోవడమే గాక, వాటిపట్ల యిష్టం, ఓ ప్రాణిక ఆకర్షణ, అభిమానం గూడా ఉంటుంది.

ప్రపంచం ఆహ్లాదకరంగా లేక అందంగా లేని విషయాలతో నిండిఉన్నది, కాని అక్కడ తానెందుకు ఈ విషయాలపట్ల నిరంతరం అయిష్టంగా జీవించాలన్న దానికి కారణమేమి లేదు. మనిషి మనసు వికలం జేసే, బలహీన పరచే అనుభూతులన్నింటికీ ముడుచుకుపోవడం, అసహ్యించుకోవడం, భయపడడం అనేవి అధిగమించగల్గినవే. యోగి ఈ ప్రతిచర్యలనధిగమించాలి; ఎందుకంటే యోగంలో దాదాపసలు మొదటి అడుగే జీవులు వస్తువులు, సంఘటనలన్నింటి సమక్షంలో పరిపూర్ణ సమచిత్తం గల్గిఉండమని నిన్నభ్యర్థిస్తుంది. నీవెల్లపుడూ శాంతంగా, స్పృశింపబడకుండా, అచంచలంగా ఉండాలి; యోగి బలమక్కడున్నది. ప్రమాదకరమైన, క్రూరమైన జంతువులు నిన్నెదుర్కొన్నప్పుడు గూడా పూర్తి ప్రశాంతి,

నిశ్చలతలు వాటిని నిరాయుధులను జేస్తాయి.

CWM 3 : 100-101

జంతువులపై అధిపత్యం

ఓ ప్రాణిక జీవి కళ్ళలోనికి భయం లేకుండా సూటిగా చూడడానికున్న దాదాపు ఓ అద్భుతమయిన ఫలితం గురించి మీకెటువంటి భావములేదు. భూతలాన గూడా, వేటిని మనం సాధారణంగా పశువులంటామో ఆ ప్రాణిక శక్తుల అవతారాలన్నింటితో మీరీ విధంగా తలపడితే మీకు వాటిపై ఆధిపత్యం సులభంగా లభించడం తథ్యం. భౌతికమయిన పులి గూడా కనీస వణుకయినా లేకుండా దాని కళ్ళలోనికి సూటిగా చూస్తే మీ నుండి పారిపోతుంది. ఏ కొంచెమూ భీతిల్లకుండా దాని దృష్టి మరల్చకుండా మీరు దాని వంక రెప్పవేయని చూపు నిలుప గల్గితే పాము మిమ్ముల్నెప్పటికీ కాటేయలేదు. వణుకుతూ ఉన్న మోకాళ్లతో కేవలం దాని వంక కన్నార్పకుండా చూడడం సహాయపడదు. మీలో ఎటువంటి అలజడి ఉండగూడదు పలాయనం చిత్తగించె భయంలో నిన్ను పడవేసేందుకు నిన్నుపై మరపింప జేయడానికి అది తన తలనాడిస్తూ వున్నపుడు దాని చూపుతో నీ చూపుకలిపి, స్థిరంగా నిన్ను నీవు కూడ తీసుకొని చూస్తుండాలి. జంతువుల వైపు సవ్యంగా చూపు మరల్చినప్పుడు దేనినవి భరింపలేవో ఆ మానవ కళ్ళలోని ఓ వెలుగు గురించి వాటికి తెలుసు. మనిషి చూపు నిలకడగా, నిర్భీతితో ఉన్నట్లుయితే వాటిని నిర్వీర్యం జేసే శక్తిని అది గల్గి ఉంటుంది.

కాబట్టి సంక్షిప్తంగా రెండు విషయాలు గుర్తుంచుకోండి ఎప్పుడూ, ఎప్పటికీ భయపడవద్దు, మీ బలాన్ని వందరెట్లు బలంగా చేయడానికి అన్ని పరిస్థితుల్లోను సరయిన సహాయం కోసం పిలవండి.

CWM 3 : 166

కలవరపడకండి లేక అస్థిమితంగా ఉండకండి

కానీ నేనూ, జంతువులను పరిశీలించినవారు చెప్పేదేమంటే ఉదాహరణకు చాలా బలంగా ఉండే జంతువులు అవెంతో నిశ్చలంగా ఉంటాయి అని. సహజంగా వాటి ఆహారం కోసం ఎప్పుడు పరిగెడతాయో అప్పుడు వాటిశక్తినంతటినీ పెడతాయి, కాని అది హింసగాదు, శక్తి. కాని మీరెప్పుడయినా సింహాన్ని చూసి ఉంటే దానికేమీ

చేయడాని కుండనప్పుడు నిశ్చలంగా ఉండదది. అనారోగ్యంతో ఉంటే దానికేం తోచదు. కాని బాగా ఆరోగ్యంగా ఉన్నప్పుడు చేయడానికేమిలేనపుడు కదలకుండా ఉంటుంది, చాలా నిశ్చలంగా ఉంటుంది. ఒక జ్ఞాని లాగా కన్పిస్తుంది.

CWM 6 : 372

సింహాలు, పులులు, ఏనుగుల వంటి జంతువులను పరిశీలించారేమో తెలియదు గాని అవి పనిలో లేనప్పుడు ఎల్లప్పుడూ ఎంతో పరిపూర్ణ నిశ్చలతలో ఉంటా యన్నది యధార్థం. సింహం కూర్చుని మీ వంక చూస్తున్నప్పుడూ, "ఓహ్, మీరెంత కలవర పడుతూ ఉంటారు!" అని మీకు చెప్తున్నట్లు కన్పిస్తుంది. అటువంటి ఓ ప్రశాంతమయిన, వివేకవంతమైన వాతావరణంతో మీ వంక చూస్తుంది! దాని అధికారం, శక్తి భౌతిక బలం అంతా అక్కడ చేర్చి, సమీకరించి, ఏకాగ్రమయి-కలవరం ఛాయయినా లేకుండా ఆజ్ఞ యివ్వగనే చర్యకు సిద్ధంగా ఉంటుంది.

CWM 8 :29-30

మన యోగంలో జంతువుల పట్ల ఎటువంటి వైఖరినవలంభించాలి?

మానవుడు దివ్య ఏకత్వ చేతనను పొందినపుడు మాత్రమే నిజమయిన వైఖరి గలిగి వుండగలడు; ఈ మధ్యన జంతువులలో గౌరవంగా, ప్రేమతో, కరుణతో ఎల్లప్పుడూ వ్యవహరించడం మంచిది.

CWM 17: 103 శ్రీమాత

మనిషి ప్రేమ, స్త్రీ ప్రేమ, విషయాల ప్రేమ, పొరుగువాని ప్రేమ, నీ దేశ ప్రేమ, జంతువుల ప్రేమ, మానవాళి ప్రేమ అన్నీ ఈ సజీవ ప్రతిరూపాలలో ప్రతిబింబితమైంది దైవ ప్రేమయే. కాబట్టి అన్నింటినీ భోగించడానికి, అన్నింటికీ సహాయపడడానికి ఎప్పటికీ ప్రేమించడానికి ప్రేమించండి శక్తివంతంగా ఎదగండి.

CWSA 12: 491

....సింహం తన రాజసంలో, బలంలో, పులి తన అద్భుతమయిన ఉగ్రశక్తితో, లేడి తన అందం, వేగాలతో, స్వర్గలోక పక్షి నెమలి తన పింఛాలతో, పక్షులు వాటి కిల కిలలతో, వాటి పాట స్వరాలతో జీవితం సృజింపగల్గిన పరిపూర్ణతనంతటినీ

సంతరించుకున్నవి, అంతకంటే బాగా ఆలోచిస్తూ ఉండే మనిషి అలా ఉండలేడు; వాటివయిన లక్షణాలతో అతడు పశువుల కంటే అల్పుడు, అతడి మనసులో అతడి ఆలోచనలో అతడి విచారణ శక్తితో, సృజనతో మాత్రమే అధికుడు; కాని అతడి ఆలోచన అతడిని సింహం కంటే, పులికంటే బలంగా చేయదు లేక లేడికంటే వేగవంతం, చూపులకు స్వర్గలోక పక్షికంటే అద్భుతంగా చేయలేదు. లేక తన వర్గానికి చెందిన జంతువు అందం, పరిపూర్ణ రూపం కంటే అత్యంత అందమయిన పురుషుడు, స్త్రీల మానవ రూపాలను ఈ ఆలోచన తయారు చేయలేదు.

CWSA 27: 72 శ్రీఅరవిందులు

సింహం లేక పులివంటి మృగం కేవలం ఆకలిగా ఉన్నప్పుడే చంపుతుంది. కాని డబ్బు జేసుకోవడం కోసం - ఇది ధన సంపాదన కోసం.. స్త్రీల విషయంలో అది అచేతన; ఎవరు దానిని ధరిస్తారో వారెంతెంతో మందిని నిశ్చయంగా, "సజీవమైన అరచి గగ్గోలు పెడుతున్న జంతువునుండి చీల్చిన చర్మాన్ని మీరు ధరిస్తున్నారనీ, వారికి చెప్తే, ఎంతోమందికి అది నిద్రలో పీడ కలలనిస్తుంది. బహు తక్కువ మంది " నేనెందుకు పట్టించుకోవాలి!" అంటారు, ఎంతో తక్కువమంది(అలా జంతు చర్మాన్ని అమ్ముకొని) సంపాదన పరులయ్యే వారంతా క్రూరులు, అవివేకులు

శ్రీమాత : శిష్యునితో సంభాషణలు : అక్టోబరు 11, 1969

మనిషి చాలా వరకు పలు జంతువుల సమన్వయం; అతడు కీటకం, మెత్తని పొలుసులుడే సరీసృప వర్గాన్నుండి ఏనుగు, సింహం వరకు అన్నింటి సమన్వయీకరణమని గూడా చెప్పవచ్చు; కాని ఒక పశువుగా అతడు భయంకరమైన అపరిపూర్ణుడు.

CWSA 12: 229 శ్రీఅరవిందులు

శ్రీమాత, జంతువులు

పిల్లులతో ఒడంబడిక

(అమ్మను ఓ శిష్యుడు ప్రతిరాత్రి అతడిని కలవరపెడుతున్న కొన్ని పిల్లులకు విషం పెట్టడానికి అనుమతి నడిగాడు అమ్మ సమాధానం)

ఒకసారి ఓ బిడ్డకుండే చేతనతో దాదాపు ఒక పిల్లి ఉండేది, దానికెవరో విషప్రయోగం చేశారు. విషం తిని చనిపోతూ అది వచ్చినప్పుడు, పిల్లులకు విషమిచ్చే వారందరినీ దూషించాను. అది తీవ్రమయినది, కాబట్టి నీవది చేయవద్దు. అది నిజమయిన శాపం-నేను శ్రీఅరవిందుల చెంత ఉన్నాను, కాబట్టి అది తీవ్రతర మయినది-కనుక అది చేయవద్దు. కాని ఒక మార్గమున్నది...

చూడండి, నేను, పిల్లులతో, పిల్లుల రాజుతో ఒక ఒడంబడిక చేసుకున్నాను, ఇదెప్పుడో చాలా కాలం క్రితం ఇదెంతో అసాధారణం, అసాధారణ విషయం. కొన్ని కారణాల వలన, పిల్లుల రాజు ~~ఈ~~ జీవుల మీదనాకో అధికారాన్నిచ్చాడు-ఇది నిజం కేవలంవాటిని మంచి చెడులను నేను చూడాలి.

శ్రీమాత : శిష్యునితో సంభాషణలు, ఏప్రియల్ 12, 1961

పెద్దబ్బాయి

నేను పెద్ద అబ్బాయని పిలిచే మరొక పిల్లి ఉండేది. ఓహ్, వాడి దెంతటి అందమో! అపరిమితం! తోక ఒక వ్రేలాడుతున్న గౌను. ఎంత అందమయినవాడో! చుట్టూ ఆహారం కోసం తిరుగుతూ ఉండే అన్ని రకాలయిన పిల్లులు, అమిత దుష్టమయిన ఆ పెద్ద ఉగ్రమయిన గండు పిల్లి సహా ఉంటుండడం వలన వీడు చిన్నగా ఉన్నప్పుడు వీడి గురించెంతో భయపడేదానిని, రాత్రులు లోపల గడిపే విధంగా వాడికలవాటు చేశాను. (ఒక పిల్లి కలా చేయడం చాలా కష్టం.) బయటికి వెళ్ళకుండా నిషేధించాను. అందువలన రాత్రులు లోపల గడిపేవాడు, నేను ఉదయం లేచినప్పుడు, వాడు లేచి వచ్చి, నా ముందు కూర్చునే వాడు అప్పుడు, 'సరే పెద్దబ్బాయ్, వెళ్ళొచ్చు అని చెప్పే దానిని కిటికీలో నుండి వెళ్ళిపోయేవాడు. కాని అలా చెప్పక ముందెప్పుడు వెళ్ళేవాడు గాదు. విషమివ్వబడింది దీనికి!

శ్రీమాత : శిష్యునితో సంభాషణ: ఏప్రియల్ 12, 1961

బ్రౌనీ

అంతకు ముందు, పిల్లులకొచ్చే ఆ రకం టైఫాయిడ్‌తో మరొక పిల్లిని పోగొట్టుకున్నాను. బ్రౌనీ ఎంతో అందంగా, ఎంతో మనోహరంగా ఉండేవాడు, అంతటి అద్భుతమయిన పిల్లి! అమిత అనారోగ్యంగా ఉన్నప్పటికీ ఏ యిబ్బందీ పెట్టేవాడుగాదు, దాని కోసమే తయారు చేసిన ఓ మూలనుండడం తప్ప; వాడి పెట్టె దగ్గరకు తీసుకెళ్ళమని అంతటి మృదువయిన, విచారకరమయిన గొంతుతో నన్ను పిలిచేవాడు. వాడెంతో మనోహరంగా , 'ఏదోమాధుర్యంతో, ఓ బిడ్డ కంటే ఎక్కువ నమ్మకంగా ఉండేవాడు. మనుషులలో ఏది ఉండదో" ఆ నమ్మకం జంతువులో ఉంటుంది. (పిల్లలు గూడా అప్పటికే అమితంగా ప్రశ్నిస్తుండే మనసుతో ఉంటారు) కాని వాడితో ఓ రకమయిన ఆరాధన, పూజ్య భావం ఉండేవి, నా చేతులలోనికి తీసుకున్న వెంటనే నవ్వగల్గితే నవ్వేవాడు. నేను పట్టుకున్న వెంటనే ఆనందంతో పరవశించేవాడు.

వాడు గూడా అందంగా ఉండేవాడు, అటువంటి వర్ణంతో, బాదం వంటి అడవికాయ బంగారు వర్ణం, వాడివంటి పిల్లి నెప్పుడూ చూడలేదు. "సేవ" చెట్టుక్రింద వాడి ఖననం జరిగింది. నాకు నేనుగా చెట్టు వ్రేళ్ళ క్రింద వాడినుంచాను. అక్కడ వయసయిన మామిడి చెట్టొకటి ఉండేది, కృశించి పోతున్నది. దానికి బదులుగా ఆ స్థానంలో పసుపురంగు పూలతో ఉండే ఒక చిన్న కాపర్ పాడ్ చెట్టును పెట్టాము.

వాటితో ఎలా వ్యవహరించాలో తెలిసినప్పుడు ఈ జంతువులెంతో మనోహరమయినవి.

శ్రీమాత : శిష్యునితో సంభాషణ; ఏప్రియల్ 12, 1961

కికి

ఎంతో మధురమయిన ఓ చిన్న పిల్లి, పరిపూర్ణంగా నాగరికమైన అద్భుతమయిన పిల్లి ఉండేది. అది ఇంట్లో పుట్టింది, పిల్లులన్నింటి అలవాటే దానికీ ఉన్నది, ఏదయినా కదిలినప్పుడు దానితో ఆడుకోవడం. ఇంట్లో ఒక పెద్ద తేలు ఉన్నది. దాని అలవాటు చొప్పున పిల్లి తేలుతో ఆడుకోవడం మొదలు పెట్టింది. దానిని తేలు కుట్టింది. కాని అదొక ప్రత్యేకమయిన పిల్లి; అది నా దగ్గరకొచ్చింది. దాదాపు చనిపోతున్నదది, తేలు దాన్నెక్కడ కుట్టిందో ఆ పాదాన్ని నాకు

చూపింది-అప్పటికే వాచిపోయి, భయానకస్థితిలో ఉన్నది. నా చిట్టి పిల్లిని తీసుకున్నాను-అది నిజంగా మధురమయింది-బల్లమీద ఉంచాను; శ్రీ అరవిందులను పిలిచాను. వారితో 'కికీని తేలు కుట్టింది, అది బాగవ్వాలి' అని చెప్పాను. పిల్లి దాని మెడను సాచి శ్రీ అరవిందుల వంక చూసింది, అప్పటికే దాని కళ్ళల్లో కాంతి తగ్గింది. శ్రీ అరవిందులు దాని ముందు కూర్చుని దాని వంక గూడా చూశారు. అప్పుడే చిట్టి పిల్లి క్రమంగా తేరుకోవడము, తిరిగి మామూలు అవ్వడం చూశాము.

ఓ గంట తర్వాత దాని కాళ్ళతో దుమికి పూర్తిగా బాగయి వెళ్ళి పోయింది...ఆ రోజులలో శ్రీ అరవిందులు నిద్రించిన గదిలో ధ్యానం నిర్వహించే అలవాటుండేది. (ఇప్పుడు 'ఏ' దానినుపయోగిస్తున్నారు) వచ్చేదెవరంటే నిత్యమూ అదే మనుషులు; ప్రతిదీ ఏర్పాటయి ఉండేది. అక్కడొక చేతులున్న కుర్చీ ఉండేది, అందులో ఈ పిల్లి ఎప్పుడూ ముందే వచ్చి కూర్చునేది-ఎవరయినా కుర్చీలో కూర్చుంటారని ఎదురు చూసేదిగాదు, తానే అందులో ముందుండేది! నిత్యమూ అది పారవశ్యతతో లోనికెళ్ళేది! అది నిద్రపోవడంగాదు, పిల్లులు నిద్రిస్తున్నప్పుడుండే భంగిమలో ఉండేదిగాదది; పరవశమై ఉండడమది, ఆరంభం అది చేస్తుండేది, దానికి నిశ్చయంగా దర్శనాలు కలిగేవి. అది చిన్న శబ్దాలు వెలువరించేది. అది ప్రగాఢమయిన పారవశ్యతలో ఉండేది. అదలా గంటల తరబడి ఉండేది. ఆ స్థితి నుండది బయటికొచ్చినప్పుడు తినడం నిరాకరించేది. దానిని మేల్కొలిపి, ఆహారమిచ్చినప్పటికీ నిరాకరించేది, తిరిగి కుర్చీ దగ్గరకెళ్ళి మైమరచిపోయేది! అది ఆ చిట్టి పిల్లి కెంతో ప్రమాదకరమవుతున్నది...కాని అది సాధారణ పిల్లిగాదు.

జంతువులతో ప్రయోగం

నా కథ ముగించడం కోసం, ఒక జంతువును దాని సాధారణ స్థితిలో మీరొదిలితే, అది మనిషికంటె ఎక్కువగా, జాతి ఆత్మకు లేని విధేయమై ఉంటుంది, దానికి ఖచ్చి7తమయిన సహజాతముంటుంది, అదెప్పటికీ ఎటువంటి మూఢమయినవీ చేయదు. కాని మీరు దానిని తీసుకుని మీతో ఉంచుకుంటే దాని సహజత్వాన్ని పోగొట్టుకుంటుంది, అప్పుడు దాని గురించి మీరు చూచుకోవాలి, ఎందుకంటే దానికి ఏమి చేయాలో, ఏమి చేయకూడదో ఎంతమాత్రం తెలియదు. జంతువులుగా వాటికిది చివరి జన్మమే చూడడం కోసం పట్ల, ఓ రకమయిన

తలక్రిందులయిన పునర్జన్మేమో, దానినలా చెప్పవచ్చుననుకుంటే, తర్వాత జీవితంలో ఒక మానవ దేహంలోనికి ప్రవేశించడానికవి సిద్ధంగా ఉన్నవేమో చూడడానికి పిల్లులపై ఒక ప్రయోగం చేయడంపై నాకు ఆసక్తి వుంది. నాకాశక్తి ఉన్నది. ప్రయోగం పూర్తిగా విజయవంతయింది, పూర్తిగా ఘోరమయిన సంఘటనలు మూడున్నవి. చైత్య పురుషునితో తగినంత చేతనావంతమయి మానవ దేహంలో ప్రవేశించడానికి తగినంత చేతనావంతమైన చైత్యపురుషతో అవి యీ శరీరాన్ని విడిచి వెళ్ళాయి. కాని సాధారణ మానవులు చేసేదిగాదిది; సాధారణంగా వాళ్ళేమి జేస్తారంటే చేతనను లేక జంతువుల సహజత్వాన్ని పాడుజేస్తారు

CWM 4 237-39

జంతువులలో ఆత్మార్పణ

మనుషులలో కంటే యిది స్వచ్ఛందంగా, ఎక్కువగా గూడా జంతువులలో ఉంటుంది. ఏది పరిపూర్ణమయిన అద్భుతమో ఆ భక్తి, శ్రద్ధ తమ పిల్లల కోసం పశువులు స్వార్థాన్ని మరచిపోయే సంఘటనలున్నాయి. అది అప్రయత్నంగా మాత్రమే, ఆలోచించినవి, వాటిపై పర్యావలోకనం జేసినవి గావు; పశువు తానేమి జేస్తున్నదో ఆలోచించదు. మనిషి ఆలోచిస్తాడు. అదే ఆ కదలికను కొన్ని సార్లు పాడు జేస్తుంది. (కొన్నిసార్లు-చాలాసార్లు), కొన్ని సార్లది ఎక్కువ విలువనివ్వగలదు గాని అది అరుదు. జంతువులకంటే మానవుల కదలికలలో ఉండే అప్రయత్నత తక్కువ.

నాకొక చెవుల పిల్లి ఉండేది. మొదటిసారి దానికి పిల్లలు కలిగాయి, దానికక్కడినుండి కదలాలని లేదు. అది తినేది కాదు, కాలకృత్యాలు తీర్చుకొనేది కాదు, అక్కడే దాని కూనలను పట్టుకుని, వాటికి రక్షణ కల్గిస్తూ, వాటికి పాలిస్తూ ఉండిపోయింది. వాటికేమవుతుందోనన్నట్లు ఎంతో భయపడింది. అదెంత మాత్రం ఆలోచించనిది, అప్రయత్నత, కదలడానికి నిరాకరించింది, వాటికేదయినా ఆపద వస్తుందేమోనని ఎంతో భయపడింది. అది కేవలం సహజాతం. అవి పెద్దవయినప్పుడు, వాటిని విద్యావంతం జేయడం కోసం అది పడిన శ్రమ-అద్భుతమయింది. ఎంతటి ఓర్పు! గోడమీదినుండి గోడమీదికి దూకడానికి, వాటి ఆహారాన్ని పట్టుకోవడానికి ఎంతో శ్రద్ధతో, వాటికెంతో బాగా నేర్పించింది. ఒక్కసారి, పదిసార్లు, అవసరమయితే వందసార్లు పునరావృతం జేసింది. అదేమి కావాలనుకున్నదో దానినా చిన్నది చేసేవరకు

ఎప్పటికీ అలసిపోయేది కాదు. ఓ అద్భుత మయిన విద్య, గోడ అంచులననుసరిస్తూ యిళ్ళ అంచుల వెంబడి ఎలా వెళ్ళాలో పడకుండా ఎలా నడవాలో, ఒక గోడకు మరొకదానికి మధ్య ఎక్కు స్థలమున్నప్పుడు దానిని దాటడం కోసం ఏమి చేయాలో వాటికది నేర్పించింది. ఎక్కువ ఖాళీనీ చూపినప్పుడు ఆ చిన్ని కూనలెంతో భయపడి దూకడానికి నిరాకరించాయి (వాటికి మరీ ఎక్కువ దూరంగా ఖాళీ ఉండడంతో అవి ధైర్యం చేయ లేకపోయేవి) ఎందుకంటే అవి భయపడేవి. అప్పుడు తల్లి దూకి అవతలి వైపుకు వెళ్ళి వాటిని పిలిచేది; రండి, నాతో పాటురండి అని, అవి కదలేవి కాదు, అవి వణికి పోతున్నాయి. అది వెనుకకు దూకి వాటికప్పుడొక ఉపన్యాసమిచ్చింది. తన పాదంతో వాటికి చిన్న దెబ్బవేసింది, వాటిని నాకింది, అయిన్పటికీ అవి కదలలేదు. అది దూకింది. ఇది అరగంటపైగా చేయడం చూశాను. కాని అరగంట తర్వాత, అవి తగినంత, నేర్చుకున్నాయనుకున్న మీదట బాగా సిద్ధమయిందని స్పష్టంగా అనుకున్న, బాగా సమర్ధమయిన దాని వెనుకకు వెళ్ళింది. తన తలతో గట్టిగా తట్టింది. అపుడా చిన్న కూన సహజంగా దూకేసింది. ఒక్కసారి దూకగానే, అది మళ్ళీ మళ్ళీ మళ్ళీ దూకింది. ఈ ఓర్పు ఎవరి కుంటుంది అటువంటి తల్లులు కొందరే వున్నారు.

CWM 5 : 242-243

శ్రీమాత పట్ల జంతువుల ప్రతిచర్య

ఒకరోజు వైద్యులు నాకు చూపడం కోసం కొన్నిపాడే పక్షులున్న పంజరం తెచ్చారు. ప్రపంచమంతటా పాడే పక్షులు ఈల వేస్తాయి. అవి వస్తూ పోతు ఎంతో చురుగ్గా ఉంటాయి.... కాని యిక్కడదేమి లేదు! పంజరాన్ని వైద్యులు కిటికీ రెక్కమీద ఉంచారు, వాటిని చూడడం కోసం దగ్గర కొచ్చాను. అవి పూర్తిగా మూగబోయి వాటి పంజరం అడుగున ముడుచుకుని చచ్చుబడి పోయినట్లున్నాయి. ఈల వేయడానికి ప్రయత్నించాను (గతంలో నేనెంతో బాగా ఈల వేయ గలిగే దానిని) ఒక్క శబ్దం లేదు ! అప్పుడు 'నీవే .... మాత్రం ఈల వేయలేవు. నీవే మాత్రం పాడలేవు, త్వరలోనే నీవు మాట్లాడలేవు కూడా. అని నెమ్మదిగా చెప్పాను.

జంతువులపై నాకు ఒక తమాషా ప్రభావం ఉండేది. ఎందుకంటే ఒకరోజు చిన్ని 'యమ్' మెత్తవున్న ఓ పెట్టెలో (అదెంతో చిన్న వస్తువు) ఒక చిన్ని ఉడుతతో

నన్నుచూడడానికి వచ్చాడు, దానిని చూపాడు; దానిని తట్టాను అంతే జారుకుంది ! పారవశ్యంలో నిద్రలోకి జారుకుంది !

ఓహ్ ! అవి విచారపడవు, ఆనందిస్తాయి కాని వాటికదెంతో గాఢంగా ఉంటుంది. కనుక అవి నిద్రలోకి జారతాయి లేక ఆపాడే పక్షుల్లాగా నిశ్చలంగా ఉంటాయి. చివరికి వైద్యులు ఆయన పక్షుల గురించి అవేదన చెందడమారంభించి నన్నడిగారు, "కాని ఏమి జరుగుతున్నది? ఇంటి దగ్గరవి రోజంతా ఈల వేస్తుంటాయి! "అవును, ఇక్కడ మరొకటి ఉన్నది" ! అని (నవ్వుతూ) సమాధాన మిచ్చాను.

ఆయన పంజరాన్ని తీసుకుని, అలా వెళ్తుండగా, పాడే పక్షులు వాటినవి విదిలించుకుని, కొన్ని చిన్న ఈల రాగాలు దీసి వెళ్ళిపోయాయి ! సరే చూద్దాం. అన్నింటినీ వింటాను.

శ్రీమాత శిష్యునితో సంభాషణలు, సెప్టెంబరు 21, 1963

అనువాదం : అరుణమోహన్

సెల్ : 9866117137

తోత్ - ఒరంగుటాన్

('వై' ఒక శిష్యుడు. "శిక్షణలో పాల్గొనేందుకు" ఒక ఒరంగుటాన్‌ను తీసుకు వచ్చేందుకు మదర్ అనుమతిని కోరాడు)

తోత్‌కు వ్యతిరేకంగా యిప్పటికే కొంతమంది అభ్యంతరం చెప్పారు. (శిష్యుని మొదటి కోతి తోత్. ఇప్పుడు గనుక మరో ఒరంగుటాన్ అంటే వాళ్ళు నన్ను మందలిస్తారు !.... ఎందుకనంటే, నౌకర్లు సహజంగానే భయపడ్డారు, అలాగే యిరుగు పొరుగు వారు కూడా. ఏదైమైనప్పటికీ అది వాళ్ళకిష్టముండదు. ఒకసారి తోత్ పడకగదిలో కొచ్చింది, పనివాడు అరవడం మొదలుపెట్టాడు. పొరుగింటి మనిషి వచ్చాడు (అదృష్టవశాత్తూ అతనికి చాలినంత బుద్రవుంది) అతడు ప్రశాంతంగా తోత్ వంక చూస్తూ వుండిపోయాడు, బహుశా కొంత తీవ్రదృక్కులతోనేమో. అప్పుడు మేమేమి చేయకుండానే తోత్ వెళ్ళిపోయింది. కాని యితర సమయాలలో, తోత్‌కు చీకాకు కలిగినప్పుడు, ప్రక్క దుప్పట్లు, లేక యేవి దొరికితే వాటిని ముక్కలు ముక్కలు చేసి పడేసేది. చివరకు పొరుగు మనిషి వచ్చి ఆ విషయం చెప్పాడు (అదెప్పుడో

చాలా కాలం క్రిందట) "జంతువుల గురించి, మొదట, నీకొక విషయం తెలియదు. అదృష్టవశాత్తు నీకు శాంతియుత స్వభావం వుంది. కాని జంతువులు, నీ అనుభూతులకు, యింద్రియ సంవేదనకు చాలా సున్నితంగా స్పందిస్తాయి. నీవు భయపడినట్లైతే, తత్క్షణమే అవీ భయ పడతాయి, నీవు కోపంగా వుంటే, వెంటనే అవీ కోపం తెచ్చుకొంటాయి, నీవు మెతగ్గా, దయగా, సౌమ్యంగా వుంటే, అవి కూడా మెతగ్గా, దయగా, సౌమ్యంగా వుంటాయి" అని అతనికి చెప్పాను. అతను చాలా చక్కగా అర్థం చేసుకొన్నాడు, అప్పట్నించి అంతా సవ్యంగా జరిగిపోతోంది. కాని అతనొక్కడే కాదు గదా యింట్లో వుంది..... ఒరాంగుటాన్ ఒక పెద్ద విషయమనేది నీకు తెలుసుగదా !

ఆ తోత్ నిజంగా చెప్పుకోదగిన జంతువు. మొట్టమొదటిసారి నేను అతడిని చూచినప్పుడేం జరిగిందో నీకు చెప్పానా? (తోత్‌కేమైనా నేర్పావా అని "వై" ని మరీ మరీ అడిగాను, కాని ఆమె దానికేం నేర్పలేదు, చెప్పలేదు అని చెప్పింది) తోత్ ఆమెతో వచ్చింది, నన్ను చూచీ చూడగానే (అది "వై" చేతిమీద వుంది) చేతులు జోడించింది ! తరువాత మాట్లాడింది, దానినోరు కదిలింది, శబ్దాలేం లేవు, కాని దానినోరు కదుల్తూవుంది. ఒక ప్రకటన లేక వ్యక్తీకరణ.... అప్పుడు నేను దాని నభినందించాను, వెంటనే నా మోకాళ్ళపైకి దూకింది, నా చేతుల్లో ఒదిగిపోయింది..... తరువాత అర్థ సమాధిలోకి వెళ్ళిపోయింది - కదలడం ఆగిపోయింది, నిశ్చలంగా వుండిపోయింది. అలా అయిదు నిమిషాలు జరిగింది.. నేను ఆలోచనగా అనుకొన్నాను "ఎప్పటికీ యిక్కడ అలా వుండి పోవడం జరుగదు, ఇహ యిప్పుడు వెళ్ళిపోవాలి" అని - ఆ తరువాత అది కళ్ళు తెరచి వెళ్ళిపోయింది!....... దానిలో స్వీకరించే శక్తి మానవులలో కంటె యెంతో యెంతో చెప్పకో దగ్గస్థాయిలో వుంది. తరువాత అది చుట్టూ చూచింది, కిటికీలో నుండి చూచింది, యీ ప్రదేశం దాని కిష్టమైనదైంది. తిరిగి నా వంక చూచింది, నా మోకాళ్ళ పైకి వచ్చింది, నా భుజం మీద తలపెట్టి విశ్రమించింది.

జంతువులకు, ముగ్దులను చేసే శక్తి యెక్కువగా వుంది. మనకు వాటికీ మంచి సంబంధాలే వున్నాయని చెప్పగలను. మానవ చేతనలో వున్నమొత్తం వక్రతను తీసుకొచ్చిన మానసిక కార్యకలాపం (మనుష్యులతో కలిసి నివసించిన వాటిలో తప్ప)

అక్కడలేదు. బయట నుంచి సరాసరి వచ్చిన వాటిలో ఒక సారళ్యత, ఒక విధమైన నిష్కాపట్యత వున్నాయి అవి చాలా ముచ్చట గొల్పుతాయి. పైగా అమితంగా స్వీకరించగల శక్తి మానవ స్వీకరణశక్తి కంటె యెంతో అప్రయత్నంగా స్వీకరించగల శక్తి వాటికున్నది.

ఒక శిష్యునితో మదర్ సంభాషణలు మే 13, 1967

అవి వింటాయి నిజంగా....

పారిస్‌లో "మొక్కల ఉద్యానవనం" అనే ఒక ఉద్యానవనం వుంది. మొక్కలతో పాటు అక్కడ జంతువులు కూడా వున్నాయి. ఒక అద్భుతమైన సింహం అప్పుడే క్రొత్తగా వచ్చి చేరింది. అది బోనులో వున్నదనే మాట నిజమే. దానికెంతో కోపంగా వుంది. ఆ బోనులో ఒక తలుపు వుంది, ఆ తలుపు వెనుక అదిదాక్కొటుంది. దాన్ని చూడ్డానికి సందర్శకులు వచ్చినపుడే అది ఆ తలుపు వెనుక దాక్కొంటుంది ! నేనుదాన్ని చూచాను. ఒకరోజు బోను దగ్గర కెళ్ళి దానితో మాట్లాడడం మొదలు పెట్టాను. (జంతువులు మనం పలికే భాషకు చాలా తేలికగా స్పందిస్తాయి, నిజంగా అవి వింటాయి) నా సింహంతో నేను చాలా మృదువుగా మాట్లాడడం మొదలు పెట్టాను. "ఓహ్, నువ్వెంత అందంగా వున్నావు, ~~ఈ~~ విధంగా నిన్ను నీవు దాచి పెట్టుకోవడం చూస్తే జాలేస్తోంది, నిన్ను చూడడం మాకెంతో యిష్టం, తెలుసా... "భలే, అది విన్నది. కొంచెంగా అది నన్ను ఓరగా చూచి, నన్నింకా బాగా చూడడానికి మెడ సాచింది. తరువాత అది తన పంజాను బయటకు తెచ్చింది, చివరకు "చివరకు నన్నర్థం చేసుకొనే వారొకరిక్కడున్నారు" అని చెప్తున్నట్లు అది తన ముక్కు చివరను బోను ఊచలకు ఆనించి నిలిచింది.

CWSA 4 : 30

పడగవిప్పన త్రాచుపాము

థియోన్ ఎస్టేటులో శతాబ్దాల వయసున్న అలివ్ వృక్షాలున్నాయి. ప్రతిరోజూ ధ్యానించడానికి వాటిలో ఒకదాని క్రింద నేను కూర్చొనేదానిని. అవును

అది మిట్టమధ్యాహ్నం, బాగా వేడిగా వుండేది, కాని వేడి నాకెప్పుడూ యిబ్బంది కలిగించలేదు. అందుకు పూర్తిగా విరుద్ధంగా వుండేది. ఒకరోజు నేను ధ్యానంలో చాలా లోతుకు పోయాను, కాని యేదో అసౌకర్యం అనిపించింది. అప్పుడు కళ్ళు తెరచాను. నేనేం చూచానో తెలుసా? నాకు రెండు మీటర్ల ముందు, పడగ విప్పి తిన్నగా నిలబడి, కోపంతో బుసకొడ్తూ నావంక చూస్తున్న ఒక "నజ"ను చూచాను "నజ" అంటే తెలుసా? ఇక్కడుండే నాగు పాములాంటివి, పడగవుండే త్రాచుపాము, యెంతో విషపూరితమైనవి. వాటి విషం చంపేసే అంత ప్రమాదకరం. అటువంటి నజ యిక్కడుంది. పడగను బాగా విప్పి దాని శక్తి కొలదీ బుసకొడ్తూ యిటూ అటూ వూగుతూ నిలిచి వుంది. ఆ పాముకు అంతగా కోపం యెందుకొచ్చిందో మొదట్లో నాకర్థం కాలేదు. నా వెనుక చెట్టులో ఒక రంధ్రం వున్నదని తరువాత నాకు గుర్తు కొచ్చింది. "తన రంధ్రం దగ్గరకు తాను వెళ్ళడానికి అడ్డు పడ్తూ నేను కూర్చొన్నాను" అనే ఆలోచన వచ్చింది. "కాని యిప్పుడేంచేయాలి? సందిగ్ధంలో పడ్డాను. యింత చిన్న కదలికైనా చాలు అది నన్ను కాటు వేయడానికి. థియోన్ చెప్పిన మాట నా మనసులో మెదిలింది. "చూడు, నాకేం భయం వెయ్యలేదు. కదలకుండ కూర్చొని, దాని కళ్ళలోనికి తేరిచూచాను, చేతనైనంత అధికంగా నా సంకల్పశక్తిని ప్రయోగించాను. క్రమంగా బుస తగ్గింది, తరువాత పూర్తిగా ఆగిపోయింది. కొంత సమయం తర్వాత నెమ్మదిగా, చాలా నెమ్మదిగా తర్వాత మరొకటిగా ఒకదానితో నా కాళ్ళను చాచాను. కాని యీ సమయమంతటిలోను దాని మీదే నా నిశిత దృష్టి నిలిపి, స్థిరంగా నా సంకల్పాన్ని ప్రయోగించాను. చివరకు ఆ విషసర్పం అకస్మాత్తుగా పడగదించి, త్వరగా తిరిగిపోయి దగ్గర్లో వున్న తటాకంలోనికురికింది.

మదర్ క్రోనికల్స్ వాల్యూం 3

సర్పాలరాజు

జంతువులన్నింటిలోకీ, పాము సమ్మోహన లేక అయస్కాంత శక్తికి చాలా సున్నితంగా స్పందిస్తుంది. నీకు గనుక అది వుంటే (అయస్కాంత శక్తి అత్యంత పదార్థ సంబంధ ప్రాణికం నుండి వస్తుంది) పాములపై తేలికగా అధికారం లభిస్తుంది. పాములంటే యిష్టపడే వారందరికీ ఆ శక్తి వుంటుంది, పాములు తాము చెప్పినట్లు

వినడానికి వాళ్ళు దానిని ప్రయోగిస్తారు.... లెమ్‌సెన్‌లో తాచుపాముతో నేను తలపడవలసి వచ్చినపుడు, ఆ విధంగా బయటపడ్డాను - ఆ కథ తెలుసా? ఈ శక్తిని గురించి థియోన్ నాకు చెప్పాడు. నాలో దాని యెరుక వుంది. అందుచేత ఆ తాచుపామును నా మాట వినేటట్లు చేసాను, అది వెళ్ళిపోయింది. తరువాత (ఈ కథ కూడా చెప్పాను) పాముల రాజు, అంటే పాము జాతి ఆత్మ, నా దగ్గర కొచ్చాడు. ఈ సంఘటన తర్వాత, ఒకసారి ఒక చిన్నిమిన్నాగు (క్లియోపాత్ర సినిమాలో చూపించినది, చాలా ప్రమాదకారి) ను చంపడానికి ఒక పెద్ద జంగురు పిల్లికి నేను సహాయం చేసిన సంఘటన తర్వాత పాము జాతి రాజు నా దగ్గర కొచ్చాడు. మొదట అది మిన్నాగుతో ఆట మొదలు పెట్టింది, ఆ తరువాత సహజంగానే కోపం తెచ్చుకొంది. మిన్నాగు పిల్లిని కాటేయబోయింది, కాని మిన్నాగుకు అందకుండా పిల్లి యెంతో వేగంగా తప్పించుకొంది. (నేను ఇదంతా పది నిమిషాల కన్నా పైగానే గమనిస్తూ వున్నాను, అది అసాధారణం). అలా పాము నుండి తప్పించుకొని, తన పంజాలను పూర్తిగా తెరచి దానిని కొట్టేది - ప్రతిసారీ మిన్నాగు చీరుకుపోయేది, అలా కొంచెం కొంచెంగా, దాని శక్తంతా తగ్గిపోయింది, చివరకు... పిల్లి పాముని తినకుండా ఆపాను - ఆ అంశం చూడలేనంత యేవగింపు కలిగించేది !

ఈ రెండు సంఘటనల తర్వాత, పాముల రాజు ఒక రాత్రి నా దగ్గర కొచ్చాడు. అతని తలమీద ఒక వైభవోపేతమైన కిరీటం వున్నది-అది ఒక సంకేతంలాంటిదనే మాట నిజం, కానియేదేమైనా అతడు ఆ జాతి ఆత్మ. అతడు నాగుబాము ఆకారంలో వున్నాడు, అద్భుతంగా ఉన్నాడు ! భయంకరమైన మృగం... అద్భుతం ! నాతో ఒక ఒప్పందం చేసుకోవాలని వచ్చానని చెప్పాడు. అతని జాతిమీద నా శక్తిని నేను ప్రదర్శించినందువల్ల, నాతో ఒక అవగాహనకు రావాలని నా దగ్గర కొచ్చాడు. “సరే, నీ ప్రతిపాదనేమిటి? అని అడిగాను. “పాములు మీకు అపకారం చేయవు అని మాత్రమేగాక, మీరు చెప్పినట్లు వింటాయి. అందుకు బదులుగా మీరు నాకొక వాగ్దానం చెయ్యాలి. మా వాటిల్లో యే ఒక్క దానినీ చంపనని వాగ్దానం చేయ్యాలి.” కొంచెం ఆలోచించి” లేదు, నేనీ వాగ్దానం చెయ్యలేను, ఎందుకనంటే నీ వాళ్ళలో యేఒక్కరైనా, నా వాళ్ళలో (నా మీద ఆధారపడిన వాళ్ళలో) యేఒక్కరి పైనైనా పడితే, నా వాళ్ళను కాపాడకుండా, నీతో చేసుకొనే ఒప్పందం నన్నాపలేదు.

చంపాలనే దురుద్దేశ్యాలు నాకు లేవని అభయమిస్తున్నాను - చంపడం అనేది నా కార్యక్రమంలో లేదు ! కాని నన్నునేను యిందుకు బద్ధురాలని చేసుకోలేను ! అది నా నిర్ణయాధికార స్వేచ్ఛ నరికడుతుంది. సమాధానం చెప్పకుండా అతడు నిష్క్రమించాడు, అందుచేత యథాతథ స్థితి కొనసాగుతోంది.

మదర్ శిష్యునితో సంభాషణలు, ఫిబ్రవరి 4 : 1961

అనువాదం : కె.వి. రావు

9849929254

సీళ్ళు

ఓహ్ ! కొన్ని రోజుల క్రిందట నేనొక భయంకరమైన కథ విన్నాను - మానవీయత ఎంతటి అగాధాల్లోకి కుచించుకు పోతుంది.... నమ్మశక్యం కావడం లేదు. జులచరాలైన సీలు పిల్లల్ని కోసిచంపడం గురించిన కథ విన్నావా.... నువ్వు...?

సీళ్ళు జల జంతువుల ఒకానొక జాతి. పుట్టినప్పుడు తెలుపు రంగులో కొన్ని వారాల పాటు ఉంటాయి. అప్పటికి వాటి చర్మంపై రోమాలను కోల్పోయి వాటి తల్లులూ, తండ్రుల్లాగా బూడిద రంగులోకో, పసుపు రంగులోకో మారిపోతాయి. కొంతమందికి తెల్లని తోలుకోట్లు ధరించడం ఫ్యాషన్‌గా ఉంటుంది. ఈ వ్యవహారాన్ని కొందరు వర్తకులు, వేటగాళ్ళు జరిపిస్తారు ఉత్తర పసిఫిక్ ప్రాంతంలో ప్రసవించే కాలానికి సీళ్ళన్నీ, వేల సంఖ్యలో అక్కడి ద్వీపానికి చేరుకొంటాయి. ఒక్కొక్క తల్లి సీలు, ఒక్కొక్క పిల్లను కంటుంది. సరిగ్గా అదే సమయానికి ఈ వేటగాళ్ళు, వర్తకులు సరం జామా మొత్తం తీసుకొని పడవల్లో అక్కడకు చేరుకొంటారు. సీళ్ళ పిల్లలు పుట్టీ పుట్టగానే వాటిని చంపితెచ్చుకొంటారు. సాధారణంగా ఒక కోటు తయారు కావాలంటే 10 నుండీ 15 చర్మాలు, కావల్సి ఉంటుంది. అలా వాటిని వాళ్ళు హతమార్చుతారు. ఈ సామూహిక హత్యాకాండ చౌకగా జరిగేందుకు, ఆ జంతువుల తలకాయలపై దుడ్డుకర్రతో కొడతారు. కసాయి కత్తితో అక్కడే అవి బ్రతకుండగానే వాటి చర్మాన్ని ఒలుస్తారు....

అవి కీచుకీచుమని అరుస్తుంటాయి, మూగవికాదు కదా!... ఒకసారి ఏమి జరిగిందంటే ఒక టి.వి. విలేకరి అక్కడేమి జరుగుతుందో తెలియకుండానే అక్కడికి

వెళ్ళాడు. (కాని అతడు వేరే పని మీద వెళ్ళాడు) అలా ఆ దారుణం అతని కంట పడింది. అంతే ఒక్కసారిగా భయపడ్డాడు. నీకు తెలుసా! ఎంత గగుర్పాటుకు, అసహ్యానికి లోనయ్యాడంటే దానిని ఆపాలని సంకల్పం చేసుకొన్నాడు. దాదాపు రెండేళ్ళు కావచ్చు, ఆ విషయంపై ప్రచారం చేసుకొంటూ ప్రపంచమంతా తిరిగాడు. టి.వి.లోనూ ఇతర మాధ్యమాల ద్వారా ప్రజలంతా దానిలో జోక్యం చేసుకోవాలని చూచాడు. దానితో ప్రధానమంత్రిపై గట్టి ఒత్తిడి వచ్చింది (కెనడా, ఉత్తరనార్వే అనుకొంటాను, చెప్పాలంటే హిమ ప్రాంత ద్వీపాలవి) వాళ్ళు కెనడా ప్రధానమంత్రి (భలే మనుషుల్లే!) నుండి ఎలాంటి ఆదేశాన్ని పొందారంటే - వాటి తలపై కొట్టి చంపకుండా వాటిపై డీజిల్ ఆయిల్ పోయండి. ఎందుకంటే ఆ నూనే వాటికి ఊపిరాడకుండా చేస్తుంది. కాని అది వాళ్ళకు ఎంతో ఖరీదైన వ్యవహారం నమ్మశక్యంకాని నీచ బుద్ధులు కాబట్టి ఆ నిషేధాన్ని ఎత్తివేయాలని కోరారు - మళ్ళీ ఎప్పటిలానే కోసి చంపమని అనుమతిచ్చాడు. వాటి తల్లులు (అప్పుడే పిల్లలకి జన్మనిచ్చి ఉంటాయి, కూనల్ని నాకుతూ ఉంటాయి) వాటిని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తాయి - వాటిని చూడకుండా చేయడానికి, వాటిని కళ్ళను తొలిగిస్తారు.... బాగుంది, అది వినడంతోనే మానవీయత అవమానకరమైన అగాధంలోనికి కుంచించుకుపోతున్నట్లు చూచాను.

సీళ్ళ రక్షణ నిమిత్తం అర్జీ పత్రంపై శ్రీమాత సంతకం చేశారు

అప్పుడు వాళ్ళు కార్డులను తెచ్చారు (ఒక కొత్త ఉద్యమం కోసం సంసిద్ధమౌతున్నారు) ఆ కార్డులు పెద్ద ఛాయాచిత్రాలతో ఉన్నాయి. ఆ చిన్ని చిన్ని పిల్లలు నీకు తెలుసా ఎంత ముద్దు ముద్దుగా ఉన్నాయో! చాలా తెలివిగా ఉన్నాయి. అవి మొదటి కోవకు చెందినవి. ఆ కథను తెలుసుకొనే ముందు ఆ ఫోటోను చూచాను; చూచి "ఎంత ప్రేమగా ఉన్నాయి కూనలు" అన్నాను. చూతును కదా : గ్రహణ శీలంగా, మెచ్చుకొనేలా... ఉన్నది ఒక్కొక్కకూన ! అలా ఆ ఫోటోలతో పాటు ఈ తతంగాన్ని, నడిపే క్రూర నేరస్తుడి బొమ్మను కూడా చూచాను. ఆ ప్రక్కనే విలేకరి బొమ్మకూడా... ఆ కార్డులో సీలు, బొమ్మకు పై భాగంలో ఆ పసి సీలును బ్రతకనివ్వండి అనే నినాదం ఫ్రెంచిలోనూ, ఆంగ్లంలోనూ అలాగే... క్రింద పేరు, సంతకం... ఆ కార్డుకు వెనుక ప్రక్క ఏదైనా వ్రాయలంటే వ్రాయడానికి ఖాళీ....

నన్ను దానిపై సంతకం చేస్తారా అని అడిగారు. నేను చేస్తానన్నాను. ఒక కార్డు నార్వే మత్స్యమంత్రిత్వశాఖకు, మరొకటి కెనడా మత్స్య మంత్రిత్వశాఖకు, మరొకటి కెనడా ప్రధానమంత్రికి... సంతకం చేసి నా స్టాంపు కూడా వేశాను. "మదర్ శ్రీ అరొబిందో ఆశ్రమ్" ఇంకా అక్కడేమి జోడించలేదు. ఆ స్థలాన్ని ఖాళీగా వదిలి సంతకం చేసి పంపాను.

అది నాకు చెప్పినప్పుడు.... ఎందుకు? అంటే.... ఆ కోటును ధరించే ఆడవాళ్ళు.... ఆ జంతువుల అన్నింటి వేదనను, వాటి భయాందోళనను, అంతా వాళ్ళ వీపుల మీద ధరిస్తున్నారు. అది వాళ్ళు నిద్రించేటప్పుడు పీడకలల్ని తెచ్చిపెట్టదూ! ! నమ్మశక్యం కాని విషయం. ఈ అమాయక ప్రాణుల రెండు, మూడు చర్మాలతో తయారైన ఆచ్ఛాదవాలను ధరించి డాన్స్ చేయడం - ఫ్యాషన్.... ! మనుషులు ఉన్మాదులవున్నారు.

ఉత్తర భూభాగంలో,, అది (ఒకరకమైన ఆటవిక క్రూరత్వం) ఉన్నది. ఇది మచ్చుకు ఒక సంగతి మాత్రమే - క్లుప్తంగా చెప్తాను. ఈ నీచమైన చేతన భూమిపై సర్వత్రా ఉన్నది. దీనిని అలానే చూచాను. ప్రతిక్రియను మేల్కొల్పేందుకు పారదర్శకమౌతున్న, అంశంగా ఉంది. అయ్యో పాపం.... ఆ చిరుకూనలు. సీళ్ళు చాలా ఉన్నత, పరిణిత జంతువులు. అవి అచేతన ప్రాణుల్లో లెక్కింపబడవు. ఆ కార్డుపై భాగంలో కళ్ళతో తెరిపారా నిన్నే చూస్తున్నట్లు ఉంటాయి. అది హర్షణీయం.....

శ్రీమాత - శిష్యునితో సంభాషణ, అక్టోబర్ 11, 1969

ప్రేమ ఒక్క మానవుల్లోనే ఆవిర్భవించదు, అది సర్వత్రా ఉన్నది. దాని కదలిక మొక్కల్లోనూ ఉంది, బహుశ రాళ్ళల్లోనూ ఉంది. జంతువుల్లో దాని సన్నిధిని పసికట్టడం చాలా సులువు. ఈ గొప్ప, దివ్యశక్తికి సంబంధించిన వికృతులన్నీ, పరిమిత ఉపకరణానికి చెందిన స్వార్థం, అజ్ఞానం అస్పష్టతల నుండి వెలువడతాయి.

CWM 3 : 69-70

శ్రీమాత

అనువాదం : సిహెచ్. హర్షవర్ధన్

9441519210

ఆశ్రమ జంతువుల కథలు

వేటినీ విడిచి పెట్టలేదు

శ్రీ అరవిందులు, శ్రీమాతల ప్రయోగశాలయే ఆశ్రమం. పెద్ద, చిన్న ప్రాణులన్నీ దానిలోని భాగమే. అవును, మానవులు మాత్రమే కాదు.... పిల్లులు, కుక్కలు, ఆవులు, ఎద్దులు, బ్లాక్ కాకి, రిచర్డ్ గారి గాడిద వేటినీ ఆమె విడిచి పెట్టలేదు.

దిలీప్ కుమార్‌రాయ్ : శ్రీ అరవిందులు నుండి
దిలీప్‌కు లేఖ వాల్యూం 3, పేజి 11

పూమా

నా వాస్తవ పరిజ్ఞానం మేరకు శ్రీమాత పిల్లులు, కుక్కలు మరియు ఆశ్రమ ఎద్దులతోనూ వ్యవహరించేవారు. ఒకసారి ఉదార్ ఒక చిన్న గాడిదను తీసుకువచ్చాడు.. ఆమెకు ఎన్నో ఇతర జంతువులపట్ల అసక్తి వుండేది. గుర్రాలు అదేవిధంగా పక్షుల గురించి శ్రీమాత ప్రస్తావిస్తూ వుండేవారు. ఆమెకు తెలిసిన కొన్ని పిల్లులు, కుక్కలకు మానవులు కావాలనే ఆకాంక్ష వుండేదట. కానీ, ఆమెకు బహుశా చాలా నచ్చిన జంతువు పూమా. మానవులతో పూమాకు సహజమైన అనుబంధం వుంటుందని, వాటిని సన్నిహిత మిత్రులుగా చేసుకోవచ్చునని అత్యంత ఆకర్షణీయమైన చిరునవ్వుతో ప్రాస్పరిటీ గదిలో శ్రీమాత చెప్పడం నాకు గుర్తుంది. వాస్తవానికి కుక్కలు అటువంటి అనుబంధానికి ప్రతీకగా వుంటాయి. అయితే, కుక్కలు శతాబ్దాలుగా పెంపుడు జంతువులుగా వున్నాయి. పూమా ఇప్పటికీ అరణ్యాలలోనే వుంటుంది.

న్యూ అమెరికన్ ఎన్‌సైక్లోడియా, పేజి 1135లో దీని ప్రస్తావన వుంది : పూమా (లేదా కోగర్) పిల్లుల కుటుంబానికి చెందిన అతి పెద్ద తెగకు చెందినది. ఇది ఆమెరికాలో కనిపిస్తుంది. కెనడా నుండి పాటగోనియా వరకు విస్తరించింది. పూమాను కొన్ని సందర్భాలలో దాని పసుపుపచ్చ రంగు కారణంగా ఆమెరికా లయన్ అని పిలుస్తారు. ఇది చిరుతపులి అలవాట్లను పోలి, అదే పరిమాణంలో వుండి, జింక పరిమాణం వరకుగల జంతువులను వేటాడ కలిగి వుంటుంది. కొన్ని సందర్భాలలో మాత్రమే మనుషులపై దాడి చేస్తుంది. ఇది ఉత్తర ఆమెరికాలో ఇప్పుడు కనబడటం లేదు. దక్షిణ అమెరికాలో బ్రెజిల్‌లోని ఉష్ణమండల అడవులు, పైభాగాన

ఏండ్స్‌లోని మంచు ప్రాంతంలోను కనిపిస్తుంది. సింహం, దాని పిల్లల గురించి జ్యాడీ ఆడమ్‌సన్ అద్భుత పుస్తకం ద్వారా ఈ మాంసాహార జంతువు గురించి తెలిసింది. దాని గురించి శ్రీమాత చాలా ఉత్సాహభరితంగా ప్రసంగించారు.

శ్రీ అరవిందులు, నెమలి

శ్రీ అరవిందులు కూడా జంతువులతో వ్యవహరించడంలో ప్రాచుర్యం పొందారు. శ్రీమాతతో సహచర్యంగల సంవత్సరాలలో వారు పిల్లులతో సన్నిహితంగా వుండేవారు. శ్రీమాత ఒక పిల్లికి పళ్లెంనిండా చేపలు ఏర్పాటు చేయడంలో హడావిడిగా పురాణికి కనిపించినది. ఒక పిల్లి వచ్చి వారి కుర్చీపై కూర్చుంటే ఎవరూ దానిని ఇబ్బంది పెట్టనిచ్చేవారు కాదు. ఒక కుక్క కూడా వారి గదికి వెళ్లి వారి పాదాలను నాకుతూ వుండేది. బిగ్‌బాయ్ పిల్లి చనిపోయేటప్పుడు శ్రీ అరవిందులు వారి గది నుండి క్రిందకు వచ్చి వారి కుడిచేతితో దానిని నిమురుతూ వున్నారు. ఊహించని విధంగా స్పష్టమైన రుజువు వున్నప్పటికీ శ్రీమాతతో వారి పరిచయానికి ముందు చాలా కొద్దిమంది వ్యక్తులు మాత్రమే జంతువులతో వారి క్రీడల గురించి వినివున్నారు. వారి రచనల నూరవ సంచిక అచ్చుచిత్తులు చదివే క్రమంలో కాళిదాస విరచిత కావ్యంపై గతంలోని ఒక వ్యాసం : 'కొన్ని ఎంపిక చేసిన వ్యాసాలు' కనిపించాయి. నెమళ్ల గురించి కాళిదాసు వర్ణనపై వ్యాఖ్యాత వ్యాఖ్యలను శ్రీ అరవిందులు ఉటంకించారు. ఈ వ్యాఖ్యాత వ్యాఖ్యల ప్రకారం నెమళ్లు వాటి పర్యావరణంతో అనుబంధం కలిగి వుండవు. శ్రీ అరవిందులు ఈ వ్యాఖ్యను తోసిపుచ్చారు. "నేను నెమళ్ళను స్వయంగా సంరక్షించాను. ఏదైనా ఇతర ప్రాణి మాదిరిగా వాటికి కూడా అనుబంధం వుటుందని చదువరికి స్పష్టం చేయగలనని" తెలిపారు, శ్రీ అరవిందులు నెమళ్ళను సంరక్షించుట వాస్తవానికి ఒక దివ్య వార్త !

కెడీ సేత్నా, అవర్ లైట్ అండ్ డిలైట్ పిపి : **159 - 166.**

గోల్డీ

శ్రీ అరవిందుల దయ వారి చైతన్యంలాగానే అపరిమితమైనది. ఆశ్రమంలోని పిల్లులు, కుక్కలకు కూడా దానిలో భాగముంది. శ్రీమాత 'గోల్డీ' అని పిలిచే కుక్కపిల్లను ఒక సాధిక కోరినప్పుడు ఆమెకు ఇచ్చారు. అది పెద్దదయిన తరువాత ఆమెతో గది నుండి ప్రతిరోజూ తన నోటితో పూసెజ్జను తెచ్చేది. శ్రీమాత

గదికి తీసుకు వెళ్లేది. తరువాత శ్రీ అరవిందుల సమక్షానికి చేరి తరచుగా అది వారి పడక క్రింద నిదురించేది.

నారాయణ్ ప్రసాద్ - శ్రీ అరవింద ఆశ్రమ జీవితం, పేజీ 340

బుదె - గాడిద

1945 - 46లో ఒకానొక సమయంలో ఉదార్ ఎక్కడినుండి వచ్చినదో తెలియని ఒక చిన్న గాడిదతో కనిపించాడు. క్రిస్మస్ రోజున దానికి అందంగా వస్త్రధారణ చేసి, దాని తలపై శంఖాకారంగల టోపిని పెట్టి శ్రీమాత సమక్షానికి తీసుకువచ్చాడు. ఫ్రెంచి భాషలో గాడిదను 'ల బుదె' అని పిలుస్తారు. శ్రీమాత దానిని చూసి సంతోషించి బుదె అని నామకరణం చేశారు. దానిని ఆశ్రమంలోనే వుంచాలని కోరడంలో బుదె ఆశ్రమ గాడిదగా మారింది.

దానిని ఇప్పుడు ఎవరు సంరక్షించాలి? సుమారు పదమూడు లేదా పద్నాలుగు సంవత్సరాల వయసున్న రిచర్డ్ అప్పుడే ఇంగ్లండ్ నుండి వచ్చాడు. రిచర్డ్‌ను గాడిదకు సంరక్షకునిగా వుంచారు.

రిచర్డ్ యువకుడు, అదేవిధంగా గాడిద కూడా చిన్నదే. ఇద్దరూ కలిసి పెరిగారు. క్రమంగా రిచర్డ్ గాడిదల సమూహంతో స్నేహాన్ని పెంచుకున్నాడు. ఒకసారి రహదారిపై ఒక గాడిదకు చెవి తెగడంతో తీవ్రంగా రక్తం కారుతోందని రిచర్డ్‌కు తెలిసింది. ఈ వార్త విన్న వెంటనే రిచర్డ్ ఆ గాడిద దగ్గరకు పరిగెత్తాడు. దానిని ఆసుపత్రికి తీసుకెళ్లి, సరిగా చికిత్స అందించి, కట్టు కట్టేంతవరకూ వెనుదిరగలేదు. అందువలన అతనిని 'గాడిద-ప్రేమికుడు రిచర్డ్' అని పిలిచేవారు.

జులై 14 ఫ్రెంచ్ జాతీయ దినోత్సవం, పుదుచ్చేరిలో ముందటిరోజునే ఉత్సవాలు ప్రారంభమవుతాయి. వారు గాడిదల పందెం కూడా నిర్వహించేవారు. రిచర్డ్ పందానికి అతని గాడిదతో హాజరైనాడు. ప్రతీ రౌతు తన గాడిదపై ఎక్కి తుదిగీత వరకు చేరాలనేది పందెం నియమం. రిచర్డ్ అతని గాడిదపై సిద్ధంగా వున్నాడు. అది దృఢమైన జంతువు. ఏదైనా ఇతర జంతువు దాని సమీపానికి వస్తే వాటిని కొరకడానికి అది దుమికేది. మరొక సమస్య ఏమిటంటే అది ప్రారంభ గీతను గౌరవించదు. అందువలన అన్ని ఇతర గాడిదలకు వెనుకన దీనిని వుంచాలని నిర్ణయించారు. ఆ విధంగా రెండు సమస్యలూ ఒకేసారి పరిష్కారమయ్యాయి.

పందెం ప్రారంభమయింది. రిచర్డ్ గాడిద చాలా బలంగా వున్నందున మిగతావాటికంటే ముందుకు సాగింది. ముందుకు సాగుతుండగా దానికంటే ముందుకువెళ్లే ఏ గాడిదనైనా కొరకడానికి వెళుతోంది. రిచర్డ్ గాడిద మిగతావాటికంటే ముందు పరుగిడసాగింది. కానీ, తుదిగీతకు కొన్ని గజాల ముందు అకస్మాత్తుగా ఆగిపోయింది. దానిని ఎవరూ కదపలేకపోయారు. ఈ కఠిన పరిస్థితిలో రిచర్డ్ క్రిందకు దిగి తుదిగీత వరకూ దానిని పెట్టాడు. ఆ విధంగా అతను పందెంలో విజేత అయినాడు.

ప్రణబ్ భట్టాచార్య, నా స్మృతులు భాగం 1, పేజీ 104 - 06

పిచ్చుక పట్ల దయ

అపుడు సుమారు ఉదయం 5 గంటలవుతోంది. రోజువారీ విధంగానే శ్రీ అరవిందులు, శ్రీమాత నివసించే పవిత్ర గృహానికి నేను వెళ్ళాను. ఆ గృహంలోని భాగాన్ని శుభ్రపరిచే పని నాకు దయతో అనుగ్రహించబడినది. నేను ప్రవేశించేందుకు, ఆనందపరిచే నా పనిని ప్రారంభించేందుకు శ్రీమాతయే తలుపులు తెరిచేవారు.

కానీ ఒక రోజు తలుపు తెరచిన తరువాత శ్రీమాత అక్కడే నిల్చుని, పెద్దదైన మధ్య తలుపు పైభాగాన విశ్రాంతి తీసుకుంటున్న పిచ్చుకకు ఇబ్బంది కలుగజేయకుండా చాలా జాగ్రత్తగా, నెమ్మదిగా పని చేయవలసిందిగా శ్రీ అరవిందుల తరపున కోరారు. నేను దివ్య ఆజ్ఞగా భావించి జాగ్రత్తగా వ్యవహరిస్తానని వాగ్దానం చేసాను.

నేను లోపలికి ప్రవేశించిన తరువాత శ్రీమాత విశ్రమించారు. ఏవిధమైన చడీచప్పుడు చేయకుండా శ్రీమాత చెప్పిన తలుపుగుండా వెళ్ళాను. ఆ తలుపు పైభాగాన పిచ్చుక నిశ్చలంగా కూర్చోవడం చూసి నేను ఆశ్చర్యపోయాను. ఆనందించాను.

నేను చలించిపోయాను. మన దివ్య గురుదేవులు ఎంతటి దయావంతులో కదా! వారు ఆ గదిలో అక్కడ నడకసాగిస్తూ ఉంటారు. అక్కడ నిరంతరముండే ప్రశాంత వాతావరణంలో ఈ చిన్ని ప్రాణి రాత్రి సేదతీరుతుండటం గమనించి యుంటారు. వారి దయను మానవులు మాత్రమే కాదు ప్రాణులు పెద్దవి, చిన్నవి

అన్నీ పొందేందుకు విశ్వం కంటే విశాలమైన వారి హృదయంలో ప్రేమపూర్వక స్థానముంది. వారు ఉన్నత శిఖరాల నుండి ఎప్పటికీ మనపై దృష్టి సారించుటకు, వారి ప్రేమపూర్వక హృదయపులోతులలో మనలను నిలుపుకొనుటకు శ్రీ అరవిందులను, దివ్య గురువులను, విశ్వ భగవానుని సజీవ రూపాన్ని పొందడం వలన వాస్తవానికి మనమందరం, ధన్యులం !

పూజాలాల్, కొన్ని జ్ఞాపకాలు, పేజి 80 - 82.

ఓజస్ - ఎద్దు

ఓజస్ (ఒక ఎద్దు) కొంత ఇబ్బంది కలుగజేసిందనటంలో ఎటువంటి ఆశ్చర్యం లేదు. ఈ ఎద్దులు వ్యక్తుల మార్పులను గమనించుటలో తగినంత తెలివిని కలిగియుంటాయి. ఈ నూతన వ్యక్తి ప్రావీణ్యుడు కాడు. అంతేకాకుండా కొంచెం క్రూరంగా ఉంటాడు. నువ్వు అతడిని జాగ్రత్తగా చూసుకోవాలి దానికి కారణం ఎద్దులతో అతను వ్యవహరించే తీరు నాకు నచ్చలేదు.

పశువుల తోకలను మెలిపెట్టే అతని విధానాన్ని నేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను. ఎవరైనా అతని అవయవాలను అలా మెలిపెడితే అతను ఏమంటాడు? అతని కంటే కూడా మన ఎద్దులు మరింత సున్నితంగా ఉంటాయని నేను విశ్వసిస్తున్నాను.

ఈ విషయం ముగించేముందు ఎద్దులపై పైకప్పు నుండి అంగీకరించ వలసిందిగా, పాటించవలసిందిగా ఆదేశిస్తూ నేను శక్తిని కేంద్రీకరించానని, అవి పూర్తిగా గ్రహించాయని మీకు చెప్పగలను. ప్రశాంతమైన, స్థిరమైన, ఊగిసలాడని చైతన్య ఇచ్ఛను ఉపయోగించుటయే మార్గం, దివ్యజీవనం కోరుకునే వారికి వాస్తవంగా ప్రభావంతమైన, ప్రశస్తమైన ఏకైక మార్గం అదే.

CWM 16 : 106-07

చిరుతపులి

శ్రీమాత జంతువులు, పశువులు మరియు కీటకాల విధానం, కదలికల గురించి చాలా విపులంగా అధ్యయనం చేసారు. ఆమె భావాలను వాటితో

పంచుకోగలిగేవారు. "జంతువులలో కూడా అసూయ, ద్వేషం, ఇతరులను శాసించాలనే భావాలు కనిపిస్తుంటాయని" ఆమె చెప్పారు.

దీని గురించి శ్రీమాత ఆశ్చర్యంగొలిపే ఒక కథను తెలిపారు. ఫ్రాన్స్‌లో ఒకనొకచోట ఒకసారి ఆమె జంతువుల ఉద్యానవనానికి వెళ్ళారు. ఆమె అక్కడ ఒక గుహలో నల్ల చిరుతల జంటను చూసారు. వాటికోసం ఒక గుహవంటి ప్రదేశం నిర్మించారు. వాటిలో ఆ రెండు చిరుతలు వాటి తోకలను మెలివేసుకుని కూర్చున్నాయి.

మగ చిరుత ఉదారంగా ఉన్నట్లు శ్రీమాత భావించారు. గుహ వద్దకు సమీపించి దానివైపు తీక్షణంగా చూస్తూ అత్యంత ప్రేమతో నీవు చాలా అందంగా, చాలా మంచిగా ఉన్నావన్నారు.

శ్రీమాత చిరుతతో ఆప్యాయంగా మాట్లాడుతుంటే అది పెద్ద ఆవలింతతో కాళ్లను చాచి నిల్చుంది. శ్రీమాతను చూస్తూ సాధుస్వభావంతో తోకను ఊపడం ప్రారంభించింది. కోలాహలపూర్వక శబ్దంతో శ్రీమాత వైపు కంచె వరకు సమీపించింది. 'నీవు ఎంత సాధుత్వంతో ఉన్నావు. ఎంతో అందంగా, ఎంతో మంచిగా ఉన్నావు' అని శ్రీమాత పలికారు. చిరుత ఆనందిస్తూ తోకను ఊపడం ప్రారంభించింది.

మరోప్రక్క ఇదంతా గమనిస్తున్న ఆడ చిరుత కోపంతో అరవసాగింది. కొంతసేపటికి అదక్కడ నిలువలేకపోయింది. అక్కడనుంచి కదలి కోపంగా అరుస్తూ, మగ చిరుతను సమీపించి తోకతో కొట్టసాగింది. ఇదంతా దానికి నచ్చడంలేదని స్పష్టంగా అర్థమౌతోంది. కొంతదూరం వెళ్ళి కూర్చున్నా దాని అరుపులు కొనసాగుతూనే ఉన్నాయి.

కొంచెం తికమకపడిన మగ చిరుత ఒకసారి ఆడచిరుతను, మరొకసారి శ్రీమాతను చూడనారంభించింది. కొద్ది సమయం తరువాత కంచె పరిధినుండి ప్రశాంతంగా వెళ్ళి తమ భాగస్వామి ప్రక్కన కూర్చుంది.

జంతువులను వేటాడడం లేదా చంపడం శ్రీమాతకు అస్సలు నచ్చదు.

ప్రణబ్ భట్టాచార్య, నా స్మృతులు భాగం-1 పిపి 24-25

ఒక పిల్లి సమాధి

అదికూడా అద్భుతమైన రంగుతో చాలా అందంగా ఉండేది. గోల్డెన్ బెస్ట్ నట్, నేనటువంటి పిల్లిని ఎన్నడూ చూడలేదు. అది చనిపోయినప్పుడు ఆ చెట్టు క్రిందనే దానిని పాతిపెట్టాను. ఆ చెట్టుకు"సర్వీస్" అని పేరు పెట్టాను. నేను స్వయంగా చెట్టు వేళ్ళ క్రింద దానిని ఉంచాను. అక్కడ ఎండిపోతున్న ఒక పురాతన మామిడిచెట్టు ఉండేది. ఆ తరువాత అక్కడ పసుపు పచ్చని పుష్పాలు పూసే చిన్న కాపర్‌పాడ్ చెట్టును నాటాము.

ఈ జంతువులతో ఎలా వ్యవహరించాలో మీకు తెలిస్తే అవి చాలా అద్భుతంగా ఉంటాయి. నేను ఆశ్రమంలోకి వచ్చినపుడు ఈ గృహంలోకి ఏ పిల్లులను తీసుకురావద్దు ఇక్కడ అది చాలా అసాధ్యమని అన్నాను. బిగ్‌బాయ్ మరణించిన తరువాత ఇక్కడ చాలా పిల్లులు చేరాయి. మిగతా అన్నింటినీ నేను ఇచ్చేసాను. కానీ మొదటిది వీటన్నింటికీ తల్లి అయిన ముసలి పిల్లిని వదలిపెట్టడం నాకు ఇష్టం లేక దానినుంచేసాను. అది ఆశ్రమ ప్రాంగణంలోనే ఒక ఇంటిలో ఉండేది. ఒకరోజు అదిచాలా ముసలిదై కదలలేని స్థితికి చేరుకుంది. ఎదురుగా ఉన్న పైకప్పు పైకి మెల్లగా ప్రాకుతూ వచ్చి కూర్చుంది. (దానిని మీరు ఇక చూడలేరు-సర్వీసు వృక్షం దానిని పూర్తిగా కప్పివేసింది-కానీ ఆ రోజులలో మీరు స్పష్టంగా చూడగలిగేవారు.)అది మరణించేంతవరకు...నన్ను చూడగలిగేంత దగ్గరకు వచ్చి అక్కడ కూర్చునేది. ప్రశాంతంగా కదలకుండా నన్ను చూస్తూనే ప్రాణం విడిచింది.

శ్రీమాతకు శిష్యునితో సంభాషణ ఏప్రిల్ 12, 1961



వాస్తవానికి ఆ జంతువులు-అన్ని జంతువులు-భయాన్ని అనుభూతి చెందుతాయి కొన్ని పైకి చూపక పోయినప్పటికీ, మానవునిలో లేని ఒక విధమైన సహజ ప్రవృత్తితో అవి అసాధారణ రీతిలో అనుభూతి చెందుతాయి. మీరు భయపడుతున్నట్లు అవి గమనిస్తాయి. మీ శరీరం నుండి వెడలే స్పందనలు వాటిలో తీవ్రమైన, అప్రియమైన ఉద్వేగాలను కల్పిస్తాయి. అవి దృఢమైన జంతువులయితే వాటిలో కోపం పెరుగుతుంది. అవి అల్పమైన జంతువులయితే అవి భయానికి గురిఅవుతాయి. నీకు ఎటువంటి భయం లేకపోతే, సంపూర్ణమైన విశ్వాసం, నిజాయితీతో స్నేహ పూర్వకంగా వాటిని సమీపిస్తే మీరు గమనించవచ్చు. వాటిలో భయం ఉండదు, అవి భయపడవు, మిమ్మల్ని భయపెట్టవు, ద్వేషించవు. అంతేకాక చాలా విశ్వాసంతో అవుంటాయి. అన్ని సింహాలను చూడడానికి బోనులలోకి వెళ్ళడానికి ప్రోత్సహించరాదు. కానీ అది అలాగే ఉంటుంది. మొరుగుతున్న కుక్కను సమీపించినపుడు నువ్వు భయపడితే అది కరుస్తుంది. నువ్వు భయపడకపోతే అది పారిపోతుంది. భయపడడం లేదని పైకి కనిపించడమే కాదు. నువ్వు వాస్తవంగా భయపడకూడదు. అది నీ ఆకారాన్ని కాదు, నీలోని స్పందనలను గమనిస్తుంది.

CWM 7 : 26-29

శ్రీమాత

అనువాదం : హోతా ఈశ్వరకృష్ణ

సెల్ : 8919515393

Vol. 51, No. 9
September 2021

Date of Publication:
1st September 2021

Registered: PY/41/2021-23
TN/PMG/(CCR)/ WPP No. 473/2021-23

AKHILA - Akhila Bharata Patrika (Telugu)

Registered with the Registrar of Newspapers for India: No. 23593/72 (monthly)

Matter shall reveal the Spirit's face. — Sri Aurobindo



Cover and Back cover Sketch
by the Mother

Owner: Sri Aurobindo Society
Printer: Swadhin Chatterjee for Sri Aurobindo Ashram press
Publisher: Pradeep Narang for Sri Aurobindo Society
Published from: Society House, 11 Saint Martin Street, Puducherry - 605001
Printed from: Sri Aurobindo Ashram Press,
No. 38, Goubert Avenue, Puducherry - 605 001, India
Editor: K. V. Rao

Single copy Rs. 30 **Annual Subscription Rs. 200 (in India)**

A Monthly Published by
SRI AUROBINDO SOCIETY-605001


అఖిల

అఖిల భారత పత్రిక

అక్టోబర్ 2021

పుష్పాల గురించి

శ్రీమాత



విషయ సూచిక



దివ్య ప్రేమ

ఎడారులందు గూడ పుష్పిస్తుందని పేరుగాంచిన పుష్పం.
(మదర్, పుష్ప విశిష్ఠతను, వివరణను తెలిపారు)
శాస్త్రీయ నామం : పునికాగ్రనాటమ్

సంపాదకీయ సూచన

వనస్పతుల రాజ్య అంతరాత్మ పుష్పాలు. అందుచేతే భారతదేశంలో మనలను మనం దైవానికి నివేదనగా చేసుకొనడానికి ఆలంబనగా వాటిని వినయోగించుకొంటాం. వాటికి గల వైద్య ప్రయోజనాలు, ఆయుర్వేదానికి, హోమియో వైద్యానికి బాగా తెలుసు. ప్రేమ, దృఢ నమ్మకం, ఆశ, వీడ్కోలు, స్వాగతం, సంతోషం, విజయం లాంటి తక్కిన అనేక మానవ అనుభూతులను చేరవేయడానికి ఆలంబనగా, సాంప్రదాయకంగా వాటిని వినియోగిస్తుంటాం. పుష్పాలలో యెక్కువ వాటికి ఒక లోతైన ఆధ్యాత్మిక పార్శ్వం ఉంది. దానిని మదర్ మనకు బహిర్గతం చేసారు. పుష్పాల అంతరాత్మను లోతుగా అర్థం చేసుకొనడానికి యీ సంచికను అంకితం చేస్తున్నాం.

అనువాదం - కె.వి. రావు

9849929254



ఒక పుష్పం ఒక గాఢమైన ప్రేమను, ఒక శాంతియుతమైన మాధుర్యాన్ని నిశ్శబ్ద, ఔదార్య పూర్వకమైన అద్వితీయమైన భావాభినయాన్ని వేదనతోనూ, దు:ఖంతోనూ ఛిద్రమైన లోకంలో వ్యాప్తి చేస్తుంది. అది నిత్యమూ ఉండిపోయే సామరస్యాన్ని వ్యక్తీకరిస్తుంది, దానిని ఒకే ఒక్క ప్రేమ మాత్రమే స్వంతం చేసుకుంటుంది.

శ్రీమాత : శిష్యునితో సంభాషణ ఫిబ్రవరి 25, 1961

పుష్పాల సందేశం

సంకేతాలకు చెందిన ఒక కొత్త భాష

ఇది ఒక్కటే నిరంతర దైవస్మరణ. ఇదే జీవశక్తి, విశుద్ధ జీవశక్తి. ఒక విశ్వాసం : విశ్వాసానికి చెందిన శాంతి - దైవమందు విశ్వాసం, అర్థమౌతుంది గదా! ఇది దివ్యపరితాపం; ఇది రూపాంతరీకరణానికై ఆకాంక్ష, స్పందన : చూడు! ఇది ఎంత అందమైనదో - మొఖమల్‌లా మెత్తగా, ఇది సాక్షాత్కారానికి చెందిన ప్రతిజ్ఞ. ఇక్కడిది ఎట్లాంటి మసకలేని ప్రకాశం, ఆఖరికి సాక్షాత్కారం... నీవు చాలా సులువుగా పువ్వులను ఉపయోగించి సంభాషించవచ్చు, ఇది వైదిక ఉపమానాల స్థానాన్ని చాలా ప్రభావవంతంగా ఆక్రమించగలదని నేను గమనించాను, ఉదాహరణకి ఆ వైదిక ఉపమానాలు మనకు ఇకనెంతమాత్రం సరైన అర్థాన్నివ్వలేవు లేదా ప్రాచీన ఉపదేశాల సందిగ్ధ సమాసాలకంటే పూల భాష చాలా మెరుగైనది, గ్రహణశీలమైనది, అది శబ్దాల్లో రూపొందక పోయినా, ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా క్రమంలో ఏర్చికూర్చుకోవచ్చు, అతడి స్వీయ సామర్థ్యంతో దానిని అందుకోవచ్చు, నీవు పూలను ఉపయోగించి చాలా సుదీర్ఘ సంభాషణ సల్పవచ్చు.

*శ్రీమాత : శిష్యుని సంభాషణ, ఫిబ్రవరి **25, 1961***

ప్రసూనలు మాట్లాడుతాయి

ఉదయం ఒక గంట పాటు నా స్నానపుగదిలో పై భాగంలో వరుసలో పూలను పేర్చేదాన్ని; అక్కడ పూలన్నీ చక్కగా తీర్చిదిద్దబడేవి. తద్వారా (ప్రతిరోజూ ఉదయం వితరణ చేయడం కోసం) నేను ఎంపిక చేసుకొనేదాన్ని, అది ఎంతో సుందరం, బ్రహ్మాండం, అక్కడ పుష్పాలన్నీ జీవిస్తున్నట్లే... మాట్లాడేవి - అనుభూతి చెందేవి. వాటిని ఇష్టపడే కొద్దీ అవి కంపన చెందేవి, ఊగేవి. అప్పుడు, కొన్ని రాత్రిపూట ముకుళించుకు పోయేవి, వాటిని తీసుకొని, చూచేదాన్ని, వాటితో మీరెంతో అందంగా

ఉన్నారని చెప్పేదాన్ని - అంతే అవి విప్పారేవి. నిజంగా ఇది ఎంతో అందమైన దృశ్యం, అలా చూడటమే! (శ్రీమాత గులాబిని పట్టుకొంటుంది)

శ్రీమాత : శిష్యునితో సంభాషణ జనవరి, 10, 1968

పువ్వుల్లో ఉండే పరిస్పందన

ప్రతిరోజూ, నేను ఒకరికి పూలను పంపించేదాన్ని, వాళ్ళు నాకు మళ్ళీ పూలు పంపేవారు, అతడు తన యోగాన్ని ఫలప్రదంగా చేస్తాడు. అతడు నాకు ఇలా వ్రాసి పంపాడు (ఈ బంగారు వర్ణమందారాలను "అతి మానస సౌందర్యం" పంపిస్తూ ఉంటాడు) ఈ పుష్పాల్లో ఒక పుష్పంతో చెప్పాడిలా : నీవు శ్రీమాతను చూడబోతున్నావు, అది నవ్వింది, అది విరిసింది, ఎంతో సంతోషంగా ఉంది, అది నన్ను "చూచి నవ్వింది". అంటూ నాకు అక్కడ జరిగింది వ్రాశాడు. మన గ్రహణశీలత పెరుగుతున్నదా అన్నది నాకు తెలియదు కాని, నిజంగానే శ్రీఅరవిందులు అన్నట్లు "అతిమానస శక్తి భూమి మీదకు వచ్చినప్పుడు దానికి స్పందించడమనేది సర్వత్రా ఉంటుంది". అలాగే ఉంటుందని నాకనిపిస్తుంది. ఎందుకంటే పువ్వులు అలాగే కంపనశీలమైనవి, జీవంతో నిండిపోయినవి. ఉదయం పూట నిత్యం వాటిని అలంకరించేదాన్ని (అది నాకు గంటలో మూడు వంతుల సమయం పట్టేది) రకరకాల పూలకుండీల్లో 100కుపైగానే పుష్పాలను నేను ఏర్చికూర్చి పెట్టేదాన్ని! ప్రతి ఒక్కరికీ ఒక్కొక్క ప్రత్యేక పుష్పాన్ని ఇస్తాను - అంతా నేనే అమర్చుకుంటాను). ఆయా పూల తొట్టెల్లోని కొన్ని పూలు అంటాయి : (నన్ను "నన్ను") అని, నిజంగా నాకేమి కావాలో ఖచ్చితంగా అవే... అవి పిలుస్తాయి - నన్ను తీసుకో నన్ను తీసుకోమని - ఇది నాకు కొత్తేమీ కాదు, ఎందుకంటే నేను జపాన్‌లో ఉండగా మాకొక పెద్ద తోట ఉండేది, దానిలో కొంత భాగంలో కూరగాయలు పెంచేదాన్ని; పొద్దున పూట ఆ రోజు భోజనానికి కావలసిన కూరగాయలు కోసుకొద్దామని

వెళ్ళేదాన్ని, ఇక్కడ కొన్ని కొన్ని (వేరు వేరు చోట్ల నుండీ వచ్చే సైగల్లాగా) పలికేవిలా : నన్ను కోయి, నన్ను తీసుకో అన్నట్లు, ఆ సంజ్ఞల కనుగుణంగానే నేను వాటి దగ్గరకెళ్ళి కోసుకొనేదాన్ని, అవి నన్ను స్పష్టంగా పిలిచేవి.

చాలాకాలం క్రితం 1900ల ప్రాంతంలో అది ఎప్పుడు? అది 1916-17లో అనుకొంటా - 40 యేళ్ళ క్రితం యాభై (శ్రీమాత నవ్వుతూ) యాభై యేళ్ళ క్రితం! కాని ఇప్పుడు, పొద్దునపూట ఏ ఆలోచనా లేకుండా చాలా నింపాదిగా నేరుగా పువ్వుల దగ్గరకెళతాను, అవి నాతో అంటాయి, "నన్ను నన్ను!...." అని నేను ఆశ్చర్యపోతున్నప్పటికీ "అద్భుతమిది. ఇదే నేను కోరుకున్నది!"

శ్రీమాత : శిష్యునితో సంభాషణ - ఫిబ్రవరి7, 1968

పువ్వులా ఉండు

ఒక పువ్వులా ఉండు. ఒక పువ్వులా అవ్వడానికి ప్రయత్నించాలి, తెరుచుకోవడం, నిష్కాపట్యం, సమత, ఔదార్యం, కరుణ, వీటికి అర్థాలు తెలుసా?

ఒక పుష్పం తన చుట్టూ ఉన్న దానికంతటికీ తెరుచుకొంటుంది : అంటే ప్రకృతికి, ప్రకాశానికి, సూర్యరశ్మికి, గాలికి ఇలా... దాని చుట్టూతా ఉన్న దానిపై ఒక స్వతఃసిద్ధమైన ప్రభావాన్ని కలుగచేస్తుంది. ఒక అందాన్ని, హర్షోల్లాసాన్ని ప్రకటిస్తుంది.

అది నిష్కపటమైనది : తన సౌందర్యానికి సంబంధించిన దాన్ని దేన్నీ దాచుకోదు, తనలోనుండి స్వచ్ఛంగా బయటకు ప్రవహింపనిస్తుంది, దానిలోపల ఏమున్నదో, దాని లోలోతుల్లో ఏమున్నదో అది బయటకు రానిస్తుంది, దానితో ప్రతి ఒక్కరూ దానిని చూడగల్గుతారు.

అది సమత కల్గినది : దానికి ఫలాన అనే ప్రాధాన్యత లేదు. ప్రతివారు, తన "సౌందర్యాన్ని తన సుగంధాన్ని ఎలాంటి స్పర్థ లేకుండా

ఆనందించవచ్చు. అది ప్రతి ఒక్కరికీ సమానం, అందరికీ ఒక్కటే. అసలెటువంటి తేడా ఉండదు, ఏదైనా అది ఏమైనా.

ఇక ఔదార్యం : ఎటువంటి దాపరికం, నిర్బంధం లేకుండా మార్మికమైన సౌందర్యాన్ని, తన ప్రకృతీ సుగంధాన్ని ఇలా ఇచ్చేస్తుంది. మన ఆహ్లాదం కోసం పూర్తిగా తనను తాను త్యాగం చేసుకొంటుంది, దాని జీవితంతో సహా. ఈ సౌందర్యాన్ని, దానిలో సమీకరించుకొని ఉంచుకొన్న వస్తురహస్యాన్ని అభివ్యక్తం చేయడం కోసం తనను త్యాగం చేసుకొంటుంది.

ఇక కారుణ్యం : అది ఎంతటి మార్దవాన్ని కల్గి ఉన్నది, అది చాలా మనోహరమైనది, చాలా సన్నిహితమైనది, ప్రియమైనది, దాని సన్నిధి హర్షోల్లాసం నింపుతుంది, అది సతతం ఉల్లసితం, ముదితం.

తన గుణగణాలను పువ్వులోని నిజగుణాలుగా ఏ వ్యక్తి మార్చుకొంటాడో అతడే సంతోషి. వాటి విశుద్ధ గుణాలను నీలో పెంపొందించుకోవడానికి ప్రయత్నించు. - శ్రీమాత

ఒక పుష్పంపై ధ్యానం చేయడం :

నీవెప్పుడైనా ప్రభాతవేళలో తోటలోనికి వెళ్ళావా? పువ్వులు సూర్యుని రాకకోసం ఆయన వైపే తిరిగి ఉంటాయి. ఆ వచ్చే వెలుగు కోసం చుట్టుతా వ్యాపించిపోతున్న బలీయమైన ఆకాంక్షను సంవేదించావా?

పూర్తిగా ముడుచుకొని ఉన్న మొగ్గ ఎలా మెల్లగా, చమత్కారంగా, రేకలు ఒక్కొక్కటిగా విప్పార్చుకోవడం పరికించి చూచావా? ఎక్కడ నుండి వచ్చింది ఈ శక్తి, ఈ సత్తువ, ఈ రక్తస్పందిత జీవితం? కొన్ని నీటిబొట్ల వర్షాన్ని తాగిన తదుపరి ఆ పుడమిని నీవెప్పుడైనా చూచావా? బహురంగుల చిరుహస్తాలు భూమినుండీ కృతజ్ఞతాపూర్వకమైన సంజ్ఞతో బయటకొస్తాయి, చూచావా? శ్రీమాత 'ప్రార్థన' అని పేరుపెట్టిన

రమ్యమైన లిల్లీపూలవి. కృతజ్ఞతా భావప్రకంపనాన్ని, స్పష్టమైన స్పర్శతో గ్రహించగలం, ప్రకృతికి సంబంధించిన అయత్న సిద్ధమైన, అందమైన స్పందనను హర్షోల్లాసంతో చూడగలం. ప్రకృతి చాలా గ్రహణశీలమైనది, అనుగ్రహానికి తెరుచుకొంటుంది! మనం గనుక అలా ఉంటే... అప్పుడు మనం అబ్బురపడతాం : ఒక పువ్వుకి, తరచుగా ఒక శిశువుకి, దాని అందాన్ని, దాని తియ్యందనాన్ని, దానిలోని సంతోషంగా సమర్పించుకొనే భావాన్ని ఇచ్చేదేమిటి? అది పువ్వులోనూ, ప్రకృతిలోనూ ఉన్న దైవసన్నిధి. అది మనం పిలిచే చైత్యపురుష సన్నిధి, ప్రేమ, పువ్వులపై ప్రేమ మనలోని చైత్యపురుషుణ్ణి, మనలోని దైవాన్ని కనుగొనడంలో సహాయపడుతుంది.
- రిఫరెన్స్

లెక్కలు కట్టుకోని, నిస్వార్థమైన వర్తన ఈ లోకంలో అంతరాత్మిక చేతనకు చెందిన ఒకానొక అందమైన రూపం పుష్పం. కాని ఒక వ్యక్తి మానసిక క్రియాకలాపంలో ఎంత స్థాయిలో ఎదుగుతాడో అది అంత అరుదైనదిగా మారిపోతుంది. మేధస్సుతోపాటే నైపుణ్యం, తెలివి, ఇంకా భ్రష్టత, లెక్కకట్టడం వస్తాయి. ఉదాహరణకి ఒక గులాబి విచ్చుకుంటే, అది అలవోకగా సహజసిద్ధంగా ఉంటుంది, అది అందంగా ఉన్నదన్న ఆనందంతో కమ్మని వాసనతో, దాని ఉనికిలోని ఆహ్లాదాన్నంతా వ్యక్తీకరిస్తూ ఉంటుంది, అది లెక్కలు కట్టుకొంటూ, దీర్ఘాలోచన చేయదు, దానినుండీ అదింకా రూపొందేదంటూ ఏమి లేదు : అది అయత్నసిద్ధంగా, ఉన్నది ఉన్నట్లుగా జీవిస్తుంది. కాని మనిషిని తీసుకో, కొన్ని మినహాయింపులను ప్రక్కనపెడితే అతడి మనస్సు సక్రియంగా పనిచేస్తుందంటే, అతడు అతడి అందంలో నుండీ, తెలివిలో నుండీ ఏదో లాభాన్ని పొందాలనే ప్రయత్నిస్తాడు; అది అతడికేదో తెచ్చిపెట్టాలని కోరుకొంటాడు. అది మనుషులనుండి ప్రశంసగానో లేదా ఇంకా అతి క్షుద్రమైన ఉపలబ్ధులనో ఫలితంగా కోరు మనుష్యులకన్నా గులాబిపువ్వు మెరుగు.

నీవు ఒక మెట్టు పైకి ఎక్కి, ఏది గులాబి అచేతనతో చేస్తుందో, అది నీవు సచేతనంగా చేస్తే అది ఎంతో సుందరం. కాని అదే అయ్యుండాలి : ఒక సహజ సిద్ధమైన సౌందర్యవికాసం, లెక్కకట్టుకోక పోవడం, ఎంతో సరళంగా ఆనందంగా ఉండటం, చిన్ని పిల్లలు కొన్ని సమయాల్లో ఇలాగే ఉంటారు (కొన్ని సమయాల్లోనే, ఎప్పుడూ కాదు). దురదృష్టవశాత్తు వాళ్ళ తల్లిదండ్రులు, వాతావరణ ప్రభావంలో ఉండటం వల్ల వాళ్లు లెక్కలుకట్టుకోవడం, దీర్ఘాలోచనలు చేయడం చాలా చిన్నతనం నుండే నేర్చుకొంటారు. ఒక వ్యక్తి కల్గి ఉన్నదాన్నుండి, చేసేదాన్నుండీ లాభపడాలని కోరుకొంటాడు, ఈ రకమైన కోరిక నిజంగా ప్రపంచంలోనే అతి హేయకరమైన విషయాల్లో ఒకటి. ఇది చాలా లోకప్రచలితమైపోయింది, చాలా వరకు వ్యాప్తి చెందింది. మనిషికి సహజసిద్ధం అయిపోయింది. లెక్కకట్టుకోవడం, లాభం పొందాలనుకోవడం అనే వాంఛకన్నా, మించి దివ్యప్రేమకు వెనుజూప గల్గేదేది లేదు.

CWM 5 : 240-41

పువ్వులు - మనిషి

నీకు తెలుసునా! పువ్వులు ఒక గాఢమైన ప్రేమను, ఒక సుశాంత మాధుర్యాన్ని, ఒక నిశ్శబ్ద ఉదార సంజ్ఞతో వ్యాప్తిచేస్తాయి. ఇంకా దీనికి ఎలాంటి ఉపమానం లేదు. ఇదిగో ఇదే ప్రాకృతికమైన కదలిక దు:ఖంతో, వేదనతో ఛిద్రమైన లోకంలో సంతులనాన్ని తెస్తుంది. ఈ కదలిక వేరే దిశలో మనిషికి సంబంధించి - భౌతికతలంలో చెదరని సామరస్యాన్ని వ్యక్తం చేస్తుంది. ఇదే వేరే కదలికను ఎదుర్కొని ఒక సమత్వాన్ని తెచ్చి, ఉనికికి ఒక అర్థాన్నిస్తుంది; ఒకరు ఇచ్చేస్తారు, ఇచ్చేస్తారు, ఇచ్చేస్తూనే ఉంటారు. వేరొకరు తీసుకుంటారు, తీసుకొంటారు, తీసుకుంటూనే ఉంటారు, ఇంకా ఇతరులు ఏదీ వదిలిపెట్టరు. ఇతరులకు ఏదీ వదలిపెట్టరు. మనిషి చాలా అహంకారి, పోల్చిచూస్తే చాలా అల్పుడు.


ఇతరులనుండి తీసుకోవడంలో అస్సలు తృప్తిపడని ఆ మనిషి చాలా అధ్వాన్నం.

అతడిలో కృతజ్ఞత స్పృహ లుప్తమైపోతుంది. పరిణామ నిచ్చెనలో అతడే ఉన్నతుడు అని, అతడికి ప్రతిదానిపైనా హక్కు ఉందని తలుస్తాడు. హేయం - ఎందుకంటే ప్రకృతి సహజంగా తనను ఇచ్చి వేసుకొంటుంది, భూమి ఆవాస యోగ్యంగా చేయనటువంటి ~~ఈ~~ విరుద్ధ కదలికను రద్దు చేస్తుంది.

మనసుతోపాటే 'నేను' వేరు అనే అహంకారానికి సంబంధించిన స్వార్థభావన వచ్చింది. అది మనిషిని చాలా దిగువకంటూ లాక్కుపోయి, అతడిని అల్పుడిగా, నీచుడిగా చేస్తుంది. అతడి విద్య, అతడి వైజ్ఞానిక ఫలాలు, అతడి వినియోగంలో ఉన్న అన్ని ఉపలబ్ధులూ అతడిని సంపన్నుని చేసి సౌకర్యవంతంగా, ప్రమాదాలనుండి రక్షించి, ఆశ్రయాన్ని సమకూర్చి పెట్టాయి. దాంతోపాటే దురంహకారిగా, పొగరుపోతుగా, వ్యాధిగ్రస్తుడిగా చేశాయి. ఏమైనా, ఇవన్నీ ఇతడిని ఒక నిజమైన మానవునిగా తయారుచేయలేదు. ఇది చాలా దయనీయం, ఇది ఇతడి దుస్థితి! మరోలా ఆశించి ఉండి ఉన్నట్లయితే, అది మరోలా ఉండి ఉండేది. ఇతడు ఎంతగా ప్రక్కత్రోవ పట్టాడంటే ఇతరులను మోసం చేసి సంతోషపడుతూ తనను తాను మోసపుచ్చుకొంటున్నాడు. అది అతడు ఎఱుగడు. ఇది విచారకరమైన దీనస్థితి. దీన్నంతా అధిగమించడం ఎప్పుడు నేర్చుకొంటాడు?

- శ్రీమాత

*త్రోబ్ ఆఫ్ నేచర్, మోనా సర్కార్ : పుట **143-44***



పుష్పాల రహస్యాలు

పుష్పాలలో ప్రేమ

పూలు ప్రేమిస్తాయా?

ఇలా వికసించటమే వాటి ప్రేమ స్వరూపం. ఎవరైనా ఒక గులాబీ సూర్యకాంతికి వికసించడం చూసినపుడు... అది తన సౌందర్యాన్ని సమర్పించే ఆవశ్యకత కేవలం మనకి మాత్రమే అది ఎంతమాత్రం అర్థంకాని విషయం, ఎందుకంటే అవి తామేం చేస్తున్నామో అనేది ఆలోచించవు. కానీ ఒక మానవుడు తాను చేసే ప్రతిదానితోనూ, తానే చేస్తున్నానని అనుకొనే సామర్థ్యాన్ని యెల్లప్పుడూ జతచేస్తుంటాడు. అంటే తనను గురించే ఆలోచిస్తాడు, ఆ పనిని తానే చేస్తున్నాననుకొంటాడు. తానేదో చేస్తున్నట్లు మనిషికి తెలుసు. జంతువులు ఆలోచించవు. అది ఒకే విధమైన ప్రేమ ఎంతమాత్రం కాదు. చెప్పాలంటే, పుష్పాలు చైతన్యాన్ని కలిగి ఉండవు. అది అప్రయత్నంగా జరిగే ఒక కదలిక. అది తన గురించి తనకు ఎరుక గలిగిన చైతన్యం కాదు. ఏమాత్రం కాదు. కానీ అది అన్నింటి ద్వారా పనిచేసే మహత్తరమైన క్రియాశక్తి. మహనీయమైన విశ్వజనీన `మహాచేతనంలో అన్నిటినీ సౌందర్యంలో వికసింపచేసే మహత్తర విశ్వజనీనమైన క్రియాశక్తి, ఆ దివ్యప్రేమ మహనీయమైన క్రియాశక్తి.

సౌందర్యభావన

పూలలో సౌందర్యభావన ఉంటుందా?

ఎక్కడయితే రూపసహిత జీవం ఉంటుందో అక్కడ ప్రాణిక అంశ ఉంటుంది. ఈ ప్రాణిక అంశ పూలకి ఒక అందమైన భావననిస్తుంది. బహుశా అది మనం అర్థం చేసుకొనే రీతిలో వ్యక్తీకరించబడిన విధంగా ఉండకపోవచ్చు. కానీ ఆ జాతి భావనగా ఉంటుంది. ఆ జాతి ఎప్పుడూ

దానిని సిద్ధింపచేసుకోవడానికి ప్రయత్నిస్తూ ఉంటుంది. నేను వృక్ష, జీవనంలో అంతరాత్మ తొలి అంకురపు ఉనికిని కంపనాన్ని చూశా. ఈ వికసనాన్నే పుష్పం అంటున్నాం. ఇదే అంతరాత్మిక సన్నిధి తొలి ఆవిష్కరణ. మనిషిలో మాత్రమే ఈ అంతరాత్మికమైనది వ్యక్తీకరించబడింది. కానీ అతనికన్నా ముందే సృష్టిలో ఉంది. కానీ మనిషిలో వలె వ్యక్తిత్వాన్ని సంతరించుకొనుట కాదు. చాలా ద్రవస్థితిలో ఉంది. ఒక వ్యక్తిగతమైన చైతన్యంగా కాక ఒక శక్తిగా ఆవిష్కరించబడుతుంది. ఉదాహరణకి ఒక గులాబీని తీసుకోండి. రూపంలో, రంగులో, పరిమళంలో ఒక గొప్ప పరిపూర్ణత ఒక ఆకాంక్షను, అంత:సమర్పణను వ్యక్తీకరిస్తుంది. ఉదయం సూర్యకిరణ ప్రథమ స్పర్శకు వికసించే గులాబీని చూడండి. అది ఆకాంక్షతో చేసే ఒక అద్భుతమైన ఆత్మనివేదన.

CWM - 4:166

పువ్వులు - అంతరాత్మ

పుష్పాలు ప్రాతినిధ్యం వహించే అంతరాత్మ ప్రార్థన ఏది?

అంతరాత్మికమైనది మొక్కలలో ఒక పుష్పంగా ఆవిష్కరించబడినపుడు, అది మాటలకతీతమైన ప్రార్థనా రూపంలో ఉంటుంది - అంటే భగవన్ముఖంగా ఆ మొక్క ఆరాటపడడం అన్నమాట.

పుష్పాలను ప్రేమించడం అంతరాత్మను కనుగొని, మమేకం కావటానికి ఒక విలువైన సహాయకారి అని మీరు వ్రాసారు. కొంచెం దీనిని విడమరచి చెప్పగలరా?

వృక్షసామ్రాజ్యంలో పుష్పాలు అంతరాత్మ ఆవిష్కరణ కాబట్టి, పుష్పాల పట్ల ప్రేమ వలన ఆ అంతరాత్మ ప్రతిస్పందనలవైపు ఆకర్షింపబడి, తత్పర్యవసానంగా తమలోని చైత్యపురుషవైపు లాగబడతారు.

మీరు అంతరాత్మ ప్రతిస్పందనలకు గ్రహణత కలిగి ఉన్నపుడు, అది మిమ్మల్ని మీలోని చైత్యపురుషతో సన్నిహిత సంబంధంలో

ఉంచుతుంది. ప్రకృతి మానవులలో అంతరాత్మ పట్ల ఆకర్షణను మేల్కొలపటానికి పుష్పాల సౌందర్యం ఒక సాధనం.

పుష్పాలతో అంతరాత్మ అనుబంధంలోకి ప్రవేశించడం ఎలా?

ఒక వ్యక్తి తన అంతరాత్మతో చైతన్యవంతమయిన అనుబంధంలో ఉన్నపుడు, సృష్టి అంతా విశ్వజనీనంగా వ్యాపించి ఉండే చైత్యసత్త ఎరుకను పొందుతాడు. దాని ద్వారా పూలతో అనుసంధానమై అవి ప్రాతినిధ్యం వహించే అంతరాత్మ ప్రార్థనను తెలుసుకోవచ్చు.

పూలకు నామకరణం

నేను పూలకు సంకేతాలనివ్వటం వాటి పరిమళంపై అధికంగా ఆధారపడి ఉంటుంది. నాకు ఈ అధ్యయనాలు చాలా ఆసక్తికరంగా ఉంటాయి. అవి ప్రకృతిలోని నిజమైన స్వభావానికి సంబంధించి అయి ఉంటుంది. సహజంగానే, ఏమీ తెలియకుండానే నేను మతపరమైన సంప్రదాయంలో యిచ్చిన అర్థాన్ని యివ్వటం జరిగింది. ఎందుకంటే ఆ ప్రకంపన నిజంగా స్వయంగా ఆ పుష్పంలో ఉండటమే. అది దానికి వాడుక వలన వచ్చినదా, లేదా సుదూరాలనుండా, లేదా లోలోతుల నుండా చైత్యసత్త జీవన ప్రారంభం నుండా అనేది చెప్పడం కష్టం.

CWM 4:167-68

పూలసమర్పణ

సమాధిమీద ఉన్న పూలకి సంబంధించి, వాటికున్న ప్రాముఖ్యతనే కాక శ్రీఅరవిందులు వేరుగా ఇంకేమయినా ప్రత్యేక సందేశాలను వాటిద్వారా ప్రసారం చేస్తారా?

నేను అలా అనుకోను. అది రకరకాల స్థితులమీద ఆధారపడి ఉంటుంది. అలాకాకుండా ఒకవేళ మనుషులు పూలలో సందేశాలు ఉంచితే ఆయన ఆ సందేశాన్ని గ్రహించగలుగుతారు. అది సాధ్యమవుతుంది. ఒకవేళ ప్రార్థనతో సమర్పిస్తే, శ్రీ అరవిందులు ఆ

సందేశాన్ని తీసుకొంటారు, దానికి సమాధానం ఇస్తారు. ఆ వ్యక్తి తగినంత సున్నితంగా ఉంటే ఆ సమాధానం అతడు అందుకొంటాడు.

మన ఈ పూల సమర్పణ అనేది మన చేతనాస్థితి మీద ఆధారపడితే, అది ప్రారంభించడానికి మనం పూర్తిగా మానసికంగా సంసిద్ధంగా ఉన్నప్పటికి పూల ప్రాముఖ్యతను తెలుసుకోవడానికి అది సహాయపడుతుందా?

'అవును ఖచ్చితంగా!'

మార్మికలోకంలో పూలుశక్తిని కల్గి ఉంటాయా?

నిజమే వాటికొక మార్మికశక్తి ఉంది. ఒక వ్యక్తికి గనక శక్తిని నింపడం తెలిస్తే ఆ పూలు సందేశాలను కూడా ప్రసారం చేస్తాయి.

మీరు ఇచ్చిన ప్రాముఖ్యతలకంటే వేరుగా పూలు ఇతర సందేశాలను ప్రసారం చేస్తాయా?

అది అసాధ్యం కాదుకానీ ఎవరయితే సందేశాలను పంపిస్తారో వాళ్ళకి గొప్ప రూప నిర్మాణాత్మక శక్తి ఉండాలి.

ఈ గొప్పశక్తి పూర్తిగా మార్మికమైనదా లేక మానసికమైనదా లేక ప్రాణికమైనదా. రూప నిర్మాణాత్మకశక్తి కూడా సందేశాలను ప్రసారం చేయగలదా?

రూపమివ్వగల మానసికశక్తి ఖచ్చితంగా సందేశాలను ప్రసారం చేస్తుంది. కానీ ఈ సందేశాలను గ్రహించుకోవడానికి, అర్థం చేసుకోవడానికి ఎవరికయితే ఇవి పంపిస్తామో ఆ వ్యక్తి స్వయంగా మానసికంగా, మృదువుగా ప్రత్యేకమైన అప్రమత్తతను కలిగి ఉండాలి.

మనం పూలని సమర్పించినప్పుడు, వాటిని మనం ఎటువంటి ఉద్దేశ్యంతో సమర్పించాలి? వాటి ప్రాముఖ్యత తెలియకపోయినా అది వర్తిస్తుందా?

ఎవరయితే పూలని సమర్పిస్తున్నారో వాళ్ళమీద వారి చేతనాస్థితి మీద ఇది పూర్తిగా ఆధారపడి ఉంటుంది. ఈ ఒక్క సమాధానమే ఆ రెండు ప్రశ్నలకి ఇవ్వచ్చు. అంత లోతైన ప్రాముఖ్యత ఉంటుంది.

పూలు పాడైనప్పుడు కూడా వాటి శక్తిని అవి ఎప్పుడూ నిలుపుకుంటాయా?

పాడైపోవడమా? నా బిడ్డా కాదు; అవి ఎండిపోవడం. అవును. పాడై పోయిన పూలు దేనికి పనికిరావు. అక్కడ కుళ్ళిపోవడం జరుగుతుంది. అందువలన ఉండవలసినసారం మాయమవుతుంది. ఇంకా చెప్పాలంటే అది మట్టికి శక్తిని తీసుకువస్తుంది. ఇది పూర్తిగా సాధ్యమవుతుంది. కానీ ఇంకా ఈ పాడైపోయిన పూలు మిగతా పూలు పెరగడానికి చక్కగా ఒక ఎరువులాగా ఉపయోగపడతాయి. అలా కాకుండా అవి ఎండిపోయి, (వాటిని జాగ్రత్తపరిస్తే) అవి చాలాకాలంపాటు అలాగే ఉంటాయి.

ప్రియమాతా! మీరు మాకు ప్రతిరోజూ ఇచ్చే పూలతో మేము ఏమి చేయాలి?

పూలా? అవి తాజాగా ఉన్నంతకాలం మీతో అట్టిపెట్టుకొని తీరాలి. ఇంక ఎప్పుడయితే అవి తాజాగా లేవో అప్పుడు వాటినన్నిటిని మీరు సేకరించి నీకు తెలిసిన ఎవరయినా తోటమాలికి ఇవ్వాలి. ఆ మాదిరిగా అతను ఆ పూలను భూమిలోపెట్టి ఇతర పూలను ఉత్పత్తి చేస్తాడు. అవును, భూమాత మనకి ఏదయితే ఇస్తుందో అది తిరిగి మరల భూమికే ఇచ్చేయాలి. లేకపోతే అది సారహీనం అవుతుంది.

పూలుచేసే అంతరాత్మిక ప్రార్థన దేనికి ప్రాతినిధ్యం వహిస్తుంది?

మొక్క రూపంలో, పూల రూపంలో, అంతరాత్మ మాటలు లేని ప్రార్థన కనబరుస్తుంది. అది దైవం వైపు మొక్క చేసే ప్రార్థన.

మనకి కొన్ని పూలు ఇలాంటి ప్రాముఖ్యతలతో కూడినవి ఉన్నాయి. అవి ఏమిటంటే, 'డబ్బుకోసం అత్యాశ', 'అభిరుచి', 'గర్వం', 'కబుర్లు'

మొదలైనవి. ఇలాంటి పూలు అంతరాత్మిక ప్రార్థనకు ఎట్లా ప్రాతినిధ్యం వహిస్తాయి?

ఈ పూలు పరివర్తనకోసం వాటి చెడు ప్రకంపనాలను సమర్పిస్తాయి.

-శ్రీమాత



శ్రీ అరవిందుల కారుణ్యం

అంతులేనిది, యెల్లపుడూ వుండేది, ప్రతి సంఘటనలో ప్రభావం చూపించేది.

(మదర్ పుష్ప విశిష్ఠతను, వివరణను తెలిపారు.)

పువ్వులే జీవితానికి అందం


శ్రీమాత : శిష్యునితో సంభాషణ, నవంబర్ 22, 1967



నేను మనుషులకన్నా పూలకు చాలా సులువుగా చేతనా స్థితిని ప్రసారం చేయగలను. (అవి చాలా త్వరగా గ్రహిస్తాయి) వాటికి మనస్సు లేనందువలన వాటికి కలిగిన అనుభవం అవి సూత్రీకరించుకోలేవు. కానీ స్వచ్ఛమైన అంతరాత్మిక చైతన్యం వాటికి సహజమైనది.

CWM 3:132

- శ్రీమాత



మీ కరుణకి ప్రతీక అయిన పువ్వు అంత సున్నితంగా ఉండి ఎందుకు అంత త్వరగా వాడిపోతుంది?

లేదు, కరుణ అనేది తన ప్రతీకతో వాడిపోయేది కాదు. పూలు అనేవి వాటికవి శాశ్వతమైన అంశాలకు క్షణకాలం ప్రాతినిధ్యం వహించేవే.

CWSA 35:445 - *శ్రీ అరవిందులు*

పుష్పాల ప్రస్తావన

చెర్రీబ్లాసుమ్



ఒక గాఢమైన ఏకాగ్రత నాలో ఆవరించినది. ప్రతీ ఒక్క చెర్రీ పుష్పంతో నేను మమేకమైనట్లు అనుభూతి చెందాను. ఆ తరువాత అన్ని చెర్రీ పుష్పాలతో. ఒక నీల వర్ణశక్తి ప్రవాహాన్ని అనుసరిస్తూ చైతన్య లోతులలో నేను ప్రవేశించినపుడు చెర్రీ వృక్షంగా నేను మారిపోయాను. పుష్పాల త్యాగభారంతోకృంగిన అసంఖ్యాక శాఖలనే చేతులను ఆకాశం వైపు చాచినట్లు నిలిచాను. అపుడు నేను విస్పష్టంగా ఈ వాక్యాన్ని ఆలకించాను.

ఆ విధంగా చెర్రీ వృక్షాల ఆత్మతో నీవు ఒకటైనందున ఈ పుష్పాల ప్రార్థనను స్వర్గానికి దైవమే అర్పిస్తోందనే విషయాన్ని గమనించగలవు.

నేను ఇది వ్రాసినపుడు అంతా తొలగిపోయినది. కానీ ఇపుడు చెర్రీ వృక్షంలోని రక్తం నా నరాలలో ప్రవహిస్తున్నది. దాని ప్రవాహంతో పాటు వర్ణించలేని ప్రశాంతత, శక్తి ప్రవహిస్తూ ఉన్నాయి. మానవుని శరీరం, వృక్షశరీరంలో తేడా ఏముంది? వాస్తవానికి ఏమీ లేదు. వాటిని రూపొందించే చైతన్యం ఒకే విధమైనది.

అపుడు చెర్రీ వృక్షం నా చెవిలో ఈ విధంగా గుసగుసలాడింది. 'వసంతంలోని రుగ్మతలకు పరిష్కారం చెర్రీ పుష్పంలో ఉంది.

CWM 1:364

అతిమానస సూర్యుడు

(శ్రీమాత ఒక శిష్యునికి కదంబపుష్పం ఇచ్చారు. దానికి ఆమె 'అతిమానస సూర్యుడు' అని నామకరణం చేసారు - అసంఖ్యాక కేసరాలు గల ఆకర్షక నారింజ రంగు బంతి)



ఇది అందంగా ఉంది, కదూ? అదంతా కలిసి, కానీ అసంఖ్యాకం. ఇది అన్ని దిశలలో ప్రవేశించేది. ఎంత అద్భుతమైన వర్ణమో! ఆ వృక్షం మహిమాన్వితమైనది.

ప్రకృతి ఒక అద్భుత ఆవిష్కర్త - అది చేసేదంతా అద్భుతమే. ఆ విధమైన ఖచ్చితత్వంతో మానవుడు దేనినీ రూపొందించుటలో విజయవంతమైనట్లు నేను విశ్వసించడం లేదు. తరువాత, అతను కొన్ని నూతన జాతులను అభివృద్ధి చేయడం వాస్తవమే అయినా ప్రకృతియే దానికి ఆధారంగా ఉంది.

శ్రీమాత : శిష్యునితో సంభాషణ, డిసెంబర్ 17, 1961

తులసి

ఒకసారి నాతో ఏమీ చెప్పకుండా ఎవరో ఒక తులసి దళాన్ని నాకు అందించారు. దాని వాసనను చూసి 'ఆహా! భక్తి' అన్నాను. అది సంపూర్ణంగా... ఒక భక్తి స్పందన. తరువాత కృష్ణునికి ప్రీతికరమైన మొక్క అని, కృష్ణునికి సమర్పితమైనదని నాకు తెలిపారు.

తపస్సు పుష్పం (మొగలిపువ్వు)

మరొకసారి, పొడవైన, చాలా ఘాటైన సుగంధ పరిమళాలతో కంకిని పోలిన పెద్ద పుష్పాలలో ఒకటి (అవి వాస్తవ పుష్పాలు కావు) ఇచ్చారు. నేను వాటిని వాసన చూసి 'తపస్సుతో కూడిన స్వచ్ఛత' అని అన్నాను, పరిమళం ద్వారానే. ఎవరో నాకు ఇలా తెలిపారు. అది శివుని పుష్పమని, వారు తపస్సు చేస్తున్నపుడు...

ఈ వ్యక్తులకు ఏళ్ళ నాటి జ్ఞాపకముంది - ప్రాచీన వైదిక జ్ఞానాన్ని వారు సంరక్షించారు. మరొక విధంగా చెప్పాలంటే, అది పూర్తిగా వాస్తవం.

అది మనస్సుపై, ఆలోచనపై లేదా భావనలపై కూడా ఆధారపడదు - అది ఒక స్పందన...

అవును, ఈ పుష్పం తపస్సు చేస్తున్న శివుడే.

ఆసక్తికరమైన విషయమేమిటంటే వీటి సువాసన అద్భుతంగా సర్పాలను ఆకర్షిస్తుంది. పొదలలో నివాసమేర్పరచుకొనేందుకు ఎంతోదూరం నుండి వచ్చేలా చేస్తుంది. పరిణామ శక్తే సర్పమని మీకు తెలుసు. అది శివుని స్వంతమైన ప్రాణి. దానిని ఎల్లప్పుడూ శిరస్సుపై, మెడచుట్టూ ధరిస్తాడు. అది పరిణామ, రూపాంతరీకరణ శక్తికి ప్రతీకగా నిలుస్తుంది. సర్పాలు ఈ పుష్పాన్ని ప్రేమిస్తాయి. ఇవి నదుల సమీపాన పెరుగుతాయి. ఈ మొక్కలు ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో పాము పుట్టలను మీరు ఖచ్చితంగా చూడవచ్చు.

ఇది చాలా ఆసక్తిగా ఉంది, ఇది ఇలా ఉండాలని మనం నిర్ణయించలేదు. ఇవి ప్రకృతిలో చైతన్యస్పందనలు. పరిమళం, వర్ణం, ఆకారం వాస్తవ కదలికలు స్వతస్సిద్ధ వ్యక్తీకరణలే.

నిరాడంబరత : జలుబు నివారించేది

ఇక్కడకు నేను రెండు పుష్పాలను తీసుకువచ్చాను. అవి రెండు విభిన్నమైన, ప్రత్యేకమైన భారతీయ పరిమళాలు. ఇది సూటిదనం మరియు ఇది నిరాడంబరత. దీని నిర్మలీకరణ పరిమళాన్ని నేను ఎల్లప్పుడూ గమనించాను. (శ్రీమాత నిరాడంబరతను చూపించారు). మీరు దీనిని వాసన చూసినపుడు ప్రతీదీ నిర్మలమవుతుంది - అద్భుతం! (శ్రీమాత పుష్ప పరిమళాన్ని పీలుస్తున్నారు). ఒకసారి నేను దీనితో జలుబు పోగొట్టుకున్నాను. జలుబు వచ్చిన వెంటనే దీనితో మీరు నయం చేసుకోవచ్చు. అది మిమ్మల్ని నింపేస్తుంది పూర్తిగా, ముక్కు, గొంతు...

*- శ్రీమాత : శిష్యునితో సంభాషణ, ఫిబ్రవరి **4, 1961***

అతిమానసకార్యము

శ్రీమాత "యస్"కు "అతిమానసచర్య" అను పేరుగల ఒక పుష్పాన్ని యిచ్చారు.

ఇది ఎంత అందంగా ఉందో చూశావా? ఎంత సజీవంగా, పులకింపజేసేదిగా వుందో! మనోహరంగా లేదూ!

సహిష్ణుత : ఇంతముందు నా దగ్గర కొన్ని జిన్నివాల పూలు (సహిష్ణుత) ఉండేవి. ప్రతి రేకు రంగు వేసినట్లుగా అన్నీ వేర్వేరుగా ఉంటూనే ఒకే విధంగా సామరస్యంగా కలిసికట్టుగా ఉన్నవి. ఓహో! ఎంత అద్భుతం ప్రకృతిలో ఎంత అందం!... చివరకు మనమంతా గ్రుడ్డిగా నేర్పులేకుండా అనుసరించే వాళ్ళుగా మాత్రమే మిగిలిపోయాం.

అమరత్వము : శ్రీమాత కొన్ని పుష్పాలనిస్తూ నీకు మొత్తమంతా వివరించి చెప్పాను ప్రప్రథమంగా వేదాల ముఖ్య లక్ష్యము అమరత్వం. అమరత్వానికి దారి తీసే సత్యం. అమరత్వమే వారి కోరిక. అది భౌతిక అమరత్వం కాదు. ఎందుకంటే వారు వారి పూర్వీకుల గురించి మాట్లాడుతున్నారంటే ఇది వేదాలు, కబ్బాలకన్నా ముందే ఉన్న సాంప్రదాయాన్ని సూచిస్తుంది, అక్కడ పృథ్విపై అమరత్వాన్ని మాట్లాడారు. పృథ్వీ పరివర్తన చెందడం - శ్రీఅరవిందుల ఆశయం. కావున వారు దానిని గురించి స్పష్టంగా చెప్పక పోయినప్పటికీ వారికి తెలుసు.

దైవంతో స్నేహం : (శ్రీమాత పుష్పాలనిస్తూ) ఇది మరింత వ్యక్తిగతమైనది. దైవంతో స్నేహం దైవంతో సన్నిహిత సంబంధం, దైవంతో సన్నిహిత సంబంధం పెట్టుకోగలవు. మీరిద్దరూ ఒకరినొకరు అర్థం చేసుకుంటారు. ఒకరంటే ఒకరు భయపడరు. మీరిద్దరూ మంచి స్నేహితులు!

ప్రపంచాన్ని నడిపించే దివ్య ప్రేమ :

ఇది ఒక అద్భుతం! (శ్రీమాత ప్రపంచాన్ని పాలించే దివ్య ప్రేమనిస్తారు) ఎంత శక్తి! ఉదారమైనది, చాలా విశాలమైనది ఆ శక్తి.


- శ్రీమాత : శిష్యునితో సంభాషణ, మార్చి 7, 1961




దివ్యపుష్పగుచ్ఛము :

ఇదిగో ఇది దివ్యానుగ్రహం. ఇదిగో ఇది సమతుల్యత (ఎంత అందం!) అస్పష్టత లేని వెలుగు. ఇది పరిశుద్ధత. పరిపూర్ణ మార్పు (ఆ పుష్పం మధ్యలో శ్రీమాత మరో రెండు పుష్పాలనుంచారు. 'సేవ' శ్రీ అరవిందుల కరుణ) వారికి సేవ చేసుకోవడానికి మనకొక అవకాశం ఇచ్చే వారి కరుణ.

- శ్రీమాత : ఒక అనుచరుడితో సంభాషణ, ఏప్రియల్ 25, 1961





పరిమళాలలో ఆనందం

ఇంతకుముందే సువాసనలలోని భావాన్ని అనుభూతి చెందాను. దివ్య ప్రకంపనము, సువాసనలలో ఆనందం పరిమళాలలో దివ్యానుభూతి. నీకు తెలుసా నా కిటికీ క్రింద ఉపేంద్ర వంటగది ఉండేది. ప్రతిరోజు పిల్లలకోసం ఆహారం తయారుచేస్తూ ఉంటారు. ఒక్కసారిగా ఆ వాసనలన్నీ గుప్పుమని వీచే గాలి ద్వారా పైకి వస్తాయి. సమాధి దగ్గర ఉన్న చెట్టు పుష్పించినప్పుడు ఆ పరిమళం వీచే గాలి ద్వారా నన్ను తాకుతుంది. ఆ సుగంధ పరిమళమంతా క్రిందినుండి ఏదైనా ధూపం వేసినప్పుడు వీచే గాలి ద్వారా (పరిమళం సువాసన అందాం) వచ్చే పరిమళాలన్నింటినీ నేను జపం చేయడానికి నడుస్తున్నప్పుడు అనుభవిస్తాను. ప్రతిదీ అర్థవంతంగానూ, ఒక వ్యక్తీకరణ భావనతో ఉంటాయి. (ఎలా చెప్పాలి!) అత్యద్భుతం! వీటి ప్రేరణ లక్ష్యం ఇక యిక్కడ మంచి, చెడు వాసనల తేడా లేదు. ఆ తేడా పూర్తిగా లేదు. ప్రతిదానికి దాని అర్థం దానికుంది. కారణం కూడా ఉంది. చాలాకాలం నుండి ఆ అనుభూతిననుభవిస్తున్నాను.

- శ్రీమాత : శిష్యునితో సంభాషణ, ***మే 19, 1961***

విజయము :

విజయము : ఇదే అతి మానస జయం. ప్రతి చిన్న విషయంలోనూ జయము. *- శ్రీమాత : శిష్యునితో సంభాషణ, జూలై 7, 1961*

అనలంకృత ధృవీకరణ

శాస్త్రీయ నామం : ఫ్లోరైకోడాగ్రాండిఫ్లోరా

ఇది మోసాన్ని పూర్తిగా నిషేధిస్తుంది. నాకు చాలా అందంగా అనిపించింది. నేను ఈ పువ్వును చూసినప్పుడు, అది నాకు చాలా లోతైన భావంతో, చాలా ప్రశాంతంగా, ఖచ్చితంగా, స్థిరంగా అనిపించింది. ఎందుకో నాకు తెలియదు, కానీ దానిని చూసే కొద్దీ మరింతగా అది ఆ ముద్రను చూపించింది. దాని ప్రాముఖ్యతను అడిగినప్పుడు నేను చెప్పాను. 'అనలంకృత ధృవీకరణ'. ఆధ్యాత్మిక అనుభవంలో అత్యద్భుతమైనది అని ఎవరైనా అంటారు : అది వ్యక్తపరిచిన దానికంటె ఎక్కువ విషయము దానిలో ఉన్నది.

- శ్రీమాత : శిష్యునితో సంభాషణ, సెప్టెంబర్ 30, 1961

సమగ్రదాతృత్వం వృద్ధాప్యం :

నేను 'జడ్'ని చూసినప్పుడు ఈ పువ్వులలో ఒకదాన్ని (సమగ్రదాతృత్వం) నా చేతితో పట్టుకున్నాను. అతనికి 'సమగ్రదాతృత్వం' అంటే ఏమిటో వివరించాను. అహం ప్రభావం జీవిని కుంచింపజేయడం. ఇది వృద్ధాప్యానికి కారణం. అది మిమ్మల్ని ఎండిపోయేలా చేస్తుంది. జీవి దాని కింద వాడిపోయే పువ్వులా వాలిపోతుంది. నేను అతనితో మాట్లాడుతున్నప్పుడు ఈ అనుభవం కలిగింది. నాకు ఇప్పుడు గుర్తు ఉన్నది భావన మాత్రమే. కానీ భావన అదృశ్యమైంది. స్వయంగా అనుభవం మాత్రమే ఉంది.

- శ్రీమాత : శిష్యునితో సంభాషణ, అక్టోబర్ 2, 1961

స్వస్థపరిచే పదార్థశక్తి

('ఎక్స్' తల్లికి ఇటీవల పేరు పెట్టిన పువ్వును ఇస్తూ : "స్వస్థపరిచే పదార్థశక్తి")

ఇది శాశ్వతంగా స్థాపించబడాలని నేను కోరుకుంటున్నాను. "నాకు ఇక్కడ నొప్పిగా ఉంది" అని ఎవరైనా నాకు చెప్పినప్పుడు, నేను నా చేతిని అక్కడ ఉంచుతాను, ఆ నొప్పి అక్కడితో ముగుస్తుంది. చేతులు అనుభూతి చెందుతాయి. అది సాధ్యమేనని వారు భావిస్తారు. వారికి ఆ చేతన బాగా తెలుసు. ఏదైనా సాధ్యమేనని వారు భావిస్తారు. మరో రోజు "ఇ" కింద పడిపోయింది. ఎలాగో నాకు తెలియదు. ఆమె మోకాలికి గాయమైంది. ఆమె గాయాలు, గీరుకుపోవడాలు, కొట్టుకు పోవడాలతో దాగి ఉంది. ఆమె ఇక్కడ వరకు చేరుకునే దుస్తులనే ధరించింది(!), కాబట్టి నేను చూశాను. "ఏమైంది?" అని నేను అడిగాను. ఆమె "నేను కింద పడ్డాను" అని సమాధానం చెప్పింది. అప్పుడు ఈ చేయి (తల్లి కుడి చేయి) చాలా ఆకస్మికంగా వెళ్లి ఆమె మోకాలి మీదుగా దాటింది, అలా నా చేతివేళ్ళ వద్ద ప్రకంపనలన్నింటినీ నేను అనుభవించాను. అవి కాంతి సూదులు - సూదుల్లాంటిది ప్రకంపిస్తూ, ప్రకంపిస్తూ ఉండసాగింది. కాబట్టి నేను నా చేతిని అలా ఉంచాను. అకస్మాత్తుగా ఆమె "ఓహ్!..." అన్నది. ఆమె అవాక్కయింది. నొప్పి అంతా పోయింది.

- శ్రీమాత : శిష్యునితో సంభాషణ, ఏప్రిల్ 13,1966

దైవకృప

(మదర్ దైవ "కృప" అని పిలువబడే ఒక పువ్వును అందచేశారు. తర్వాత రెండవది దైవ "కృప".) "యస్"కు

నీవు ఈ రెండవ దైవ "కృప" ఇష్టపడుతున్నావా?? అందులో దానికి సంబంధించినది ఎప్పుడూ ఎక్కువ ఉండదు. ఓహ్, మరొక రోజు ఎవరో నన్ను నవంబర్ **24** సందేశం మీద ఒక ప్రశ్న అడిగారు.

శ్రీఅరబిందో బదులిచ్చారు. ఇది చాలా ఆసక్తికరంగా ఉంది! నేను అకస్మాత్తుగా ఏదో చూశాను. వారు మాట్లాడుతున్నప్పుడు అది చాలా ఖచ్చితంగా అద్భుతంగా ఉంది. నేను, దివ్య కారుణ్యాన్ని దైవకృపను చూశాను. ధర్మం, కరుణ, ప్రతి ఒక్కరిపై ఎలా పనిచేస్తుంది - ప్రతి ఒక్కరిపై ప్రతి దానిపై, ఎటువంటి వ్యత్యాసం లేకుండా షరతు లేకుండా - వారు కృపను పొందే స్థితికి తీసుకురావడంలో కరుణ ఎలా పని చేస్తుంది అన్నది చూశాను. నాకు అది అద్భుతం అనిపించింది. అది అనుభవం. ఈ కరుణ వలల చిక్కుల ద్వారా ఎలా పనిచేస్తుందో నేను చూశాను. కృప చాలా శక్తివంతమైనది. "ధర్మం" ఇకపై అడ్డంకి కాదని అర్థమయింది. ఈ కరుణ అందరినీ తాకడం ప్రతి ఒక్కరికీ అవకాశం ఇవ్వడం నేను చూశాను. "ప్రతి ఒక్కరికీ అవకాశం యిస్తుంది" అని వారు చెప్పినప్పుడు నిజమైన అర్థం ఏమిటో నాకు తెలిసింది. సమానంగా, ప్రాముఖ్యత, లేక పరిస్థితి లేక మరేదైనాస్థితి, ఎటువంటి స్వల్పభేదం లేకుండా : 'అందరికీ ఒక అవకాశం' ఇస్తుంది. అందరికీ అచ్చంగా అదే అవకాశాన్ని యిస్తుంది. కాబట్టి, ఈ కరుణ ఫలితంగా, కృపకు ఉన్న ఉనికి స్థాయికి వారిని మేల్కొల్పడం, కృపలాంటిది విశ్వంలో ఒకటి ఉందని వారికి అనిపించేటట్లు చేస్తుంది. ఆశించే, విశ్వసించే వారి విషయంలో, కృప వెంటనే పనిచేస్తుంది. ఇది ఎల్లప్పుడూ పనిచేస్తుంది, కానీ విశ్వాసం ఉన్న వారి విషయంలో ఇది పూర్తిగా ప్రభావవంతంగా మారుతుంది.

ఇవన్నీ చాలా స్పష్టమైనవి, చాలా ఖచ్చితమైనవి. ఇది నిజంగా కొత్త అనుభవం, వివేకోదయం లాంటిది. ఈ కరుణపట్ల శ్రీఅరబిందో వ్యక్తీకరణ ఎలా ఉంటుంది అన్నది, ఆయన కళ్ళలో చూడవచ్చు, వాస్తవానికి ఆయన కళ్ళు కరుణతో నిండి ఉంటాయి.

ఆయన కూడా ఎక్కడో ఇలా రాశారు : "కృప యెవరో ఒకరినుండి దూరంగా ఉండటం చాలా అరుదు. కానీ చాలా మంది కృపనుండి

దూరంగా ఉంటారు. కానీ మనుషులు కృపనుండి దూరంగా పోతారు. నాకు ఖచ్చితమైన పదాలు గుర్తులేదు. కానీ ఆయన 'వంకర' అనే పదాన్ని ఉపయోగించారని నేను అనుకుంటున్నాను. అది కూడా చాలా సజీవంగా ఉంది : అది 'కృప' తన చర్యను ఉపసంహరించుకోవడం కాదు. అస్సలు కాదు. కృప పనిచేస్తూనే ఉంటుంది. కానీ, మనుషులు అవును, దానిని వంకరగా చేసారు. మెలిద్రిప్పారు.

- శ్రీమాత : శిష్యునితో సంభాషణ, డిసెంబర్ 7, 1966

దృఢనమ్మకము - సమర్పణ

ఒక సందర్శకురాలిని గురించి

నా అభిప్రాయం ఏమిటంటే ఆమె తనకు తాను విచ్చుకోవాలి. ఆమె గనుక స్పష్టంగా నివేదించుకోగలిగితే, బిగువు సడలించుకొని ఒక పుష్పంలాగా విప్పారి పరచుకోగలిగితే, ఆమె ఇక్కడ ఉండే సమయం శ్రేయోదాయకం అవుతుంది.

జీవితం యెడ ఆమె చాలా ఉద్రిక్తతతో బిగదీసుకొని ఉంది (శ్రీమాత తన గుప్పిటను గట్టిగా బిగించి చూపిస్తున్నారు) అది ఎట్లా ఉంటుందంటే "ఏదో దాని మీద ఒక కన్ను వేసి ఉంచాలి", "జాగ్రత్త" అన్నట్లు! ఆమె గనుక చేయగలిగితే.... ఎన్నో చెప్పినప్పటికీ, ఇది చెప్పగలిగితే, "ఓ, నేను దృఢమైన నమ్మకాన్ని కలిగి ఉండగలను, వాస్తవంలో అక్కడ ఏదో నిర్దుష్టమైన అనుగ్రహం లాంటిది ఉంది, నేను దృఢమైన నమ్మకాన్ని కలిగి ఉండగలను". అది ఎంతో గొప్ప విషయం.

అది గొప్ప పురోభివృద్ధే అవుతుంది.

(శ్రీమాత "రాధ" అనే పుష్పాన్ని ఇచ్చారు)

రాధ అంటే సమర్పణం. కాబట్టే మనం అంటాం, "దివ్యచింతనకు సమర్పణ గెలుపును తెస్తుంది".

- శ్రీమాత : శిష్యునితో సంభాషణ, జనవరి 7, 1967

(ఆమె తన గదిలోకి రాగానే, శ్రీమాత అప్పుడే తీసుకొచ్చిన పుష్పాలున్న దొన్నె (ట్రే) ఎదురుగా ఆగి, ఒక విచిత్రమైన కొత్తరకం బూడిద-రక్తవర్ణపు మందారపుష్పాన్ని తళతళమెరిసిపోయే ఎఱ్ఱటి కేసరంతో ఉన్న దానిని తన చేతిలోకి తీసుకున్నారు)

శ్రీమాత : ఓ, ఇది వాస్తవంగా నాకు సంతోషాన్నిస్తోంది! ఇది ఏం పుష్పం? (శ్రీమాత మందార తీసుకున్నారు) దీనికి ఒక ఆశ్చర్యకరమైన రంగు ఉంది.

ఆమె : అవును, నేనెన్నడూ చూడలేదు.

శ్రీమాత : ఇది విచిత్రంగా ఉంది, ఇక్కడ ఎఱ్ఱటి చుక్కతో చాలా విచిత్రం.

ఇది నాకు చిత్రమైన భావనను కలిగిస్తోంది...

నేను దీనిని ఏలాగున వివరించగలను?

వింతగా, ఇది ఏదో వంచనకు, వక్రతకు మధ్యలో ఉంది. అయినప్పటికీ ఇది దివ్యం! నీకు ఇష్టంగా ఉందా?

ఆమె : మీరు చెప్పేదాని అర్థం ఆ పుష్పం చూపులకు ఏదో బూటకం అనా

శ్రీమాత : కాదు, అది బాహ్యంలో కాదు, లోన

ఆమె : పుష్పం లోననా?

శ్రీమాత : అది లోపల... దానిని మనం ఏమని పిలుస్తాం?...

(శ్రీమాత దరహాసంతో) "రెండు నాల్కల దివ్యసూత్రం". మనం ఏమని చెప్పొచ్చంటే, "ఏమార్చే సౌందర్యాకర్షణ". జీవితంలో మనం నేర్చుకోవాల్సింది చాలా ఉంది. మనకు తెలిసిన దానికంటె పుష్పాలకు బాగా తెలుసు. అది స్వతస్సిద్ధం, ఆలోచిస్తే వచ్చిందిగాదు, సంకల్పించగా

వచ్చిందీ గాదు. అవి దివ్యప్రకంపనలు, అవి తమకు తాముగా అప్రయత్నంగా వ్యక్తపరచుకొంటాయి. ఇప్పుడిది... ఆంగ్లంలో ఒకపదం ఉంది 'యల్యూరింగ్' అనగా మరులు గొలిపే. సరే మనం దీనిని "కపట సౌందర్యపు సర్వ శక్తిమంతమైన దివ్యాకర్షణ" అందాం; సహజంగానే అది ప్రాణిక - భౌతిక తలంలో.

అది ఊర్ధ్వంలో పైన కాదు, కాని అక్కడ (ప్రాణిక-భౌతిక తలంమీద)

*- శ్రీమాత : శిష్యునితో సంభాషణ, జనవరి **14, 1967***

గులాబీలు

ఈరోజు ప్రొద్దున గులాబీలతో ఒక వినోదాత్మక అనుభవం కలిగింది. అది ఏమాత్రమూ విచ్చుకోని, ముకుళించుకుని ఉన్న మొగ్గ - పెద్దది, దృఢంగా, ఎఱ్ఱగా, నేను దానిని చేతిలోకి తీసుకున్నాను. దాని వంక చూశాను. అప్పుడు నా చేతులు దానిని ఈ విధంగా నిమిరాయి... అప్పుడు (పుష్పం వికసించే సంజ్ఞ) ఒక రేకు తర్వాత మరొక రేకు, మళ్ళీ ఇంకొక రేకు - వాస్తవంగా నా కళ్ళముందే. అది పూర్తిగా గట్టిగా ముడుచుకునే ఉంది. నేను దానిని తీసుకుని అన్నాను, "అయ్యో పాపం". నేను దానిని వికసించడం కోసం తిరిగి నీటిలో వదలబోతూ, దాని వంక చూశాను... అది ఎంత మనోజ్ఞ దృశ్యమో తెలుసా, చాలా ఆనందంగా విప్పారుతున్నది, అది నాతో చెప్తున్నట్లుగా ఉంది, "ఓహ్ నాకెంత ఆనందంగా ఉందో!" పుష్పాలు, నేను చాలా స్నేహపూర్వకంగా ఉంటామని గట్టిగానే చెప్తాను. గతంలో ఒకసారి, వాడిపోయిన వాటిని చేతిలోకి తీసుకున్నాను. వాడిపోయిన పుష్పాలను (అది ఎప్పుడంటే నేను థియాన్‌తో కలిసి తాంత్రిక విద్యను అభ్యసిస్తున్నప్పుడు - అది ఆ విధంగా చాలాసార్లు జరిగింది) ఒక పుష్పం పూర్తిగా వేలాడిపోయి

ఉంది. దానిని నేను చేతిలోకి తీసుకొని , దానివంక చూశాను. అది నెమ్మదిగా కొద్ది, కొద్దిగా తిరిగి నిటారయి, పూర్తిగా ప్రఫుల్లమైంది!

అవి చాలా గ్రహణశక్తి కలిగినవి.

*- శ్రీమాత : శిష్యునితో సంభాషణ, మార్చి **15, 1967***

పుష్పాన్ని తీసుకున్నట్లుగానే జనుల చైతన్యాన్ని గ్రహించడం జరిగితే ఎంతో రమ్యంగా ఉంటుంది, కారణం ఒకరు దానిని తీసుకుని, పట్టుకుంటే, ఆ సమయంలోని ప్రకంపన సర్వోత్కృష్ట దివ్యప్రేమ ప్రకంపనైతే, అది తెరుచుకుంటుంది. ఆ విధంగా. వ్యవస్థీకృతంగా తయారై, వైభవోపేతంగా వృద్ధి పొందుతుంది.

అలా ఎవరైనా చేయగలిగితే ఎంతో బాగుంటుంది -(నవ్వుతూ) బహుశా ఒకళ్ళు చేయగలరు!

*- శ్రీమాత : శిష్యునితో సంభాషణ, మార్చి **15, 1967***



దైవం కొరకైన ప్రేమ

వనస్పతుల రాజ్యం, తన అత్యంత సుందరమైన సాధ్యతలన్నింటినీ దైవానికి నివేదన చేయడం కోసం ప్రోది చేస్తుంది.

(మదర్, పుష్ప విశిష్ఠతను, వివరణను తెలిపారు)

శాస్త్రీయ నామం : రోజా

గులాబిరంగు తామరమొగ్గ

కొద్దిరోజుల క్రితం మధ్యాహ్న సమయాన, నేను పూర్తిగా విచ్చుకోని ఇలాంటి ఒక పద్మమును (రోజా రంగు తామరమొగ్గ) జెడ్‌కు ఇచ్చాను. ఆమె రాత్రి మొత్తం దానిని తన చేతిలో ఉంచుకొని నిదురించింది. తర్వాత ఉదయాన ఆమె దానిని నీటిలో వుంచింది... ఆమె చేతిలో ఒక రాత్రి మొత్తం వున్న తర్వాత కూడ, అది విచ్చుకుంది, దానికి మంచి స్వభావముంది!

మనుష్యుల ప్రాణతత్వాన్ని, ప్రాణ స్వభావాన్ని గ్రహించే సామర్థ్యం పుష్పాలకు ఎక్కువగా వుంటుంది. కొంతమంది ఒక పుష్పాన్ని పట్టుకున్నపుడు తక్షణమే అది వాడిపోతుంది; కొంతమంది విషయంలో విచ్చుకుంటుంది. శ్రీఅరవిందులు సగం వాడిన పుష్పాన్ని తన చేతిలోకి తీసుకున్నపుడు అది పూర్తి తాజాగా మారడం ఎన్నోసార్లు నేను చూశాను - అది ఎంతో సంతోషంగా ఉండేది.

పారిస్‌లో నాకు తెలిసిన ఒక మహిళ, తాను నా శిష్యురాలనని చెప్పుకునేది. ఆమె నా వద్దకు వచ్చినప్పుడంతా పుష్పాలు తీసుకుని వచ్చేది. అవి ఒక్కసారి మినహాయింపు లేకుండా వాడిపోయేవి. ఆమె నా వద్దకు వచ్చి ఇలా అన్నది, "కానీ నేను తెచ్చినపుడు అవి చాలా తాజాగా ఉన్నాయి!" (మదర్ నవ్వుతూ) అవి పూర్తిగా వాడిపోయాయి. కనుక చివరలో ఆమెతో నేను ఇలా అన్నాను, "ఇది ఎందుకు జరిగిందంటే నీవు వాటి ప్రాణం మొత్తాన్ని నీలోకి తీసుకొన్నావు!"

వాటి ప్రాణాన్ని ఆమె తీసేసుకుంది.

- శ్రీమాత : శిష్యునితో సంభాషణ, ఏప్రిల్ 29, 1967

రోజా పుష్పముల ఒక క్రమము

రోజా పుష్పాల ఒక క్రమాన్ని నేను చూశాను. ఇంత పెద్దది (పది అంగుళాలను సంజ్ఞలో చూపిస్తూ) ఒక దాని తర్వాత ఒకటి అన్నిరకాల

వర్ణాలతో ఎంతో దివ్యంగా వచ్చింది! వీటన్నింటికీ తప్పకుండా ఒక ప్రాముఖ్యత వున్నది; ఒకరు వస్తారు, ముందుకు వచ్చి నమస్కరిస్తున్నట్లుగా కొంచెం వంగి, దూరం వెళతారు. తర్వాత ఇంకొకరు వస్తారు - ఇంత పెద్ద రోజాపుష్పాలు... నేను ఇప్పుడే చెప్పినట్లుగా! ఇది మీ ముందే వుంది (హృదయస్థాయి సంజ్ఞతో), అన్ని వర్ణాలలో పరిపూర్ణ ఆకృతితో వున్న శ్రేష్టమైన రోజా పుష్పాలు.

- శ్రీమాత : శిష్యునితో సంభాషణ, మే 27, 1967

నూతన జన్మ

('యస్' ఒక పుష్పాన్ని శ్రీమాతకు ఇచ్చి దానిని 'నూతనజన్మ' అని పిలిచాడు)

నూతనజన్మ అంటే ఏంటి? నాకు చెప్పు.

మౌలికంగా భిన్నంగా ఉండటం

(కొంత నిశ్శబ్దం పిదప) ప్రతిక్షణం నూతనం కావడం. తిరిగి ఈరోజు ఉదయాన రెండు గంటలకు పైగా పూర్తిగా, పనితో, ప్రపంచంతో అనుబంధం పెట్టుకున్న ప్రతిసారి ఒక నూతన వ్యక్తిగా మారాను... (అది క్రమంగా దూరమయ్యింది). కానీ అది అలాగె తిరిగిరాదు. కొంత వెళ్ళిపోయింది. ఈరోజు రెండు గంటలపాటు ఆ రోజుకన్నా ఎక్కువగా ఉంది కానీ అదే కాదు - ఎప్పటికీ అదే కాదు, అదే అనుభవం రెండవసారి కాదు.

- శ్రీమాత : శిష్యునితో సంభాషణ, అక్టోబర్ 11, 1967

అతి మానసిక శక్తి

అతి మానసిక శక్తిలా కనిపించే ఒక మొక్క మొదటి పుష్పాన్ని నేను అందుకున్నానని ఆ రోజు మీతో చెప్పానా - ఇటువంటి ఒక పుష్పం (సంజ్ఞతో), ఒక మందారం? నిన్న ఇంకో మొక్కమొదటి పుష్పం

కూడా ఒక మందారమే. అది ఇంత పెద్దగా, మధ్యన మంచు - తెలుపు వర్ణంతో వుంది? వర్ణించశక్యంగాని ఒకరంగు, వర్ణించడం సాధ్యం కాదు - అది పసిడిగులాబి వర్ణం. అది ఎంత అందంగా వుందంటే అటువంటి రంగు ఎలా భౌతికరూపం తీసుకుంటుందా అని ఆశ్చర్యపోతారు. ఇంత పెద్ద పుష్పం (ఐదు అంగుళాల సంజ్ఞతో) మొదటి పుష్పం నిన్న వికసించుకుంది. అది స్పష్టంగా ప్రేమ విజయం (అది తనను తాను ప్రకటించుకుంది, మీకు తెలుసు)... అది ఎలా ఉందంటే భౌతిక ప్రకృతి మొత్తం ప్రయత్నిస్తున్నట్లుగా (తీవ్ర ఆకాంక్ష సంజ్ఞతో)... ఆమె ప్రయత్నిస్తుంది, దానికి సమాధానముంది. మనసు లేకపోవడం వాటి అదృష్టం.

అది అందమైనది. అది ఎక్కువసేపు వుండలేదు లేకపోతే మీకు చూపించడానికి దానిని వుంచేదానిని. అది ఎంత అందంగా ఉంది! ఇలా (తీవ్ర ఆకాంక్ష సంజ్ఞతో)... ఒక దాహం, దైవం కొరకు ఒక దాహం, పరమాత్మ కొరకు ఒక దాహం. అన్ని మానసిక తర్కములు, క్లిష్టతలు మొత్తం వలయాలతో చలిస్తాయి. అవును, అది ఇప్పుడు ఏం జరుగుతుంది అన్నదానిని తీసుకువస్తుంది; ఒక నీచ విరోధం, నిజంగా అసత్యానికి, సత్యానికి మధ్యన నీచమైన విరోధము.

- శ్రీమాత : శిష్యునితో సంభాషణ, అక్టోబర్ 19, 1967

కాంతికి ఉన్మీలనం

(సుజాత మదర్ వద్దకు ఒక రకమైన తెల్లటి మందారపుష్పాలు తీసుకువచ్చింది)

లైటు వెలిగించినా అవి వాడలేదు (నా దగ్గర ఒక ఫ్లోరసెంట్ గొట్టం ఆకారంలో ఒక లైటు ఉంది). ఈ పుష్పాలను లైటు క్రింద వుంచినా అవి అలాగే ఉన్నాయి. అంతేగాక కొన్ని సగం మూసుకున్నవి వికసించుకోవడం నేను చూశాను. అవి ఆ కాంతిని ఇష్టపడ్డాయి.

మధ్యాహ్నం కొన్నింటిని నీటితో వున్న ఒక గిన్నెలో వుంచాను. (అవి యింకా మూసుకోవడానికి దగ్గరగా వున్నాయి), ఒకటి, రెండు పుష్పాలను అక్కడ లైటు క్రింద వుంచాను - అవి విచ్చుకున్నాయి!

మనకు తెలియని ఒక సున్నితత్వం వాటికి వున్నది.

కొన్నిసార్లు ఉదయాన ఒక మూసుకుని వున్న రోజా మొగ్గను స్పర్శించకుండా నీటి నుండి ఇలా తీసుకున్నాను. (రోజా పుష్పాన్ని చుట్టూ లాలన చేస్తున్న సంజ్ఞతో)... అది విచ్చుకుంది!

మరి దానికి చైతన్యం వుండదని మనుషులు అంటారు!

- శ్రీమాత : శిష్యునితో సంభాషణ,అక్టోబర్ 25, 1967

పుష్పాలు జీవనసౌందర్యం

- శ్రీమాత : శిష్యునితో సంభాషణ, నవంబర్ 22, 1967

రూపాంతరీకరణ

ఒక "రూపాంతరీకరణ" పుష్పాన్నెప్పుడూ నేనిక్కడ పెట్టుకొంటానని (చొక్కా గుండీ పెట్టుకొనే బెజ్జం వైపు చూపిస్తారు) నీవెరుగుదువా. నేను దానినచట ఉదయం పూట పెడ్తాను. మధ్యాహ్నం స్నానం వేళకు, సహజంగానే ఆ పుష్పం ఒక దయనీయ స్థితికి చేరుకొంటుంది - అందుచేత దానిని పారవేస్తాను. కాని ఒకరోజు "యస్" ఒక గ్లాసు నీటిలో గులాబీలను పెట్టి పంపించారు. అది నా స్నానాల గదిలోని బల్లపై వుంచి, నా రూపాంతరీకరణ పుష్పాన్ని తీసి ఆ గ్లాసు నీళ్ళలో పెట్టాను. నేను స్నానం చేసి వెనకకు వచ్చేటప్పటికి, దాన్ని నేను స్వీకరించినప్పటికంటె చాలా తాజాగా,బలంగా, దివ్యంగా తయారై ఉంది! రాత్రంతా అలాగే తాజాగానే వుండిపోయింది.అప్పుడు మరుసటిరోజు, అతని గ్లాసుతో పాటు పుష్పాన్ని గూడా తిరిగి పంపించాను, ఆ మధ్యాహ్నం అతను నన్ను చూడటానికి వచ్చినపుడు, ఈ కథ అతనికి చెప్పాను. "రూపాంతరీకరణ పుష్పం అందిందా? జరిగిందిది..."

మరుసటి రోజు అతనిలా వ్రాసాడు.

"చాలా ఉన్నతశ్రేణికి చెందిన ఆకాంక్షకై, సమర్పణకై, స్వీకరించు శక్తికై రూపాంతరీకరణ పట్టుబడ్డుతుందా?" నేనిలా జవాబిచ్చాను.

"ఒక సంపూర్ణ, సమగ్ర ఆత్మార్పణకై రూపాంతరీకరణ పట్టుబడ్డుతుంది. ప్రతి చిత్తశుద్ధి గల సాధకుని ఆకాంక్ష అది కాదా?"

"సంపూర్ణ" అంటే అర్థం?...

అది తరువాతి పుటలో ఉంది. (ఎందుకనంటే, ఒకే అర్థాన్నిచ్చేవిగా కన్పించే రెండు పదాలను "సంపూర్ణం, సమగ్రం" అనే పదాలను ఎందుకు వ్రాసానా అని అతడు ఆశ్చర్యపోతాడని భావించాను) అందుకని అతనికి వివరణ కూడా యిచ్చాను.

"సంపూర్ణ అంటే నిలువుగా, అస్తిత్వపు అత్యంత పదార్థ సంబంధమైన దాని దగ్గర్నుండి అత్యంత సూక్ష్మమైన దాని వరకూ గల అన్ని స్థితులలో అని అర్థం. "సమగ్రం" అంటే "సమాంతరంగా" బాహ్య అస్తిత్వంగా తయారయ్యే (భౌతిక, ప్రాణిక, మానసిక) వివిధ, పరస్పర విరుద్ధభాగాల న్నింటిలో అని అర్థం.

- శ్రీమాత : శిష్యునితో సంభాషణ, డిసెంబరు 6, 1967

నాలుగు రూపాంతరీకరణలు

ఇచట నాలుగు రూపాంతరీకరణలు ఉన్నాయి. ("యమ్"కు మదర్ ఒకటొకటిగా నాలుగు రూపాంతరీకరణ పుష్పాలనిచ్చారు)

ఇది మానసిక రూపాంతరీకరణకు, ఇది ప్రాణికానికి, ఇది భౌతికానికి, ఇది అంతరాత్మకు.

ఇది మొత్తం కార్యక్రమం. అస్తిత్వపు విభిన్న భాగాల రూపాంతరీకరణము.

వ్యవస్థలోనికి పరమశాంతిని తీసుకురావడానికి చేసే ప్రయత్నం మాత్రమే నన్ను సంతృప్తి పరచలేదని నీకు తెలుసుకదా, అంతేగాదు దైవసాక్షాత్కారం కూడా నాకు సంతృప్తినివ్వదు. ఒక ఉన్నత చేతనతో నీ చేతనను పరివర్తనం చెందించడం కూడా చాలదు. అస్తిత్వ ప్రతి భాగానికి సంబంధించిన ఒక సమూల రూపాంతరీకరణ జరగాలి.

వాటిని కూరిస్తే చాలదు. నేను కోరేది కేవల మార్పును కాదు. నాకు కావలసింది ఒక సంపూర్ణ రూపాంతరీకరణ, అంతకంటె తక్కువదేదీ కాదు - ఒక నూతన చేతన అతి మానస చేతన - అస్తిత్వం లోనికి, ప్రతి భాగాన్నీ రూపాంతరీకరించడానికి, దేహంలో ప్రతిచోటికి దిగివచ్చేటట్లు చేయాలి.

ఇది నేను కోరేది, దీన్నంతా రూపాంతరీకరించడం (దేహాన్ని సూచిస్తూ)

త్రోబ్ ఆఫ్ నేచర్ : మోనా సర్కార్, పుట.80





ప్రపంచాన్ని నడిపించు దివ్యప్రేమ

మనందరం ఆకాంక్షించే ఒక అందమైన సుఖప్రదమైన ప్రపంచం.



దివ్యప్రేమ

ఎడారులందు గూడా పుష్పిస్తుందని పేరు గాంచిన పుష్పం.

(మదర్ పుష్ప విశిష్ఠతను, వివరణను తెలిపారు)

శాస్త్రీయ నామం : పునికాగ్రనాటమ్.

ప్రపంచాన్ని నడిపించు దివ్యప్రేమ

(ఇదొక అద్భుతం. ప్రపంచాన్ని నడిపించు దివ్య ప్రేమ పుష్పాన్ని మదర్ యిస్తారు) ఎంత బలం కలది! అది ఉదారమైనది, వ్యాప్తి చెందేది, సంకుచితం కానిది, అల్పత్వం లేనిది, లేక పరిమితులు లేనిది. అది ప్రాప్తించినపుడు...

- ది మదర్ : శిష్యునితో సంభాషణ, మార్చి 7, 1961

దైవప్రేమ

మదర్! దూరంనుంచి చూస్తే అదొక పెద్ద "దైవప్రేమ" పుష్పంగా కన్పిస్తోంది.

అవును. అవును అది దైవ ప్రేమ అభివ్యక్తి. అది యెంతో బాగా "దైవ ప్రేమ" పుష్పాన్ని పోలి వుంటుంది. దాని విశిష్టతేమిటో నీకు తెలుసునా? అది భువిపై దైవప్రేమ అభివ్యక్తి. అర్థమైందా?

ఆకాంక్ష వర్షం :

(మదర్ వర్షంలా, "ఆకాంక్ష" పుష్పాలను జల్లుతారు)

ఈ రోజు వర్షం, ఆకాంక్ష పుష్పాల వర్షం. నీకవసరమైన యెన్ని ఆకాంక్షలు కావాలో అన్నీ నీవు పొందగలిగేటట్లు పడుతుంటాయి, పడుతుంటాయి, పడుతుంటాయి. ఈ ఆకాంక్షలన్నీ లేచి లోలోనికి లోతుకుపోయి, అచట ఒక జ్వాలను వెలిగించేందుకు, తనను తానెలా ఊర్ధ్వానికి తెరచుకొనాలో తెలుసుకోవాలెవరైనా. అప్పుడు యీ ఆకాంక్షలన్నీ సరాసరి నా దగ్గరకొస్తాయి. అంతకంటే అధికంగా ఆకాంక్షించడానికి వీలుగా శాంతి జల్లులా అది కురుస్తుంది. ఆకాంక్ష అధికంగా వుంటే అధిక పరిశుద్ధంగా తయారౌతారు. అధికాధికంగా శాంతి నెలకొంటుంది.

వోయిలా! ఈ "ఆకాంక్ష" పుష్పాలన్నింటినీ సేకరించుకో.

ఇంకో విధంగా కూడా అదే విషయాన్ని చెప్పవచ్చు. పరిశుద్ధులైన వారు అంతకంటె అధికంగా కూడా ఆకాంక్షిస్తారు.

ఈ "ఆకాంక్ష" పుష్పాలు అన్నీ - పరిశుద్ధీకరణ అనే పెద్ద పని కల్పిస్తాయి.

త్రోబ్ ఆఫ్ నేచర్ : మోనా సర్కార్, పుట.63

ప్రాణికంలో శాంతి : అత్యుత్సాహం

ఈ రెండూ జంటపుష్పాలు.

(ప్రాణికంలో శాంతి : అత్యుత్సాహం)

బాగా తామసికమైన శాంతి వుండకూడదు. దానికి విరుగుడుగా అత్యుత్సాహం వుండాలి. ఉద్రేక పూరితమైన అత్యుత్సాహమూ వుండకూడదు. దానికి విరుగుడుగా శాంతి వుండాలి.

ఎలా ఈ రెండు పుష్పాలు జంటగా వుండాలో చూడు.

త్రోబ్ ఆఫ్ నేచర్ : మోనా సర్కార్, పుట.63

దైవాన్ని సదా గుర్తుంచుకోవడం :

("దైవాన్ని సదా గుర్తుంచుకోవడం" అనే పుష్పాన్ని మదర్ "యమ్"కిచ్చారు.)

అది గుర్తుంచుకోవడం మాత్రమేగాదు. దైవంలో, దైవం వల్ల సదా నివసిస్తూండడం. దైవంతో సన్నిహితంగా వున్నట్లు ఎల్లప్పుడూ అనుభూతితో వుండాలి. భావంలో, సంకల్పంలో, కర్మలో దైవంతో యేకమై వుండాలి. ఏ వైరుధ్యాలు లేని దైవంచేత నడుపబడుతూండేటట్లు, దైవచేతనలో యేకమై వుండేటట్లు తన చేతనను విస్తరింపజేసుకోవాలి, అటువంటి అచంచల దృక్పథం వుండాలి. అదేదో మానసికమైనది కాదు. అదొక రసభావం, సమస్తాన్నీ పరిపోషిస్తుండే అంతర్యామి దైవానికి, జీవితం తనకు తానుగా అర్పించే కర్మకు సంబంధించిన వైఖరి అది. దానిని కనుగొనాలి. అపుడు దేనిని గురించీ విచారించవలసిన పని వుండదు.

(మదర్ పుష్పాలను వాసన చూచి, నేను పీల్చడానికి వీలుగా ముందుకు చాచి పట్టుకొన్నారు) సువాసన, కమ్మగా వుంది, కాదా?

అది మధురంగా వుంది అదే సమయంలో చాలా సూక్ష్మంగా కూడా వుంది. బాగా లోతైన శ్వాసతో, చాలా నెమ్మదిగా యీ పుష్ప, మధుర

సువాసనను లోనికి పీలిస్తే, అది సూక్ష్మపరిమళంతో హృదయాన్ని నింపివేయడమే గాక, దివ్య మాధుర్యపు అసాధారణ యిం(ద్రియ సంవేదన మొత్తం అస్తిత్వమంతా వ్యాపిస్తుంది. దేహమేఉబ్బి పోతున్నట్టుగా, ఆ వాతావరణంలో తేలిపోతున్నట్లు అనుభూతి చెందుతాడు.

ప్రయత్నించి, నాకు చెప్పు. ఒక యింద్రియ సంవేదనగా అది అసాధారణం. అస్తిత్వపు అన్ని భాగాలను తానమాడిస్తుంది. పరిశు ద్ధుడౌతాడు, కోరికలు నుండి స్వతంత్రుడే అవుతాడౌతాడు, యింద్రియ సంవేదనలలో నిర్మలుడౌతాడు, చేతనలోని భావ-పరిశుద్ధతలో, పునీతుడౌతాడు. అది... యెలా చెప్పను, అద్భుతంగా మధురం, శాంతిమయం.

వోయిలా! బిడ్డా, దానిని ప్రశంసించాలంటే తప్పకుండా సంవేదించి వుండాలి.

ట్రోబ్ ఆఫ్ నేచర్ : మోనా సర్కార్, పుట.162

స్వచ్ఛమనసు

(స్వచ్ఛమనసు అనే పుష్పాన్ని మదర్ "యమ్"కిచ్చారు.

ఇది ("స్వచ్ఛమనసు" పుష్పం) స్వచ్ఛమైన ఆలోచనల కోసం. అంటే, స్వచ్ఛంగా పద్ధతి ప్రకారం, అమర్చడం, రూపొందించడం, వివేచించడం, ఒక తార్కిక పద్ధతిలో చక్కగా వ్యక్తం చేయడం సమగ్ర గ్రాహకశక్తిని అభివృద్ధి చేసుకోవడం. అచట (శిరసును చూపిస్తూ) విషయాల కలగూరగంప, వున్నది, స్పష్టంగా లేకుండా కలగలసిపోయిన, అస్తవ్యస్త స్థితి, చిందరవందరగా వున్నట్లు కన్పిస్తోంది. కండరాలను అభివృద్ధి చేసినట్లు భావనాపటిమను కచ్చితత్వం కోసం, స్వచ్ఛంగా చేసి, కేంద్రీకరించడం కోసం, తడుముకొనకుండా వుండడంకోసం, వెదుకులాడకుండా వుండడం కోసం, లేక యిక్కడకూ, అక్కడకూ

దేశద్రిమ్మరిలా తిరగకుండా వుండేందుకు తనను తాను వ్యక్తం చేసుకొనడం కోసం, అభివృద్ధి చేసుకోవాలి.

మనసును స్థిరంగా వుంచుకోవాలి. అలా అయితే పద్ధతి ప్రకారం ఆలోచించి స్పష్టంగా తనను తాను వ్యక్తం చేసుకొంటాడు. ఉపమానాల ద్వారా సాగుతూ ఒక విషయాన్ని మరో విషయం అనుసరిస్తూ, తాను వ్యక్తం చేయాలనుకొన్న దాన్ని తార్కికంగా అభివృద్ధి చేస్తాడు. భావంలో స్వచ్ఛతను పెంచుకొనడానికి జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకొని శ్రీఅరవిందుల గ్రంథాల్ని చదవాలి. నీవు వ్యక్తం చేయదలచుకొన్నది పారదర్శకంగా వుండి పాఠకులకు స్పష్టపడేందుకు వీలుగా ఆలోచన స్వచ్ఛంగా, సారస్వతశైలిలో, శుద్ధంగా వుండాలి. నీ మనస్సులో వున్నదాని చిత్రాన్నతను పొందగలిగేటట్లు. ఒక సినిమాలో లాగా సరియైన దృశ్యం, నీ రసభావాలను గురించిన, నీ భావోద్వేగాల గురించిన దృశ్యం అతనికి చేరాలి. నీవు చెప్పదలచుకొన్నది చక్కగా వ్యక్తపరచేందుకు భావంలో స్పష్టత, పారదర్శకత వుండాలి. నీ ఆలోచనలు కొంచెం విపరీతంగా వుండవచ్చు. అపసవ్యమైనవిగా వుండవచ్చు. తార్కికంగా, పద్ధతి ప్రకారం, నీలో నీవు చూస్తున్న భావనను, తరువాత అభివృద్ధి చెంది నిర్దేశించే వరకు పర్యవసానాల ఫలితాలను, ముగింపును వ్యక్తం చేయడానికి మనసు స్వచ్ఛంగా, ప్రకాశమానంగా వుండాలి. వాదప్రతివాద ప్రక్రియ ఒక తార్కిక దిశననుసరిస్తుంది. అది నీ బుర్రలో వున్న అభిప్రాయముద్రకు స్పష్టతను, తర్కబద్ధతను ఆమంత్రిస్తుంది.

అప్పుడు మనసుకు సంబంధించిన యితర శక్తులు అభివృద్ధి అవుతాయి. సంపూర్ణంగా, యేక కాలంలో అర్థం చేసుకొనేందుకు వీలుగా అభివృద్ధి చేయడం, మార్గంగా తయారుచేయడం, సమన్వయీకరించడం, జీర్ణించుకోవడం అయిన తరువాత ఉత్కృష్టమైన, గంభీరమైన విషయాలై మనసు నిలుపడానికి వీలుగా ప్రతిదానినీ నిశ్శబ్దం చేయడం తెలుసుకోవాలి.

మనసునధిగమించే ఆ దశలు వస్తాయి. అప్పుడు అకస్మాత్తుగా ఒక ప్రకాశంలో తానమాడతావు. లేక అంత:స్ఫూర్తి ఒక కిరణం నీలో ప్రవేశిస్తుంది, సౌందర్య, అద్భుత, విశాల సీమలలోనికి కొనిపోబడతావు.

ఇదొక నూతన జీవనారంభం.

ప్రయత్నించు, సాధారణంగా ఆలోచించడానికి స్వర్గాలపై మనసు లగ్నం చేయడానికి మధ్య భేదాన్ని చూడగలుగుతావు.

ఇదే అక్షీణానందమూలం.

*త్రోబ్ ఆఫ్ నేచర్ : మోనా సర్కార్, పుట.**160-61***

పవిత్రత

(శ్రీమాత 'పవిత్రత' పుష్పాన్ని దగ్గరగా తీసుకొని వాసనజూస్తూ)

ఓహ్ 'పవిత్రత'... దాని సుగంధమెంత మధురం!

దివ్యసమక్ష పవిత్రత - ఇదొక సంవేదన, దాని సన్నిహితత్వం వలన దాని ప్రభావం వలన, స్పష్టమైన సంపర్కం వలన అనుభూతి చెందిన సంవేదనగా అర్థంజేసుకోండి. కాని తనకు తానుగా ఎప్పుడు పవిత్రంగా, తన ఆలోచనలలో పవిత్రంగా, తన సంవేదనలో,ప్రక్రియలో, తన కోరికలలో, తన ఆకాంక్షలలో పవిత్రంగా, తన జ్ఞానంలో పవిత్రంగా తనఅలవాట్లలో గూడా పవిత్రంగా, దాని మొత్తంలో గూడా పవిత్రంగా ఉంది. అది అత్యంత ఫలప్రదమయిన మాధ్యమం. తన ధవళతలో పవిత్రంగా ఎటువంటి చీకటిఛాయగాని, ఎటువంటి ఛాయమాత్ర ప్రదేశంగాని లేని పవిత్రత గలిగి, విరూపం జేయని వెలుగును ప్రసరింపనిచ్చే ఓ స్ఫటికం వలె ఉండడం.

ఇదిలా ఉండాలి : దేని సంపర్కంతో మొత్తం స్వచ్ఛమై వస్తుందో ఆ గీటురాయి వలె ఉండాలి. అందుకోసం ఏది మీలోని, లోతులలో దేనితో సంపర్కం వలన మొత్తం పవిత్రమవగల సామర్థ్యమున్నదో

ఉదాహరణకు ఒక సాధారణ ఆలోచన, ఏదయినా ఓ కోరిక, కొంచెం నల్లనిదేదో లేక ఓ నియంత్రిత అంతఃప్రేరణవైపు పవిత్రీకరించే వెలుగును ఏది వెదజల్లుతుందో దానిని కనుగొనాలి. పవిత్రీకరించే వెలుగు స్పృశించి చొచ్చుకుపోతుంటే ఈ ఆలోచన లేక ఈ కోరిక లేక ఈ అంతఃప్రేరణ దాని తీరులో, పవిత్రమయిన ఉత్కృష్టమయిన దేనిలోనికో ఒక్క పెట్టున పరివర్తన జెందుతుంది. వాస్తవంలో, దాని సారంలో యీ పవిత్రమూల కాన్నిది సాధిస్తుంది. ఈ దేహం దేనితో ఏర్పడిందో ఆ ద్రవ్యమే పవిత్రమవుతుంది. ప్రకాశవంతమై, పారదర్శకమై, దాని ప్రభావంతో, దాని సంపర్కంతో దాని పవిత్రతను వెదజల్లుతుంటుంది. ఈ పవిత్రతను క్రిందకు తీసుకురావాలి, జీవిలో సంస్థాపితం జేయాలి, ఆ విధంగా మీ శీలాన్ని మీ వైఖరిని, మీ సంవేదనలను పోతపోస్తుంది.

అది అభివ్యక్తమై, కదలికలు, క్రియలు, మీ ఆలోచనలన్నింటిపై దాని ముద్రను పడనీయండి. పవిత్రం... దాని పవిత్రతలో పవిత్రం, అప్పుడు అసత్యపు రంగు లేకుండా లేక అస్పష్టతను మిగల్చకుండా ఉంటుంది. తానెప్పుడు పరిపూర్ణంగా పవిత్రమో అపుడు తాను వెనుకకు మరలదు, ఎటువంటి ప్రతిచర్యలు ఉండవు.

అవును, పవిత్రమవడమంటే స్వతంత్రమవడం, ఆటంకాలన్నింటి నుండి విముక్తమవడం, తప్పని ఆ ద్వంద్వం నుండి విముక్తమవడం, చిక్కులన్నింటి నుండి విముక్తి, వివేచన బాధలు, ఆ సంభవించే ద్వంద్వాలన్నింటి నుండి విముక్తి.

అవును, సర్వశక్తివంతమయిన విముక్తిని శ్వాసించడానికి పవిత్రంగా ఉండటం.

పవిత్రంగా ఉండడమంటె దివ్యంగా ఉండడం.

దాని దివ్య పవిత్రతతో ఈ పవిత్రత వెల్లువై ముంచెత్తనీ, ప్రకాశింపనీ, ఆనందంతో ఉప్పొంగనీ, పరిపూర్ణ ప్రేమలో, పూర్తి

అవగాహన గల జ్ఞానంలో, జీవితంలో సౌందర్య సామరస్యతల ద్వారా అభివ్యక్తమవనీ, ఏది లోనుండి కాంతులు విరజిమ్ముతుందో ఆ వజ్రం వలె పవిత్రమై, కాంతిమయ ఆలోచన వలె పవిత్రమై, రూపాంతరీకరించే వెలుగు గలిగి ఉండడం కోసం ద్రవ్యంలోనిదా పవిత్రత.

ఉత్కృష్ట సమకక్షాన్నేది వెల్లడిస్తుందో ఆ పవిత్ర సర్వశ్రేష్ఠ స్థితి. ఇదిగావడం కోసం తానాకాంక్షించాలి.... ఓహ్... ఈ పని జీవితమంతటి కోసం. ఇవి సులభంగాదు గాని కష్టపడదగినది.

ట్రోబ్ ఆఫ్ నేచర్ : మోనా సర్కార్, పుట.162-63


దివ్యపరిశుద్ధత :

(శ్రీమాత దివ్య పవిత్రతగా పిలువబడుతున్న పుష్పాన్నిచ్చారు : ఐసోటోమా లింగిఫ్లోరా)

మీకిది తెలుసా?

శ్రీఅరవిందుల పవిత్రత నిర్వచనం ప్రత్యేకించి దైవం ప్రభావంలోనే ఉంటుంది. కాబట్టి సహజంగా దివ్యత్వం ప్రత్యేకించి, ఆయన స్వీయ ప్రభావంలోనే ఉండేది (!) అదీ పవిత్రత!

- శ్రీమాత : శిష్యునితో సంభాషణ, డిశంబర్ 6, 1967




దివ్య పరిశుద్ధత :
సమస్త నిరాడంబరతలో వుంటే చాలు,
అదే సుఖం అనుకొంటుంది.
(మదర్ పుష్ప విశిష్ఠతను, వివరణను తెలిపారు)
శాస్త్రీయ నామం :
ఐసోరోమా లోంగోఫ్లోరా

దివ్య మనో వైజ్ఞానిక పరిపూర్ణత

(శ్రీమాత ఒక చంపకపుష్పాన్ని 'యస్'కు యిచ్చారు.)

ఇదేమిటో తెలుసా? ఇది 'దివ్య మనో వైజ్ఞానిక పరిపూర్ణత' కాబట్టి నన్నొకరడిగారు, 'దివ్య మనో వైజ్ఞానిక పరిపూర్ణత' అంటే ఏమిటి? అని - ఎటువంటి పరిస్థితిలోనయినా ఓ చిరునవ్వు...

*- శ్రీమాత : శిష్యునితో సంభాషణ, డిశంబర్ **20, 1969***



మనో వైజ్ఞానిక పరిపూర్ణత

మనో వైజ్ఞానిక పరిపూర్ణత ఒక్కటి గాదు అయిదు
పరిపూర్ణతలున్నాయి.
అవి చిత్తశుద్ధి, విశ్వాసం, భక్తి, ఆకాంక్ష, సమర్పణ
(పుష్ప విశిష్ఠత, వివరణ మదర్ తెలిపారు)
శాస్త్రీయ నామం : ప్లుమేరియా రుబ్రా



అతి మానస ప్రేమ సౌందర్యం : (ఆరోవిల్లి పుష్పం)

తన ఔన్నత్యంలో నివసించమని మనలనది ఆహ్వానిస్తోంది.

(మదర్ పుష్ప విశిష్ఠతను, వివరణను తెలిపారు)

శాస్త్రీయ నామం : హైబిస్కస్ రోజా - సినెన్సిస్

పొడవైన, ఒంటరి సాల్మన్ పింక్‌రంగు పుష్పం, పెద్దదైన, ఒకదానిపై మరొకటిగా పరచుకొన్న రేకలు గలది, ఒక చిన్న కెంపు వర్ణపు కేంద్రం, పేలవమైన పింకురంగు తేజోవలయం గల పుష్పం.

నేను దానిని బుద్ధిపూర్వకంగానే, ఆకారంతోనే, ఆరోలిల్లి పుష్పంగా ఎంపిక చేశాను. ఇది అతిమానస వర్ణమని నాలో ముద్రపడింది. నేను అతిమానసం నుండి వచ్చిన జీవులను చూచినపుడు, వారికి పూర్తిగా యిదేరంగు కాదు.. అదొక పుష్పం రంగులా గాక, మాంసం రంగులాంటింది. కాని అది యిలా ఉంది. (మదర్ పుష్పం రంగువైపు చూపిస్తారు)

ది మదర్ ఒక శిష్యునితో సంభాషణ, జూలై 11, 1970

ఆశీస్సు

పూర్ణ క్రియాశక్తితో, శక్తితో భగవదేచ్ఛ పనిచేయడానికి. అందుచేత యెల్లపుడూ విజయమే ప్రాప్తించాల్సిన అవసరం లేదు. అపజయం కూడా వుండవచ్చు. ప్రభువు సంకల్పమదే అయితే భగవదేచ్ఛ పురోగతి కోసం, నా ఉద్దేశ్యం ఆంతరిక పురోగతి. అందుచేత యేది సంభవించినప్పటికీ అది మంచికే జరుగుతుంది.

- ది మదర్



ఆశీస్సులు

పరిశుద్ధం, అసంఖ్యాకం, తమను తాము అనంతంగా అభివ్యక్తం చేసుకొంటుంటాయి.

(మదర్ పుష్ప విశిష్ఠతను, వివరణను తెలిపారు)

శాస్త్రీయ నామం : స్కాబియోసా అట్రోపుర్పురియా

మృదువైన పరిమళం గల చిన్న మరువం పూల, గుండు సూదుల మెత్తను పోలి వుండే అసంఖ్యాక తెల్లని పుప్పొడి వుండే భాగాలతో, పెద్దవి గుండ్రంగా ఉండి వ్రేళాడుతూండే లంబికల బాహ్య వలయంతో తయారైన పుష్పం. ఒక్కో రెమ్మపై ఒక్కో పుష్పంగా పుట్టుకొస్తాయి. ఒక రకమైన తోలులాంటి ఆకులు గలిగిన నిటారుగా ఉండి ఒక్క సంవత్సరం పాటు మాత్రమే ఉండే మొక్కకు పూచే పుష్పం.

Vol. 51, No. 10
October 2021

Date of Publication
1st October 2021

Registered: PY/41/2021-23

AKHILA - Akhila Bharata Patrika (Telugu)

Registered with the Registrar of Newspapers for India: No. 23593/72 (monthly)

Matter shall reveal the Spirit's face. — Sri Aurobindo



Equanimity

Immutable peace and calm.

(Spiritual Significance and explanation of the flower given by the Mother)

Botanical name: Iberis

Owner: Sri Aurobindo Society
Printer: Swadhin Chatterjee for Sri Aurobindo Ashram press
Publisher: Pradeep Narang for Sri Aurobindo Society
Published from: Society House, 11 Saint Martin Street, Puducherry - 605001
Printed from: Sri Aurobindo Ashram Press,
No. 38, Goubert Avenue, Puducherry - 605 001, India
Editor: K. V. Rao


Single copy Rs. 30 **Annual Subscription Rs. 200 (in India)**

A Monthly Published by
SRI AUROBINDO SOCIETY-605001

అఖిల

అఖిల భారత పత్రిక

నవంబర్ 2021



శుభేచ్ఛతో...

విషయ సూచిక

సంపాదకీయం

బాగా సవాలు విసరే ఈ పూర్ణయోగమార్గం మీద, మన బలమంతటితో ఊర్ధ్వానికి గాని లేక ముందుకు గాని త్రోసుకుంటూ పోతుంటే అడుగడుగున చిత్తశుద్ధి, వినమ్రత, సమచిత్తత, ఆకాంక్ష, తిరస్కరణ, సమర్పణ డజన్ల కొద్దీ అభ్యర్థనలు వస్తాయి. అటువంటి వాటిల్లో ఒకటి శుభేచ్ఛ. దాని నిజమైన అర్థమేమిటి? మన సాధనలోనూ, జీవితంలోనూ దాని స్థానమెక్కడ? మనం తేలికగా ఉపయోగించడానికలవాటు పడిన ఒక మాట అది, దాదాపు చులకనగా అనేస్తుండే మాట అది. నిజానికది చాలా శక్తివంతమైన అర్థంకల, కర్మలో మార్పు తీసుకురాగల మాట. ప్రపంచం యెడల, మన జీవితాలలో క్షణకాలాన్నైనా పంచుకొనేందుకొచ్చే వారందరి యెడల మన దృక్పథానికి ఆధారభూతమైన పునాదిరాయి లాంటి మాట అది.

అదే లేనట్లైతో మానవ పరస్పర ఆదాన ప్రదానాల సాలెగూడులో తత్ఫలితమైన అహంలో చిక్కుపడిపోతాం.

అది గనుక ఉంటే దానితో, పడబోయే సుడిగుండం నుండి బయటపడే అవకాశమే గాక ఒక తేజోవంతమైన, మరింత ప్రయోజనకారియైన, సామరస్యపూరితమైన, మరింత ఔదార్యం గల, సర్వాలింగకమైన, మరింత ప్రోత్సహించగల, తన యెడల, తాను దేనికి దానిని నివేదన చేస్తున్నాడో దాని యెడల కృతజ్ఞతా భావం నిండిన హృదయంతో - దైవం వైపు మనం సాగించే పయనంలో సహాయపడే వైఖరుల ఒక తోరణం.

మనకు తేలికగా కన్పించే మాటలో ఇమిడి ఉన్న, అన్వయార్థాన్ని మనం అర్థం చేసుకోగలందులకు అనేక సందర్భాలను మనకందించిన శ్రీఅరవిందులు, మదర్ పలుకులను శుభేచ్ఛతో మనం పంచుకుందాం.

అనువాదం - కె.వి. రావు

9849929254



శౌర్యవంతమైన సుహృద్భావం

తప్పకుండా పురోభివృద్ధికి ఆకాంక్ష కూడా ఉండాలి; తానున్న దానితో తాను చేసే దానితో, తనకు తెలిసినదానితో లేక తనకు తెలుసునని అనుకుంటున్న దానితో సంతృప్తి చెందకుండా ఉండాలి. అంతటితో ఆగకుండా ఏదో ఇంకా ఎక్కువ కోసం, ఏదో ఇంకా బాగా ఉండేదానికోసం, మరింత గొప్ప ప్రకాశం కోసం, ఒక బృహత్తర చైతన్యంకోసం, ఇంకా ఎక్కువైన చైతన్యంకోసం, మరింతగా విశ్వజనీన శ్రేయస్సు కోసం నిరంతర ఆకాంక్షను కలిగి ఉండాలి. వీటన్నింటికంటే ఇంకా ఎక్కువగా ఉండవలసింది అవిచ్ఛిన్న శుభేచ్ఛ.

CWM - 8:205 శ్రీమాత

శుభేచ్ఛ - పురోగతి

ప్రతి ఒక్కటీ నీ చెంతకు వస్తుంది, అక్కడ ఏదో పరిపూర్ణమైనటు వంటి, నిరపేక్ష చైతన్యం అన్నింటినీ నీ చుట్టూ వ్యవస్థీకృతం చేస్తున్నట్లుగా - దానిని నీ బాహ్య అజ్ఞానంలో నీకుగా నీవు గుర్తుపట్టలేకపోవచ్చు. కనపడే పరిస్థితులకు వ్యతిరేకంగా మొట్టమొదట నీవు ఫిర్యాదు చేయవచ్చు. వాటిని మార్చాలని ప్రయత్నించవచ్చు. కాని కొంత తడవు తర్వాత, నీవు మరింతగా వివేకవంతుడవై, అది సద్దుమణిగి నీకు, ఆ ఘటనకు మధ్య కొంతదూరం ఏర్పడినప్పుడు, కేవలం నీవు చేయవలసిన దల్లా అవసరమైనంత పురోగతిని సాధించడమేననే విషయాన్ని తెలుసుకుంటావు. అది ఒక ఇచ్ఛ, ఒక పరమోత్కృష్ట సుహృద్భావం, అది నీ చుట్టూ అన్నింటినీ అమర్చుతున్నదని నీకు తెలుస్తుంది. దానిని నీవు ఒప్పుకోకుండా ఫిర్యాదు చేస్తూ, అభ్యంతరం చెప్పినా, కచ్చితంగా అటువంటి క్షణాలలోనే అది అత్యంత సమర్థవంతంగా పనిచేస్తుంది.

CWM - 6:176

నీవు శుభేచ్ఛతో సంపూర్ణంగా ఉంటే, నీకేమీ తెలియదనే సంగతి నీకు తెలిసినప్పుడు, ప్రతి ఒక్కటీ నేర్చుకోవలసి ఉందనే సంగతి నీకు తెలుస్తుంది. అప్పుడు నీవు కొంత మృదువుగా తయారవడం మొదలు పెడ్తావు. అప్పుడు ఒక శక్తి నీ మీద ఒత్తిడి చేస్తే, నీవు సమాధానమిస్తావు.

CWM - 6:300

సరిగా పనిచేయటానికి కేవలం ఒకే ఒక్క మార్గముంది. ప్రతి క్షణం, ప్రతి సెకను ప్రయత్నించడమే. గ్రహించగలిగినంతగా, ప్రతి గమనంలోను కేవలం అత్యంత ఉన్నతోన్నత సత్యాన్ని వ్యక్తీకరించడమే. అదే సమయంలో ఈ గ్రహింపు ప్రగతిశీలమైనదిగా ఎరిగి ఉండటమే. పైగా ఇప్పుడు నీకు అత్యంత సత్యమని అనిపించింది రేపు ఏమాత్రం సత్యం కాకపోవచ్చు. ఒక ఉన్నతోన్నత సత్యం ఇంకా ఎక్కువెక్కువగా నీ ద్వారా వ్యక్తీకరించవలసి ఉన్నదని తెలుసుకొంటావు. ఇది నిన్ను ఎంతమాత్రం సుఖాన్నిచ్చే తమస్సుతో నిద్రపోవటానికి అవకాశాన్నివ్వదు. ఎవరైనా సరే

తప్పకుండా ఎల్లప్పుడూ మెలకువగా ఉండాల్సిందే - భౌతికనిద్ర గురించి నేను మాట్లాడటం లేదు - వారు తప్పకుండా ఎల్లప్పుడూ మెలకువగా ఉండాల్సిందే. ఎల్లప్పుడూ ఎరుకతో, ఎల్లప్పుడూ సంపూర్ణంగా వివేకవంతమైన గ్రాహ్యతతో, శుభేచ్ఛతో ఉండాలి. ఎల్లప్పుడూ అత్యుత్తమమైన దానికే, ఎల్లప్పుడూ అత్యుత్తమమైన దానినే కోరుకుంటూ ఉండాలి. అంతేకాని, "ఓహ్! ఇది ఎంతో అలసట పుట్టిస్తోంది. విశ్రాంతి కావాలి. నాకు విశ్రాంతి కావాలి! ఈ ప్రయత్నాన్ని నేను ఆపేయబోతున్నాను" అని నీకు నీవు ఎన్నడూ చెప్పుకోవద్దు. అలా చేస్తే కచ్చితంగా తక్షణమే ఒక గోతిలో పడిపోయి, ఒక పెద్ద తెలివి తక్కువ తప్పును చేసిన వాళ్ళవుతారు!

CWM - 7:282, 283

చైతన్య పురోభివృద్ధికి బాగా సహాయపడగలిగే మరొక అభ్యాసం ఉంది. ఎప్పుడెప్పుడైనా, ఏ విషయంలోనైనా అభిప్రాయభేదం వస్తే, ఒక విషయంమీద నిర్ణయం తీసుకోవలసి వస్తే లేక ఒక చర్యను చేయవలసి వస్తే ఆ వ్యక్తి ఎన్నడూ తన స్వీయదృక్పథంలోనే లేదా దృష్టికోణంలోనే బిగతీసుకుని ఉండకూడదు. దానికి వ్యతిరిక్తంగా, ఇతరుల దృష్టికోణాన్ని అర్థం చేసుకొనే ప్రయత్నం తప్పకుండా చేయాలి. పోట్లాడటానికి లేక యుద్ధం చేయటానికి బదులుగా అతని స్థానంలో తానూ ఉండి, రెండు ముడులను విడదీసే విధంగా సహేతుకంగా సమస్యకు పరిష్కారాన్ని కనుగొనాలి, సుహృద్భావం కలిగిన మనుషులకు అటువంటిది ఒకటి ఎల్లప్పుడూ తప్పకుండా ఉంటుంది.

CWM - 12:6

నీలో ఏదైనా దోషం ఉండి, దానిని పోగొట్టుకోవాలని అనుకొంటే, అది నిన్ను ఇంకా పట్టుకొని ఉంటే, 'నేను చేయగలిగినంతా చేశాను' అని నీవు అంటే కచ్చితంగా నీవు చేయవలసినంతగా చేయలేదనేది సుస్పష్టం. కారణం నీకొచ్చే అడ్డంకులు కచ్చితంగా నీకున్న బలం నిష్పత్తి (దామాషా) లోనే ఉంటాయి - నీ చైతన్యానికి సంబంధించిన వాటి నన్నింటినీ నీవు సమర్థతతో వశం చేసుకోగలుగుతావు. బయటినుంచి

వచ్చే విషయాలు, సూచనలు సైతం కేవలం నీవు నీ చైతన్యానికి ఇచ్చే సమ్మతి నిష్పత్తిలోనే నిన్ను స్పృశించగలవు. నీవు చైతన్యానికి ప్రభువుగా ఉండే విధంగానే నీవు తయారుకాబడ్డావు. "నేను చేయగలిగినంతా చేశాను, అంతా చేసినప్పటికీ అది ఇంకా కొనసాగుతూనే ఉన్నది, కాబట్టి నేను నా ప్రయత్నాన్ని విడిచిపెడ్తున్నాను" అని నీవంటే, నీవు అప్పటికే కచ్చితంగా చేయవలసినది చేయలేదనేది తెలుస్తూనే ఉంది. "అంతా చేసినప్పటికీ" ఏదైనా దోషం పట్టుకొని విడవకుండా ఉన్నదంటే దానర్థం, నీలో దాగి ఉన్నదేదో హఠాత్తుగా నీలోనుండి పైకి పొడుచుకొని వచ్చి నీ జీవన నావ చుక్కానిని చేబట్టి, నియంత్రిస్తుంది. కాబట్టి చేయవలసిన దల్లా ఒక్కటే, నీలో దాగి ఉన్న చీకటి మూలలన్నింటినీ వేటాడుతూ పోవటమే. ఈ చీకటి కోణంలో ఏమాత్రమైనా సుహృద్భావాన్ని, రవంత నీవు పెడితే అది లొంగి, అదృశ్యమైపోతుంది. ఏదైతే నీకు అసాధ్యం అని అనిపించిందో, అది సాధ్యం అవటం మాత్రమే కాకుండా, ఆచరణాత్మకంగా చేయబడినదే అవుతుంది. ఈ విధంగా ఏదైతే సంవత్సరాల తరబడి నిన్ను వేధించిందో ఆ అడ్డంకిని నీవు ఒక్క నిమిషంలో పోగొట్టుకున్న వాడివవుతావు. నేను నీకు పూర్తిగా ఆశ్వాసమిస్తున్నాను. అది కేవలం ఒకదాని మీదనే ఆధారపడి ఉంటుంది. నీవు నిజంగా చిత్తశుద్ధితో దానిని పోగొట్టుకోవాలని కోరుకోవాలి. ప్రతి ఒక్కదానికీ అదే వర్తిస్తుంది, శారీరక వ్యాధుల నుంచి అత్యంత ఉన్నతమైన మానసిక అవరోధాల వరకు. చైతన్యంలోని ఒక భాగం అంటుంది, "నాకది అవసరం లేదు", కాని దాని వెనుక ఏమీ మాట్లాడనివి గుట్టలకొద్దీ దాగి ఉంటాయి. అవి తమను తాము చూపించుకోవు. అవి ఇప్పుడున్న విధంగానే కొనసాగాలని కోరుకుంటాయి - సర్వ సాధారణంగా అజ్ఞానంతోనే. నయమవాలనే ఆవశ్యకతను అవి విశ్వసించవు. లోకాల శ్రేష్ఠత విషయంలో ప్రతి ఒక్కటీ శ్రేష్ఠమైనదనే అవి నమ్ముతాయి. ఒకప్పుడు నేను సంభాషించిన స్త్రీ నాతో చెప్పేది :

"నీవు మార్చాలని కోరుకున్న మరుక్షణం కష్టాలు మొదలవుతాయి". ఒక గొప్ప ఫ్రెంచి రచయిత దీనినే వల్లెవేస్తూ, దానినుంచి తనదైన ప్రీతిపాత్రమైన సిద్ధాంతాన్ని రూపొందించాడు : "నిన్ను నీవు పరిపూర్ణం చేసుకోవాలనుకోగానే దైన్యం మొదలవుతుంది. నీకు నీవు పరిపూర్ణతను కోరుకోకపోతే, నీకెటువంటి దైన్యమైనా రాదు!" నేనేం చెప్తానంటే, ఇది పూర్తిగా తప్పు. కాని అదే సమయంలో నీలో తమని ఏ విధంగానూ క్షోభపెట్టకుండా పూర్తిగా ఏకాంతంలో వదిలివేయమని కోరుకొనేవి ఉంటాయి. అవి అంటాయి, "ఓహ్, నీవు ఎంత రోతగా తయారయ్యావు, మమ్మల్ని ఏకాంతంగా వదిలివేయి"

CWM - 4:74,75

"ఈ సంక్షోభాలు (క్లిష్టపరిస్థితులు) తక్కువకాలం ఉండేవే. ఎవరైతే చైత్య పురుష సంపర్కంతో తగినంతగా వారిలో ఆకాంక్ష జ్వాలతో, సాక్షాత్కరించుకోవాలనుకుంటున్న ఆదర్శ చేతనను సజీవంగా ఉంచుకొంటారో వారికి అవి అంత ప్రమాదకరం కావు. ఈ చైతన్యం సహాయంతో వారు వారి ప్రాణికంతో, పిల్లవాడు తిరగబడితే సహనంతో, పట్టుదలతో, సత్యాన్ని, వెలుగునూ చూపిస్తూ, ఒప్పించడానికి ప్రయత్నిస్తూ, ప్రస్తుత క్షణంలో ముసుగు వేయబడి ఉన్న దానిలో సుహృద్భావాన్ని మేల్కొల్పుతూ ఏ విధంగా వ్యవహరిస్తారో అదే విధంగా వ్యవహరించగలుగుతారు. (సైన్సు ఆఫ్ లివింగ్) చిట్టచివరి ఓదార్పుమాట : చిత్తశుద్ధితో ఉన్న వారికి, నిజంగా సుహృద్భావం కలిగి ఉన్న వారికి ఈ విపరీత వికారాలన్నీ పురోభివృద్ధికి సాధనాలుగా మార్పు చెంద గలుగుతాయి.

CWM - 4:51,52

శుభేచ్ఛ - సాధన

మొదలుపెట్టినప్పుడు, చివరికంటూ కొనసాగాలి. నా దగ్గరకు అత్యుత్సాహంతో వచ్చే వారికి కొన్నిసార్లు నేనిలా చెప్తాను. “కొంచెం ఆలోచించు, అది తేలికైన మార్గం కాదు, సమయం అవసరమౌతుంది, సహనం అవసరం అవుతుంది. ఎంతో సహిష్ణుత, యెంతో పట్టుదల, ధైర్యం, అలుపెరుగని శుభేచ్ఛ అవసరం అవుతాయి. దీనంతటికీకావలసిన సామర్థ్యం నీకుందో లేదో గమనించుకో, ఆ తరువాత మొదలుపెట్టు. కాని ఒకసారి నీవు ఆరంభించాక, అంతే సంగతులు, ఇకనెంతమాత్రం వెనుకకు పోగూడదు. చిట్టచివరి వరకూ వెళ్ళితీరవలసిందే.

CWM - 6:441

డాక్టర్ బేచార్‌లాల్ : ప్రతి వ్యక్తిలోనూ భగవంతుని దర్శించడం యెలా? అందర్నీ ప్రేమించడం అందరియెడల శుభేచ్ఛతో ఉండడం యెలా?

శ్రీ అరవిందులు : అందరియెడల శుభేచ్ఛ భావనతో, దైవానికి తాను అంకితంగావాలనే భావనతో ఇతరులలో భగవంతుని దర్శించే ప్రయత్నంతో మొదలుపెట్టాలి. తనలో ప్రాణిక, మానసిక ప్రేరేపణ లన్నింటిపై అంతరాత్మిక నియంత్రణను సంపాదించుకోవాలనే భావనతో మొదలుపెట్టాలి. భావన, అనుభవంలోనికి సాగాలి. ఒకసారి సాక్షాత్కారం జరిగితే, ప్రతిదీ తేలికౌతుంది. అయినప్పటికీ, అది స్థితికి సంబంధించిన పార్శ్వంలో తేలికగానే లభిస్తుంది. దానిని క్రియలో వ్యక్తం చేయడంలో కష్టమౌతుంది. అంటే, ఒక మతి లేనివాడిలా ఒక మనిషి ప్రవర్తిస్తుంటే అతనిలో భగవంతుడిని చూడడం చాలా కష్టం అవుతుంది. బాహ్య స్వభావం నుండి అతనిని వేరుచేసి, దాని వెనుక ఉన్న దైవాన్ని చూడగలిగితే తప్ప అది సాధ్యం కాదు.

(శ్రీ అరవిందులు, శ్రీఅరవిందులతో సంభాషణలు సంపుటి 1: నిరోద్‌బరన్)

సాధకునికి అందుబాటులో రెండు ధోరణులున్నాయి. వాటి మిత్రత్వం, లేక శత్రుత్వాన్ని పరిగణనలోకి తీసుకొనకుండా ఒక చంచల సమతా ధోరణి లేక ఒక సామాన్య శుభేచ్ఛ ధోరణి.

కోపగించుకొనడం గాని లేక మరేదైనా అటువంటిది నీలో తలెత్తి నీ నడతను నిర్దేశించనివ్వ వద్దని నీకు చెప్తున్నాను. వీటిని ప్రక్కన పెట్టెయ్యి. ఆంతరంలో శాంతి, దైవం కోసం అన్వేషణ ప్రధాన విషయాలు అయ్యేటట్లు చూచుకో - ఈ ఘర్షణలు కేవలం అహం చిటపటలే. ఒకే దిశకు తిరుగు, అందరి యెడల తక్కినదాన్నంతా శుభేచ్ఛతో ఉండేటట్లు చూచుకో.

CWSA - 31:313

ఇతరుల యెడల ఇష్టాయిష్టాలనే సంవేదనల అసమతుల్యత, మానవ స్వభావంలో, స్వభావ సిద్ధంగా ఉంటుంది. ఇదెందుకనంటే కొన్ని తన స్వీయ ప్రాణిక ప్రవృత్తితో సమరసంగా ఉంటాయి, మరికొన్ని ఉండవు. పైగా తనకు బాధ కలిగినపుడు, తాననుకొన్నట్లు జరుగనపుడు, లేక తన ఇష్టాలకు తగ్గట్లు తన అభిప్రాయం ప్రకారం జనం పనిచేయనపుడు ప్రాణిక అహం సంతసించనపుడు అలా జరుగుతుంది. ఊర్ధ్వంలోని ఆత్మలో ఒక ఆధ్యాత్మిక స్థిరత్వం, సమత, అందరియెడల శుభేచ్ఛ లేక దైవాన్ని మినహాయించి ఒకానొక దశలో ఒక అచంచల ఉదాసీనత ఉన్నది. అంతరాత్మలో, ప్రాథమికంగా అందరియెడల సమమైన దయ లేక ప్రేమ ఉన్నది. ఏదో ఒకదానితో ఒక ప్రత్యేక బాంధవ్యం కూడా ఉండవచ్చు - కాని ప్రాణికం యెప్పుడూగూడా సమత్వం లేకుండా ఇష్టాయిష్టాలతో నిండి ఉంటుంది. సాధనచే ప్రాణికం శాంతింపబడాలి. అది పైనున్న ఆత్మనుండి అచంచల శుభేచ్ఛను, సమస్త విషయాల యెడల సమత్వాన్ని, అంతరాత్మనుండి దాని సామాన్య దయాళుత్వాన్ని, ప్రేమను స్వీకరించాలి. ఇది వస్తుంది కాని రావడానికి సమయం తీసుకొంటుంది. కోపం, అసహనం, లేక అయిష్టతలకు సంబంధించిన ఆంతర, బాహ్య చలనాలన్నింటినీ నీవు వదిలించుకోవాలి. విషయాలు వక్రిస్తే లేక వంకరగా చేయబడితే నీవు "మదర్‌కు తెలుసు" అని చెప్పుకొని, సంఘర్షణ లేకుండా చేయగలిగినంత బాగా చేస్తూ, ప్రశాంతంగా చేసుకుంటూ సాగిపో.

CWSA - 31:312

ఇతరునిలో ఉన్న దాన్ని సహానుభూతి ద్వారా సంపర్కమేర్పరుచుకొని స్వీకరించవచ్చు - లేక నీవు నీలో ఉన్న క్రియాశక్తిని ఇవ్వవచ్చు, లేక నీనుండి వెళ్ళనివ్వవచ్చు, లేక అతడు నీనుండి నీ క్రియాశక్తిలో భాగాన్ని లాగుకొననూ వచ్చు. ఈ ప్రభావం ప్రాణిక సహానుభూతికి సంబంధించి నది. ఒక సుస్థిర ఆధ్యాత్మిక లేక అంతరాత్మిక శుభేచ్ఛ ఇటువంటి ప్రతిచర్యలకు తావివ్వదు.

CWSA - 31:321

తక్కినదాని విషయంలో నీవు చేయవలసింది, ఇతరుల యెడల సరైన ధోరణితో ఉండు, వారేం చెప్పినా చేసినా వాటివల్ల కలత చెందవద్దు, చీకాకు పడవద్దు, లేక అసుఖానికి లోనుకావద్దు - వేరు మాటలలో, యోగసాధకునికి యుక్తమైన సమత, సార్వత్రిక శుభేచ్ఛను నిలబెట్టుకొని ఉండు. నీవది చేసినా ఇంకా ఇతరులు కలత చెందినా, లేక సంతసించకపోయినా, దానిని పట్టించుకోవద్దు, ఎందుకనంటే, వారి అప ప్రతిక్రియకు నీవు బాధ్యుడవు కాదు గనుక.

CWSA - 31:322, 323

సమస్త ప్రాణిక, భౌతిక బాంధవ్యాలనుండి వెనక్కు తగ్గడం వల్ల, కేవలం సత్యమైన సంబంధాన్ని మాత్రమే కోరుకొనడం వల్ల అపకారం ఏమీ జరుగదు - సత్యమైన సంబంధాన్ని మాత్రమే కోరుకునే వాళ్ళందరి విషయంలోనూ జరిగే వాస్తవమదే - నిలుపుకోవలసినది అన్నింటి యెడల ఒకే ఒక సార్వత్రిక శుభేచ్ఛ. (ప్రాణిక ప్రీతి గాదు). కాని ఒక ధోరణినుండి మరొక ధోరణికి ఊగులాడడం చేస్తే - అప్పుడు ఇతరులు నిన్నర్థం చేసుకోకపోవడమే గాక నీ ఊగిసలాటలతో అయోమయానికి లోనవు తున్నామని వాళ్ళనేందుకు కొంత అవకాశమిచ్చిన వాడివౌతావు.

CWSA - 31:340,341

దైవంతో మమేకమవ్వడం అనే ఆంతరిక అనుభవం చేత ఆంతరిక ఒంటరితనాన్ని రూపుమాపగలవు. ఆ శూన్యాన్ని ఏ మానవ సహచరత్వమూ పూరించలేదు. అదే విధంగా ఆధ్యాత్మిక జీవితం కోసం ఇతరులతో సామరస్యాన్ని మానసిక, ప్రాణిక అనుబంధాలపై గాక, దైవ

చేతన మీద, దైవంతో ఏకత్వం మీద స్థాపితం అవ్వాలి. దైవాన్ని కనుగొని, ఇతరులను దైవంలో కనుగొన్నప్పుడు నిజమైన సామరస్యత లభిస్తుంది. మధ్యకాలంలో ఉండవలసింది శుభేచ్ఛ. ఒక ఉమ్మడి దివ్య గమ్యం, అందరూ మదర్ బిడ్డలే అనే స్పృహ. నిజమైన సామరస్యం, అంతరాత్మిక లేదా ఒక ఆధ్యాత్మిక పీఠంపై మాత్రమే లభిస్తుంది.

CWSA - 31:310,311

సామరస్యత, శుభేచ్ఛ, సహనం, సమచిత్తత అనేవి సాధకుడు, సాధకుని మధ్య సంబంధంలో ఉండవలసిన ఆవశ్యక ఆదర్శాలు. తప్పనిసరిగా ఇతర సాధకులతో కలిసి ఉండాలని లేదు, తనకు తానుగా ఉండదలచుకొంటే, అది ఇతర ఉద్దేశ్యాలతో గాకుండా సాధన కారణాలకు సంబంధించిన వాటివల్లే అయివుండాలి - పైపెచ్చు, అలా ఉండడం గొప్పతనమనిగానీ లేక ఇతరులపై అసంతృప్తితో గానిమై ఉండకూడదు. ఏ కారణం చేతనైనా, అతనిలో లేక ఆమెలో అవాంఛనీయ ప్రాణిక సంవేదనలను ఇతరులతో సంబంధం వల్ల రేకెత్తుతున్నాయని కనుగొన్నపుడు, ఆతడు లేక ఆమె ఆ సాహచర్యంనుండి తప్పకుండా అతడు లేక ఆమె ఆ బలహీనతను అధిగమించేంత వరకు ఒక సామాన్య విషయంగా పరిగణించి వెనుతగ్గవచ్చు. కాని గొప్ప కోసం తప్పించుకోవడం, జనబాహుళ్యం నుండి సంబంధాలను త్రుంచివేసుకోవడం, వగైరా, అవసరం అవ్వగూడదు, అంతే సమానంగా అధిగమించవలసిన సంవేదనలను త్రోసి వేసినట్లవుతుంది. వీటి విషయంలో చాలా పెద్ద గందరగోళం ఉంది - ఎందుకనంటే దారికడ్డుగా ప్రాణికం చొరబడి, విషయాలను సరైన దృక్పథంతో చూడనీయకుండా చేస్తుంది. చిత్తశుద్ధితో, ఒక మంచి ఆధ్యాత్మిక ఉద్దేశ్యంతో చేయబడిందే, యోగానికి ఉపయుక్తమైనదౌతుంది. తక్కినది, ఆధ్యాత్మిక క్రియాశక్తి కార్య నిర్వహణగా చెప్పతగినదవ్వదు. ఎందుకనంటే అది తన స్వభావానికి విరుద్ధమైన మార్గాల ద్వారా తెలియకుండా తన అంత్యాలను ముందుకు తీసుకుపోతోంది.

CWSA - 31:347, 348

ఇతర సాధకుల యెడల సమస్త వ్యతిరేకత లేక అయిష్టత సమసి పోవాలి. అందరి యెడల ఒక స్థిర శుభేచ్ఛ, స్పష్టత ఉండాలి. కాని ఆంతరంలో కలిసి ఉండడం లేక పరస్పర ఆదాన ప్రదానాలుండగూడదు. ఇష్టాయిష్టాలనేవెప్పుడూ ప్రభావాల పరస్పర మార్పిడులను తెలియచేస్తాయి.

CWSA - 31:346

మానవజీవిత సాధారణ ప్రాణిక స్వభావ భాగమైన బంధుత్వాలకు ఆధ్యాత్మిక జీవితంలో విలువ ఉండదు - విశేషించి అవి పురోగమనాన్ని మందగింపజేస్తాయి. ఎందుకనంటే మనసు, ప్రాణికాలు కూడా పూర్తిగా దైవం వైపుకు మరల్చబడాలి. పైపెచ్చు, సాధన ఉద్దేశ్యం, ఒక ఆధ్యాత్మిక చేతనలోనికి ప్రవేశించి, ప్రతి దానినీ ఒక నూతన ఆధ్యాత్మిక పునాది మీద నిలుపడం. పూర్తిగా దైవంతో యేకత్వంలోనికి ప్రవేశించినప్పుడు మాత్రమే ఇది సాధ్యమవుతుంది. ఈ మధ్యకాలంలో ఒక స్థిరమైన శుభేచ్ఛ అన్నింటి యెడల ఉండాలి. కాని ప్రాణిక సంబంధమైనటువంటి బాంధవ్యాల వల్ల ఉపయోగం ఉండదు. ఎందుకనంటే అవి చేతనను క్రిందకు లాగి ప్రాణిక ఆధారపీఠం మీద నిలబెట్టి దానిని ఉన్నత స్థాయికి లేవనీయవు.

CWSA - 31:283

సమస్తం యెడల ప్రేమ సాధనలో భాగం కాకుండా లేదు, కాని అది వెంటనే అన్నింటితోనూ కలిసిపోవడంగా తనను తాను మార్చుకోగూడదు - అది తనను తాను ఒక సామాన్య, అవసరమైనప్పుడు క్రియాశీలకమైన సార్వత్రిక శుభేచ్ఛగా మాత్రమే వ్యక్తం చేసుకోవాలి. తక్కిన దాని విషయంలో భువికోసం తన సమస్త ప్రభావంతో ఉన్నత చేతనను క్రిందికి తీసుకొచ్చే శ్రమలో, తనకు ఊరటను కనుగొనాలి. మన పెనుగులాటలు, ఇబ్బందులు వెనుక సైతం చూడగలగడమనే అర్థంలో ఇక్కడ కూడా అది అవసరం. కాని మనిషి, ఇప్పుడున్న దాని స్థానంలో ఒక గొప్ప, సుఖ ప్రదమైన అభివ్యక్తి నుంచడం మరింత దివ్యకార్యనిర్వహణ వైపు కదల్చడం కూడా దైవ ప్రేమకు సంబంధించిన శ్రమయే.

CWSA - 31:812, 813

తనకు ముఖ్యం అహం, అహం నుండే యెక్కువగా తయారవుతుంది. కాని కుంగుబాటు, ఆత్మన్యూనత, ఇతరులు నిన్నిష్టపడడం లేదు లేక నీ సాంగత్యాన్ని మెచ్చుకోవడం లేదు అనే సంవేదన కూడా అహం కార్యమే. మొదటిది రాజసిక అహం, రెండోది తామసిక అహం. తన మీదే తాను యెల్లప్పుడూ సమయాన్ని వెచ్చిస్తూ ఉండడం, ఇతరులు కూడా తనకోసమే పనిచేయాలనుకోవడం అహం. అహం నుండి ముక్తుడైన వాడు వీటి వల్ల ఇబ్బంది పడడు. యోగంలో వీటితో అనుబంధం పెట్టుకోడు, ఉదాసీనంగా ఉంటాడు. కేవలం సాధన గురించీ దైవం గురించీ ఆలోచిస్తూ ఉంటాడు. ఇతరుల విషయంలో, అతని ధోరణి దేనికోసమూ వారినుంచి పట్టుబట్టకుండా, వారి నుండి ఆశించకుండా అచంచల శుభేచ్ఛ కలిగి ఉంటుంది.

CWSA - 31:226


శుభేచ్ఛ ఉన్న ప్రతి మనిషిలోనూ సత్యం యెడల ప్రయత్నపూర్వక కృషి ఉంటుంది.

CWSA - 14:190

కచ్చితంగా చెప్పాలంటే తనను తాను మోసం చేసుకోవడంలో రెండు పద్ధతులున్నాయి. ఉదా : వ్యక్తిగత కారణాల వల్ల గాకుండా కొన్ని విషయాల వల్ల నీవు దిగ్భ్రాంతికి బాగా లోనవ్వవచ్చు. జనం చెడుగా ప్రవర్తిస్తున్నపుడు, స్వార్థపరులైనపుడు, విశ్వసనీయులు కానపుడు, ద్రోహ చింతనులైనపుడు, ముఖ్యంగా దైవ సేవలో నీవు శుభేచ్ఛతో, ఆరాట పడుతున్నపుడు వారలావుంటే నీకు దిగ్భ్రాంతి కలుగవచ్చు. వీటినధిగమించే, నీలో అవి రూపుదాల్చకుండా ఉండేటట్లు చేయగల ఒకానొక దశ రావచ్చు. కాని సాధారణ చేతనతో సాధారణ దృక్పథంతో, సాధారణ జీవితంతో, సాధారణ ఆలోచనా విధానంతో నీకింకా సంబంధం ఉన్నంతకాలం అవి ఉండడం సాధ్యపడుతుంది. నీవు సంపాదించుకోవాలని పెనగులాడుతున్న గుణాల రెండో వైపువే అవి గనుక అవి నీలో అంతర్నిహితంగా ఉంటాయి. పైగా ఈ వ్యతిరేకత ఇంకా ఉంది - ఆ గుణం కాని, లేక లోపంగాని ఇకనెంత మాత్రం

లేకుండా పోయేంతగా దాని పైకి యెదిగేవరకు ఈ వ్యతిరేకత ఉంటుంది. నీలో సుగుణం ఉన్నంత వరకు దాని వ్యతిరేకమైన దుర్గుణం యెప్పుడూ నీలో అంతర్నిహితంగా ఉంటుంది. సుగుణం, దోషం రెండింటి కన్నా పైకి ఎదిగినపుడు మాత్రమే అది అదృశ్యమౌతుంది.

CWSA - 10-80



పుష్పం ఆధ్యాత్మిక సంకేతం - దయ నిండిన మనసు మార్పుకు మనసు తనను తాను సిద్ధం చేసుకొంటుంది

మనం చేయవలసిన ముఖ్యమైన కార్యమేదో తెలిసే వరకూ మనమొక తాత్కాలికమయిన వ్యాపకంలో నిమగ్నం కావాలి. ఏదయితే మన సుహృద్భావనకు ప్రస్తుత సామర్థ్యపు ఆవిష్కరణ సాధ్యతకూ ఉత్తమమో అటువంటి వ్యాపకంలో తాత్కాలికంగా నిమగ్నం కావాలి.

CWM - 2:51

నేను చెప్పేదేమిటంటే వ్యక్తులు చాలా జాగరూకతతో, చాలా ఆత్మ నిగ్రహంతో, సహనంతో ఉండాలి. ఆపై విఫలంకాని సత్సంకల్పాన్ని కలిగి ఉండాలి. కొద్ది మోతాదులో తగినంత వినమ్రతను కలిగి ఉ ండటాన్ని నిర్లక్ష్యం చెయ్యకూడదు. తమకున్న నిజాయితీతో ఎప్పుడూ తృప్తిపడిపోకూడదు.

CWM - 6:440

సంఘటనలు పెడద్రోవన వెళుతున్నప్పుడే మన సహృదయతనూ, సహకారాన్నీ వ్యక్తీకరించడానికి ఉత్తమమయిన అవకాశం.

CWM - 14:186

శుభేచ్ఛ - మానవ సంబంధాలు

ఎవరైనా జీవితాన్ని కొంత ఎరుకతో, శుభేచ్ఛతో ప్రారంభించినపుడు, అవాంఛనీయమైన సహవాస వ్యక్తులను కలసినపుడు, వారికి దాని అనుభూతి కలుగుతుంది. తక్షణమే వారిని చూడకుండా ఉండటానికి, వారితో కలవకుండా ఉండటానికి ప్రయత్నిస్తాను.

CWM - 5:413

ఎదుటివారితో తగువులాడటం, మాటలాడకుండా ఉండటం, ఒక వ్యక్తితో మాటలాడాలనుకోవడం, వారితో అనుబంధంలో ఆనందాన్ని కోరుకోవడం, ఆ భావనకు ప్రతిచర్య వ్యతిరేకంగా ఉండాలనుకోవడం అనేది ప్రాణికస్వభావ భావోద్వేగ భాగానికి చెందినది. ఈ భావాలున్నంత వరకు అందుకు విభిన్నమయినది కూడా సాధ్యమే. మీరీ నమ్మకాల నుండి బయటకు వచ్చి పవిత్రీకరింపబడిన మీ భావాలన్నింటిని భగవదోన్ముఖం చేసినపుడు మాత్రమే ఈ ఊగిసలాట అదృశ్యమయి దాని స్థానే ఒక ప్రశాంతమయిన సుహృద్భావన నెలకొంటుంది.

CWM - 31:210

ప్రతి ఒకరిచుట్టూ వారి వ్యక్తిత్వం నుండి వచ్చే ప్రకంపనల వాతావరణం ఉంటుంది. ఈ వాతావరణాలు ఒకదానికొకటి తాకి ఒకదానిపై ఒకటి చర్య, ప్రతిచర్యలను జరుపుతాయి, అంటే మనం ఎవరినైనా కలిసినపుడు. ముఖ్యంగా ఎపుడైతే ఆ ప్రకంపనలు శక్తివంతంగా ఉంటాయో అటువంటపుడు వారి ప్రకంపనలను స్వీకరిస్తాం. ఒక వ్యక్తి తనలోనూ, తన చుట్టూ ప్రశాంతతను, సహృదయతనూ కలిగి ఉన్నపుడు అందులో కొంతైనా ప్రశాంతత సహృదయత ఎదుటివారిపై ప్రభావం కలిగిస్తాయి, అలాగే కోపం, చిరాకు, ద్వేషం - అటువంటి భావాలనే ఎదుటివారిలో కలిగిస్తాయి అనేది దీనిని బట్టి తేలికగా అర్థంచేసుకోవచ్చు. ఇలానే అనేక సంఘటనలను విశ్లేషించవచ్చు. ఇదొక్కటే వివరణ కాకపోవచ్చు.

CWM - 16:32

ఆశ్రమ సందర్శకులను ఆహ్వానించే బాధ్యత వహించేవారు వారి ప్రవర్తనలో చాలా మర్యాదగా, సౌమ్యంగా ఉండాలని శ్రీమాత భావించేవారు. గొప్పవారైనా, తక్కువవారైనా, యువకులైనా, వృద్ధులైనా, మంచి వస్త్రాలు ధరించినా, ధరించకపోయినా అందరినీ అన్ని సమయాలలో సరిగా, ఆదరంగా మంచి ప్రవర్తనతో ఆహ్వానించాలి. వస్త్రధారణ బాగున్న వారు ఈ ఆశ్రమంలో ఆహ్వానానికి ఎక్కువ తగిన వారు కాదు. ఒక యాచకుడిలా కనిపించే వ్యక్తికన్నా ఒక కారున్న వ్యక్తికి ఇక్కడ ఎక్కువ ఆదరణ ఇవ్వడం జరగదు. వాళ్ళు కూడా మనలాంటి మానవులే. మనం వారికన్నా పై స్థాయిలో ఉన్నామని భావించే హక్కు మనకు లేదు.

CWM - 13:167

వారిలో సహృదయత లేకపోతే, వారు తాము పూర్తిగా దోషయుతమని తెలిసీ నిర్లక్ష్యత వహిస్తే, వారు పూర్తిగా తప్పని తెలిసీ, తమకు ఆసక్తి కలిగిన దానినే కావాలని పట్టుపడితే, అపుడిక ఏమీ చేయలేము. వాళ్ళని తమ పోరాటాలకు, పరస్పర వినాశనానికి వదిలివెయ్యడమే. కానీ అందుకు విరుద్ధంగా పరస్పర సుహృద్భావం ఉన్నపుడు, అందుకు ఎపుడైనా ఒక మంచి పరిష్కారం ఉంటుంది.

CWM - 17:137

కానీ ఒక వ్యక్తిలో సహృదయత కన్నా దుష్టసంకల్పం బలంగా ఉన్నపుడు ఎలా?

అవును నిజమే. అలా జరగవచ్చు. ప్రాథమికంగా అందువలననే మనం తిరిగి ఎపుడూ వెనకకు అక్కడికే వస్తాం. ఒక వ్యక్తి తాను చేయగలిగినదంతా ఎంత బాగా చేయగలడో అందుకు ప్రయత్నించాలి. దానిని భగవంతునికి సమర్పణాభావంతో చెయ్యాలి. అపుడు అన్నీ సర్దుకొని వ్యవస్థీకరించబడినపుడు ఆ వ్యక్తిలో నిజంగా ఒక ఆకాంక్ష ఉంటుంది. ఆ వ్యక్తి తేజస్వంతుడవుతాడు. అది అన్ని దుష్ప్రభావాలను ప్రతిఘటిస్తుంది. ఈ ప్రపంచంలో ఒకసారి అడుగు పెట్టిన తరువాత

ప్రతి వ్యక్తీ అత్యంత పవిత్రంగా, ఏ దుష్ప్రభావాలు లేకుండా ఉండగలడని ఆశించకూడదు. ఆహారం తీసుకున్నపుడు శ్వాస పీల్చుకున్నపుడు ఒక వ్యక్తి వాటిని తనలోకి స్వీకరిస్తాడు. అపుడు ముఖ్యంగా చేయవలసిన పని వీలయినంతగా శుభ్రపరుచుకోవటం ప్రగతిశీలంగా ఉండటం.

CWM - 5:413



పుష్పం - ఆధ్యాత్మిక సంకేతం :
ప్రాణిక శుభేచ్ఛకై ప్రయత్నం

ప్రాణికమయిన సహృదయతకై ప్రయత్నం చిన్నదే కావచ్చు. కానీ అది భవిష్యత్తుకొక వాగ్దానం లాంటిది.

మన చుట్టూ ఉండే ప్రతివారూ మనకొరకే కావచ్చు. మనం శ్రద్ధ కలిగి ఉన్నపుడు, ఆ అద్దంలో మనవేయైన ఒకటి లేదా మరిన్ని ముఖాలు ప్రతిఫలించినపుడు, మనకు దాని నుండి ఎలా లాభపడాలో తెలిసినపుడు అది మన ప్రగతికి చాలా శక్తివంతమైన సహాయ మవుతుంది. ఆ దర్పణం నిజాయితీ సుహృద్భావనలను కలిగి ఉన్నపుడు ఆ సహాయం విలువ చాలా చెప్పుకోదగినంత ఉంటుంది.

CWM - 14:275

నిరంతరం ఒక వ్యక్తి తన హృదయంలో సహృదయత, ప్రేమలను ఉంచుకొని వాటిని అన్నిటిపైనా ప్రశాంతత, సమతతో వర్షింపచేయాలి.

CWM - 14:186

శుభేచ్ఛ - సంఘజీవనము

ఒక మంచి పనికి సహకారము, ఇచ్చిపుచ్చుకొనే శుభేచ్ఛ అనేవి అనివార్యము. నేను రెండు పరిస్థితులను ఏర్పరచబోతున్నాను. అభివృద్ధి చెందాలని కోరుకోవడం ఒక షరతు.

CWM - 14:312

నిజంగా ఒక మోస్తరు షరతు. అభివృద్ధి అవ్వాలని, ప్రతీ విషయం ఇంకా చేయవలసి ఉందని తెలుసుకోవడం, ప్రతీ విషయం ఇంకా జయించబడాలి అని కోరుకోవడం రెండవ షరతు. ప్రతిరోజూ ఏదో ఒకటి చేయడం, ఏదో కార్యాచరణ, ఏదో పని, ఏదయినా తనకోసం కాకుండా, పైవన్నీ కూడా సద్భావన వ్యక్తీకరణంగా ఉండాలి. ఎందువలన అంటే మీరంతా ఒక సమూహము. కాదంటారా? మీరు ఈ విశ్వకేంద్రం అయినట్లు, మొత్తం ఈ విశ్వం అంతా మీ చుట్టూ తిరగలాన్నట్లు కాకుండా, మీ వరకు మీరు జీవిస్తున్నట్లు కాదని చూపించడం. ఇది ఎలా ఉంటుందో ఎక్కువ శాతం మనుషులకి కనీసం తెలియదు. ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి. ఆకస్మికంగా, ఒకరు తనను తాను విశ్వకేంద్రంలో ఉంచుకుంటారు. ప్రతిదీ ఒక మార్గంలోనికి లేక ఏదో విధంగా వారి దగ్గరికి రావాలనుకొంటారు. కానీ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఈ విశ్వం ఉనికిని గుర్తించడానికి తగిన ప్రయత్నం చేసి తీరాలి. అంతే! తన చేతనని విస్తరింపచేసుకోవడానికి, అలాగే కొంచెం తగ్గి ఉండటానికి ప్రయత్నించాలి.

CWM - 13:315-316

కానీ ఆధ్యాత్మిక కోణంలో చూస్తే నాకు తెలుసు నిజమైన సద్భావంతో అన్ని అభిప్రాయాలను మరింత సామరస్య పరిష్కారంతో సమగ్రంగా చేయవచ్చు. ఆరోవిల్లీ కార్యకర్తల నుంచి నేను ఆశించేది ఇదే! ఏదో కొంతమందికి మార్గం ఇవ్వడం కాదు, దీనికి విరుద్ధంగా సమగ్రమైన, ఖచ్చితమైన ఫలితాన్ని సాధించడానికి అందరూ తమ ప్రయత్నాన్ని కలిసి చేయాలి.

CWM - 13:214

ఆశ్రమంలో అంతేవాసులు జీర్ణించుకోలేనంత ఎక్కువ తినకుండా వారు తినగలిగేదానికన్న ఎక్కువ అడగకుండా తమ సద్భావన, సహకారాన్ని చూపించడం మంచిది.

CWM - 17:267

ఎవరయితే ఆరోవిల్లీలో నివసించాలని పనిచేయాలని కోరుతున్నారో, వారు తప్పనిసరిగా సమగ్రమైన సద్భావన కలిగి ఉండాలి. సత్యం తెలుసుకోవాలనే సత్యానికి లోబడాలనే నిరంతర ఆకాంక్ష కలిగి ఉండాలి. పని అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు తగినంత నమ్రతతో, అలాగే అంతిమ సత్యంలోకి ఆవైపుకు ముందుకు సాగడానికి అంతులేని సంకల్పంతో అభివృద్ధి చెందాలని ఉండాలి.

CWM - 13:200

శ్రీ అరవిందాశ్రమ ఉద్యోగులకు

ఈ ఆదర్శ ప్రదేశములో ప్రవేశము పొంది అక్కడ ఉండటానికి ఆవశ్యకమైన షరతులు మంచి శీలము, మంచి ప్రవర్తన, నిజాయితీ, క్రమబద్ధమైన సమర్థవంతమైన పని, సాధారణ సద్భావం, అని వేరే చెప్పవలసిన పనిలేదు.

CWM - 13:176

ప్రతి మనిషికి తనకంటూ పరిష్కారం ఉంటుంది. అదే ఒక పెద్ద కష్టం. సత్యంలో ఉండటానికి, ప్రతి ఒక్కరికి ఒక పరిష్కారం ఉంటుంది. అయినాసరే మనం అందరం ఈ పరిష్కారాలన్నీ కలిసి పనిచేయటానికి ఒక మార్గం కనుగొనాలి.

అందువలన దాని చట్రం చాలా విశాలంగా, చాలా సౌమ్యంగా ఉండాలి. ప్రతి ఒక్కరినుంచి గొప్ప సద్భావన అనేది ఉండి తీరాలి. అది మొదటి షరతు మొదటి వ్యక్తిగత స్థితి సత్సంకల్పం. ప్రతి క్షణంలో చేయవలసిన అత్యుత్తమమైన పనిని చేయడానికి తగినంత సరళంగా అది ఉండాలి.

CWM - 13:311 శ్రీమాత

శుభేచ్ఛ - మానవాళి

ఒక వ్యక్తి అతని ఆధ్యాత్మిక శక్తితో చేయగలదానిని ఒక బృందం సౌహార్ద్రపూర్వక ఆలోచనతో ఏకీకృతమగుట ద్వారా సాధించవచ్చు. చాల్డియన్ దీక్ష : 'మీరు పన్నెండుమంది ధర్మబద్ధతతో ఐక్యమైనపుడు మీరు "అనిర్వచనీయాన్ని" అభివ్యక్తం చేయగలరు.
వ్యక్తులకు ఉన్నట్లే బృందాలకు కూడా అవే నియమాలు వర్తిస్తాయి.

CWM - 2:114

అయితే మానవుల బాహ్య కలయిక మానవుని శుభేచ్ఛ, చిత్తశుద్ధిపై ఆధారపడి ఉంటుంది.

CWM - 15:66

అందరికోసం శుభేచ్ఛ అందరినుండి శుభేచ్ఛ శాంతి సామరస్యాలకు ఆధారంగా ఉంటుంది.

CWM - 13:243

ఏ మానవుని కార్యాచరణ నేరుగా నిర్మాణాత్మకంగా, చాలా చురుకుగా, హుషారుగా ఉంటుందో వారి గురించే నేను ప్రధానంగా చెప్పాను. వారు విషయాలను ఒకే విధంగా చూస్తారు. అది కార్యాచరణకు అవసరం. వారు ఒక పనిని అదే విధంగా, ఆ విధంగానే జరగాలని చూస్తారు. మరొక వ్యక్తికి కూడా అదే విధమైన ఆలోచనతో, 'కాదు, దీనిని ఈ విధంగా చేయవచ్చు' అని చెప్పవచ్చు. అందువలన వారు గొడవపడతారు. వారు ఒక ఒడంబడికకు రాలేకపోతారు. అయితే వారు ఒక నిమిషంపాటు శాంతంగా ఉండి విషయాన్ని ప్రశాంతంగా గమనించాలి. ఎదుటి వ్యక్తి కావాలని అయిష్టత చూపించకపోవచ్చు. అతని ఆలోచనా ధోరణి వాస్తవం లేదా పాక్షికంగా వాస్తవమై ఉండవచ్చు. అతను ఎందుకు ఆ విధంగా ఆలోచిస్తున్నాడనేది కనుగొనడమే ప్రశ్న. నీవు దాని గురించి ఆలోచించడం మానివేసి, ఇతరుల ఆలోచనా ధోరణితో నిన్ను నీవు అతని స్థానంలో నిలుపుకుని, 'అతను ఆ విధంగా చేయడానికి కారణం ఉండి ఉండవచ్చు. అది నా దానికంటేఉత్తమమైనది

కావచ్చు' అని భావించు. ఈ విధంగా ఇరువురినీ సహేతుకంగా సంతృప్తి పరచే పరిష్కారం కనుగొనేందుకు నీవు ప్రయత్నించాలి. భౌతిక విషయాలతో వ్యవహరిస్తున్నపుడు ఇది చాలా ముఖ్యం.

సహజంగానే ప్రతి ఒక్కరూ వారి దృష్టికోణంలోనే చూస్తారు. అతని దృష్టికోణం ఎల్లప్పుడూ స్వార్థపూరితంగానే ఉంటుంది. ఇతరుల దృష్టికోణాన్ని అంగీకరించడం చాలా కష్టం. నీకు దానిపట్ల గల అయిష్టతే దానికి కారణం కావచ్చు. దేశాల విషయంలో ఇది పూర్తి వాస్తవంగా ఉంటుంది. కొన్ని విషయాలపట్ల ముక్కుసూటిగా శాశ్వతమైన ఆరోపణలు చేసుకుంటూ, వారి స్వంత ప్రయోజనాలు సమర్థించు కుంటూ, తమ వ్యక్తిగత ఆలోచనా ధోరణి అనగా వారి దేశ వ్యక్తిత్వం గమనిస్తూ ఉండటమే కాకుండా దేశాలు ఈ భూమిపై ప్రతీ దేశానికి జీవించేందుకు హక్కు ఉందనీ, ఇది వారి హక్కును హరించే విషయం కాదనీ అర్థం చేసుకుని అందరినీ సంతృప్తి పరచే రాజీ కనుగొనేందుకు ప్రయత్నించాలి. ఎల్లప్పుడూ ఒక పరిష్కారముంటుంది, అయితే అది పరిష్కారం కనుగొన్నప్పుడు కాకుండా దానిని అమలుపరచే షరతును నెరవేర్చినప్పుడే పరిష్కారం అవుతుంది. వ్యక్తులు, దేశాలు తప్పనిసరిగా శుభేచ్ఛతో ఉండాలి.

CWM - 15:313-314

శుభేచ్ఛ స్పందనలతో ప్రపంచానికి ఒక వ్యక్తి సహాయమందించగలడా?

మంచి అభిలాషతో ఒకరు, ఎన్నో విషయాలు మార్చవచ్చు. అయితే అది పూర్తిగా స్వచ్ఛమైనదిగా, కల్మషంలేని శుభేచ్ఛతో కూడినదై ఉండాలి. ఒక ఆలోచన, పూర్తిగా స్వచ్ఛమైన, వాస్తవమైన ఒక ప్రార్థనను ప్రపంచంలోకి పంపినపుడు అది పనిచేస్తుందనేది స్పష్టమైన అంశం. అయితే ఈ స్వచ్ఛమైన, వాస్తవ ఆలోచన మానవుని మెదడులోకి ప్రవేశించినపుడు ఏమవుతుంది? భ్రష్టమౌతుంది. అంతర్గత చేతన, పరిజ్ఞానం ద్వారా ఒక కోరికను, నీలో నీవు అధిగమించవచ్చు. అంటే దానిని కరిగించివేసి రద్దుచెయ్యాలి. అంతర్గత శుభేచ్ఛ ద్వారా, చేతన,

కాంతి, జ్ఞానం ద్వారా కోరికను నీవు అదృశ్యం చేయగలవు. నీవు అప్పుడు మొట్టమొదటిసారి ఈ కోరికను నీవు సంతృప్తి పరచినప్పటి కంటే వందరెట్లు సంతోషంగా నీలో నీవు ఉండగలవు. అపుడు అది అద్భుతమైన ప్రభావం చూపుతుంది. నీవు ఊహించలేని రీతిలో దాని ప్రభావం ప్రపంచంలో ప్రాప్తిస్తుంది. అది అంతటా వ్యాపిస్తుంది. నీవు సృష్టించిన స్పందనలు వ్యాపించుట కొనసాగుతుంది. ఈ అంశాలు మంచు బంతి వలె పెద్దవిగా మారుతాయి. నీ శీలంలో నీవు సాధించిన విజయం ఎంత చిన్నదైనప్పటికీ మొత్తం ప్రపంచవ్యాప్తంగా సాధించబడినదౌతుంది. నేను ఇపుడు చెప్పదలచుకున్నది ఇదే. అంతర్గత స్వభావాన్ని మార్చకుండా బాహ్యంగా చేసే అన్ని పనులు - ఆసుపత్రులు, పాఠశాలలు - మొదలైనవన్నీ ఆడంబరంగా, తాము ఎంతో ఉన్నతులమనే భావన కోసం చేస్తున్నవే. అయితే ఇటువంటి గమనించని చిన్న అంశాలపై విజయం ఫలితాలు కనిపించనప్పటికీ అనంతమైన అద్భుత విజయమవుతుంది. నీలోని ప్రతీ కదలిక అది అవాస్తవమైనది, వాస్తవానికి విరుద్ధమైనది అయినపుడు దివ్యజీవనానికి అడ్డంకియే. నీకు తెలిసినదనే సంతృప్తి లేకపోయినా నీ చిన్న ప్రయత్నాలు తగినంత ఫలితమిస్తాయి. అయితే అవి వాస్తవమైనవిగా, నిర్వ్యక్తికమైనవై సాధారణ ప్రభావం కలవై ఉండాలి.

CWM - 5:19

నీకు వ్యక్తిగతంగా, సమష్టిగా ఉన్న అన్ని లోపాలు, స్పష్టమైన శుభేచ్ఛ ఉన్నప్పటికీ సాధారణ ఆలోచనల నుండి వెలువడినపుడు ప్రపంచంకోసం చేయవలసినది చాలా ఉంటుంది. మామూలుగా అనుకుందాం, ప్రపంచంలో సామరస్యత, శాంతి, స్నేహభావం, విశాల దృక్పథం, సౌహార్ద్రత, ఒక ఉన్నత ఆదర్శం యెడల నిస్సంగ సమర్పణ, తనను తాను మరచిపోవుట... ఇటువంటివే మరెన్నో. ఇంకా ఉన్న మరెన్నో నీకు కావాలనుకుంటే నీవు మొదటగా చిన్నదానితో ప్రారంభించాలి, అది - ఉన్నతమైన భావనలు, మరికొంత విస్తృత స్నేహభావన కలిగి ఉండి దురభిమానాన్ని త్యజించాలి.

CWM - 7:185

శుభేచ్ఛ గల ప్రతి మనిషి, అత్యంత సుందరమైనదని, అత్యంత ఉదాత్తమమైనదని, యదార్థతమమూ, పరిశుద్ధతమమూయైన, అత్యంత తేజోమయమూ, అత్యంత ఉత్తమమూ అయినదని అనుకొనే దాని నెరిగి, ఆ యెరిగిన దానిని ప్రపంచానికీ, తనకూ అత్యంత మహనీయ శుభం కోసం తనలోనే నిజం చేసుకోవాలని, మానవాతీతుడు స్వయంగా వచ్చి మనిషి యధార్థ స్వభావమేమిటో చూపించేంతవరకు, యెరుక గల వారిగా తయారై ఉండాలి.

(ది మదర్ : బుల్లెటెన్ నవంబర్ 1954)

శుభేచ్ఛ : విద్య

సన్మార్గంలో జీవించడం ఒక గొప్ప కళ. యుక్తవయసునుండే నేర్చుకోకపోతే ఎలా జీవించాలో తెలియదు. పైగా అలా జీవించడం బహుకష్టంగా ఉంటుంది. ఆరోగ్యవంతమైన శరీరం, నెమ్మదైన మనస్సు, సత్ సంకల్పంతో నిండిన హృదయం నిలకడగా, నిలుపుకోవడం ఒక కళ. గొప్పగా మంచిగా జీవించడానికి ఇవి చాలా అవసరం. సౌకర్యాలతో కాదు, అద్భుతంగా గాదు గొప్పగా, మర్యాదగా శుభేచ్ఛతో జీవించడం. చాలామంది వారి పిల్లలకు ఈ విధంగా శ్రద్ధతో నేర్పిస్తారని నేను అనుకోవడం లేదు.

CWM - 6:152

క్రమబద్ధ, సాముదాయక వ్యవస్థలో పరస్పర సహకారం శుభ సంకల్పాలతో ఉన్నపుడు మాత్రమే మనిషిని ఇప్పుడతడున్న బాధామయ స్థితి, దు:ఖం నుండి పైకి లేవనెత్తడం సాధ్యమౌతుంది. ఈ ఉద్దేశ్యంతోనే, ఈ స్ఫూర్తితోనే విశ్వవిద్యాలయ కేంద్రాలలో అతి మానస జ్ఞాన వెలుగులో సమస్త మానవ సమస్యల పరిష్కారాల గురించి అధ్యయనం చేయాలని శ్రీ అరవిందులు, వారి రచనలలో తెలియచేసారు.

CWM - 12:42

కానీ ఇప్పుడు ఈ ప్రయత్నమే ప్రతి వ్యక్తికి ప్రత్యేకంగా బాధ్యతా యుత స్థానాలలో ఉండి ఇతరుల విషయంలో శ్రద్ధ తీసుకునే వాళ్ళకు పునాది కావాలి. నాయకులుఎప్పుడూ ఉదాహరణగా నిలవాలి. వారెప్పుడూ వారి పరిధిలో ఎలాంటి ధర్మాలను కలిగి ఉండాలనుకుంటారో వాటిని ఆచరిస్తూ జీవించాలి. వారు అవగాహనతో, దయతో, సహనంతో, మంచి సంకల్పంతో, స్నేహపూరిత సంబంధాలు కలిగి, అహంకారంతోగాక స్నేహితులను గెల్చుకోవాలనే వారుగా గాక ఎదుట వారిని ఔదార్యంతో అర్థం చేసుకుని ఇతరులకు సహాయం చేసే వాళ్ళలా ఉండాలి.

CWM - 13:164

వీటన్నింటికీ మించి వారికి నిదర్శనంగా ఉండాలి. వాళ్ళెలా ఉండాలను కుంటున్నారో అలా నీవు జీవించాలి. నిష్పాక్షికత, సహనం, ఆత్మనిగ్రహం, నిరంతర హాస్యము, స్వార్థపూరిత అయిష్టాలను అధిగమించడం, నిరంతర సత్ సంకల్పాలు, ఇతరుల సమస్యలనర్థం చేసుకోవడంలో నిదర్శనంగా జీవించాలి, ఆ సమత్వ నిగ్రహమే పిల్లలను భయాన్నుండి స్వేచ్ఛగానుంచుతుంది. శిక్షించుతారేమోనన్న భయంతోనే మోసపూరితం గానూ అసత్య ప్రవర్తననూ కలిగి ఉంటారు. వారు సురక్షితంగా ఉన్నామని భావిస్తే మన దగ్గర ఏమీ దాచరు. అప్పుడు వారు నిజాయితీగా నమ్మకంగా ఉండడానికి సహాయపడవచ్చు. ఒక ఉదాహరణగా జీవించడం అత్యంత ప్రధానమైనది. నిస్వార్థత అన్ని పరిస్థితులల్లోనూ ఉన్నప్పుడే నిరంతరం సంతోషంగా ఉంటామని శ్రీఅరవిందులు అంటున్నారు. మన సమస్యలన్నింటినీ ఇతరులపై మోపకూడదని, బాగా అలసిపోయినపుడు, అసౌకర్యంగా ఉన్నపుడు కూడా అసహనంగా, బాధపడుతూ ఉండకూడదనీ చెప్పారు. పరిపూర్ణత, స్వీయ నియంత్రణ ఉంటే గానీ ఇవన్నీ రావు. ఆత్మ సాక్షాత్కారానికదే మొదటి మెట్టు. ఎవరైతే నిజమైన నాయకుడవడానికి కావలసిన లక్షణాలను కలిగి ఉంటారో కనీసం ఒక చిన్న సమూహానికైనా నాయకుడౌతారో వారు యోగానికి కావలసిన సాఫల్యతను, పరిపూర్ణతను పొందినట్లే.

నేనేమనుకుంటున్నానంటే, మీరు బాగా చేయడానికి ఒక సంకల్పం కలిగి ఉండాలని, ఒక సాధారణ మానవునికన్నా మెరుగుగా ఉండాలని అభివృద్ధికి ప్రయత్నించాలి. అసాధారణ వెలుగులో, చేతనతో, సామరస్యంతో సంపూర్ణ సంకల్పాల పరిస్థితులలో మీరు ఎదిగారు. ఈ పరిస్థితుల కనుగుణంగా నీవు ప్రపంచంలో మంచి సంకల్పాల సామరస్యంతో వెలుగై నిలవాలి. ఇదే నిజానికి చాలా చాలా ఉత్తమమైనది.

CWM - 71:200



పుష్పం - ఆధ్యాత్మిక సంకేతం : పుష్పం : మానసిక శుభేచ్ఛ

పోటీతత్వము, వ్యతిరేకతను మంచి శుభేచ్ఛతో, పరస్పర సహకారంతో భర్తీ చేయాలి.

CWM - 14:186 శ్రీమాత

శుభేచ్ఛ - దేహం

దేహానికి మంచి శుభసంకల్పముండాలి, యిది నిజం - నా దేహానికి శుభసంకల్పమున్నది. ఇది మానసికమయిన శుభసంకల్పంగాదు, నిజంగా ఓ దైహికమయిన శుభసంకల్పం. ఇది అసౌఖ్యాలన్నింటిని ఆమోదిస్తుంది.. కాని ప్రధానమయినది వైఖరి, పర్యవసానాలుగావు. (అసౌఖ్యతలన్నీ అపరిత్యాజ్యమైనవి గావన్నది రూఢి); ప్రధానమయినది వైఖరి. మంచిది, ఇదిలా ఉండాలి (తెరచి ఉంచిన చేతుల సంజ్ఞ). వాస్తవంగా ఎంతోమంది విషయంలో దైవానికి సమర్పించుకోవడమంటే తప్పక దైవంలో నమ్మకముంచడమని అర్థంగాదని అనుకొంటారని తెలుసుకున్నాను. ఎందుకంటే దైవానికి సమర్పించుకుని, "నన్ను దు:ఖానికి గురిజేసినప్పటికీ సమర్పించు కుంటాను" అని చెప్తారు, కాని ఇది పూర్తిగా నమ్మకంలేకపోవడం! అవును, ఇది నిజంగా వేడుకగా ఉంటుంది. సమర్పణంటే నమ్మకం గల్గివుండడం గాదు; నమ్మకం మరేదో, ఇది... ఓ రకమయిన జ్ఞానం - దేనిని ఏదీ కలవరపెట్టలేదో ఆ "కదిలింపలేని జ్ఞానం" దానిని కష్టాలు, దు:ఖాలు, హైన్యతలలోనికి మార్చుకునేదెవరంటే మనమే, అదే దివ్యచేతనలో పరిపూర్ణశాంతియై ఉంటుంది. ~~ఈ~~ అల్పమార్పును తెచ్చేదెవరంటే మనమే.

CWM - 11:282

వాస్తవానికి భౌతిక జీవికి సారళ్యం, ఓ శుభసంకల్పంగూడా ఉంటాయి (అదెప్పుడూ బాగా జ్ఞానవృద్ధి గలిగి వుండదు, దానిముండెంతో దూరం), కాని ఏవి దానిని ప్రాణిక లేక మానసిక నటనల రసోద్వేగంకంటే అంతరాత్మికంతో సన్నిహిత సంబంధంలో వుంచుతాయో అది సారళ్యత, శుభసంకల్పాలు. బహుశా అందువలన గూడా పిల్లలలోని అంతరాత్మికమైనది, బహు సులభంగా మానసిక, ప్రాణిక వైరుధ్యాలచే వారు నిరంతరం తక్కువగా నిమ్న స్థాయికి త్రోసివేయబడుతుంటారు.

అంతరాత్మిక ప్రేరణ ఒక్కటే సత్యమైనది. ప్రాణిక మానసాల నుండి వచ్చేదంతా తప్పక అహంకారంతో మిళితమయి వుంటుంది, నిరంకుశంగా వుంటుంది. తాను బాహ్య సంపర్కానికి ప్రతిక్రియ జేయగూడదు, కాని ప్రేమ శుభసంకల్పాలు మార్పు చెందని దృష్టితో వుండాలి. ఇతరమయిన ప్రతిదీ ఓ మిశ్రమం, దానికి గందరగోళ మిశ్రమ ఫలితాలు మాత్రమే వుంటాయి, అపక్రమాన్ని శాశ్వతం జేస్తుంది.

CWM - 6:6

నీవు అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో నీకు అనారోగ్యమివ్వబడిందా? తప్పక అదలా గాదు. యథార్థంగా విషయాన్ని, ఎవరి ఆకాంక్ష సదా స్థిరంగా, ఎవరి శుభసంకల్పం బహుపూర్ణంగా చుట్టూ తిప్పి వుంటుందో, వారికేమయినప్పటికీ దానిని వారు అభివృద్ధి చెందే దారిలో జరిగే పరీక్షలుగా తీసుకుంటారనవచ్చు. వారెప్పుడు వ్యాధిగ్రస్థులయినా దివ్యకృప వారి పురోభివృద్ధికి సహాయపడడానికదొక రుజువుగా తీసుకునే మనుషులు నాకు తెలుసు. వారికి వారు; ఇదొక మంచి సంజ్ఞ, నా వ్యాధికి కారణం తెలుసుకోబోతున్నాను, అవసరమయిన పురోభివృద్ధి సాధిస్తాను అని చెప్పుకున్నారు. ఈ రకమయిన వారు కొందరు తెలుసు, వారు అత్యద్భుతంగా ముందుకు కదిలారు. మరికొందరు అందుకు విరుద్ధంగా ఈ విషయాలనుపయోగించుకోకపోగా తమను తాము వెల్లకిలా పడవేసుకుంటారు. అదెంతో నికృష్ట స్థితి వాళ్ళకు. కాని తాను వ్యాధిగ్రస్థమయినప్పుడు నిజమయిన వైఖరి : “అసలు బాగుండనిదేదో ఇక్కడున్నది, అదేమిటో చూడబోతున్నాను” అన్నట్లుంటుంది. దైవం వ్యాధినొక ఉద్దేశంతో పంపినట్లెప్పుడూ యోచించగూడదు, ఎందుకంటే, అదే నిజమైతే నిజానికదెంతో దుష్టదైవం అయ్యుంటుంది!

CWM - 5:168-169

స్వయంగా, దేహం యథార్థంగా ఇప్పుడు తాను చేయగలిగినంతగా - తాను చేయగలిగినంతగా - శుభేచ్ఛతో, అధికమౌతుండే సహనశక్తితో సహకరిస్తుండడం వల్ల వాస్తవానికి, తనను తాను వెనుచూపుకోవడం

చాలా కనీస స్థాయికి తగ్గిపోయింది. (అదింకా ఉంది, కొద్ది సెకన్లు కూడా నిలిచేటట్లుగాకుండా అప్పుడప్పుడు తాకి పోయేదానిగా ఉంది) తనకు తాను వెనుచూపుకోవడమనేది పూర్తిగా చీకాకు కలిగించే, ఏవగింపు కలిగించే విపత్కరమైన వాతావరణం. అదలాంటిది, దాన్నలా సంవేదిస్తాం. అది అధికాధికంగా అసాధ్యమైనదిగా తయరౌతోంది, నేను గమనిస్తున్నాను, అది నాకు కన్పిస్తోంది. వేలకొలది సంవత్సరాల దురలవాట్ల భారం ఇంకా ఉంది. దాన్ని నిశాదృక్పథం అంటారు. అంటే క్షీణతను ఆశించడం, విపత్తును ఆశించడం... ఆశిస్తూ... వాస్తవానికి అవన్నీ అత్యంత కష్టం. ఊఫ్! పరిశుద్ధం చేయడం, నిర్మలం చేయడం, వాతావరణం నుండి పారద్రోలడం అత్యంత కష్టం. అది బాగా లోలోపలగా ఉంది, పూర్తిగా ప్రయత్న రహితంగా ఉంది... ఇదిగో ఇది అనివార్య పతనం అనే ఈ విధమైన సంవేదన ఎంతో గొప్ప అవరోధం.

CWM - 11:73


అత్యంత బాహ్య భౌతిక చేతనకు, అంతరాత్మిక చేతనకు మధ్య నిరంతర సంపర్కాన్నేర్పర్చడమెంతో కష్టం. ఓహ్! భౌతిక చేతనకెంతో శుభసంకల్పముంటుంది; ఇదెంతో నియమబద్ధం, ఇదెంతగానో ప్రయత్నిస్తుంది, కాని నెమ్మదిగా, దూరంగా ఉంటుంది, ఎక్కువ సమయం తీసుకుంటుంది, దీనిని కదపడం కష్టం. ఇది అలసిపోదు, కాని ప్రయత్నించదు; దాని దారిన అది నిశ్శబ్దంగా వుంటుంది. బాహ్యచేతనను అంతరాత్మికంతో సంపర్కంలో ఉంచడానికి శతాబ్దాలు పడుతుంది. కాని ఏదో ఒక విధంగా ఇందులో ప్రాణికం చేయి దూరుస్తుంది. ఓ రసోద్వేగం దానిని పట్టుకుంటుంది. దానికో సంపర్కం కావాలి. (ఏదో ఒక కారణంగా ఎప్పుడూ ఓ ఆధ్యాత్మిక కారణమేగాదు), కాని దానికీ సంపర్కం కావాలి. దాని శక్తి మొత్తం దాని మొత్తం శక్తితో; దాని రసోద్వేగమంతటితో, దాని తీవ్రతంతటితో వాంఛిస్తుంది; పని మూడు మాసాలలో జరుగుతుంది.

CWM - 5:257-258

నేనింకా ఫ్రాన్సులో వున్నప్పుడే పదార్థంలో ఈ యోగమెంతో కష్టమని శ్రీఅరవిందులు స్పష్టం చేసారు. ఇతర యోగాలకు విధానాలెంతో బాగా ఏర్పరచబడినవి. ఎక్కడికి వెళ్ళాలి, ఎలా సాగించాలి, అటువంటి విషయాలలో ఏమి చేయాలి అన్నవి, తెలుసుకోండి. కాని పదార్థ యోగానికి ఎప్పుడూ యెవరూ ఏమీ చేయలేదు, ఎప్పుడూ లేదు. కాబట్టి అనుక్షణం ప్రతి ఒక్కటీ కనుగొనాలి.

ఇప్పుడు ప్రత్యేకించి శ్రీఅరవిందులు సూక్ష్మదేహంలో దాదాపు పదార్థపరమయిన సూక్ష్మదేహంలో సుస్థిరంగా కుదురుకొన్న విషయాలు సజావుగానే సాగిపోతున్నాయి. కాని అక్కడింకా ప్రశ్నలెన్నో ఉన్నవి... దేహం ఒకసారి అర్థంజేసుకుంటుంది, తర్వాత మరచిపోతుంది. శత్రువుల వ్యతిరేకత ఏమీ లేదు, ఎందుకంటే అది బాహ్యాన్నుండి రావడం స్పష్టంగా చూడగలను, అదెంతో క్రూరం, కనుక ఏదవసరమో అది చేస్తాను. కాని క్లిష్టత ఉన్నదెక్కడంటే దైనందిన పదార్థ జీవిత అల్ప విషయాలన్నింటి లోనూ - అకస్మాత్తుగా దేహమింకెంత మాత్రం అర్థంజేసుకోదు, మరచిపోతుంది. అయినప్పటికీ దీనికానందమే. దీనికి పనిజేయడమంటే ప్రేమ, ఇది జీవిస్తున్నది దాని కోసమే - మార్పడం కోసం, అది ఉండడానికి కారణం రూపాంతరీకరించుకోవడం. అదంతటి విధేయమయిన పరికరం, ఎంతో నిజమయిన శుభసంకల్పం.

శ్రీమాత, శిష్యునితో సంభాషణ జనవరి **28, 1960**



విశ్వాసంతో ఉండు, శుభేచ్ఛతో ఉండు,
కాపాడబడతావు.

CWM - 5:176

శుభేచ్ఛ - ఒక మార్గనిర్దేశక దైవేచ్ఛ

శుభేచ్ఛతో ఉన్న భాగం మొండిగా ఎదురుతిరిగే భాగాన్ని నియంత్రించే శక్తిని, దాన్ని పరివర్తింపజేసే సామర్థ్యాన్ని పొందగల్గే వరకూ దృఢంగా ఎదగాలి.

CWM - 17:84

నీవేదైనా తప్పు చేసినప్పుడు అజ్ఞానం వలన అది తప్పు అని నీకు తెలియదు, స్పష్టంగా, అది తప్పు అని తెలుసుకొన్నప్పుడు అజ్ఞానం తొలిగిపోతుంది, నీవు శుభేచ్ఛను పొందుతావు, ఇక నీవు మరో మారు తప్పు చేయవు, నీవే పరిస్థితిలో ఉండి ఆతప్పు చేయగల్గేవో దాని నుండి బయటకొస్తావు. కాని నీకు అది తప్పే అని తెలిసే, దాన్ని చేస్తే దాని అర్థం నీలో ఏదో తికమక, దుష్టసంకల్పాన్ని లేదా దైవ వ్యతిరేక శక్తుల పక్షాన్ని బుద్ధిపూర్వకంగానే ఎంపిక చేసుకొనే వక్రత ఉండి ఉండాలి.

CWM - 9:306

చాలా జాగ్రత్తగా తప్పించివేయాల్సిన పెద్ద అవరోధాల్లో ఇదొకటి. అసంతృప్తి, చికాకుకు సంబంధించిన ఏ చిన్న ఆనవాలు కనిపించినా వెనువెంటనే ఇలా చెప్పాలి - "మిత్రమా! నీవు నిశ్చలమవుతున్నావు, నిన్నేది చేయమని అడగడమైయ్యిందో అదే చేయబోతున్నావు, లేకపోతే నీ వ్యవహారం చూడవలసి ఉంటుంది. ఆ అత్యుత్సాహం చూపే "ప్రతిదీ ఇప్పుడే జరిగితీరాలి, వెంటనే" అనే దానికి నీ జవాబు "కొంచెం స్థిమితపడు, నీ శక్తి అమోఘం, కాని దాన్ని ఐదు నిముషాలలో వెచ్చించ కూడదు. చాలాకాలం పాటు అది మనకు అవసరం కాబట్టి దాన్ని భద్రంగా ఉంచు, అవసరం వచ్చినపుడు నీ శుభసంకల్పాన్ని పిలుస్తాను. నీవప్పుడు నీ పూర్తి సద్భావనను కనబర్చుతావు. విధేయత చూపుతావు, అయిష్టంతో గొణగవు, అభ్యంతరం చెప్పవు, ఎదురుతిరగవు, 'అలాగే అలాగే' అంటావు, అడిగిందే తడవుగా కొద్ది త్యాగమొకటి చేస్తావు, 'అవును, తప్పకుండా' అని, నిండు హృదయంతో అంటావు"

CWM - 4:249

అలవోకగా అప్రయత్నంగా ఒక చర్య చేయబడుతుంది, ఎందుకంటే మరోలా చేయలేము, శుభేచ్ఛ నివేదనగా చేయబడిన కర్మకే నిజంగా విలువ ఉండేది దానికి మాత్రమే.

CWM - 9:422, 318

ఎప్పుడైతే ఒక వ్యక్తి జాగరూకతతో, నిజాయితీతో ఉంటాడో, అప్పుడతడు ఒక సూచనను అందుకొంటాడు, అది ఆంతరికంగా గ్రహించే సూచన. అతడు చేయపూనుకొన్నది లేదా చేస్తూ ఉన్న కార్యానికి ఉన్న విలువకు చెందిన సూచన. నిజంగా, ఎవరికైతే సంపూర్ణ శుభేచ్ఛ ఉంటుందో అంటే, తనలోని పూర్తి సచేతనమైన భాగంతో, పూర్తి నిజాయితీతో సరియైన పనిని, సరియైన సమయంలో చేయాలనుకొంటాడో అక్కడ ఎప్పుడూ ఒక సూచన ఉంటుంది; ఒకవేళ ఏదో కారణంతో లేదా మరో విధంగా ప్రమాదకరమైన చర్యకు పూనుకొన్నపుడెల్లా కూడా హృదయ కేంద్రంలో అసౌకర్యాన్ని అనుభవిస్తూ ఉంటాడు; ఒకానొక అసౌకర్యం, అది హింసాత్మకమైనది కాదు, నాటకీయంగా అది గుర్తింపుకోసం బలవంతపెట్టేది కూడా కాదు, కాని అది తత్పరత గల వారికి సుగ్రాహ్యం - అది ఒక రకంగా విచారం లాంటిది, సమ్మతి నివ్వనిది. తోడ్పాటుకు కలిసిరాని నిరాకరణ - కాని దీన్ని నేను నొక్కి చెబుతున్నాను, దానిలో హింస ఉండదు, పాశవిక స్వార్థ ప్రకటన ఉండదు; అది ఎలాంటి సద్దుచేయదు, అది బాధించదు; కాని కొంచెం అసౌకర్యం. దానిపై దృష్టిపెట్టక, ఎలాంటి ప్రాముఖ్యత నివ్వకపోతే, ఇక కొంతకాలానికి అది పూర్తిగా మటుమాయమౌతుంది. అక్కడ నిలిచి పోయేదంటూ ఏదీ ఉండదు.

CWM - 9:31-32

రెండింటిలో - ఒకటి - నీవు తెలియని వాడివైతే తప్ప నీవు అధికుడవని భావించలేవు. అతి స్వల్పంగానయినా నిజంగా ఎఱుకతో ఉంటే ఈ ఆధిక్యత, న్యూనత అనే తప్పు భావనలను పోగొట్టుకుంటావు. కాబట్టి రెండు వ్యవహారాల్లోనూ మీరు వేం అధికులం అని

తలంచకూడదు - ఎందుకంటే అదే అల్పత్వం, అదే నీచత్వం - సంపూర్ణ సద్భావనను, కారుణ్యాన్ని భావన చేయండి, చుట్టూ మనుషులు ఏమనుకొంటారు, ఏమనుకోరు అనే దానిని అసలు లెక్కచేయకండి, కాని వినయంగా ఉండండి, ఎందుకంటే అవిధేయంగా ఉండటంకంటే విధేయంగా ఉండటమే ఎప్పటికీ ముఖ్యం అవుతుంది. అమిత సామరస్యపూర్వకమైన శక్తులతో సంపర్కాన్ని కల్గి ఉండండి, అప్పుడే, హేయమైన, వినాశకర శక్తులకు విరుద్ధంగా పోరాడగల్గుతారు. ఎందుకంటే వీటికి మించి ఇతర కారణాలేమీ లేవు, ఎందుకంటే మనం సామరస్యాన్ని ఇష్టపడతాం, దానిని నిలబెట్టుకోవడమే ఉత్తమం; కానీ ప్రధానంగా దీనికంతటికీ ఎంతో పైన ఉండి దైవానుసంధానంలోగల ఉత్సాహాన్ని సంవేదించు! అతడు నీనుండి ఏమి ఆశిస్తున్నాడు, అతడికోసమే నీవేమి చేస్తున్నావు అన్నదే ముఖ్యం. ఎందుకంటే ఉన్న విషయమే ఇది, తక్కినదానికి ఎట్టి ప్రాముఖ్యతా లేదు.

CWM - 7:388-389

ఎక్కడెక్కడైతే నిజాయితీ, శుభేచ్ఛ ఉంటాయో అక్కడక్కడ దైవసహాయం కూడా ఉంటుంది.

CWM - 14:86

నిన్నో లేదా క్రితంరోజో పవిత్ర ఆ లేఖల్ని బయటకు తీసి సర్దుతున్నాడు, నేనెవరికో ఇంగ్లీషులో వ్రాసిన విషయం బయటపడింది; అవును! శుభేచ్ఛ అన్నది అన్నింటిలోనూ దాగి ఉంటుంది. ఎవరు తన చేతనలో ఈ శుభేచ్ఛను నింపుతుంటారో అతడికి దానికదిగా ప్రతిచోటా అభివ్యక్తమౌతుంది. ఇది అనుభూతికి చెందిన నిర్మాణాత్మక విధానంగా నేరుగా భవిష్యత్తుకి నడుపుకుపోతుంది."

దీనినెంతో ఉత్సాహంతో కనుగొన్నాను (ఇది కొన్నేళ్ళ క్రితం, కనీసం ఏడాదిక్రితమైనా కావచ్చు. దీన్ని లేఖల్లో కూడా కనిపెట్టలేకపోయానని పవిత్ర అన్నాడు. ఇది ఫైళ్ళ మధ్యలో పడి కనిపించకుండా పోయింది) అది నాతో ఇలా అన్నట్లుగా ఉంది, "చూడు, నీవిదివరకే ఇలా మాట్లాడుతూన్నావు" ఎందుకంటే, శుభసంకల్పం అన్నది సామరస్యం

(మనో వైజ్ఞానిక స్థాయిలో కావచ్చు) మనో వైజ్ఞానికంగా అంతా సవ్యంగా సాగిపోవడానికి ఈ శుభసంకల్పమే... దీన్ని చాలా ఉత్సాహంగా గమనించాను.

ఇది మళ్ళీ తిరిగొచ్చింది, మంచిది! ప్రతి ఒక్కరి గ్రహింపులో ఇది ఒకే రూపం, దీనిని వాళ్ళు అర్థం చేసుకోగలరు - నిన్ను అసాధారణమైన వాటిని గూర్చి అడగడం లేదు, నిన్ను అడిగేది శుభసంకల్పమే. దీన్ని మళ్ళీ గుర్తించినప్పుడు నవ్వాను, ఉల్లాసవంతంగా ఉంది, మంచిదే 'ఉల్లాసం' గూర్చి వ్రాయగల్గి ఉండి ఉంటే, నేను చెప్పగల్గేదాన్ని" ఉత్సాహంగా ఉండు, నీవు సర్వత్రా ఉత్సాహాన్నే చూస్తావు అని. ఒక మనిషి చాలా అనగలడు (శ్రీమాత తమ హస్తాన్ని వేరువేరు వైపులకు చూపుతున్నట్లుగా త్రిప్పుతున్నారు) అది నన్నెప్పుడూ ఒక ఫలానా విషయాన్ని వ్యక్తీకరించ డానికి వివిధ రంగుల అమరికతో కూడిన చిత్రదర్శిని (కెలీడియోస్కోపు) గూర్చి ఆలోచించేలా చేస్తుంది. ఆ విషయం ఆలోచించే కొద్దీ, అది ముడుచుకుపోతున్నట్లుగా కుంచించుకు పోతున్నట్లుగా, సామాన్య మైనదిగా అవుతున్నట్లుగా, ఆఖరికి ప్రతి ఒక్కరి అవగాహనకూ చిక్కేదిగా అయిపోతుంది. కాని ఇక్కడ విషయమొక టుంది; ఇప్పటికిప్పుడే ఒక యుద్ధం భూమిని ఆక్రమిస్తున్నట్లుగా, ఈ అద్భుతమైన దైవానుగ్రహం సదా సహాయం చేస్తున్నట్లుగా, సదా ఉత్తమమైన దాని కోసం శ్రమిస్తున్నట్లుగా, ఒక ఒత్తిడిని కల్గిస్తూ : "ఇప్పుడురా, ఉల్లాసంగాఉండు, ఇప్పుడే వచ్చేయ్, సద్భావనతో మెసలు, విశ్వాసం, ఆశ, సంతోషంతో కూడిన సామరస్యాన్ని కల్గి ఉండు. విఘటన ప్రకంపనలను, క్షీణింపజేసే, దిగజార్చే, నాశనం వైపుకు నడిపించే ప్రకంపనలను అనుమతించకు"

*మదర్స్ ఎజెండా **8:303***

అందుకే ఒక మనిషి ఎలా ఉండాలి అన్నది తెల్సుకోవడం మిక్కిలి కష్టం. ఎందుకంటే ఆలోచనలో నీవు అదే స్థిరమైన స్థితిలో ఉండగలవు,

ఆఖరికి నీ ఆకాంక్షలో కూడా అదే నిలకడ స్థితిలో ఉండగలవు, సాధారణ సద్భావనలో దైవానికి శరణాగతి చెందినప్పుడు కూడా అదే రీతిలో అదే స్థితిలో ఉండగలవు - ఇక్కడ (శ్రీమాత తన దేహాన్ని తాకుతూ) దీనిలోనే మొత్తం తేడా వస్తుంది. నేను చాలా బాగా ఊహించగలను - కొంతమంది మనుషుల్లోని ప్రాణికంలో, మనస్సులో ఈ వ్యతిరేకత మొండిదిగా ఉంటుంది. ఇది చాలా స్పష్టం, నేను పూర్తిగా పదార్థం గూర్చి మాట్లాడుతున్నాను. కొంతమంది అంటుంటారు, తలపోస్తారు "ఎలా వస్తుంది అది?" అని నేనెంతో శుభేచ్ఛతో ఉన్నాను, సరియైన పనులు చేయాలనే అభిలాషతో ఉన్నాను, సరిగ్గా అప్పుడే ఏదీ పనిచేయదు, ప్రతీదీ వ్యతిరేకిస్తుంది ఎందుకు? నేను చాలా మంచివాణ్ణి (!). అయినా ఏదీ తగిన విధంగా స్పందించడం లేదు" లేక కొందరంటారు ఓహ్! నేను సమర్పించుకొన్నాను, నేనలాంటి సత్సంకల్పంతో ఉన్నాను, ఆకాంక్షతో ఉన్నాను, నేను సత్యాన్ని తప్ప దేనిని కోరను, కాని నేనెప్పుడూ ఆరోగ్యంగా లేను - నేనెందుకు రోగగ్రస్తుడిగా ఉన్నాను?" ఇక సహజంగానే, ఇంకొక అడుగు ముందుకేసి లోకాన్ని యేలే న్యాయాన్ని శంకించడం మొదలుపెడతావు. అప్పుడు ఒక గుంతలో పడతావు... కాని అది కాదు, నేను తలంచేది, అది కాదు. అది చాలా సింపుల్, అదే సమయంలో కష్టమైనది కూడా ఎందుకంటే ఘోరమైనది కాదు, స్పష్టమైనది కాదు, నీవు ఎంపిక చేసుకొనే దానికి విరుద్ధమైనది కాదు, అది వాస్తవంగా, మొత్తంగా, సమగ్రంగా, బాధ్యతనంతా దేవదేవునికి అప్పగించేస్తున్నదే...

మదర్స్ ఎజెండా 6:303

అచంచలంగా, మౌనంగా ఉండడం నేర్చుకోవడం... పరిష్కరించ వలసిన సమస్యేదైనా ఉన్నప్పుడు, సమస్త సంభావ్యతలను గురించి, పర్యవసానాల గురించి, చేయవలసిన, చేయదగిన సమస్త సాధ్యా సాధ్యాలనన్నింటిని గురించి బుర్రలో ఇటూఅటూ పరుగులు పెట్టడానికి బదులుగా శుభేచ్ఛకై, సాధ్యమైతే శుభేచ్ఛ అవసరమని, ఆకాంక్షిస్తూ,

అచంచలంగా ఉంటే పరిష్కారం త్వరగా లభిస్తుంది. నీవు మౌనంగా ఉంటే దానిని వినగలుగుతావు.

CWM - 9:422

నిజాయితీ, శుభేచ్ఛ ఉన్నపుడల్లా దైవసహాయం కూడా లభిస్తుంది.

CWM - 14:86

ఇదంతా ఒక వర్గానికి చెందిన ఆలోచనా ధోరణి. మేమెంతో అధిక మేధస్సును కల్గిన వారము అని భావించేవారు, వాళ్ళకు అర్థంగాని దాన్ని నిందిస్తూ ఉంటారు. ఇట్లాంటి వాళ్ళు బోలెడుమంది అదే వాళ్ళ తెలివితక్కువ తనానికి ఆనవాలు. మరోవైపు చాలామంది ఉంటారు (వాళ్ళు సహజంగానే సరళమనస్కులుగా భావించబడతారు, నా మటుకు నేను అలాంటి సరళ మనస్కులని అభినందిస్తాను, వాళ్ళెంతో ఆప్యాయతను కల్గి ఉంటారు) వాళ్లు అర్థం చేసుకోలేని ప్రతిదాన్ని మెచ్చుకొంటారు. వారిలో ఒక రకమైన మూక ప్రశంస ఉంటుంది. అది అవివేకంగా అనిపిస్తుంది. ఎందుకంటే దేన్నీ వాళ్ళు అర్థంచేసుకోలేరు. కాని వాళ్ళలో కనీసం సద్భావన, సహృదయతలున్నాయి. ఇదే సందర్భంలో అన్యులు వాళ్ళు మేధావవంతులుగా పిలుచుకొనే గంభీరమైన ఎత్తుల్లో ఉంటారు, అది ఏదైనాకానీ వాళ్ళకు అర్థం కానిది అయోగ్యమైనది.

CWM - 8:33

స్వీకరణా మృదుత్వం సద్భావన లేక ఆకాంక్ష దామాషాలో ఉండి ఉండాలి. (కానీ ఈ రెండూ సామ్యమైనవే) దీనికి ఏదో కావాల్సి ఉంది. కొందరు మనుషులు ఎవరైతే చాలా సంతోషంగా, సంతృప్తిగా ఉన్నారో... (ఇది చాలా ఆసక్తికరమైన దృష్టాంతం) ఎవరు తమ జీవితంలో ఒక సామరస్యాన్ని సిద్ధిపజేసుకొన్నారో (కొందరు ఈ జన్మలోనే సామరస్యాన్ని సిద్ధింపజేసుకొన్నవారు, వారికి ప్రతిదీ, పొందికగా, సౌకర్యవంతంగా కనిపిస్తుంది. వాళ్ళు చేసే ప్రతి పనిలోనూ సఫలమవుతూ, ప్రతిదీ వాళ్ళకు జరిగిపోతూ ఉంటుంది) వాళ్ళు అందిపుచ్చుకోవడానికి ముందు చాలా దూరమే ఇంకా ప్రయాణించాలని నేను అనుకొంటాను.

మదర్స్ ఎజెండా ***6:297***

తనకు అతీతంగా, తన చిన్న అహంకార వృత్తానికి ఆవల ఉన్న దాన్ని నమ్రతతో, సద్భావనతో అంగీకరిస్తూ, అణుకువతో గ్రహిస్తూ ఉన్న వ్యక్తికి తన పని పూర్తి అయిపోతూనే ఉంటుంది. దానిని గూర్చి ఊహించనైనా ఊహించడు. ఏదో అరుదుగా గమనించడమో లేక సాక్షీభూతంగా ఉండటమో ఉంటుంది. అదే పార్థివ జీవనంలో, మన అస్తిత్వానికి చెందిన అద్భుతాలుగా చెప్పుకొనే వాటినన్నింటిని నెరవేర్చేస్తుంది.. తనను ఇక్కడ అప్పగించేసుకోవాలి. ఉన్నత శాసనం ప్రకారంగా పనిచేసే దైవసంభూత వివేకాన్ని తెలుసుకోగల సద్భావనను కల్గి ఉండాలి.

దాన్నంతా మనం ఎఱుగగలం, కృతజ్ఞతాపూర్వకమైన ఒకే ఒక మాటకు మించి మరేం తెలుపవలసిన అవసరం లేదు.

('పరాత్పరం'లో ప్రచురితమైన శ్రీమాత మోనాసర్కార్‌తో జరిపిన సంభాషణనుండి)

నిజమైన గొప్పతనం, నిజమైన అధికృత అన్నది కారుణ్యంలోనూ, సద్భావనలోనూ ఉన్నది.

CWM - 16:21

సింపుల్‌గా ఉండటం, సద్భావనతో సరళంగా ఉండటం సాధ్యమైనంత, చేయగల్గినంత ఉత్తమంగా, శ్రేష్టమైన పద్ధతిలో చేయగల్గడం చాలా మంచిది. ఏదీ చాలా దూరం వరకూ కల్పన చేయకుండా కేవలం వికాసం కోసం, ప్రకాశంకోసం, సత్సంకల్పంతో కూడుకున్న ఒకానొక శాంతికోసం ఆకాంక్షిస్తూ, నీవు ఏది చేయాలో, నీవెలా అవ్వాలో దానిని, ఏది ఈ ప్రపంచంలో సర్వాన్ని ఎఱిగి ఉన్నదో దాన్నే నిర్ణయించనివ్వు. ఎవరైతే దేనిని దీర్ఘంగా, పెద్దగా పట్టించుకోకుండా సింపుల్‌గా ఉంటాడో అతడు పూర్ణసంతోషి!

CWM - 6:248

దృక్పథాల తోరణం

(ఏ భావన గాని, ఆదర్శంగాని అనన్యంగా చరించదు. మనలో సద్భావన జనించినప్పుడు అది దాంతో మరిన్ని మంచి లక్షణాలని పెంపొందింపజేస్తుంది. అప్పుడా లక్షణాలు ఒకదాంతో ఒకటి సహకరించుకుంటూ నిండుగా సమిష్టిగా ప్రఫుల్లమవుతాయి.)

కరుణ, దయ

ముందుగా మనసులో స్ఫురించేది... ఉదాహరణకి మనకి ఫలానా అనుభవం కలుగుతుంది. శాంతి అనుభవమవుతుంది. నైశ్చల్యం, లేదా సంపూర్ణమైన దయ, సదవగాహన, కరుణ వీటిలో ఏదైనా అనుభవమవుతుంది అనుకుందాం. అది జరగనప్పుడు చైతన్యాన్ని ఆ చలనాలలోఏదో ఒకటి ఆక్రమిస్తుంది. అప్పుడు మనకి ఏమనిపిస్తుం దంటే... అది ఆ క్షణం సహజంగానే అనిపించొచ్చు గాని తదనంతరం కాస్త విచిత్రంగా అనిపిస్తుంది. ప్రతి చోట, ప్రతి ఒక్కరిలో, అసలు వాతావరణంలోనే, ఇంకా చైతన్యం తగినంత విశాలమైనది అయితే, పుడమి మొత్తం మీద అలాంటి శాంతి, కరుణ, దయ వ్యాపించి వున్న అనుభూతి కలుగుతుంది. అప్పుడు మనస్ఫూర్తిగా - "ఈ విశ్వం కరుణాపూర్ణం" అని ఆ అనుభవాన్ని వర్ణించగలము.

CWM - 6:362

ఇక మనని మనం బాహ్య ప్రపంచంలోకి విక్షేపించుకున్నప్పుడు, లోకంలోని దైన్యంతో సంపర్కం కలిగించుకున్నప్పుడు, మన బంధుమిత్రులు దు:ఖంలో మునిగి ఉన్నప్పుడు, ఏవైనా కష్టాలు ఎదురైనప్పుడు, అప్పుడు ఈ సమస్త చైతన్యము ఉద్ధరిచబడాలని, ఆ పరిపూర్ణతను చేరుకోవాలని కోరుకుంటాము. ఆ పరిపూర్ణత అభివ్యక్తం కావాలని, లోకాన్ని ఇంత దు:ఖభరితంగా మార్చిన అజ్ఞానం సమున్నత జ్ఞానంగా మారిపోవాలని కోరుకుంటాము. ఈ దురేచ్ఛ ఉద్దీప్యమై దయగా మారిపోవాలని కోరుకుంటాము. అప్పుడు మనకి వీలైనంత మేరకు,

అవగాహనకి సాధ్యమైనంత మేరకు, హృదయపూర్వకంగా ఆ విధంగా అభిలషిస్తాము. ఆ అభిలాష గాఢమైన ప్రార్థన రూపాన్ని దాల్చవచ్చు. అప్పుడు ఏమని అడుగుతాము? మనకన్నా ఎరిగినది, మనకన్నా చేతన కలది, మనకన్నా ఘనమైనది, బలమైనది అయిన దాన్ని, అలాంటి మార్పును ప్రసాదించమని కోరుకుంటాము. ఆ ప్రార్థనలు ఎంత అద్భుతంగా ఉంటాయో కదా?

CWM - 5:163

వేసటలేని సద్భావన, విమల దృష్టి కలిగి, సమగ్రమైన అవగాహన కలిగి, వ్యక్తిగత ప్రతిచర్యలు లేని సద్భావనే దైవాన్ని ప్రేమించడానికి, లోకంలో ఆయన్ను సేవించడానికి అత్యుత్తమమైన మార్గం.

CWM - 14:187

మానవ ప్రాణికంలో కోపతాపాలు స్వాభావికంగా ఉంటాయన్నది, సులభంగా పోవన్న మాట నిజమే. కాని అవన్నీ మారాలన్న సంకల్పం ఉండడం, అవన్నీ తొలగిపోవాలన్న స్పష్టమైన అవగాహన ఉండటం చాలా ముఖ్యం. ఆ సంకల్పం, అవగాహన ఉన్నట్లయితే ఎప్పుడో అప్పుడు అవి తొలగిపోతాయి. ఇక్కడ మనకి అతి ముఖ్యమైన ఆసరా లోనున్న చైతన్యవ్యక్తి ఎదగడం. అది జరిగినప్పుడు అందరిపట్ల దయతో, సహనంతో, సద్భావనతో ప్రవర్తించడానికి వీలవుతుంది. అప్పుడిక అన్నిటినీ అహంకారం దృష్టితోను, దాని కష్టసుఖాల, ఇష్టాఇష్టాల దృష్టినుండి చూడడం మానేస్తాము. ఇక రెండవ ఆసరా బాహ్య విషయాలకి తొణకని స్థిరమైన అంతరంగ శాంతి, ఆ శాంతితో పాటు నిశ్చలమైన విశాలత అనుభవమవుతుంది. అందులో అందరినీ ఆత్మ స్వరూపులుగా చూడగలుగుతాము. జీవులందరినీ జగజ్జనని బిడ్డలుగా చూస్తాము. అందరిలోను కొలువున్న ఆ జగజ్జననిని దర్శిస్తాము. ఆ దిశగా మీ సాధన పురోగమిస్తుంది. అంతరాత్మికవృద్ధి వల్ల, ఆధ్యాత్మిక చైతన్యం వల్ల ఇవన్నీ సంక్రమిస్తాయి. అప్పుడిక బాహ్య విషయాలు మనని కలతపరచలేవు.

CWSA - 275

మానవ సంబంధాలలో తరచు కొన్ని సామాన్యమైన మానవ బలహీనతలు బయటపడతాయి. ఇవన్నీ ప్రాణికంలో కలిగే స్పర్థలు, ఇక్కట్లు, ఘర్షణలూను. వాటినుండి విముక్తులు కావాలంటే మేము ఎప్పుడూ ఇచ్చే సలహానే పాటించాలి - అందరినీ దయతో, జగజ్జనని బిడ్డలుగా దర్శించాలి. ఎవరితోను ఏ ప్రత్యేకమైన సంబంధమూ పెట్టుకోకుండా, ఎవరి నుండి కూడా ఏమీ ఆశించకుండా ఉండాలి. అన్నిటిపట్ల, అందరిపట్ల సమబుద్ధి కలిగి ఉండాలని యోగం నిర్దేశిస్తుంది.

CWSA - 32:185

ఎప్పుడూ దయతో మసలుకో. పదునైన విమర్శలకు పాల్పడకు. ఎందులోను దుష్టత్వాన్ని చూడకు. అన్నిటా దైవకటాక్ష కరుణాభరిత ప్రభావం తప్ప మరేమీ కనిపించకుండా ఉండేలా నిన్ను నీవు నియంత్రించుకో. అప్పుడు నీలోనే కాక నీ చుట్టూ కూడా నిశాంతమైన ఆహ్లాదంతో కూడిన వాతావరణం కనిపిస్తుంది. శాంతికారకమైన విశ్వాసం ఇంకా ఇంకా వ్యాపిస్తుంది. అప్పుడు నీకు సుఖసంతోషాలు అనుభవం కావడమే కాక నీ శారీరక రుగ్మతలు కూడా నెమ్మదిగా మాయమవుతాయి.

(ది మదర్: పుష్పాల ఆధ్యాత్మిక విశిష్టత, భా.1, పుట 826)

దాతృత్వం - సమత్వం

సంతోషితమైన హృదయంలోనుండి, నిశ్చలమైన ఆత్మలోనుండి సమున్నతమైన దయ ఉద్భవిస్తుంది. అంతశ్శాంతిని సాధించిన వాడు ఎక్కడికి వెళ్ళినా విమల విమోచన స్ఫూర్తిని వ్యాపింపజేస్తాడు. సుఖశాంతులను వెలయింపజేస్తాడు. దైన్యంతో సతమతమయ్యే మానవాళికి అన్నిటికన్నా ముఖ్యంగా కావలసినది ఇదే కదా?

నిజమే. కొందరి ఆలోచనలన్నీ ప్రేమ పూర్ణమై ఉంటాయి. వారు నలు దిశలా ప్రేమని ప్రసరిస్తారు. అలాంటి వ్యక్తుల ఉనికే దయాపూర్ణమైనది. అది శుద్ధ వాస్తవమైన దయ. వారు ఒక్క మాటగాని, చేష్టగాని చెయ్యకున్నా సరే రోగుల రోగాలు నయమవుతాయి. దీనులు

ఊరట చెందుతారు. అజ్ఞానులకి జ్ఞానం ప్రాప్తిస్తుంది. దుష్టుల దౌష్ట్యం శమించబడుతుంది. బాధితులకి ఉపశమనం కలుగుతుంది. ప్రేమ స్వరూపులైన ఇలాంటి వ్యక్తులు అందరికీ తమని తాము అంకితం చేసుకుంటారు. అందరికీ సేవకులుగా మసలుకుంటారు. మహోన్నతమైన దయకి సజీవ ప్రతీకలుగా నిలుస్తారు.

CWM - 2:99-106

తనను ఎరిగిన భక్తుడిలో మాత్రమేగాక దైవం అందరిలోను కొలువుంటాడు. అయితే మసుగులో ఆచ్ఛాదితమై ఉంటాడు. అలా అందరిలో ఆచ్ఛాదితమై ఉన్న దైవాన్ని మేల్కొలిపే ప్రయత్నంలో మనం సహాయపడుతూ పోయామంటే భూమి మీద ఆయన సామ్రాజ్యస్థాపనకి దోహదం చేసినవారము అవుతాము. నిజమే, బాహ్యమైన పోరాటం కూడా అవసరమే. అయితే అది కాంతి వ్యాప్తికి, సౌభ్రాతృత్వపు పాలనకి అడ్డుపడే శక్తులకి వ్యతిరేకంగా, సంస్థలకి వ్యతిరేకంగా చేసే పోరాటం కావాలి. అది అవిశ్వాసపరులన్న పేరుతో మనుషుల మీద చేసే పోరాటం కాకూడదు. ఆ పోరాటంలో సద్భావన ఉండాలి, జ్ఞానం ఉండాలి, దృఢసంకల్పం ఉండాలి, అజ్ఞానుల పట్ల దయ కలిగి ఉండాలి, పతితుల పట్ల ప్రేమ కలిగి ఉండాలి.

CWSA - 1:587

మారని దయామయ స్థితిలో ఉండటం, దాన్నే జీవన నియమంగా స్వీకరించడం, దేనికీ చెదరకుండా ఉండడం, ఎవరినీ ఇబ్బంది పెట్టకుండా ఉండడం, వీలైనంత వరకు ఇతరులకి బాధ కలుగజేయకుండా ఉండడం.

CWM - 2:107

వక్రబుద్ధి, అపరిపూర్ణతల మీద, ముక్తమైన నేత్రం అనవసరంగా పెద్ద పట్టుబట్టదు. కాని అన్నింటినీ ఒక సంపూర్ణప్రేమతో, దయార్ద్ర హృదయంతో మేధోపరంగా పూర్తి అవగాహనతో తత్వత: సంపూర్ణ సమతుల్యతతో చూడగలుగుతుంది. చివరగా, దైవత్వం వైపు కొనసాగాలనే దైవేచ్ఛ శక్తుల పెనుగులాటకు సంబంధించిన ఊర్ధ్వం వైపు తపనను అది చూస్తుంది. చివరకు ప్రకాశమయ వివేకం, జ్ఞానం, ప్రచండశక్తి, బలం, సామర్థ్యం, ధైర్యం, సాహసం, ప్రేమకు సంబంధించిన ప్రశంసార్హమైన మంచితనం, ఆవేశం, వైభవం, ఆత్మార్పణ, అన్నింటినీ మించిన మంచి గుణం, ఉదాత్తకర్మ, ఆకట్టుకొనే సౌందర్యం, సామరస్యం, సుకుమారమైన, దైవోచితమైన సృష్టికి సంబంధించిన వాటి శిఖరాల వైపు నిమ్నప్రకృతి స్థాయిల నుండి వాటి వాటి గాఢతలన్నింటిలో ఉద్ధరించబడిన శక్తి, గుణం, దివ్యత్వపు జ్వలించు అగ్నికీలలను, అంతరాత్మ, మనసు, జీవితాల ఆరోహణాత్మక మహనీయతలను, సమస్త ఉన్నత అభివ్యక్తులను అది గౌరవిస్తుంది, ఆహ్వానిస్తుంది, ప్రోత్సహిస్తుంది. గొప్ప విభూతిలో మానవునిలో ఉదయిస్తున్న భగవత్తత్వాన్ని అధ్యాత్మ దర్శిస్తుంది, గుర్తుపడుతుంది.


CWSA - 19:373

మన సాక్షాత్కారపు ప్రథమ నైతిక ఫలితాలు, ఒక సార్వత్రిక దాతృత్వం, ఒక విశాల, సహనశీలమైన ప్రేమ, సమస్తపు సుఖసంతోషాలకైన ఒక స్థిర ఆనందకర ప్రేరణ. మనం తారతమ్యాల నెంచం, వ్యక్తుల యెడల పక్షపాతం చూపించం. వ్యవసాయదారుని గుడిసెను అవమానించం, లేక రాజుల దర్బారులలో మోకరిల్లం. రాచభవనంకు వ్యతిరేకంగా ఛీత్కారం చేయం అలాగే, గుడిసె యెడల పక్షపాతం చూపించం. మనకివన్నీ సమమే. కడజాతి వాని స్పర్శ, బ్రాహ్మణునిచే చిలకరించబడిన పవిత్రజల స్పర్శ ఒకలాగే ఉంటాయి మనకు - ఎందుకనంటే భగవంతుడు, భగవంతుడినెలా కలుషితం చేస్తాడు? ప్రతి మానవ లేక సజీవ దేహం మనకు, సర్వోన్నతుని దేవాలయం, ఆవాసస్థానం. మనకు ఏదీ అయోగ్యమైనది కాదు,

హేయమైనది కాదు. అయినప్పటికీ ప్రతిదీ బాగా పవిత్రమైనది, అత్యంత ప్రియమైనది, లేక అనుల్లంఘనీయమైనదీ కాదు. ఎందుకనంటే అది మన దివ్యసఖుని, దివ్యతోటి ఆటగాని గృహం. ఎందుకంటే ప్రేమికుడు, ప్రియతమునికన్న భిన్నమైన వాడు కాదు, అది జగత్తు. (అంటే గమిస్తూ ఉండేది - అను) స్థాణువు కాదు. మార్పు చేయగల లేక చెందగల ఒక వస్తువు, అది మారాలి కూడా. అందుచేత దానియందు మనకు ప్రగాఢ ప్రేమ వుండాలి, అదొక కాళ్ళబంధం అనే భావం ఉండకూడదు. మన శత్రువు కరవాలం మనకు భయం కలిగించలేదు. ఎందుకనంటే శత్రుత్వం అనేది ప్రభువు ఒక క్రీడ. మరణం, జీవితం అనేవి, ఆతని ఆటలలో ఒకటైన దాగుడుమూతలాట. భగవంతుడు భగవంతుడినెలా వధిస్తాడు? మన దృష్టి ప్రగాఢమైనకొద్దీ, లోలోతుకు చూడగలిగిన కొద్దీ, కరవాలపు స్పర్శ మనకు ఆతని ప్రేమ ముద్దుగా అన్పిస్తుంది, ప్రియుని పెదవులనుండి అందిన స్పర్శగా అన్పిస్తుంది. ఒకటేమో చురుక్కుమనిపించే, భయంకలిగించేదైతే, మరొకటి మృదువుగా, వలపు కల్గించేదిగా ఉంటుంది. భేదమల్లా దాని తీరులోనే ఉంటుంది. ఎందుకనంటే మనం, విద్వేషానికి సంబంధించిన వికృత, అసత్య ముసుగును తొలగించి, పైకి శత్రుత్వం, కీడు గెలుపుగా కన్పించేదానిలో ప్రేమ, మంచితనాల నిజమైన గెలుపును చూచాం. ఉన్నత జ్ఞాన హృదయం, దృష్టి దివ్య ప్రేరణచే తన గమనంలో పరమేశ్వరుని విధానాన్ని కనుగొన్నాం.

CWSA - 17:411-412

సంఘటనలలో వ్యక్తుల విషయంలో గూడా, సమతుల్యత, దృక్పథంలోనూ, వైఖరిలోనూ పూర్తి మార్పును తీసుకొస్తుంది. సమ మనస్సు, చిత్తవృత్తి, పెరుగుతుండే దాతృత్వానికి వ్యక్తులు, భావాలు, దృక్పథాలు, చేష్టలు, అన్నింటినీ ఆంతరికంగా సహించగలిగే తత్వాన్ని తీసుకురావడం ప్రథమ ఫలితం. ఎందుకనంటే, భగవంతుడు సమస్త జీవులలోనూ ఉన్నాడనీ, ప్రతిదీ తన స్వభావాన్ననుసరించి తన ప్రస్తుత రూపధారణననుసరించి ప్రవర్తిస్తున్నదనీ చూచాం. ఒక సద్భావాత్మక



దాతృత్వం

సరళం, మధురం, సర్వుల అవసరాల యెడల సావధానత. సమ ఆనందం ఉన్నప్పుడు, ఇది ఒక సానుభూత్యాత్మక అవగాహనగా ప్రగాఢమౌతుంది. చివరకు అది ఒక సమ సార్వత్రిక ప్రేమగా ప్రగాఢమౌతుంది. అదివరకే నిర్దేశించబడిన నడక మార్గంలో అడ్డుగా నిలబడేందుకు ఒత్తిడి చేయబడిన క్రియాశక్తులకు వ్యతిరేకంగా, ఆధ్యాత్మిక సంకల్పించే నిర్దేశించబడిన జీవితావసరాన్నుసరించి లేక అదే అవసరం, కార్యంగల ఇతర తీర్పుకు వ్యతిరేకంగా ఈ భావం, దృక్పథం చర్యను స్థిరంగా ముందుకు తీసుకుపోవడాన్ని, లేక ఒక బలమైన బాహ్య లేక ఆంతరిక నిరోధం, వ్యతిరేకత, ఆంతరిక వైఖరికి సంబంధించిన వివిధ బాంధవ్యాలు, లేక భిన్న సూత్రీకరణలను ఇవేవి అడ్డుకోనవసరం లేదు.

CWSA - 14:727

తక్కువ తెలిసిన వారికి చెడుచేసే వారికి, వారు చేసే తప్పునుండి బయటపడేందుకు బోధించడం బాధపడే వాళ్లను అనునయించడం, సరిగా అర్థం చేసుకొన్న దాతృత్వపు వ్యాపకాలు ఇవన్నీ.

CWM 2:100



సౌభ్రాతృత్వం

ఒక సమాజంలోని ఒక ప్రత్యేక పరిస్థితులలో నీవు జన్మించావు. కొన్ని విషయాలలో తప్ప, ఆ పరిస్థితులు నీకు సహజంగానే ఉంటాయి. వాటి మధ్యనే నీవు పుట్టి, పెరిగావు కనుక అవి నీకు సహజంగానే తోస్తుంది. కొంతకాలం తర్వాత 'ఆధ్యాత్మిక ఆకాంక్ష' నిన్ను తట్టిలేపితే, అంతా సవ్యంగా జరుగుతున్న దానిలోనూ ఏదో లోపం కనిపిస్తూనే ఉంటుంది. పెంచి పోషించిన వారి ఆకాంక్షలు కూడా నీకు వింతగానే తోస్తాయి! అంతా నీకు వ్యతిరేకంగా ఉన్నట్లే తోస్తుంది. నీ భావాలతో ఏకీభవించే వారి అన్వేషణలో నీవు తల్లిదండ్రులను అన్నదమ్ములను, చివరకు నీ కుటుంబాన్ని కూడా వదలడానికి సిద్ధపడతావు. చివరకు అనుకోకుండా నీ భావాలతో ఏకీభవించే వారిని కలుసుకుంటావు. వారితో సోదరభావం పెంచుకుంటావు. అదే 'కుటుంబ సంబంధం' అయిపోతుంది. ఈ సాన్నిహిత్యానికి కారణం మీ భావాలూ, జీవిత గమ్యాలు ఒకటి కావటమే! అంతర్గత సారూప్యం, భావ సామరస్యం మీలో ఉండటం మన ఈ విషయంపై మీరు ఇంకా చర్చించుకోవలసిన ఆగత్యం ఉండదు.

CWM - 4:259

నీ పొరుగువాడు నీకు పొరుగున ఉన్నవాడని ప్రేమించవు. వారు, నీవూ ఒకే ఆత్మస్వరూపులే అనుకుంటే ఈ తేడాలు ఉండవు కదా! దూరం, పరిసరాలు అనేవి కేవలం భౌతిక, శారీరక భావనలే గదా! హృదయం దానికి అతీతం. ఇక సహోదరత్వం అనేది రక్తసంబంధమై ఉంటుంది. దేశ, కాల పరిస్థితులపైననూ, మత విశ్వాసాలపైననూ అది ఆధారపడి ఉంటుంది. ఇక ఆత్మకు ఈ అవసరం ఏమి ఉంటుంది?

దివ్యత్వానికి సమీపంలో ఉంటేనూ, శారీరక మానసిక భావనలను విశ్వసమైక్యత వైపు మళ్ళించ గలిగితేనూ, నిరాసక్తమైన, నిగూఢమైన, అప్రతిహతమైన ప్రేమ సాధ్యపడుతుంది.

CWM - 10:347

పరిష్కారం తర్కానికి అందే విషయం కాదు. ఇది ఆత్మకు, ఆధ్యాత్మిక భావనకు సంబంధించింది. అంతరంగంలో జనించే ఇట్టి భావన పరిపూర్ణ మానవ వ్యవస్థకు తగిన పద్ధతి. హేతువాదానికి అందని మహోన్నత ఆధ్యాత్మిక తేజం. అది మానవ ప్రకృతికి సంబంధించిన ప్రాణిక శక్తులను శాసించగలదు. వ్యతిరేక దృక్పథాన్ని సానుకూల దృక్పథంగా మార్చగలదు. స్వలాభాన్ని సామరస్య భావంగా మార్చగలదు. ఒక నిగూఢమైన సౌభ్రాతృత్వము, అన్వేషణాశీలమైన ప్రేమ వ్యవస్థ మాత్రమే పరిపూర్ణ సాంఘిక పరిణామానికి పునాదులు. వీటికి ఏవీ సాటిరావు.

ప్రాణిక సహజాతాలు కాని, హేతువాదం కాని దీనిని సమీపించలేవు. వితండవాదం, వ్యతిరేక ధోరణులు దీనిని విచ్ఛిన్నం చేయలేవు. పరస్పర వైరుధ్య భావాలతో నిండిన ప్రాకృతిక హృదయంలో ఇది జనించదు. కేవలం ఆత్మలోనే ఇది వేళ్ళూనగలదు. వ్యక్తి నిగూఢ సత్యశీలత మాత్రమే దీనికి పునాది. ఇట్టి 'సౌభ్రాతృత్వం' ప్రాణిక భావన కాదు. మానసికమైన అనుబంధమూ కాదు. ఇదొక మన్నికైన ప్రశాంత చలనశీలత. ఆధ్యాత్మికమైన ఈ సహోదరత్వం అంతర్గతంలో నుండి ఉద్భవించేదే.

దానివలననే 'అహం' అంతర్ధానం అవుతుంది. హృదయంలో ఉన్న దైవత్వం ప్రతివారిలో ఉన్న దైవత్వాన్ని గుర్తిస్తుంది. మానవ జాతి సమతను ఇది గుర్తిస్తుంది. వ్యక్తి జీవితం పరిపూర్ణం అవుతుంది. విశ్వప్రేమ జనిస్తుంది. వ్యక్తి ప్రేమ విశ్వప్రేమగా విస్తృతమౌతుంది. విశ్వమానవ కళ్యాణం సహజంగా సంభవిస్తుంది.

CWSA - 25:220



సమ్మిళిత సామరస్యము : ఇది 'దివ్యచేతన' కార్యక్రమము. కేవలం దానికి మాత్రమే ఇది సాధ్యపడుతుంది.

కృతజ్ఞత, ఉదారత, సామరస్యం

ఇంకా, అన్ని కదలికలలో, బహుశా అత్యధికంగా ఆనందం ఇచ్చేది, అహంకారం కళంకం లేని ఒక ఆనందం - ఆకస్మికమైన కృతజ్ఞత. ఇది చాలా ప్రత్యేకమైనది. ఇది ప్రేమ కాదు. స్వీయ అర్పణ కాదు. ఇది చాలా పరిపూర్ణమైన ఆనందం. చాలా పరిపూర్ణమైనది. వేరే వాటికి భిన్నంగా చాలా ప్రత్యేకంగా ఉంటుంది. మీరు ఎదగడంలో సహాయపడుతుంది. చాలా ఉత్సాహవంతమైనది. మానవ చైతన్య పరిధిలో ఉన్న అన్ని కదలికలలో ఇది ఖచ్చితంగా మిమ్మల్ని మీ అహంనుండి బయటపడేలా చేస్తుంది. మీరు స్వచ్ఛమైన కృతజ్ఞతని చేరిన మరుక్షణం ప్రేమకున్న సహజ లక్షణం దీనికి ఉందని గ్రహిస్తారు. అన్నిదిశలా వ్యాప్తి చెందింది. అంతిమంగా, కృతజ్ఞత మనకి ఎంతో అవసరమైన ప్రేమకున్న మరో వర్ణంగా కనిపిస్తుంది.

మదర్స్ ఎజెండా : ***4***

కొన్నిసార్లు, ఒక ఉదారమైన చర్యను చూసినప్పుడు, అసాధారణమైనది విన్నప్పుడు, వీరత్వం లేదా ఉదారత లేదా ఆత్మ గొప్పతనం చూసినప్పుడు, ప్రత్యేక ప్రతిభ చూపే వ్యక్తిని లేదా అసాధారణమైన నటుణ్ణి కలిసినప్పుడు ఒక రకమైన ఉత్సాహం లేదా ప్రశంస లేదా కృతజ్ఞత అకస్మాత్తుగా అస్తిత్వంలో మేల్కొంటుంది. ఒక స్థితికి తలుపు తెరుచుకుంటుంది. అది చేతన కొత్త స్థితి. ఇంతకుముందు ఎవరికీ తెలియని ఒక కాంతి, వెచ్చదనం, ఆనందం. అదికూడా మార్గదర్శకత్వాన్ని అందుకునే ఒక మార్గం. ఎన్నో వేల మార్గాలు ఉన్నాయి. కేవలం మేల్కొని చూడటానికి ప్రయత్నించాలి.

CWM - 8:405

నాకు సాధారణమైన వ్యక్తులు తెలుసు. ఏదైనా, అరుదుగా చదువుకున్న వారు, సాధారణమైన బుద్ధి కలవారు. అయినా కూడా ఈ కృతజ్ఞతా సామర్థ్యం కలిగి ఉన్నవారు. ఇది తనకి తాను ఇచ్చుకుంటూ, అర్థం చేసుకుంటూ కృతజ్ఞతతో ఉంటుంది.

CWM - 7:418



ఔదార్యత

బేరమాడకుండా తనను తానిచ్చివేసుకొంటుంది, ఇచ్చి వేసుకొంటూనే ఉంటుంది.

మనం అనుకునే విధంగా :

దయనీయమైన చిన్న అహంనుండి బయటపడేలా చేసే సామర్థ్యం ఉత్సాహానికి ఉంటుంది. అది ఔదార్యమైన కృతజ్ఞత, చిన్న అహం నుండి ధన్యవాదాలు తెలుపడానికి కృతజ్ఞతకు ఉన్న ఔదార్యం ఎంతగానో ప్రయత్నిస్తుంది. ఈ రెండే ఎంతో శక్తివంతమైన మీటలలాగా చైత్యపురుషతో దివ్య సంబంధంలోనికి ప్రవేశించడానికి పనిచేస్తాయి. ఇది చైత్యపురుషనికి అనుసంధానంగా పనిచేస్తుంది. ఖచ్చితమైనది.

CWM - 7:418-419

మీరు ఈ అంతర్గత సూత్రాన్ని వినడం అలవాటు చేసుకున్నప్పుడు, మీరు దానిని పాటిస్తూ, అనుసరిస్తూ, మీ జీవితానికి మార్గనిర్దేశం చేయడానికి మరింత ఎక్కువగా ప్రయత్నించినపుడు మీరు మీ చుట్టూ సత్యం-శాంతి వాతావరణాన్ని, పరిస్థితుల రూపాలపై సహజంగా స్పందించే సామరస్యాన్ని సృష్టిస్తారు. అంటే మీరు నివసించే వాతావరణం అన్న మాట. మీరు ఏ న్యాయం, సత్యం, సామరస్యం, కరుణ, అవగాహన,

పరిపూర్ణ సుహృద్భావంతో ఉంటారో, ఈ అంతర్గత వైఖరి పూర్తి నిజాయితీతో, బాహ్యపరిస్థితులపై మరింతగా స్పందిస్తుంది. అది తప్పనిసరిగా జీవితంలోని కష్టాలను తగ్గిస్తుంది అని కాదు కానీ ఈ ఇబ్బందులకు కొత్త అర్థాన్నిస్తుంది. వాటిని ఎదుర్కోవడానికి మీకు కొత్త బలం, కొత్త జ్ఞానం ఇస్తుంది. అయితే మనిషి, తన ప్రేరణలను అనుసరిస్తూ, తన కోరికలను పాటిస్తూ, ధర్మాధర్మ విచక్షణకి సమయం లేకుండా, సందేహాస్పదంగా జీవించినప్పుడు, తన జీవితం ఇతరులపై చూపే ప్రభావాన్ని చూసుకోకుండా ఉండి అతను తనకోసం వికారమైన, స్వార్థపూరితమైన, సంఘర్షణలతో కూడిన చెడు సంకల్ప వాతావరణం సృష్టించుకుంటాడు. ఇది తప్పనిసరిగా అతని చేతనపై మరింత ఎక్కువగా పనిచేస్తుంది. జీవితాన్ని చేదుమయం చేస్తుంది. చివరికి శాశ్వతమైన హింసగా మారుస్తుంది.

CWM - 3:279

మనలో ప్రతి ఒక్కరూ ఈ ప్రపంచానికి ఉదాహరణగా ఉండటం చాలా అవసరం. ఎందుకంటే, శాశ్వత సత్యాలతో చేసే అంతర్గత లావాదేవీలు రుగ్మతను సామరస్యంగా, బాధను శాంతిగా ఎలా మారుస్తుంది అన్నది మనుషులకు చూపించాలి. విముక్తి వైపు నడిపించే మార్గాన్ని అనుసరించమని మేము వారిని ప్రేరేపిస్తాము.

CWM - 2:109

మనస్సు, అంతరాత్మల, సామరస్య సౌందర్యాలు, ఆలోచనలు, అనుభూతుల సామరస్య సౌందర్యాలు, ప్రతి బాహ్యచర్య, చలనాలలోని సామరస్య సౌందర్యాలు, జీవితమూ, పరిసరాల సామరస్య సౌందర్యాలను మహాలక్ష్మి గట్టిగా కోరుతుంది. ఎక్కడైతే ప్రేమ, సౌందర్యాలు లేవో, పుట్టడానికిష్టపడవో అచటికి ఆమె రాదు.

CWSA - 31:21

(శ్రీ అరవిందులు, శ్రీమాత పుట. 31)



కృతజ్ఞత

మూసివేసిన అన్ని తలుపులు తెరిచి, కాపాడే దయ ప్రవేశించడానికి అనుమతించేది మీరే.

ఇది వింతగా ఉంది, కాదా? బాహ్యంగా ఏ తేడా లేదు. సరిగ్గా అదే సద్భావన, అదే ఆకాంక్ష, మంచి చేయాలనే అదే కోరిక కలిగి ఉండవచ్చు. కానీ ఎవరికైతే చిరునవ్వుతో కూడిన విశ్వాసం ఉంటుందో, అది దక్కుతుందా దక్కదా అని వారిని వారు అడగరు, ఎవరిని ప్రశ్నించరు. దైవం సమాధానం ఇస్తుందా లేదా ఈ ప్రశ్న తలెత్తదు. అది అర్థం

చేసుకున్న విషయం... "నాకు కావాల్సింది నాకు ఇవ్వబడుతుంది. నేను ప్రార్థిస్తే నాకు సమాధానం వస్తుంది. కష్టంలో ఉండి సహాయం కోరితే, సహాయం వస్తుంది. అది రావడమే కాదు, అది అన్నింటినీ నిర్వహిస్తుంది." నమ్మకం అన్నది ఆకస్మికంగా, దాపరికం లేకుండా ప్రశ్నించకుండా ఉంటుంది, అది అన్నిటికంటే మెరుగ్గా పనిచేస్తుంది. ఫలితాలు అద్భుతంగా ఉంటాయి. బుద్ధిలోని వైరుధ్యాలు సందేహాలతోనే ప్రతిదీ పాడుచేస్తారు : "ఓహ్, అది అసాధ్యం! నేను దానిని ఎన్నటికీ నిర్వహించలేను. ఒకవేళ ఇది తీవ్రతరం అయి నేను కోరుకోని విధంగా నేనుంటే పరిస్థితి ఇంకా దారుణంగా మారుతుంది. నేను మరింత క్రిందకి జారిపోతూ ఉంటే ఒకవేళ, ఒకవేళ, ఒకవేళ, ఒకవేళ..." ఎవరైనా కష్టాల్లో ఉన్నప్పుడు ఈ రకమైన భావన వస్తుంది. అలా తనకి, స్వీకరించాలనుకుంటున్న శక్తికి మధ్య ఒక గోడను నిర్మిస్తారు. కానీ, చైత్యపురుష ఏ అనుమానం లేకుండా, వాదన లేకుండా, ఏ వైరుధ్యం లేకుండా చాలా అద్భుతంగా ఈ నమ్మకం కలిగి ఉంటుంది. అది అలా ఉన్నప్పుడు, అక్కడ సమాధానం రాని ప్రార్థన అంటూ ఉండదు, నెరవేరని ఏ ఆశయం ఉండదు.

CWM - 6:404

నిశ్శబ్దంగా, మౌనంగా ఉండటం నేర్చుకోవాలి. మీకు ఏదైనా సమస్య ఉన్నప్పుడు, ఉన్న అవకాశాలు, అన్ని పరిణామాలు, సాధ్యమయ్యే అన్ని పనులు చేయాలా చేయకూడదా అని మీ బుర్రలో ఆలోచించడానికి బదులుగా మీరు ఒక సద్భావన-ఆకాంక్షతో నిశ్శబ్దంగా ఉంటే, వీలైతే సద్భావన కోసం ఒక అవసరం ఉంటే పరిష్కారం చాలా త్వరగా వస్తుంది. మీరు మౌనంగా ఉన్నందున మీరు దానిని వినగలుగుతారు.

శ్రీమాత



మన అస్తిత్వ ప్రతిక్షణం, ప్రతి కదలిక, తాను శాశ్వతునికి ఒక అవిచ్ఛిన్న అంకిత భావంగల ఆత్మార్పణ చేసుకొంటానని తీర్మానించుకోవాలి. అత్యంత మహత్తమమైన, అత్యంత అసామాన్యమైన, ఉదాత్తమమైన దానికంటె తక్కువగా గాకుండా, అత్యంత అల్పతమమైనది, అత్యంత సాధారణమైనది, చిల్లర పని వరకూ గల సమస్త కర్మలనూ, పవిత్ర కర్మలుగా నిర్వహించాలి. మన వ్యక్తీకరించబడిన స్వభావం, మన అహం కన్న మహనీయమైనది, మన ఆవల ఉన్న దివ్యమైన దేనికో అంకితమైన మన బాహ్యాభ్యంతర ఏకైక చేతనలో మనం నివసించాలి. మనం దానిని ఎవరికి సమర్పించామో, దానికి బహుమతి ఏదో మనం పట్టించుకోవద్దు. సమస్త జీవులలోని దివ్య పురుషునికి మనం దానిని సమర్పిస్తున్నామనే ఎరుక ఆ చర్యలో తప్పక ఉండాలి.

శ్రీఅరవిందులు



శ్రీ అరవిందుల కారుణ్యం

అగణనీయం, ప్రతి విషయంలోనూ ఎప్పుడూ ఉంటుంది,
ప్రభావం చూపుతుంటుంది.

NSR

Vol. 51, No. 11
November 2021

Date of Publication
1st November 2021

Registered: PY/41/2021-23

AKHILA - Akhila Bharata Patrika (Telugu)

Registered with the Registrar of Newspapers for India: No. 23593/72 (monthly)

Matter shall reveal the Spirit's face. — Sri Aurobindo



Flower on the Cover:
Goodwill
Modest in appearance, does not make a show but is always ready to be useful.
(Significance and explanation of the flower given by the Mother)

Botanical name: *Lobularia maritima*
Common name: *Sweet Alison, Sweet alyssum*

Owner: Sri Aurobindo Society
Printer: Swadhin Chatterjee for Sri Aurobindo Ashram press
Publisher: Pradeep Narang for Sri Aurobindo Society
Published from: Society House, 11 Saint Martin Street, Puducherry - 605001
Printed from: Sri Aurobindo Ashram Press,
No. 38, Goubert Avenue, Puducherry - 605 001, India
Editor: K. V. Rao

Single copy Rs. 30 **Annual Subscription Rs. 200 (in India)**

A Monthly Published by
SRI AUROBINDO SOCIETY-605001



అఖిల

అఖిల భారత పత్రిక

డిసెంబర్ 2021

కర్మధర్మం

సంచిక అనువాదకులు


విషయ సూచిక

సంపాదకీయ సూచన :

భారతీయ చింతన అత్యంత ఆకర్షణీయ పార్శ్వాలలో ఒకటి కర్మధర్మం. జీవితానికి సంబంధించిన వివరించనలవిగాని అనేక వైరుధ్యాలను వివరించడానికుద్దేశించబడినప్పటికీ, శ్రీఅరవిందులు, మదర్ వివేకంలో కర్మధర్మపు లోతైన, సూక్ష్మతర పార్శ్వములను మనం కనుగొంటాం. కర్మధర్మపు విధానాల అపరిష్కృత చిక్కుముడి విప్పి పరిష్కరించారు. దాని లోతైన ప్రయోజనాన్ని, ఆధ్యాత్మిక విశిష్టతను మన పరిణామంలో అవి ఆక్రమించే స్థానాన్ని వారు చూపించారు. కర్మ కేవలం న్యాయానికి సంబంధించిన ఒక యాంత్రిక ధర్మం కాదు, కాని మన అంతరాత్మలు ఉద్దేశించే దారుల వెంట మన యెదుగుదలకు సహాయం చేయడానికి పనిచేస్తున్న ఒక ప్రజ్ఞానం.

అనువాదం - కె.వి. రావు

9849929254



తెరచాటు అనిర్వచనీయుని కాలరహిత ఇచ్ఛను కదలించు
ఒక మాంత్రిక మీట ఆకస్మికముగా పట్టువడె
ఒక ప్రార్థన, ఒక మహత్కార్యం, ఒక శ్రేష్ఠభావన
మనిషి బలాన్ని విశ్వాతీత క్రియాశక్తికి అనుసంధించగలదు.
అపుడు, మహిమ సామాన్యనీమమగు
ఒక ప్రబల కార్యం విషయ గతిని మార్చు
ఒక యేకాకి భావం సర్వశక్తివంతమ్మగు

కర్మధర్మమంటే ఏమిటి?

కర్మ అంటే ఏమిటి

కార్యనిర్వహణలో పెట్టబడిన ఆలోచన, భాషణం, అనుభూతి, చర్య - అన్నీ మనం కర్మ అనేదానిలో ఉన్నాయి. స్వభావాన్ని యేదో ఒక దిశలోనికి అభివృద్ధి చేయడానికి ఇవి సహాయపడతాయి. స్వభావము దాని చర్యలూ, ప్రతిచర్యలూ, బాహ్యంలోనూ, అంతరంగంలోనూ తమ పర్యవసానాలను పుట్టిస్తాయి. త్వరితంగాగాని ఆలస్యంగా గాని తన మీదకే తిరిగివచ్చే, చలనాలను సామాన్య క్రియాశక్తుల మొత్తంలో అవి సృజిస్తాయి, ఇతరులపై పనిచేస్తాయి కూడా. బయటకు వ్యక్తం చేయని ఆలోచనలు కూడా క్రియాశక్తులుగా బయటకుపోయి తమ ప్రభావాలను చూపుతాయి. సంభాషణలో గాని, పనిలోగాని వ్యక్తం చేసినపుడు మాత్రమే ఆలోచన లేక సంకల్పాలకు ప్రభావం ఉంటుందని అనుకోవడం పొరపాటు. పలుకని ఆలోచన, బహిర్గతం చేయబడని సంకల్పాలు గూడా చురుకైన శక్తులే, అవి వాటికే స్వంతమైన కంపనలను, ప్రతిచర్యలను పుట్టించగలవు.

CWSA28:520

సమస్త బంధనాలు యేకమైపోయే ఆ ఉన్నతతర ఆధ్యాత్మిక చేతనలోనికి, కర్మక్షేత్రమైన సాధారణ మానవచేతన నుండి బయటపడిపోనంత వరకు, కర్మప్రభావాల బంధనం మిగిలే ఉంటుంది. శాంతికి సంబంధించినంతవరకు, దైవం మీద పూర్తిగా ఆధారపడడం ద్వారా, దైవేచ్ఛకు పూర్తిగా సమర్పితంగావడం ద్వారా దానిని పొందవచ్చు.

CWSA.28:520

జీవితంలో అనేక విషయాలు తమంతట తాము మన దగ్గరకొస్తాయి. దానిని దైవమే పంపించినదనే భావనతో దేనినీ స్వీకరించగూడదు. సక్రమ లేక అపక్రమ ఎంపిక దాని పర్యవసానాన్నది చూపిస్తుంది.

CWSA.28:521

.... కర్మ కేవలం ఒక యంత్రాంగమే. ఐహిక సృష్టి ప్రాథమిక కారణం కాదది - కాలేదు. ఎందుకనంటే, అంతరాత్మ సృష్టిలోనికి ప్రవేశించి నపుడు దానికి కర్మలేదు.

CWSA.28:537

బాహ్యరూపాన్ని కూడా చేతనావంతం చేసి దివ్యకేంద్రం చుట్టూ వ్యవస్థీకరించితే తప్ప అది కూడా కరిగిపోతుంది. కాని యధార్థమానసికం,

యధార్థ ప్రాణికం, యధార్థ సూక్ష్మ భౌతికం సైతం కొనసాగుతాయి. భువిపై అదివరకు జీవించిన జీవితపు సమస్త ముద్రలను నిలిపి ఉంచుకొనేదదే, అది కర్మగొలుసును తయారుచేస్తుంది.

CWSA.15:123-124

కర్మ ఒక కఠిన యంత్రాంగం కాదు

భారతీయులు విధిని కర్మ అంటారు. మన కర్మల ద్వారా మనమే మన విధి. కాని మనచే సృజించబడిన కర్మ మనల్ని బంధిస్తుంది. ఎందుకనంటే మనం దేనిని విత్తుతామో దానినే మనం ఈ జన్మలో గాని, తదుపరి జన్మలోగాని పొందుతాం. వర్తమానంలో గతానికి సంబంధించిన విధిననుభవిస్తూనే భవిష్యత్తుకు క్రొత్త విధిని ఇంకా సృజించుకొంటున్నాం. అది మన సంకల్పానికి, కర్మకు ఒక అర్థాన్ని స్తుంది. ఐరోపీయ విమర్శకులు, తప్పుగా నమ్మే ఒక కఠిన నిర్వీర్యం చేసే, అంతా దైవ నిర్ణయమనే భావన కాదు. కాని ఇంకో విషయం, మన సంకల్పమూ, చర్య తరచుగా గత కర్మను సైతం ప్రభావం చూపకుండా చేయగలదు లేక సవరించగలదు. కేవలం ఉత్కటకర్మ, అని పిలువబడే కొన్ని కర్మలు మాత్రమే సవరణకు లోనుగావు. ఇక్కడ కూడా ఆధ్యాత్మిక చేతనను, జీవితాన్ని సాధించుకోగలిగితే, అది కర్మను నాశనం చేస్తుంది లేక కర్మను నాశనం చేయగల శక్తినిస్తుంది. ఎందుకనంటే, అది సృజించిన దానిని క్రొత్తగా సృజించడానికి, కొన్ని పరిస్థితులలో అది అనుగ్రహించిన దానిని నాశనం చేయగల, జగత్సంబంధమైన లేక విశ్వాతీత ఇచ్ఛాదైవంతో యేకత్వంలోనికి మనం ప్రవేశిస్తాం. సంకుచిత స్థిర విధానాలు అదృశ్యమౌతాయి. మరింత నమ్యమైన స్వేచ్ఛ, వైశాల్యత లభిస్తుంది. కనుక కర్మ లేక జ్యోతిశ్శాస్త్రం, ఒక కఠిన, యెన్నటికి మార్పు చెందని విధిని నిర్దేశించలేవు.

CWSA.28:517

కర్మ అర్థం

సమస్త సృష్టి ప్రధానంగా ఒక విశ్వజనీన మహాశక్తి కార్యవిధానం అనేది, కర్మకు గల అర్థం. అదొక ప్రక్రియ, ఒక చర్య, ఆ చర్య వల్ల వస్తువుల నిర్మాణం - ఇంకా ముందుకు పోవడానికి నిర్మాణం కోసం ఇప్పుడున్న దాన్ని ధ్వంసం చేయడం కూడా - అదంతా ఒక అవిచ్ఛిన్న గొలుసు. ఆ గొలుసులోని ప్రతి కొక్కెం గతానికి సంబంధించిన అసంఖ్యాక కొక్కేలతో

ప్రతి కొక్కెంతో విడగొట్టలేని విధంగా బంధింపబడి ఉంది. ఆ సకలం స్థిరమైన సంబంధాలతో శాసించబడుతోంది. స్థిరమైన కార్యకారణ సంబంధం కలిగి ఉంది. వర్తమానంలోని కర్మ గత కర్మ ఫలితం, అలాగే భవిష్యత్ కర్మ వర్తమాన కర్మ ఫలితం అవ్వబోతోంది. సమస్త కారణమూ శక్తి ఒక కార్యనిర్వహణయే. అలాగే సమస్త కార్యం కూడా శక్తి ఒక కార్యనిర్వహణయే. మన సమస్త సృష్టి మనలో ఉన్నదానిని బయటకు తీసుకురావడం, దానితోనే మనం చేయబడ్డాం, కారణం రూపంలో యేది బయటకు పంపబడిందో అది ఫలితం రూపంలో మనకు తిరిగివచ్చేటట్లు చేయడం శక్తి స్వభావం గనుక అది మనకు ప్రాప్తిస్తుంది. ఇది సార్వత్రిక ధర్మం. ప్రపంచంలో యేదీగూడా, ప్రపంచ అస్తిత్వమే, మన ప్రపంచంలోనిదే గనుక దాని పాలనాధికారం నుండి తప్పించుకొనలేవు. కర్మ సిద్ధాంతపు తాత్విక సత్యత అది. అది కూడా భౌతిక విజ్ఞానశాస్త్రం అభివృద్ధి చేసిన, చూచే విధానం ప్రకారం చూచిన సత్యత.

CWSA.13:331-32

అదృష్టం

మనం అదృష్టం అని పిలిచే ఒక చాలా పెద్ద అంశం నిజంగా మన జీవితంలో ఉంది. అది ఫలితం కోసం చేసే ప్రయత్నాన్ని భగ్నం చేస్తుంది లేక ప్రయత్నం లేకుండా గాని లేక అతి అధమశక్తికి గాని కానుకల నిస్తుంది. విధి ఈ చాంచల్యాలకు రహస్యకారణం - లేక కారణాలకు, ఎందుకనంటే అదృష్టపు మూలాలు నానా విధాలు - నిస్సందేహంగా దాగిన గతంలో సాక్షికంగా చూడగలం. గత జన్మలో మనం మరచి పోయిన పుణ్యాకర్మకు ఒక ఫలం అదృష్టమనీ, దురదృష్టం ఒక పాపం లేక నేర ఫలితం అనే తేలికపాటి పరిష్కారాన్ని ఆమోదించడం కష్టం. పుణ్యావంతుడిక్కడ బాధ పడుతుండటం, చూచినట్లైతే, పుణ్యావంతునికి దృష్టాంతంగా నిలిచిన ఇతడు గత జన్మలో దుష్టుడై ఉన్నందున, ఒక నూతన జన్మ ద్వారా దృష్టాంతంగా చూపదగిన మార్పు తరువాత కూడా ఆతడు అప్పుడు చేసిన పాపాలకు (జరిమానా చెల్లిస్తున్నాడనీ) లేక ఒక దుష్టుడు విజయం సాధిస్తున్నపుడు, అతడు అతని గత జన్మలో ఒక సాధుపుంగవుడై ఉండి, అకస్మాత్తుగా తప్పుడు మలుపు తిరిగినప్పటికీ, ఆతని గత జన్మ సంబంధ పుణ్యానికి నగదు రూపేణా ఇంకా అందుకొంటూనే ఉన్నాడనేది తేలికగా నమ్మశక్యంగాని విషయం. జన్మకు, జన్మకు మధ్య ఇటువంటి సంపూర్ణ మార్పు, తరచుగా జరుగకపోయినా,

సాధ్యమే. కాని నూతన వ్యతిరేకమూర్తిత్వంపై, గతానికి సంబంధించిన కానుకల లేక శిక్షల భారం వేయడమనేది, ప్రయోజనం లేని, పూర్తిగా యాంత్రిక పద్ధతిగా కన్పిస్తుంది. ఇది, ఇటువంటివే అనేక ఇబ్బందులు తలెత్తుతాయి. పరస్పరాశ్రయతకు సంబంధించిన చాలా తేలికపాటి తర్కం, అది చెప్పుకొనేటంత బలమైనదేమీ కాదు. జీవితంలో ప్రకృతిలో జరిగే అన్యాయానికి పరిహారంగా కర్మఫలం అనే భావన, ఆ సిద్ధాంతానికి ఒక పేలవమైన ఆధారం అవుతుంది. ఎందుకనంటే, జగద్ధర్మపు అర్థంగా ఒక డొల్లయైన ఉపరితల మానవ సంవేదనను ముందుకు తీసుకొస్తుంది. అది బలహీనమైన సమర్థనం. కర్మధర్మానికి ఇతరమైన, బలమైన పునాది ఉండితీరాలి.

జగత్తు మేధస్సుకు సంబంధించిన, విశాలతర, స్వేచ్ఛతర, మరింతగా సర్వతోముఖమైన విధానాలలోనికి మన మానవ మనసు సృజించిన ఒక పరిమాణాన్ని బలవంతాన చొప్పించడం వల్ల చాలా తరచుగా ఇచట తప్పిదం చోటుచేసుకొంటుంది. కర్మధర్మ చర్యకు ఆపాదించబడిన ప్రకృతిచే సృజింపబడిన అనేక విలువలలో రెండింటిని ఎన్నుకొన్నాం. అవి నైతిక మంచి, చెడులు, పాప, పుణ్యాలు, ప్రాణిక - భౌతిక మంచి, చెడులు, బాహ్యాసుఖం, బాధపడడం, బాహ్య అదృష్ట దురదృష్టాలు. వాటి మధ్య ఒక సామ్యం ఉండి తీరాలని భావించడం జరిగింది. ఒకటి మరొక దాని పారితోషికం గాని, లేక శిక్ష గాని తప్పక అయి ఉంటుందని భావించడం జరిగింది. ప్రకృతికి సంబంధించిన రహస్య న్యాయంలో అది స్వీకరించే అంతిమతీర్పును బట్టి అది ఉంటుంది. మన రంగాలలోని ఒక సామాన్య ప్రాణిక - భౌతిక కోరిక దృక్పథం నుండి ఈ సర్దుబాటు చేయబడిందని స్పష్టమౌతుంది. ఎందుకనంటే, మన ప్రాణిక అస్తిత్వం నిమ్నభాగం అధికంగా కోరుకొనేది సుఖాన్ని, అదృష్టాన్ని, అది అధికంగా ద్వేషించేది, భయపడేది దురదృష్టానికి, బాధపడడానికి, దాని ఆసక్తులను అణచడానికి, మంచి చేయడం వైపు, చెడుచేయడాన్నుండి తనను తాను కష్టపెట్టుకొనడాన్నుండి, నిగ్రహంతో ఉండేందుకు, రాజీకుదిర్చేందుకు, ఈ కఠోరమైన స్వీయ ఒత్తిడి వల్ల కలిగే కష్టాన్ని పరిహరించే ఒక జగద్ధర్మాన్ని నిలిపేందుకు అది ముందుకు సాగుతుంది. శిక్ష అనే భయంతో అది తన కష్టమైన ఆత్మ-విస్మృతి (అంటే తనను గురించి తానాలోచించకుండా ఉండే -అను) మార్గానికి కట్టుపడి

ఉండేటట్లు చేసి దానికి సహాయపడుతుంది. మంచి మార్గాన్ననుసరించడానికి చెడు మార్గాన్ని విడువడానికి యథార్థమైన నైతిక జీవికి, కానుకలు, శిక్షలు ఇచ్చే ఒక వ్యవస్థతో అవసరం ఉండదు. పుణ్యమే, పుణ్యానికి కానుక, తన స్వభావ ధర్మాన్నుండి పతనమే, బాధలో లభించే శిక్షను కొనితెస్తుంది. ఇది నిజమైన నైతిక ప్రమాణం, తద్విరుద్ధంగా కానుకల, శిక్ష ఒక వ్యవస్థ మంచికి సంబంధించిన నైతిక విలువలను, వెంటనే క్షుద్రం చేస్తుంది. పుణ్యాన్ని, స్వార్థం క్రింద మార్చివేస్తుంది, స్వీయ ఆసక్తిని వ్యాపార వ్యవహారం చేస్తుంది. చెడు చేయని సరైన ఉద్దేశ్యం స్థానంలో ఒక నీచమైన ఉద్దేశ్యాన్ని నిలుపుతుంది. సమాజానికి అపకారం కలిగించే పనులు చేయకుండా నిగ్రహించుకొనేందుకు, దానికి సహాయపడే పనులను చేయ ప్రోత్సహించేందుకు ఒక సాంఘిక నియతిగా కానుక, శిక్ష అనే నియమాన్ని మానవులు నిలిపారు. కాని ఈ మానవ పరికరాన్ని జగత్ప్రకృతికి సంబంధించిన ఒక సామాన్య ధర్మంగా లేక పురుషోత్తముని శాసనంగా, లేక సృష్టి సర్వోన్నత ధర్మంగా నిలబెట్టడం అనేదానికి ఉన్న విలువ సందేహాస్పదమైనది. విశాలమైన, అధిక సంక్లిష్టమైన జగత్ ప్రకృతి కార్యాలపై, లేక సర్వోన్నత, వివేకం, సర్వోన్నత శుభంకు సంబంధించిన చర్యపై, చాలని, సంకుచిత పరిమాణాలను విధించడం అనేది, మానవ పసితనపు చేష్ట అవుతుంది. ఈ సర్వోన్నత వివేకం, శుభాలు, మనలో అతి నిదానంగా, మన ఆంతరిక అస్తిత్వం ద్వారా, ప్రలోభపెట్టే, మన బాహ్య ప్రాణిక స్వభావంపై ఒత్తిడి ద్వారాగాకుండా, పనిచేస్తున్న ఒక ఆధ్యాత్మిక శక్తి ద్వారా మనలను తన వైపుకు ఆకర్షిస్తుంది. బహు పార్శ్వముల, సంక్లిష్ట అనుభవం వల్ల ఏవైనా కర్మధర్మం లేక కర్మకు తిరిగి రావడం, ఊర్ధ్వాన్ని బయటకు తీసుకురావడం అనే పరిణామం ద్వారా అంతరాత్మ సాగుతుంటే, ఆ అనుభవంలోనికి అది తనను తాను తగినదానిగా చేసుకొంటే, అదికూడా సంక్లిష్టమౌతుంది, తేలికపాటి, అత్యల్ప కూర్పుకాలేదు లేక అద్దాని పతనంలో ఏకపక్షమూ, కఠినమూ కాక సంక్లిష్టమైనదౌతుంది.

CWSA21-22:843-44

కర్మధర్మపు నాలుగు స్తంభాలు

అలా అయినప్పటికి కర్మసిద్ధాంతంలో అవసరమైన తప్పనిసరియైన కీలకాంశాలు కొన్ని ఉన్నాయి. మొదట, మానసిక, నైతిక ప్రపంచంలో, భౌతిక విశ్వంలోలాగా గందరగోళస్థితి, యాదృచ్ఛికతకు సంబంధించిన కాకతాళీయ

నియమం లేక కేవల సంభవత అస్థిరత్వం లేదు అనే ఈ సుస్థిరక్షేత్రంపై నా భద్రమైన అడుగు పెట్టగలను అనే ఆత్మవిశ్వాసం కలిగింది. దాని సంకల్పాన్ని చట్టం (లేక ఆచారం-అను) ద్వారా, స్థిర సంబంధం ద్వారా, సుస్థిర పరంపర ద్వారా, రూఢి చేసుకొనగల, కార్యకారణత్వాల సంబంధాల ద్వారా ఆశ్వాసమిచ్చే ఒక క్రమబద్ధ ఉర్జం పనిచేస్తోంది. ఇంకా ధృవం అవ్వాలంటే, సర్వవ్యాపకమైన ఒక మానసిక ధర్మం ఉంది, సర్వవ్యాపకమైన ఒక నైతిక ధర్మం ఉంది, అదే ఒక గొప్ప ఆస్తి, ప్రపంచాల యుక్తమైన క్షేత్రాలలో నేను వెదజల్లేది. నేను దేనిని విత్తుతానో దానిని తప్పకుండా తిరిగి పొందుతాను. అదే, జగత్తుకు సంబంధించిన, సమతుల్యతకు సంబంధించిన దివ్య ప్రభుత్వానికి ఒక హామీ. ధర్మానికి సంబంధించిన మార్పుకంగీకరించని సంస్కారరహిత నేలపై జీవితాన్ని సానబట్టడమేగాకుండా, అరాచకాన్ని తొలగించడం ద్వారా, ఒక మహనీయ స్వేచ్ఛకు మార్గాన్ని కూడా తెరుస్తుంది. ఈ ఉర్జమే సర్వమూ అయితే, అపుడు నేను అనుల్లంఘనీయమైన ఒక దివ్య క్రియాశక్తి సృష్టిని మాత్రమే అవుతాను, నా చర్యలన్నీ, నా సంభూతులన్నీ ఒక నిర్దేశ్యకతకు సంబంధించిన గొలుసు అవుతాయి. ఆ నిర్దేశ్యతపై నాకు నిజమైన నియంత్రణ ఉండదు, లేక దానిపై ఆధిపత్యం వహించే అవకాశమూ ఉండదు. ప్రతిదీ పూర్వమే నిర్ధారితమై ఉన్నదనే దాని ఆ దృక్పథం పర్యవసింపజేస్తుంది. ఫలితం నా బుద్ధిని సంతృప్తి పరుచవచ్చు. కాని నా ఆత్మ గొప్ప దనానికదెంతో విధ్వంసకారి అవుతుంది. నేను కర్మకు కీలుబొమ్మను, బానిసను అవుతాను. నాకు నా మనుగడకు నేను ప్రభువునని ఎన్నడూ కలగనలేను. కాని ఇక్కడ కర్మ సిద్ధాంతపు రెండవ దశ వస్తుంది. సమస్త బాంధవ్యాలను పుట్టించేది భావన అనేది ఆ దశ. సమస్తము భావ ప్రకటన, విస్తరణ, సర్వాణి విజ్ఞాన విజృంభితాణి. అయినపుడు నేను సంకల్పం చేత, భావనా నేను, గా అయి ఉన్న దాని రూపాన్ని అభివృద్ధి చేసి, ప్రస్తుతం నా ఆకారంలో ఉన్న సమతుల్యతలో వ్యక్తమైన దానికంటే యేదో మహనీయ భావన సామరస్యతకు చేరగలను. ఒక ఉదాత్తమైన విస్తారతకై నేను ఆకాంక్షించగలను. అయినప్పటికీ భావన దానికదిగానే ఇంకా ఉంది. తన అప్రయత్న శక్తి తప్ప దానికి మరే ఆధారం లేదు, దానినేదీ పుట్టించడం లేదు, జ్ఞాత లేదు, పురుషుడు, ప్రభువు లేరు. విశ్వజనీన భావనకు నేనొక రూపాన్ని మాత్రమే. నా ఆత్మ, నా అంతరాత్మలకు స్వతంత్ర అస్తిత్వం లేక

ఆరంభం లేకపోయి ఉండవచ్చు. విశ్వ ఉర్జపు మార్గాలలో అభివృద్ధి చెందుతున్న కొనసాగుతున్న ఒక అంతరాత్మననే, నా సృష్టికి సంబంధించిన సమస్తపు బీజం నాలో ఉన్నదనుకొనే మూడవ దశకూడా ఉన్నది. నేనిప్పటికేదిగా అయ్యానో అది, అంతరాత్మ గత భావన, కర్మచేత దాని బాహ్య ఆంతరిక కర్మచేత నన్ను నేను తయారుచేసుకొన్నాను. నేనేంకాబోతున్నానో, దానిని ప్రస్తుతం, భవిష్యత్ భావనచేత, కర్మచేత నాకుగా నన్ను తయారు చేసుకోగలను. భావన, దాని కర్మ, వాటి మూలం స్వేచ్ఛామయ ఆధ్యాత్మలో ఉండి ఉండవచ్చు, అనుభవం ద్వారా, ఆత్మావిష్కరణ ద్వారా నా ఆత్మ దగ్గరకు నేను చేరడం ద్వారా కర్మకు సంబంధించిన సమస్త బంధనంనుండి ఆవలి, ఆధ్యాత్మిక స్వేచ్ఛలోనికి నా స్థితిని లేవనెత్తగలను. అది చిట్టచివరి సర్వోన్నత ముక్తినందించగల మెట్టు. సంపూర్ణ కర్మ సిద్ధాంతపు నాలుగు స్తంభాలు ఇవి. అవి పరమాత్మ ప్రకృతి వ్యవహారాల నాలుగు సత్యాలు గూడా.

CWSA13:336-37

ఒక మహనీయ ధర్మం జోక్యం చేసుకొననంత వరకు, చేసుకొననంత కాలం మన భౌతిక అస్తిత్వాన్ని బంధించే భవిష్యత్తు, దానిని బంధించి ఉంచుతుంది. కర్మ మనలోని భౌతిక భాగానికి సంబంధించినది. తన అస్తిత్వ భౌతిక పర్యవసానం, కర్మ. కాని మన ఉపరితల స్వేచ్ఛామయ ప్రాణశక్తి వెనుక, ఒక స్వేచ్ఛామయ మనస్సు శక్తి ఉన్నది. దానికి మరొక ఊర్జం ఉన్నది. అది మరొక భవిష్యత్తును సృజించగలదు. ప్రప్రథమ ప్రణాళికను సవరించడానికి దానిని తీసుకొస్తుంది. అంతరాత్మ, ఆత్మ బహిర్గతమైనపుడు, మనం యెరుకగల ఆధ్యాత్మిక జీవులం అయినపుడు, ఆ మార్పు మన భౌతిక విధికి సంబంధించిన రేఖా చిత్రాన్ని రద్దు చేయగలదు లేక మొత్తంగా ఆ రేఖా చిత్రాన్ని తిరిగి రూపొందించవచ్చు. అపుడు కర్మ ఒక్కటే - లేక కనీసం ఏ యాంత్రిక కర్మధర్మాన్నైనా - పరిస్థితులను, పునర్జన్మ మొత్తం యంత్రాగాన్ని, మన భవిష్య పరిణామాన్ని నిర్ధారిస్తుందనే విషయాన్ని అంగీకరించలేం.

CWSA 21-22:841-43 — *- శ్రీ అరవిందులు*

కర్మ, సంకల్పం, పర్యవసానం

ప్రస్తుతం మనం ఒక ప్రత్యేక సంకల్పం, తక్షణ కార్యంపైనే, ఇవ్వబడిన నియమిత కాలంలో వచ్చే ఒక ప్రత్యేక ఫలితం పైనే స్థిరమైపోతున్నాం. కాని ఆ ప్రత్యేకమైనది దాని విలువను తాను కూడా భాగమై ఉన్న అఖిలం నుండి సంతరించుకొంటుంది. ఆ సమస్తం నుండే ఇది తరలివస్తుంది. దానిలోకే తరలిపోతుంది. మనమింకా ఇది మంచి పని లేదా అది చెడ్డపని, ఆ పనికి ఫలితమిది అంటూ 'కర్మ'కు చెందిన బాహ్య విషయాలపైన, ఫలితంపైన దృష్టిపెట్టి అక్కడే స్థిరమైపోతున్నాం. కాని అసలు ఫలితానుభవం అంతరాత్మ దాని ఆత్మాభివ్యక్తి వికాసం, దాని క్రియాశక్తి, దాని స్థాయి విస్తరణ, దాని అస్తిత్వంలోని ఆనందానికి చెందిన గ్రహణశీలత, స్వయంసృష్టి, దాని సృజనానందంగా ఉంది. తన స్వంతానికి చెందినదేకాక, ఇతరులలో ఉన్న అవే అంశాలతోను మహత్తరంగా ఐక్యమవ్వడమూ ఆ హర్షోల్లాసమూ ఒక్కటే. కర్మ, కర్మఫలం వాటి అర్థాన్ని వాటి విలువనుండి పొంది అంతరాత్మకి అందిస్తున్నాయి. వాటిని సోపానాలుగా చేసుకొని దాని ప్రకటిత స్వభావానికి చెందిన పరిపూర్ణత వైపుగా అది సాగుతుంది. ఎప్పుడైతే ఆ లక్ష్యం చేతికందుతుందో అపుడు ఇక మన కర్మ ఆగిపోనవసరం లేదు. ఎందుకంటే అది దాని విలువను నిలుపుకొంటుంది, ఆత్మత: మనమంతా ఒక్కరమై ఉన్న ఈ అన్యులందరికోసం ఒక గొప్ప సహాయక శక్తిగా ఉండగలదు. అనంతాన్ని, స్వతంత్రతను ఎఱిగి ఎదిగిన అంతరాత్మకు స్వంత విలువ ఉండబోదు అని చెప్పలేము; ఎందుకంటే నన్ను ఎవరు నా అనంతత్వం ఒక పూర్ణ విరామం, ఒక అంతం లేని విశ్రాంతి, ఒక అనంత విరమణ కాగలదని చెప్పి ఒప్పించగలరు? పైగా అనంతం ఆత్మాభివ్యక్తీకరణకు చిరంతనంగా సమర్థవంతమైనది అయ్యితీరాలి.

అంతరాత్మ జన్మలు ఒక ఎడతెగని ఆధ్యాత్మిక పరిణామ పరంపరలు. పరిణామం పూర్తి అయ్యినప్పుడు ఇది మంచిగా అవగతమవ్వవచ్చు, అవ్వాలి కూడా, ఎప్పుడైతే అజ్ఞానంతో కలిసి ఉన్న అంతరాత్మ తన స్వీయ జ్ఞానంలోకి మళ్ళిపోయిందో అప్పుడు మన జన్మపరంపర కూడా అంతమైపోవాలి. ఇలా మొదట ద్యోతకమవ్వవచ్చు. కాని ఇది ఆ అంశానికి ఒకవైపు మాత్రమే, చిరంతన నాటకానికి, క్రియాకలాపానికి, కర్మకు చెందిన ఒక దీర్ఘచర్య. ఆత్మపరంగా మనం ఒక చిరంతన చేతన, చిరంతన అస్తిత్వమే కాదు; దాని

ప్రవృత్తులు ఒక శాశ్వత అస్తిత్వ శక్తి, ఒక చిరంతన ఆనందం. ఈ సృష్టి ఆత్మకు ఒక సమస్యకాదు. ఒక వేదన కాదు, అవ్యయం, అంతహీన, అగాధ, అనిర్వచనీయ ప్రగాఢ పరిపూర్ణత్వంలో తాను ఉన్నప్పటికీ అది ప్రకటిత ఆనందం. అజ్ఞానంలో ఉన్న మనోవ్యాపారం అధికారం, శోధన వెంబడి పడి అలసిపోతూ నిక్షిప్తంగా ఉన్న ఆత్మశక్తిని కనుగొనలేదు. ఆ ఆత్మ ఆనందమయ క్రియ జరుపుతూ, సృష్టిని ఒక మహాకాంక్షగా లేదా వేదనగా చేస్తుంది; ఎందుకంటే సామర్థ్యం పరంగా పరిమితమై, ప్రాణం శరీరాల వల్ల ఇబ్బంది పడుతుంది, కాని ఇంకా దాని సామర్థ్యానికి మించి కాంక్షిస్తుంది ఎందుకంటే అది అభివృద్ధికి ఉపకరణం, ఒక ఆత్మాభివ్యక్తికి చెందిన బీజం, అది వికాసోన్ముఖమైన వేదనను, అవరోధ జనితమైన వేదనను, ఆనందానికి, దాని కార్యాచరణకు చెందిన కొరతలోని వాదనను కల్గి ఉంటుంది. కాని సంఘర్షణాశీలియైన స్వయం సృష్టికర్త, కార్యకర్త ఒక్కసారి గనుక తనలోని అనంతాత్మ రహస్య శక్తి చేతనలోకి ఎదిగితే ఈ మహాకాంక్ష, వేదన విముక్త జీవుని అపరిమేయ ఆనందంలోనికి, దాని విముక్త కార్యాచరణలోనికి తరలిపోతాయి.

CWSA13:355-56

కర్మ అన్నది కార్యాచరణలో ఆత్మసంకల్పమే, పర్యవసానం అన్నది సంకల్పం చేసే సృష్టి. జీవుని సంకల్పంలో ఏది ఉన్నదో అది తనకు తానుగా కర్మలోనూ, దాని పర్యవసానంలోనూ వ్యక్తపర్చుకొంటుంది. సంకల్పం మనస్సుకు పరిమితమైనప్పుడు కర్మ ఒక బంధంగానూ, ఒక పరిమితిగానూ, పర్యవసానం ఒక ప్రతిక్రియ లేదా ఒక విధింపుగా మారుతుంది. కాని జీవుని సంకల్పం ఆత్మలో అనంతమైనదిగా అయితే కర్మ, పర్యవసానాలు సృజనశీల ఆత్మకు చెందిన హర్షోల్లాసంగా, చిరంతన యంత్రవేత్త నిర్మాణంగా, చిరంతన కవి పదంగా, నాటకంగా, సనాతన సంగీత జ్ఞాని లయగతుల పొందికగా, సనాతన శిశువు ఆడుకునే ఆటగా అవుతుంది. ఈ స్వల్ప, బంధితమై, వేరుగా కనిపించే పరిణామం ఆత్మ తన స్వీయ అపరిమిత ఆనందంలో నుండి నిర్మించిన స్వేచ్ఛాయుత, స్వీయసృజనలో ఒక సోపానం మాత్రమే. మనము చేసే దానికంతటికీ అది వెనుకనున్నది. మనస్సు నుంచీ దానిని తప్పించి అస్తిత్వం, కార్యాచరణ ఎదుటకు మెల్లమెల్లగా తీసుకొని రావడమే ప్రకృతితో జీవాత్మ జరిపే ప్రస్తుత కేళి.

CWSA13:356-57 - శ్రీ అరవిందులు

కర్మ చేయుటకు, మన చేతన, సంకల్పం

కర్మాచరణలో మన సంకల్పం, చేతనల సంబంధంపైన కార్యానికి, ఫలితానికి సంబంధించి సూక్ష్మతర క్రమాలు ఆధారపడాలి; ఆ సంబంధమే దాని సర్వవిశిష్టతకు కీలుగా ఉండాలి. నిమ్న స్థాయి ఆనందానికి ఉద్దేశించబడిన విలువలు, భౌతిక, ప్రాణిక నిమ్న మానసిక సుఖం, దు:ఖం, వేదనల ద్వారా అనుమతింపబడ్డ నైతిక విలువల అనుసరణపై ఆధారపడటమన్నది మన సాధారణ చేతనా సంకల్పాలకు గట్టిగా విన్నవించుకొంటుంది. అది ఒక సహాయక శక్తి కంటే మించి ఉండదు. చివరికి మనలోని గొప్ప గొప్ప ఎత్తుల్లోకి ఎదుగుతున్నకొద్దీ దాని శక్తినది నష్టపోతుంది. అప్పుడు ఆ ఆధారపడటం పూర్తి చరమశక్తి లేదా మార్గనిర్దేశక కర్మ సూత్రంగా ఉండజాలదు. కర్మాచరణకు, ఫలితానికి గల సంకల్ప సంబంధం అతి సూక్ష్మ, స్వతంత్ర క్రమాలకు జోడింపబడాలి. కర్మసూత్రంలో విశ్వాత్మ మనిషితో తన నిమ్న విలువల స్థాయిలో మాత్రమే లావాదేవీ రూపంలో, మనిషి ప్రస్తుత ఆశయాలకు రాయితీరూపంలో వ్యవహరించాలి. మనిషి తనంతట తాను ఈ విలువలను ముందుపెడుతూ సుఖసంపదలను కోరతాడు, వాటికి వ్యతిరేకమైన వాటికి భయపడతాడు, తన సద్గుణాలను ప్రేమించడం కంటే స్వర్గాన్ని వాంఛిస్తాడు. పాపాన్ని చీదరించుకోవడం కంటే నరకానికి భయపడతాడు. ఇలా చేస్తున్న తరుణంలో లోకాదేశం అతనికి ఆ విధమైన అర్థాన్ని, వర్ణాన్ని ధరింపజేస్తుంది. అస్తిత్వ శక్తి సామాన్యంగా న్యాయ సంబంధిత తీర్పుకి సంబంధించిన ప్రమాణాలను నిలుపుతూ నిర్బంధాలను, అనుమతులను, బహుమతులను, జరిమానాలను, భయంకరమైన నరకబాధలను, స్వర్గసుఖాలను, పంచిపెట్టే శాసనకర్త, న్యాయమూర్తి కాదు. ఈ లోకంలో అతడు దైవం, మానవజాతిలో ఎదిగే అధిదేవత, ఆధ్యాత్మిక పరిణామానికి అధిపతి, ఏది ఏమైనా ఆ దేవత నిదానంగా సంతోషవిషాదాల సమ్మతులపై ఆధారపడటానికి అతీతంగా ఎదుగుతాడు. సంతోషం, వేదనలు మన ప్రాథమిక అస్తిత్వాన్ని యేలుతున్నాయి. ప్రాథమిక కొలమానంలో బాధ అన్నది వస్తుజాలానికి చెంది ప్రకృతి చేసే వ్యాపార ప్రకటన, దీనిని మనం తప్పించివేయాలి, వస్తుజాలంలో సుఖమనేది ఆమె వేసే గాలం, దానితో మనల్ని వాటిని ఆకర్షించేలా

ప్రలోభపెడుతుంది. ఈ సాధనాలు ప్రాథమికమైన ప్రాయోగిక పరీక్షలు; కాని నేను ఎదుగుతున్న కొద్దీ, వాటి సంకుచిత ఉపయోగాలను దాటుకొంటూ పోవాలి. ఉన్నత ప్రకృతిని అందుకొనే నిమిత్తం, నేను ఎడతెరిపి లేకుండా ప్రకృతి మౌలిక హెచ్చరికలను, ఎరలను నిర్లక్ష్యం చేయాలి. నేను కర్మకు చెందిన ఉచ్చతర ఆధ్యాత్మిక సూత్రాన్ని అభివృద్ధి పర్చితీరాలి.

మనంగనుక కార్యాచరణకు సంబంధించిన స్వీయమహదాశయాలను పరిగణనలోకి తీసుకొంటే అవే సాక్ష్యం కాగలదు. సత్యానుసరణ నాకు జరిమానాలను, బాధలను వర్తింపజేయచ్చు. నా దేశసేవ లేదా ప్రపంచ సేవ నానుండీ నా బాహ్యజీవన సౌఖ్యాలను, నా అదృష్టాన్నీ, లేదా దేహనాశనాన్ని కూడా కోరవచ్చు. నా సంకల్ప బలం హెచ్చవడం నా ఆత్మ ఔన్నత్యమన్నది వేదనా తీవ్రతల ద్వారా సుఖసంతోషాల నికరమైన పరిత్యాగంతోనే సాధ్యం కావచ్చు. నేను సత్యాన్ని అనుసరించాలి, నా జాతికి, నానుండి నా అంతరాత్మ డిమాండు చేసే సేవ నేను చేయ్యాలి; నా అంతర్గత శక్తిని, నా అంతర్గత ఔన్నత్యాన్ని పెంపొందించుకోవాలి, అసంగతమైన బహుమానాన్ని పొందడం, జరిమానానుంచి తప్పించుకుపోవడం లేదా నా శ్రమకు తగిన, ఖచ్చితమైన ఫలితాలకై బేరాలాడటం నేను చేయను. నా కార్యాచరణకు సంబంధించి ఏది నిజమో అనేక జన్మల్లోనూ సంక్రమిత నా కార్యాచరణ, ఆత్మోన్నతికి సంబంధించి అదే సరిసమానంగా నిజమైనదిగా ఉండితీరాలి. సంతోషం, దు:ఖం, అదృష్టం, దురదృష్టం అన్నవి ఈ జన్మలోనైనా లేదా రాబోయే జన్మలోనైనా ఎదురవ్వనీ, వాటితో నాకు పనిలేదు. నా పరిపూర్ణత్వం, నా జాతి శ్రేయస్సే, నాకు ప్రధానం. దానికి ఎలాంటి మూల్యం కట్టాల్సివచ్చినా, అది ఎంత బాధాకరమైనా, ఎంతటి మనోక్లేశానికి గురిచేసేదైనా సరే.

CWSA.13:373-74

కర్మకున్న క్రమాలు

కర్మసూత్రమంటే ఆచరణాత్మక న్యాయానికి సంబంధించి మనిషి భావనకు చెందిన భవిష్య జన్మల్లోకి ఒక పొడిగింపు కాదు, జీవితంలో ప్రస్తుత అన్యాయాన్ని సరిచేయడంకూడా కాదు. న్యాయమూ, న్యాయంగా చెప్పుకొనేదీ ప్రపంచశక్తికి చెందిన సమస్త క్రియా కలాపంలో ఉండి ఉండాలి; ప్రకృతి తన పరిణామ పరిధుల్లో నిష్కళంకమైనదిగా కనిపిస్తుంది. కాని మనిషి

జీవితంలోని ఎన్నో కారణాలను పరిగణనలోకి తీసుకోవాలి; ఇక్కడ చాలా శ్రేణులు, దశలు, స్థాయిలున్నాయి. మన అస్తిత్వానికి చెందిన ఉన్నత స్థితిలో విషయాలన్నీ పూర్తిగా ఒకే మాదిరిగా దిగువశ్రేణిలో ఉన్న వాటికి మల్లే ఉండవు. మొదటి సాధారణ కొలమానంలో కూడా నైతికానికి ఉద్దేశించబడిన ప్రమాణాలకు చెందినవే కాక వేరే అనేక కారణాలున్నాయి. ఒకవేళ గుణవంతుడైన మనిషి సఫలత, సంతోషాలతో బహూకరింపబడాలని దుష్టుడైన మనిషి ఒకానొకప్పుడు, ఒకానొక జన్మలో, ఈ భూమిపైనో లేదా స్వర్గంలోనో, లేదా నగరంలోనో, క్షోభతోనూ, వినాశనంతోనూ శిక్షింపబడాలన్నదే న్యాయమైతే, ఒక దిటవైన మనిషి తాను ఎంతో నేర్పుగా పెంపొందించుకొన్న బలానికి బహుమానాన్ని పొందాలి, బుద్ధిశాలి మేధోమథనానికి, నైపుణ్యానికి తగిన కానుకను పొందాలి, పరిశ్రమించే సంకల్పం కార్యక్షేత్రమైనా ప్రయాస, పనికి తగిన ఫలితం పొందడముంటుంది. కాని అది సరిగ్గా పనిచేయదు, నైతికంగా ఉండదు, నీతిసూత్రానికి అనుగుణంగా ఉండదు అని నీవంటావా? కాని కార్యాచరణానికి, సంకల్పానికి, ఫలితానికి సంబంధించి ఏది సరియైన కార్యసరళి? నేను ధార్మికుణ్ణి, నిజాయితీపరుణ్ణి కావచ్చు, మందమతిని, బలహీనుణ్ణి, అసమర్థుణ్ణి అయితే? నేను స్వార్థపరుణ్ణి, దుష్టుణ్ణే అయినా కానీ నాలో చటుక్కున రాజుకొనే అగ్గిలాంటి మేధస్సు అర్థం చేసుకోగల, మెదడు, సామాగ్రిని ఆసాంతం అనువర్తింపచేసుకోగల కౌశలం, శిఖరాగ్రంలో స్థిరం చేసుకోగల ధీరోదాత్తమైన స్థిరసంకల్పం ఉంటే; అప్పుడు నాలో ఒక అపరిపక్వత ఉంటే అది దాని ఫలితానికి గురిచేస్తుంది. సత్యం ఏమిటంటే శక్తికి చెందిన అనేక క్రమాలు, వాటి విడివిడి స్వాభావిక కార్యాచరణను ప్రకృతికి చెందిన లయపొందికల్లో వాటి సంబంధాలు సరైన విధంగా ఆవిష్కరించబడే మునుపే, చూడాలి. ఒకానొక సంక్లిష్ట అల్లికను మనం విప్పాల్సి ఉంది. మనమెప్పుడైతే అఖిలంలోని విడి భాగాలను, మూలకాలను, వాటి మధ్య సంబంధాలను గుత్తగా చూచి ఉంటామో అప్పుడు మాత్రమే కర్మకున్న క్రమాలను తెల్సుకోగలం.

CWSA.13:374-75

కర్మసూత్రానికి పునాది

మహాప్రకృతి ఊర్జాలకు అంతరాత్మకు సంబంధమంతా మహా పురుషచే అది ఉపయోగించబడే మహా ప్రకృతి కర్మ వ్యావహారిక సమర్థవంతమైన పునాది అంతరాత్మ గట్టిగా కోరుకునేదానిని బట్టి మహాప్రకృతి శక్తులకు సమ్మతినివ్వడం లేదా వినియోగించడం, అంతరాత్మ మీద దాని శక్తులు ప్రతిఫలించే విధం (ఛాయ) అనేవి మన జన్మల పురోభివృద్ధి అడుగులను నిర్ధారిస్తాయి. ఏ విధంగానంటే ఆ పురోభివృద్ధి ఇవ్వబడిన మార్గంలో వెళ్లాలా లేక సుదీర్ఘంగా ఎగుడుదిగుడుతోనా లేక ఎడతెగని చక్రబంధంలోనా అనేది. కర్మసూత్రపు మరొక విధమైన సవిస్తరమైన దృక్పథం ఉంది. అది కేవలం మన స్వకీయ ఆత్మవైపు మరలినదేకాకుండా, ఇతరుల వైపు కూడా మరలిన కేంద్రాన్ని కలిగినటు వంటిది. మనం పెట్టే మన సామర్థ్యశక్తుల లక్షణమూ, పర్యవసానంగా అవి మన మీదకు తిరిగిరావడం, వాటి ప్రతిచర్య (ప్రభావం) కూడా మనల్ని కేవలం అవి తగులుకోవడమే కాకుండా మన చుట్టూ ఉన్న సమస్తం మీద కూడా వాటి ప్రభావం ఉంటుంది. ఇతరుల మీద మనం గురిపెట్టి చేసే చర్యలను కూడా తప్పకుండా లెక్కలోకి తీసుకోవాలి. వాటి మీద మన ప్రభావం, అవి తిరిగి వెనక్కి వచ్చే దిశ, మన స్వకీయ జీవితం, అస్తిత్వం మీద వాటి ప్రతిఘాతపు పర్యవసానంగా పడే ప్రభావాన్ని కూడా గణించాలి. కాని ఇతరుల మీద మనం పెట్టే మన శక్తిసామర్థ్యాలు సర్వసాధారణ, భౌతిక, ప్రాణిక, నైతిక, మానసిక, ఆధ్యాత్మికతలతో కలగలసిన మన వర్తనంతో ఉంటుంది. మన నుంచి విసిరివేయబడిన ఒక భౌతికచర్య, ఒక ప్రాణిక ఒత్తిడి తనలో మానసిక లేదా నైతికాలతోపాటుగా భౌతిక, ప్రాణిక ఆధిపత్యశక్తినీ కలిగి ఉండి, తరచుగా పూర్తిగా మన ఎరుకతో కూడిన ఇచ్ఛకూ, జ్ఞానానికి మించిన అంశాలతో కూడుకున్నదే అయి ఉంటుంది. ఇంకా మనకూ, ఇతరులకూ దాని పర్యవసానాలు కావలసినంతగా లక్షణంలోను, ప్రమాణంలోను మనం భావించిన లేదా జరగబోయేది ముందే ఊహించిన దానికి భిన్నంగా ఉండటాన్ని మనం చూడటం జరుగుతుంది. మన లెక్క తప్పిపోతుంది. కారణం అది చాలా సంక్లిష్టం. అంతకంటే అది మననుంచి పనిచేసే విశ్వశక్తి. అందులో ఎరుకతో కూడిన మన ఇచ్ఛ జోక్యం చేసుకుంటుంది, కేవలం ఒక పనిముట్టులా. అసలైన మన ఆమోదం (ఒప్పుదల) అనేది మన అథోచేతన, అతీత చేతనల ఆధిపత్యశక్తి మహనీయమైన, రహస్యమైన అంతర్గత మంజూరు. తిరిగి వెనక్కి రావడమనేది కూడా, అవి దేనికి ప్రతినిధులైనా, అది ఆమెలో ఆమె మీద పనిచేసే ఆమె

మీద పనిచేసిన క్లిష్టమైన ఒకానొక పరస్పర సంబంధంతో నిర్ధారించబడిన అదే విశ్వశక్తి సంక్లిష్టత.

కాని చిట్టచివరి ఆవశ్యకమైన కర్మభావన మరొకటుంది. మన అంతరాత్మకూ, పరాత్పరునికీ లేదా సర్వపరమాత్మకూ మధ్య ఉన్న సంబంధంలోనిది. దాని మీదనే సమస్తమూ స్థాపించబడింది. దానివైపుకే సమస్తమూ ముందుకు కదులుతుంది. ప్రతి పదంలోను అన్నీ తప్పక దాని పరిష్కారానికే సమర్పించబడతాయి. మతాలు భావించినట్లుగా ఆ సంబంధం అంత తేలికైన విషయమేమీ కాదు. కారణం అది మొత్తం కర్మప్రక్రియలకు మూలాధారమైన చాలా బృహత్తరమైన ఆధ్యాత్మిక భావవకు తప్పక సమాధానం ఇవ్వవలసి ఉంటుంది. అక్కడ తప్పకుండా మన ప్రతి ఒక్క కార్యాచరణకూ ప్రాథమికమై, బహుశా అపార ప్రాధాన్యత కలిగిన విశ్వశక్తి వినియోగంలో ఒక సంబంధం ఉంటుంది. ఈ మూడు విషయాలు - మొదటిది, మహాప్రకృతిలోని అంతరాత్మ ఇచ్ఛ, అంతరాత్మ మీద, లోపల, దాని ద్వారా వెనక్కి దానివైపుకు మహాప్రకృతి చర్య; రెండవది, ఇతరుల మీద అంతరాత్మ చర్య, వారిచే సంక్లిష్టం చేయబడిన శక్తి చర్య వెనక్కి తిరిగి రావడం అనే వాటి మధ్య జరిగే ఎదురు చొరబాటుల ప్రభావం; మూడవది, తన స్వకీయ అత్యున్నత పరమాత్మ సర్వ పరమాత్మకూ, భగవంతునికీ గల సంబంధంతో జరిగే అంతరాత్మ చర్య ఉద్దేశం ఇవన్నీ కర్మవైఖరికి కారణభూతమవుతాయి.

CWSA.13:383-85

కర్మసూత్రం గురించి ప్రస్తుతం చెలామణిలో ఉన్న అభిప్రాయాలు

మొట్టమొదటగా చెప్పుకోవలసింది మనిషి భావనలూ, అతనిలోని నైతికశక్తి నిర్దేశనము, ఫలితము, దానిని తిరిగి వెనక్కి హక్కుగా కోరుకోవడము అనేవన్నీ అతని ప్రాణిక భావనలతో, హక్కుభుక్తాలతో చిక్కుముడిగా కలగలసిపోయి ఉంటాయి. తరువాత కూడా అవన్నీ పూర్తిగా సాధారణంగా, చాలా ఎక్కువగానే వాటిదన్నుకూ, ప్రోత్సాహకానికీ వాటి మీదే వాలి ఉంటాయి. మానవ నైతికత మొట్టమొదటగా అపరిమితమైన సంప్రదాయ నియమాల దానినీ, సంప్రదాయమైన, పరంపరాగతమైన ఆచరణమూ వీటిలో ఎక్కువగా పూర్తిగా సందేహాస్పదమైన నైతిక విలువలు కలిగిన వాటినీ పరిగణిస్తుంది. వాటికి విధివిహితమైన హక్కును మంజూరుచేసి, దానిని అపరిపక్వ జనసమూహం లోకి జారవిడుస్తుంది. లేదా దానిపై విధిస్తుంది. కాని, ఇంకా అది ఒక

సర్వసామాన్య, సమాన న్యాయ నిబంధనలో భాగంగా మాత్రమే, నైతిక ఆదర్శానికి అసలైన విషయంగానే. అది ప్రాణిక అస్తిత్వానికి అతని కోరికలనూ, ఆశలనూ, భయాలనూ మొరపెట్టు కొంటుంది. బహుమతుల మీద ఆశతో, శిక్షల భీతితో మనిషిని సత్ప్రవర్తనవైపుకు ఉసిగొల్పుతుంది. అతని తంత్రం (యుక్తి)లో వోటైన, తడబడుతూ ఉండే సామాజిక ఆచరణను అనుకరిస్తుంది; దానికోసం, మంచి లేదా చెడులతో కూడిన దాని ధర్మాన్నీ, నియమాన్నీ కనుగొంటూ, సమాజ క్రమపద్ధతి కోసం, దక్షతకోసం కనీసంగా అత్యుత్తమమైనవిగా లెక్కగట్టి ఊహించిన దానిని విధివిహితంగా (అనివార్యంగా) చేయాలని అభిలషిస్తుంది. దీనిని మనిషి ప్రాణిక అస్తిత్వం వ్యతిరేకించడం మూలంగా, దాని ఒప్పుదలకు లంచమివ్వడం, భయపెట్టడంతో పాటుగా ప్రభావితం చేయడం, విద్యగరపడం, నచ్చజెప్పడం జేస్తుంది. నైతికత మనిషికి అతని అపరిపూర్ణతకు తనకు తానుగా సర్దుకుపొమ్మంటూ చాలామటుకు మతవిశ్వాసంతో నైతికమే దానికది అత్యావశ్యకమైనదని చెప్తూ ఉంటుంది. అంతేకాకుండా వ్యక్తిగతంగా దానిని (నైతికతను) అనుసరించడం చాలా లాభదాయకమనీ (ఉపయోగకారకం), ఋజువర్తనమే చివరకు భద్రమైన విధానమనీ, సద్గుణం దీర్ఘకాలంలో అత్యంత మంచి ఫలితాలను కట్టబెడ్తుందనీ అంటూ ఉంటుంది. దానికి కారణం, ఈ ప్రపంచం ధర్మబద్ధమైనదని లేదా ఈ ప్రపంచం న్యాయమైన, నీతిమంతుడైన (సద్గుణుడైన) లేదా కనీసం సద్గుణ ప్రేమికుడైన భగవంతుని చేత పరిపాలింపబడుతున్నదని చెప్తుంది. ఋజువర్తనుడైన మనిషి వర్ధిల్లుతాడని, దుష్టుడు నశిస్తాడని, సద్వర్తన మార్గాలు మనోహరమైన స్థలాల ద్వారా సాగిపోతూ ఉంటాయని అతడు ఆశ్వాసన (హామీ) పొందుతున్నాడు. లేదా, ఇది గనుక ఉపయోగించక పోతే, కారణం అది అనుభవంలో స్పష్టంగా అసత్యమే కాబట్టి, మనిషి ఎల్లప్పుడు తనను తాను మోసం చేసుకోలేడు కాబట్టి, అది అతనికి ఇక్కడ తిరస్కరించబడిన ప్రాణిక బహుమతులతో రక్షణనొసగుతూ, పరలోకమందు వాటిలో కొన్నింటిని ఇవ్వటానికి సమ్మతించడ మవుతుంది. స్వర్గనరకాలు, సుఖదు:ఖాలు మరు జన్మలో లంచంగా, భయభీతిగా అతని ముందు ఉంచుతుంది. తేలికగా సంతృప్తి పొందే మేధస్సును సంతృప్తిపరచడం మంచిదని (శ్రేయస్కరమని), ఏదైతే భూ అదృష్టాల పరిమాణాన్ని నిర్ధారిస్తున్నదో అటువంటి నైతిక న్యాయసూత్రం చేతనే ప్రపంచం పరిపాలింపబడుతున్నదని అతడికి చెప్పబడింది. ఒక న్యాయం శాసిస్తున్నదని, ఇదే ధర్మమని, ప్రతి పనికి దాని కచ్చితమైన

ప్రతిఘాతం (ప్రతిచర్య) ఉంటుందని, అతని మంచే అతడికి మంచిని తెస్తుందని, అతని చెడే అతడికి చెడును తెస్తుందని అతడికి చెప్పబడింది. ఈ అభిప్రాయాలు సత్ప్రవర్తనం, న్యాయం అనేవి వాటికవే అనివార్యమైనవనే ఈ నైతిక సూత్ర భావన, అయినప్పటికీ అవి ఇంకా లంచంతోను, భయభీతితోను మన మానవ ప్రకృతి మీద ఆవశ్యకమైనవిగా బలవంతంగా రుద్దబడుతున్నవే (కనీసం ఆ ప్రకృతికి అవి పూర్తిగా అనివార్యమైనవి కావని అనిపిస్తున్నప్పటికీ); బహుమతి, శిక్షలతో కూడిన ఈ విధమైన ఒత్తిడిని చేయటానికి కారణం మన మొదటి జ్ఞానహీనమైన అస్తిత్వంతో సంఘర్షించే నైతికత కట్టుబాట్లు, నిషేధాల రాశిగా చాలా ఎక్కువగా చిత్రీకరించబడడం, ఇంకా బలవంతం పెట్టే లేక ప్రోత్సహించే బాహ్య అనుమతి అనే ఏదో ఒక వాస్తవం లేదా కనపడుతూ ఉండేది లేకుండా ఇవి అమలు జరపడం సాధ్యమయ్యే పని కాదు; వ్యక్తిగతం కాని నైతికతకు వ్యక్తిగతమైన అహంకారిక కోర్కెలకు మధ్య ఇటువంటి నేర్పరితనంతో కూడిన రాజీ లేక సమతుల్యత కోసం చేసే ప్రయత్నం; ఋజుత్వానికీ (సత్యతకూ) ప్రాణిక ప్రయోజనానికీ, సత్ప్రవర్తనకూ కోరికకూ మధ్య జరిగే ఇటువంటి ఆనుకూల్యమైన వైవాహిక బంధం ఈ సర్దుబాట్లన్నీ (సరిపుచ్చు కోవటాలు) కర్మధర్మపు ప్రస్తుతం చెలామణీలో ఉన్న అభిప్రాయాలుగా రూపధారణ చేసి ఉన్నాయి.

అసలైన వాస్తవాలలో లేదా ఇక్కడ మనిషి జీవితంలోని మౌలిక శక్తులలో లేదా విశ్వ శక్తుల ధర్మాలలో కనపడే కార్యాచరణలోని కర్మ వెనుక ప్రస్తుతం చెలామణీలో అభిప్రాయాలలో నిజమైన సత్యం ఏమిటి? అక్కడ స్పష్టంగా యధార్థమైన ఒక్క సత్యం ఉంది. కాని అది మొత్తంలోని భాగం మాత్రమే. దాని ఏలుబడి లేదా ప్రాబల్యం ఒకానొక మూలసూత్రానికి చెందినది మాత్రమే అది ప్రాణికశక్తి సూత్రం గొప్పదైన ఉన్నతోన్నత మనస్సు, ఆత్మశక్తుల సూత్రం మధ్య అనేక మధ్యంతర గమనాలలోని ఒక్క గీతను ఒత్తిపెట్టి చెప్పడమే అవుతుంది. రెండు రకాల శక్తుల ఎటువంటి కలయికైనా కూడా శక్తి ఉత్పాదన, తిరిగి వచ్చే దాని (రాబడి) కలగలసిన, సంక్లిష్ట చర్యను నిశ్చయిస్తుంది. మానసిక, నైతిక ఉత్పాదక శక్తికి చాలా ఎక్కువగా తీక్షణంగా చీల్చే ప్రాణిక రాబడుల సూత్రాన్ని చేర్చడం ఎంతగానో ఆక్షేపణకు దారితీసేదవుతుంది. అది పూర్తిగా విషయ అంతర్గత సత్యం కాదు... కాని యధార్థంలో విజయానికి అత్యుత్తమశక్తి సరియైన ఏకాగ్రతను శక్తిసామర్థ్యాల మీద పెట్టడం వల్లనే వస్తుంది. అదే తపస్సు. తపస్సులో అనివార్యమైన నైతిక మూల సూత్రం ఉంది.

CSWA.13:403-05

కర్మ మారే విధానాలు

సంక్షిప్తంగా, కర్మ మారే విధానాలు అని వేటిని చెపుతుంటామో, వాటిని ప్రపంచశక్తుల కార్యాచరణగా మనం పరిగణించాలి. అయితే, అది కర్మ సంపూర్ణ ధర్మం కాదు, కానేరదు. అవి మారేవి కనుక అవి కాదు. మంచి, చెడు అనేవి నైతికత మాత్రమే కానీ, కీలకమైన విలువలు కావు. అందుచేత నైతిక లబ్ధి మీద మాత్రమే హక్కు ఉంటుంది కాని, కంటిక్కనిపించే లబ్ధి పైన హక్కు ఉండదు. ఎందుకనంటే మంచి చేయడానికి, చెడుచేయడానికి షరతులుగా, పారితోషికాలు, శిక్షలను ఉంచినందువల్ల నిజంగా నైతిక క్రమబద్ధతను సృజించలేం. యథార్థ, పరిశుద్ధ నైతికత ఉన్నత దృక్పథానికి అసలు అటువంటి సూత్రమే ప్రాథమికంగా, అదెటువంటి తాత్కాలిక ప్రయోజనం కలిగించినా, అనైతికం. ఎందుకనంటే, జ్ఞానం, అధికారం, తదితర చాలా క్రియాశక్తులను మనం లెక్కలోనికి తీసుకోవలసి ఉంది, వాటికా హక్కు ఉంది. నైతిక, ప్రాణిక మంచితనానికి సంబంధించిన వ్యవహారం, మానవ అహం అభ్యర్థన, దాని ఇతర అనేక అభ్యర్థనల లాగానే, ప్రపంచ మనసులోని కొన్ని ధోరణులకు సమాధానం అవుతుంది, కాని అది దాని మొత్తం ధర్మంగాని అత్యున్నత కార్యంగాని కాదు. ఒక నైతిక క్రమ పద్ధతి ఉండవచ్చు, కాని అది మనలోనే, దాని కోసమే అది అనే రీతిలో దానిని సృజించుకోవాలి, అలా దానిని మనం సృజించుకొన్నపుడు, జీవితపు ఇతర శక్తులతో దానికి చక్కనైన బాంధవ్యాన్ని కనుగొనాలి, అప్పుడే మనిషి వ్యావహారిక మనుగడకు సంబంధించిన సరియైన పద్ధతిలో దాని పూర్తి విలువను అంగీకరించగలుగుతాం.

మంచి కార్యాచరణ కొరకు బహుమానం తిన్నని మార్గంలో దానిని కొనసాగించేందుకు జరిమానా అవసరమని కోరే సుగుణం నైతిక అస్తిత్వ వాస్తవ భాగం కాదు, వాస్తవ నియమం కాదు. ఒక మిశ్రమ సృష్టి మాత్రమే. అతని వాస్తవ కారణ నియమం ఎప్పుడూ ఉపయోగాన్నే చూచే, దానికి సహాయపడేది, కార్యసాధకమయ్యే దానినే సరైనదిగా భావించే నియమం అది. అంతరాత్మ ఉన్నతిని కాకుండా, నియంత్రిత బాహ్యవర్తన ద్వారా యాంత్రికంగా పొందిన వాటిని గమనించే నియమం అది, వాటికి తాయిలాలు అందిస్తూ, తిరస్కరించే ప్రాణిక అస్తిత్వాన్ని భయపెట్టి అంగీకరింపచేయుట

దాని స్వంత ప్రవృత్తులు, సహజ వ్యాపకాలను అణచివేసుకొని అంగీకరించుటయే అవుతుంది. సృజించబడిన సుగుణం అహంకారానికి సంబంధించిన ఒక యుక్తి, ఒక సాంఘిక మర్యాద, ఒక లౌకిక పరిమితీకరణ. అసలు యధార్థ విషయానికి ప్రత్యామ్నాయ వ్యాపార పదం. లేక మహా అయితే అది అంతరాత్మ సత్యం కాని మనసు అలవాటు. మనస్సులో ఒక నిర్మాణం, మిశ్రమమైన చెత్త ఒక సాంప్రదాయిక సుగుణం, భద్రం కానిది, జీవితంలోని కష్టనష్టాల ద్వారా ధ్వంసం కాగలిగేది, ఇతరులు యుక్తులతో తేలికగా గందరగోళానికి గురయ్యేది లేదా వారిచే కొనబడేది, లేక చేజిక్కించుకో బడేది. అంతరాత్మకు సంబంధించిన ఉత్తమ నిర్మాణము కాదు, కలకాలం అందే ఆంతరిక సజీవ స్వీయ సృష్టి కాదు. పరివర్తన దిశగా దాని వ్యావహారిక ప్రయోజనం లేదా సేవ ఏమైనప్పటికీ, కలవరపడే మానసిక అలవాటు పోషించే ప్రాణిక సంబంధ రాజీ, ఆ అలవాట్లు ఇష్టపడే మరిన్ని, ప్రశ్నార్థకమైన గందరగోళాలు, రాజీలు, సాంప్రదాయక నైతికతను, మానవ జీవితాన్ని ఒక యధార్థ నైతిక క్రమపద్ధతిలోనికి పురోగమించకుండా వెనుకకు లాగి ఉంచిన క్రియాశక్తులలో ప్రధానమైనది.

మానవజాతి ఏదైనా శాశ్వత, వాస్తవమైన పురోగతి సాధించి ఉంటే, అది బహుమానం మరియు శిక్ష ద్వారా కల్పించిన సుగుణం వల్లే గాని చిన్ని ప్రాణిక అహంపైన మోపిన శక్తివంతమైన ఏ ఆంక్షల వల్లా కాదు. నిమ్న మనసుపై ఉన్నత మనస్సు నుండి జరిగిన ఒక ఒత్తిడి వల్ల దాని కోసమే అయిన న్యాయంపై తప్పనిసరియైన నైతిక విలువలపై, నిమ్న మనసు అవిధేయతలేవైనప్పటికీ ప్రాణిక సమస్య బాధలేవైనప్పటికీ బాహ్య ఫలితమేమైనప్పటికీ అనుసరించి తీరవలసిన నైతిక అస్తిత్వ నైతిక నడత పరిపూర్ణ ధర్మం, సత్యం, తక్కినదంతా అల్ప విషయం.

CWSA.13:412-16

కర్మ! ఒక ధర్మమా లేక బహువిధ క్రియాశీల చర్య సత్యమా! అపుడు మనం కర్మను ఇకపై ఒక ధర్మమని పిలువనవసరం లేదు. సమస్త చర్యల జీవిత బహువిధ క్రియాశీల సత్యం. అనంతుని సావయవ కదలిక. ప్రాచీన మేధావంతులు దర్శించినది అదే! అయితే దానిని అల్ప మనస్కులు కత్తిరించి ముక్కలు ముక్కలుగా చేసి సులువైన తప్పుదారి పట్టించే ప్రముఖ సూత్రాలుగా మార్చక ముందు ప్రాచీన చింతనలు దర్శించినది. తన

బహుముఖ విజృంభణలో, ప్రపంచశక్తులు, బహుతరంగాల, ప్రవాహాల సంగమాలుగా, పరస్పరం వ్యతిరేకించుకొనడాలుగా అధ్యాత్మ అనేక అంతర్నిహిత మార్గాలను అనుసరిస్తూ కర్మ, చర్య జరుగుతుంది. అది సృజనాత్మక అనంత ప్రక్రియత. అది ప్రకృతిఓని వ్యష్టి, జగత్తు అంతరాత్మ వ్యక్తం చేసుకొనే నానా రూపవిధానం శాశ్వతంగా ఉపరితలం మీద కన్పించే దానికే కట్టుబడి ఉండిపోయి భౌతిక మనసుచే, తన స్వకీయ సహజాతాలు, ఆపేక్షణ మబ్బులలో ముందుకు పోవ తడబడే కోరికకు సంబంధించిన మన ప్రాణిక మనసుచేగాని విడదీయలేని దాని సంక్లిష్టతలు. స్పష్టమైన పిడివాదన సిద్ధాంతాలకోసం చేసేదాని చిరకాల అన్వేషణలో మన తార్కిక మేధస్సు కచ్చితత్వాలతో అది పరిపూర్ణంగా వర్గీకరించబడదు, లెక్కలోనికి తీసుకోబడదు, కట్టలుగా కట్టనూ బడరు.

మన సువిశాలం చేయబడిన చైతన్యంలో జ్ఞాన అతిమానస విధానం ఉద్భవించినపుడు కర్మకు సంబంధించిన ప్రకృతి అస్పష్టమైన గుప్తలిపిగా మనకు కన్పిస్తున్నదేమిటో అది మాత్రమే మనము దానిని పరిపూర్ణంగా విడమరచి చదువగలం. అతి మానస నయనం ఒక్క వీక్షణంలోనే వందలాది కలిసే విడివడే కదలికలను చూడగలదు. తన సామర స్వీకరించే పరమ సత్య దృష్టి వైశాల్యతలో మన మనసులకు, ఘర్షణ, వ్యతిరేకత, ఢీకొనడం, పోటీపడే అసంఖ్యాక శక్తుల సత్యాల విడదీయలేనంతగా చిక్కువిడిపోయిన పెనగులాటనంతా చుట్టబెడ్తుంది. అతి మానస దృష్టికి పరమ సత్యం ఒకే ఒక్కటిగా, అనంతంగా కన్పిస్తుంది. దాని క్రీడలోని సంక్లిష్టతలు శాశ్వతుని బహు పార్శ్వ ఏకతను సమృద్ధ సౌలభ్యంతో వెలువరించడానికి సంక్లిష్టతలు ఉపయోగపడతాయి.

CWSA.13:412-16 - శ్రీ అరవిందులు

కర్మ : పునర్జన్మ

తద్విరుద్ధంగా మితిమీరిన వ్యక్తివాదం ద్వారా పునర్జన్మ పురాతన భావన తప్పటడుగువేసింది. అధికంగా తనను కేంద్రంగా చేసుకొని, అది వ్యక్తి స్వీయపునర్జన్మను, కర్మను, తానొక్కనికే యెంతో యెక్కువగా సంబంధించిన వ్యవహారమని, సకలంలోనే ఉంటూ, సుస్పష్టంగా విడివడిన ఒక చలనమనీ పాత భావన భావించింది. తాను చింతన చేయవలసింది తనను గురించేననే వైపు అధిక మొగ్గు చూపింది. అది వైశ్వబాంధవ్యాలను, సకలంతో ఏకతను అంగీకరించినప్పటికీ జీవితంలో తన స్వకీయ ఆధ్యాత్మిక లాభాన్నే, తన ప్రత్యేక మోక్షాన్నే ప్రధాన విషయంగా, ఆలంబనగా చేసుకోవాలనీ అది మనిషికి బోధించింది. ఆవల ఉన్నదేని నుండో ఈ విశ్వం వెలువడిందని, దేని నుండి ప్రతి ప్రాణీ జీవితంలోనికి ప్రవేశిస్తుందో, తిరిగి మళ్ళీ దాని నుండి బయటపడి తన మూలానికి చేరుకొని అందులో లీనమైపోవడమే పరమార్థం అని భావించింది.

ఈ ప్రపంచంలో మనం ఉండటమనేది ఈ ఆత్మ మార్పులేని అనంతత్వంలో ఒక ఘటనగా చివరికి పూర్తిగా ఒక దు:ఖపూరితమూ ఏమాత్రం ప్రయోజనం లేని ఒక ఘటనగా మాత్రమే భావించబడుతుంది. కానీ ఆత్మఅస్తిత్వపు సంకల్పానికి, మార్గాలకు ఇది ఒక సంక్షిప్తమయిన అభిప్రాయమనిపిస్తుంది. మనమిక్కడ ఉన్నపుడు ఖచ్చితంగా మన పునర్జన్మ, కర్మ తన స్వంత మార్గంలో వెతుకుతున్నట్లు అనిపించినా అది విశ్వ మార్గాలతో సన్నిహితంగా మమేకమై ఉంది. నా ఆత్మజ్ఞానం కానీ, ఆత్మను తెలుసుకోవడం గానీ ఇతర జీవనాలతో, వ్యక్తులతో నా ఏకత్వాన్ని నిర్మూలించడం లేదు. ఒకసన్నిహితమైన విశ్వజనీనత, ఆధ్యాత్మిక పరిపూర్ణత వైభవం, ఈ విశ్వజనీన భావన - కేవలం భగవంతునితో, నాలోని శాశ్వత ఆత్మతో మమేకం కావటమే కాక మొత్తం మానవతలో, తక్కిన ప్రాణులతో ఏకత్వాన్ని అనుభూతి చెందడం మన మనసులలో పెంపొందే ముఖ్యమైన అంశమై భవిష్యత్తులో పునర్జన్మ, కర్మ సిద్ధాంతాల ప్రాముఖ్యతను పరిగణించటంలో విస్తృతంగా లెక్కలోకి తీసుకోవలసి వస్తుంది. ప్రాచీన

కాలంలో బౌద్ధుల దయాధర్మం ప్రాధాన్యత గుర్తించబడింది. కానీ దానికి సాధారణ ప్రాముఖ్యతలో మరింత వ్యాపక శక్తిని ఇవ్వాలి.

విశ్వంలో అధ్యాత్మ తనను తాను ఫలవంతం చేసుకొనడమనే సత్యాన్ని మనం పునాదిగా తీసుకుంటున్నాం. కాలంలో ఒక మహత్తరమైన, సుదీర్ఘమయిన ఆత్మ పడుగుపేకలుగా గల నేత ఇది. వ్యక్తిలో ఆత్మ ప్రభావం ప్రకటన కొనసాగింపుకు దారము లాంటిదై పునర్జన్మ నిలుస్తుంది. కర్మ అనేది ఒక ప్రక్రియ, క్రియాశక్తి పదార్థ ప్రపంచంలో ఊర్జపు కార్యము, పర్యవసానము, ఒక అంతర బాహ్య సంకల్పము. అంతరాత్మ పరిణామంలో ఒక చర్య దాని మానసిక, నైతిక, క్రియాశీలమైన పర్యవసానం దానికి ఈ ద్రవ్యప్రపంచం ఒక నిరతంరమైన దృశ్యం. అదే అసలు భావం, మిగిలినదంతా, సాధారణమయిన, నిర్దిష్టమయిన ధర్మాలు జన్మలో జీవనంలో ఆత్మ పరమార్థానికి కర్మ ఏ విధంగా పనిచేస్తుందో, సహాయపడుతుందో తెలిపేవే. ఆ ధర్మాలు, మార్గాలు ఏమయినప్పటికీ అవి ఈ ఆధ్యాత్మిక స్వీయ ప్రభావానికి దాసోహంగా ఉండి దాని నుండే తమ పరమార్థాన్ని విలువను గ్రహించాలి. ధర్మమనేది ఒక మార్గం, అధ్యాత్మ కోసం జరిగే మార్గం. అది తన కోసం తన ఉనికిని కలిగి ఉండదు, లేదా మరొక గహనమైన భావనను సేవించటం కోసం కాదు. భావన, కర్మ కార్యాచరణ కేవలం ఆత్మ మనుగడ మెట్లపై ఆత్మ ప్రగతికి ఒక దిశ, మార్గము మాత్రమే.

CWSA.13:365-66

కర్మ సిద్ధాంతంపై సాధారణ అభిప్రాయం

సాధారణ కర్మ సిద్ధాంతంలో మనం రెండు భిన్నమయిన సదభిప్రాయాలను మిళితం చేస్తున్నాం. నైతికమయిన మంచి, నైతికమయిన మంచినే కలిగిస్తుంది, పెంచుతుంది. అలానే నైతికమయిన దుష్టత్వం - నైతికమైన దుష్టత్వాన్ని సృజించి పెంచుతుంది అనేది నేను బాగా అర్థం చేసుకోగలను. నాలో అలానే జరుగుతుంది. ప్రేమ అనే అలవాటు నాలో ప్రేమ శక్తిని ధృవపరచి, పెంపొందించి, నన్ను పవిత్రీకరించి విశ్వ కల్యాణానికి వికసింపచేస్తుంది. అదే ద్వేషమనే అలవాటు అందుకు భిన్నంగా నా అస్తిత్వాన్ని కలుషితం చేసి, విషంతో నింపి, చెడ్డదైన, మృత విషపదార్థంతో నింపి దానిని సార్వజనీన దుష్ట శక్తులకు తెరచి ఉంచుతుంది. నా ప్రేమ కొనసాగించబడి

ఇతరులలో కూడా తిరిగి ప్రేమను ఉత్పత్తి చేస్తుంది. నా ద్వేషం ఇతరులలో ద్వేషాన్ని కలిగిస్తుంది. చాలా వరకు అలా ఆ విధంగా జరుగుతుంది. కానీ అలానే జరగాలన్నది దాని నియమంగానీ దాని తీవ్రపరిణామం కానీ కాకపోవచ్చు. అయినప్పటికీ మనం చూస్తాం, నమ్ముతాం. ప్రేమ విశాలం చేసే తరంగాలను విస్తరింప చేసి ప్రపంచాన్ని ఉద్ధరిస్తుంది. అదే ద్వేషానికయితే అందుకు విరుద్ధమైన పరిణామాలుంటాయి. కానీ ఒక వైపు ఈ మంచి చెడుల మధ్య మరొక వైపు సుఖానికి బాధకూ మధ్య ఉండే అవసరమైన బంధం ఏమిటీ? నైతికబలం ఎప్పుడూ పరిపూర్ణంగా సౌఖ్యాలవైపే మొగ్గుచూపాలా? పూర్తిగా కాదు. ఎందుకంటే ప్రేమ స్వస్థితిలో తానే ఆనందమయం, కానీ ప్రేమ దు:ఖానికి గురికావచ్చు. ద్వేషం కష్టమయం, బాధాకరం కానీ తనలోనే దారి తప్పిన అల్ప అవసరాలు, వాటిని తృప్తి పరచుకోవడం జరుగుతుంది. కానీ చివరికి విశ్వజనీన ఆనందం నుండి ఆవిర్భవించిన ప్రేమ తన స్వభావంలో విజయాన్ని సాధిస్తుంది. ఎందుకంటే, ద్వేషమనేది ప్రేమ ఖండన, వైపరీత్యం కనుక, నాకు, అందరికీ కూడా మరింత బాధకు దారితీస్తుంది. నిజమైన నైతికమయిన మంచి, నిజమైన దుష్టత్వం గురించి చెప్పవలసి వచ్చినపుడు ఒక వ్యక్తి పరమోన్నత సత్యం వైపు మొగ్గుచూపుతాడు. వైదిక ఋషులు దేనినయితే 'ఋతమ్' అని ప్రవచించారో మన ఆ పరమోన్నత సత్యం పరమ ధర్మం, ఆ సత్యమే ఆత్మానందానికి ద్వారం. దాని కైవల్యానంద స్వభావం. వేరొకటి అసత్యము. సమంజసమైన దాని వైపరీత్యమయి మనలను దానికి వ్యతిరేకమయిన అసత్యమయిన మోదానికి లేదా దు:ఖానికి గురిచేస్తుంది. జీవితపు గందరగోళపు అడుగులలో ఈ ఏకత్వ ప్రతి బింబం బహిర్గతం కావాలి.

V

కర్మ : న్యాయం

కర్మ సిద్ధాంత ప్రస్తుత సాధారణ అవగాహన ప్రధానంగా నైతికమయినది. కానీ అంత అతిశయమయిన నైతికత కాదు. కర్మ అనే భావన యాంత్రికము, ప్రాపంచికమయిన నైతికతతో కూడినది. ఖచ్చితమయిన న్యాయపరమైన తీర్పు ప్రతిఫలం లేదా శిక్ష పర్యవేక్షణ బాహ్యంగా మంచికి అనుమతి, పాపానికి

నిషేధం - ఒక ధర్మము ఒక సంతులనం. భావన ఏమిటంటే భూమిపై ఆనందం, బాధల ప్రతిఫలాన్ని తీర్మానించటానికి మానవ మేధ కంటే పరిపాలించగల న్యాయం అవసరం, కర్మ సిద్ధాంతం దానికే ప్రాతినిధ్యం వహించి, దాని సూత్రాన్ని మనకు అందజేస్తుంది. నేను చాలా మంచి చేసాను. పుణ్యం చేసాను, అవును అది నా పెట్టుబడి, నా సంచితం, శేషం, నాకిది సంపద రూపంలో చెల్లించబడాలి. దివ్య న్యాయపు సామ్రాజ్యంలో అది చలామణి అయ్యే ద్రవ్యం. లేదా అసలు నేనెందుకు మంచి పనులు చేయాలి? నేను చాలా దుర్మార్గపు పనులు చేసాను. అపుడు అది కూడా నాకు ఖచ్చితమైన, సరియైన శిక్ష రూపంలో, దురదృష్టం రూపంలో తిరిగి రావాలి. అక్కడ చాలా బాహ్యమయిన, ఆంతరికమయిన బాధ, బయట జరిగిన ఘటనలు వాటి వత్తిడి ఉండి ఉండాలి. ఎటువంటి భౌతికంగా స్పృశించగల, చూడగల అనివార్యమయిన ఫలితం లేకపోతే ప్రతీకార న్యాయమెక్కడ ఉంటుంది? సృష్టిలో దుర్మార్గాన్ని అడ్డుకొనే అనుమతి మనిషికి ఎక్కడ కనిపిస్తుంది. ఈ తీర్పు అన్నది ఒక ఖచ్చితమయిన న్యాయమూర్తి. ఒక పరిపాలనాధికారి, ఒక విచక్షణగల వ్యాపారి. మంచికి మంచి, చెడుకు చెడును ప్రతిఫలంగా ఇచ్చే క్రైస్తవ లేదా బౌద్ధధర్మానికి సంబంధించిన ఆదర్శపాలన, ఏమీ తెలియని, ఎప్పటికీ తెలుసుకోలేని, ఏమాత్రం దయ, జాలి లేని, పాపాన్ని క్షమించలేని, కానీ చాలా నిష్ఠగా శాశ్వత దైవ న్యాయానికి కట్టుబడి కంటికి కన్ను, పంటికి పన్ను, పూర్తిగా నెమ్మదిగా లేదా వేగంగా, ఎపుడూ ప్రశాంతంగా, చాలా ఖచ్చితంగా, దయారహితంగా పాపానికి తగిన శిక్షను నిర్ణయించే వ్యాపారి. ఈ వ్యాపార గణిత చిట్టాదారుడు కొన్నిసార్లు నివ్వెరపరచే ఖచ్చితత్వంతో పనిచేస్తాడు. దీని గురించి నిన్న ఒక విచిత్రమయిన కథ ప్రచురిత మయింది. ప్రస్తుత కాలంలో జరిగిన ఒక నిజమైన ఘటన - ఒక ధనికుడు హింసాత్మకంగా మరొక వ్యక్తి ఆస్తిని నష్టపరిచాడు. బలియైనవ్యక్తి ఆ దౌర్జన్యం చేసిన వ్యక్తికి కొడుకుగా పుట్టి మరణాంతకమయిన అస్వస్థత యొక్క అపస్మారక స్థితిలో తనపై దుర్మార్గం చేసిన తన ప్రస్తుత తండ్రి తననుండి అంతకుముందు జన్మలో ఎంత ధనాన్ని దోచుకున్నాడో, అంత ధనాన్ని ఇప్పుడు తనపై వెచ్చించవలసి వచ్చేటట్టు చేసానని చెప్పాడు. ఋణం తీరిపోయింది. ఆఖరి సొమ్ము ఖర్చు కాగానే తిరిగి జన్మ తీసుకున్న ఆత్మ వెళ్ళిపోయింది. ఎందుకంటే ఆ ఆత్మ జన్మ తీసుకున్న ముఖ్య ఉద్దేశం

తృప్తిపరచబడింది. లెక్కలు సరిపోయాయి. కర్మ సిద్ధాంతం సంతృప్తి పరచబడింది. అది యాంత్రికమయిన, ఖచ్చితంగా తృప్తిపరచబడిన కర్మ సిద్ధాంత శిఖరాగ్రం. అదే సమయంలో పైలోక జీవితానికి పునర్జన్మనూ కలిపే ప్రయత్నంలో, పుణ్యానికి రెండు విధాలయిన ఫలితాలు. అలాగే ధర్మాతిక్రమణకు రెండు విధాలయిన ఫలితాలుంటాయనే అభిప్రాయానికొచ్చింది. చనిపోయిన తరువాత స్వర్గంలో నేను చేసిన సత్కర్మలకు నా పుణ్య సన్మానం లభిస్తుంది. శక్తి ఉన్నంత వరకూ భూమిపై జన్మించిన తర్వాత తిరిగి ప్రాపంచికమైన లబ్ధి ప్రాప్తిస్తుంది. నా పాపాలకు సమానమైన శిక్షను నరకంలో అనుభవిస్తాను, మరొక శరీరంలో జన్మ తీసుకొని మళ్ళీ ఆ పాప ఫలితాలను అనుభవిస్తాను అని. ఇది చాలా పైపై ఉపరితలపు అతిశయమైన న్యాయంలా అనిపిస్తుంది. ఈ ఖచ్చితమైన చిత్రగుప్తుడు వంద శాతం మనస్సాక్షి లేని వడ్డీ వ్యాపారిలా కనిపిస్తాడు.

బహుశా ఈ పృథ్వికి అతీతంగా అంతరాత్మ దు:ఖానికి గురి అవుతుంది పవిత్రం కావటానికి. అదే విధంగా భూమిపై శరీరం కూడా ఈ ప్రాణిక శక్తులకు, వస్తువుల అనురూపతకు లోనుకావటం చేత కావచ్చు. కాని అంతరాత్మయే తన సూక్ష్మ అనుభవంలోను, శారీరకంగా జన్మ తీసుకోవటంలోనూ రెండు విధాలుగా మూల్యం చెల్లిస్తుంది.

CWSA.13:367-69

నిజమైన నైతికవిలువలు అంటే ధర్మమే

ఈ భావాల సరియైన విలువను వేరు చేసేముందే, సహజమైన, తాత్వికత లేని ఈ అవగాహనలో మిళితమైన మన స్వభావ పోగులను విడదీసి తీరాలి. నైతిక భావము గనుక వాటి మొదటి ఆశయం నైతికమైనదిగా కనిపిస్తుంది; కానీ నిజమైన నైతికత అంటే ధర్మమే, అది ఉన్నత స్వభావ యుక్తమైన సఫలత, పని విధానము, అంతేగాక యుక్త చర్య యుక్త ఆశయాన్ని కలిగి ఉండాలి. అది దాని స్వంత నిర్ణయమై ఉండాలి తప్ప దురాశ, భయాల ఊతకర్రల ఊతంపై కుంటుతూ నడవకూడదు. యుక్తం కొరకు యుక్తమైనది చేయబడినపుడు అది నిజమైన నైతికతగా, వృద్ధి చెందే ఆత్మకు ఉన్నతిని చేకూరుస్తుంది. ఒక భౌతికఫలం కోసం లేదా కక్షసాధింపుతో దెబ్బతీసే తలారి భయం వల్ల గానీ, లేదా న్యాయాధిపతి శిక్షకు భయపడి

గానీ యుక్తమైనది చేస్తే, అది ఆ క్షణానికి గొప్ప ఆచరణాత్మకమైనదిగా, ఉపయోగకరంగా ఉండవచ్చు. కానీ అది అతి తక్కువ శ్రేణి నైతికతకు కూడ చెందదు, పైగా అది మనిషి అంతరాత్మను కించపరచడమే అవుతుంది, లేదంటే సిద్ధాంతం అతడి మూలజంతు స్వభావానికి, అనాధ్యాత్మిక స్వభావానికి ఒక సమ్మతి అవుతుంది. కానీ ఉన్నత ధర్మానికి ముందు జన్మించి, ఎక్కువ బలంతో, సామాన్యంగా చర్యకు ప్రేరేపితుడైన సహజమానవుడిలో ఇంకో రెండు ముఖ్యమైన పట్టుబట్టే అంశాలు వస్తాయి, అవి కామ్యార్థాలు, భోగసుఖము, కోరిక, వాటి వెంబడే వచ్చే దు:ఖభయము, వస్తువులను కలిగి ఉండే ఆసక్తి, స్వంతం చేసుకోవడం, విజయము దానితోపాటుగా పొందే కొరత, ఆశాభంగాల బాధ, ఇది ముఖ్యంగా సామాన్య అనాగరిక మానవుడిని లేదా ఇంకా అర్థ అనాగరికంగా ఉన్న సహజ మానవుడిని పాలించేది. ఒకవేళ అతను తన కోరిక, ఆసక్తుల అన్వేషణను నైతిక శ్రేణికి అనువర్తించుకోవాలంటే, అతనికి విస్తారం కాకుండా కొంత అతడి ఆసక్తిని, సుఖాన్ని పొందడంతో వచ్చే పుణ్యఫలంతో, భౌతికంగా, ప్రాణికంగా కోరుకునే విషయాలతో, మానసిక, ప్రాణిక, భౌతిక బాధ విధింపుతో వచ్చే పాప ఫలితంతో ఒక కఠినమైన సాంగత్యం, ఏకత అవసరమవుతుంది. శిక్ష, పగ సాధింపు బాధ లేక నష్టాలతో ఉన్న స్థూలమైన, ఇంకా విశదమైన నేరాలను కలవడమనే ~~ఈ~~ సిద్ధాంతం మీద మానవ ధర్మం కొనసాగుతుంది. ఇంకోవైపు వ్యక్తిని ఒకవేళ అతడు న్యాయంగా పొందే సుఖాన్ని అవలోకిస్తే, అతడు న్యాయంగా పొందే సుఖాన్ని, ఆసక్తిని కలిగి ఉండే రక్షణను కొంతవరకు ధృవపరుస్తుంది. కర్మ సామాన్య సిద్ధాంతం మీద విశ్వధర్మం ఊహించబడింది. ఇది మనిషి స్వంత సిద్ధాంతాన్ని పరిగణిస్తూ వినియోగము, సందర్భాల యాంత్రిక ఆవశ్యకతకు సంబంధించిన ఇంకా క్రూరమైన, ఇంకా ఎక్కువ తప్పించుకోలేని దృఢత్వంతో యధార్థ విషయాన్ని నిర్వహిస్తుంది.

CWSA.13:369-70 *- శ్రీ అరవిందులు*

సాంప్రదాయక కర్మ, ధర్మ విమర్శకుడు

కర్మ : చెడుకు సంబంధించిన సమస్య

సచ్చిదానందం భగవంతుడు అని, సృష్టి రచయిత అయిన ఒక సచేతన మహా పురుష అని నిరూపించవచ్చు. అప్పుడు భగవంతుడు ఎలా ఒక ప్రపంచాన్ని సృష్టించి, తాను సృష్టించిన జీవులపై దు:ఖాన్ని విధిస్తూ, బాధ, చెడులను అనుమతించాడు. బాధ, కీడులను సృష్టించిన వాడు సకల శుభంకరుడా? ఒకవేళ మనం బాధను ఒక పరీక్షగా, ఆటంకంగా చెప్పుకుంటే నైతిక సమస్యను పరిష్కరించలేము, ఒక అనైతిక లేదా నైతికత లేని భగవంతుడిగా నిర్ణయిస్తాం - ఒక దివ్యమైన ప్రపంచ యాత్రికుడు ఒక కపట మనస్తత్వ వేత్తగా ఉంటాడు తప్ప మనం ఆరాధించే మంచి, ప్రేమలకు చెందిన దైవంగా కాదు, ఆయన కేవలం ఒక శక్తివంతమైన దైవం, మనం ఆయన ధర్మానికి ఆధీనం కావాలి, ఆయన చపల చిత్తాన్ని మనం ప్రసన్నం చేసుకోగలగాలి. ఎందుకంటే హింసించడానిని పరీక్షకు, ఆటంకానికి ఒక సాధనంగా కనుగొన్న వ్యక్తి సావధాన క్రూరత్వము లేదా నైతిక నిర్దయకు చెందిన అపరాధిగా ఉంటాడు. ఒకవేళ నైతిక జీవి అయినా తన స్వంత జీవుల అత్యున్నత సహజ స్వభావానికి తక్కువగా ఉంటే, ఒకవేళ ఈ నైతిక క్లిష్టత నుండి తప్పించుకోవాలనుకుంటే అప్పుడు బాధ నైతిక చెడు వలన పొందే అత్యావశ్యక ఫలితమని, సహజమైన శిక్ష అని మనం చెప్పవచ్చును. ఇతర శరీరాలలో పుట్టుకకు పూర్వం చేసిన పాపాలకు ప్రస్తుతం అంతరాత్మ బాధపడటాన్ని కర్మ, పునర్జన్మల సిద్ధాంతంగా మనం ఒప్పుకోకపోతే జీవిత విలువలతో ఉన్న ఒక వివరణను కూడ చక్కబెట్టలేము, - మనం ఇంకా నైతిక సమస్య వాస్తవ్యమైన మూలం నుండి తప్పించుకోలేదు. బాధ, దు:ఖముల శిక్షను సంక్రమింపచేసే నైతిక చెడును ఎవరు సృష్టించారు లేదా ఎందుకు లేక ఎప్పుడు సృష్టించబడింది? ఆ నైతిక చెడును చూడటం, యథార్థానికి ఒక మానసికజబ్బు రూపం లేదా అజ్ఞానం, ఎవరు లేదా ఏది ఈ ధర్మాన్ని లేక ఒక మానసిక జబ్బును లేదా తరచుగా ఒక భయంకర తిప్పికొట్టడము, విపరీత, రాక్షస హింసల ద్వారా అజ్ఞానచర్యను శిక్షించే అనివార్య సంబంధాన్ని సృష్టించారు? కర్మ, క్రూరధర్మము ఒక సర్వోన్నత నైతిక వైయక్తిక దైవంతో పొసగదు. అందువల్లనే బుద్ధుడి తర్క సిద్ధాంతం స్పష్టంగా స్వేచ్ఛాయుతమైన సమస్తాన్ని పాలించే వైయక్తిక దైవం అస్తిత్వాన్ని

నిరాకరించడం జరిగింది; సమస్త వ్యక్తిత్వము అజ్ఞాన సృష్టిగా, కర్మ ఆధీనంలో ఉన్నదిగా ప్రకటించాడు.

వాస్తవానికి, ఒకవేళ మనం కేవలం ఒక అదన-వైశ్విక వ్యక్తిగత భగవంతుడి అస్తిత్వాన్ని ఆరోపిస్తేనే తీక్షణంగా ఉనికిలో ఉన్న సమస్య తలెత్తుతుంది. ఆయన విశ్వంగా కాకుంగా, తన జీవుల కొరకు మంచి, చెడులను, బాధ, దు:ఖాలను సృష్టించిన వాడుగా కానీ వాటి వలన ప్రభావితం కాకుండా వాటికి పైన నిలబడినవాడు, పరీక్షిస్తూ, పాలిస్తూ, తన సంకల్పాన్ని బాధ, సంఘర్షణల ఒక ప్రపంచంలో నిర్వర్తించేవాడు, ఒకవేళ కాదంటే తన సంకల్పం కొరకు పనిచేసేవాడు, ఒకవేళ ప్రపంచం ఒక క్రూరధర్మం చేత నడిపించబడితే దానిని అనుమతించేవాడు, ఆయన సహాయం పొందకుండా లేదా అసామర్థ్య సహాయంతో ఉన్నపుడు ఆయన భగవంతుడు కాదు, సర్వసమర్థుడు కాదు, సకల మంచితో ఉన్నవాడు కాదు, సమస్త ప్రేమికుడు కాదు. ఒక అదనమైన వైశ్విక నైతిక దైవపు యొక్క ఎటువంటి సిద్ధాంతం మీద చెడు, బాధలు వివరించబడలేవు - చెడు, బాధల సృష్టి - సమస్యకు సమాధానం బదులు దాని ప్రశ్నను తప్పించే ఒక అసంతృప్తికర సాకు అవుతుంది. అది దేనినీ వివరించదు, లేదంటే తేలికగా లేదా తన విధానాలను నిర్ణయించడానికి ప్రయత్నించే, లేదా తన పనులను క్షమించే దైవాన్ని ఆచరణాత్మకంగా రద్దు చేసి, భగవంతునితో పాటు సైతాను కూడా నిత్యుడు అనే వారి మత పద్ధతి మీద వివరించబడాలి. కానీ అటువంటి భగవంతుడు వేదాంతాలలోని సచ్చిదానందుడు కాలేడు. వేదాంతాలలోని సచ్చిదానందుడు రెండవది లేని ఒకే ఒక అస్తిత్వం; ఏదైతే ఉందో ఆ సమస్తమూ ఆయనే. అప్పుడు ఒకవేళ చెడు బాధలు ఉన్నాయంటే, తానే రూపం దాల్చిన ఆ జీవిలో చెడును, బాధను భరించేవాడు. అప్పుడు మొత్తం సమస్య మార్పు చెందుతుంది. భగవంతుడు తనంతట తాను అసామర్థ్యుడు గనుక రక్షిస్తూ బాధ, చెడులను తన జీవుల కొరకు ఎలా సృష్టించాడు అన్నది ఎప్పటికీ ప్రశ్న కాదు, కానీ ఏకైక, అనంత సచ్చిదానందము ఎలా తనను తాను ఆనందం కాని దానికి, సద్భావాత్మక రద్దుకు నిషేధానికి అనుమతించుకుంటుంది.

పునర్జన్మ రెండు పార్శ్వాలు

సాధారణంగా పునర్జన్మకు తాత్వికమైన నైతికమైన రెండు పార్శ్వాలు ఉన్నాయి. ఆధ్యాత్మిక ఆవశ్యకతకు చెందినది వైశ్విక న్యాయము, నైతిక క్రమశిక్షణల మరో పార్శ్వము. ఈ దృష్టిలో లేక ఈ ప్రయోజనం కొరకు

అంతరాత్మ భూమిమీద ఒక నిజమైన వ్యక్తిగత ఉనికితో ఉన్నదని భావించబడింది. కోరిక, అజ్ఞానముల ఫలితంగా అంతరాత్మ భూమి మీద ఉంది. అది కోరికతో అలసిపోకుండా, తన అజ్ఞాన వాస్తవికతకు, యధార్థ జ్ఞానానికి మేలుకోకుండా ఉన్నంతవరకు భూమిమీద నిలిచి ఉంటుంది, లేదా ఎప్పటికీ తిరిగి వస్తూనే ఉంటుంది. ఈ కోరిక ఎప్పటికీ ఒక నూతన శరీరంలోకి తిరిగి రావటానికి వత్తిడి చేస్తూనే ఉంటుంది; దానికి జ్ఞానోదయమయ్యి, విముక్తి చెందే వరకు అది జన్మ పరిభ్రమణ చక్రాన్ని నిరంతరము అనుసరించవలసిందే. ఏదేమైనప్పటికీ అది భూమి మీదే ఉండక, భూమి స్వర్గసంబంధ లేక నరక సంబంధ ఇతర లోకాల మధ్యకు మారుతూంటుంది. ఎప్పుడు పాప పుణ్యాల శాసనం వలన తన యోగ్యత, అయోగ్యతలు కూడుకొని ఉన్న నిల్వ ఖాళీ చేసుకుంటుందో అంతవరకు, భూమిమీద యేదో ఒక విధమైన ఐహిక దేహంలోకి తిరిగి వస్తుంది. కొన్నిసార్లు మానవుడుగా, కొన్నిసార్లు జంతువుగా, కొన్నిసార్లు వృక్షముగా కూడ. ఈ నూతన పునర్జన్మ స్వభావము, దాని సౌభాగ్యాలు అంతరాత్మ గత కర్మ ద్వారా తనంతట తానే నిర్ణయించబడతాయి; గత చర్యల మొత్తం మంచిగా ఉంటే జన్మ ఉన్నతరూపంలో ఉంటుంది, జీవితం సంతోషంగా లేదా విజయవంతంగా లేదా లెక్కపెట్టలేనంత భాగ్యంతో ఉంటుంది, ఒకవేళ చెడుగా ఉంటే ప్రకృతిలోని ఒక క్రింది రూపంలోకి జన్మ తీసుకుంటాము, ఒకవేళ మానవుడుగా అయినా సంతోషం లేకుండా, విఫలమవుతు పూర్తి దు:ఖము, దురదృష్టాలతో ఉంటాము. ఒకవేళ మన గతచర్యలు, గుణము కలగలుపుగా ఉంటే అప్పుడు ప్రకృతి ఒక మంచి గణకాధికారిగా మన మునుపటి గుణము, విలువల ఆధారంతో సంతోషము బాధ, జయాపజయాల, అరుదైన అదృష్టము, కఠినమైన దురదృష్టాల మిశ్రమమైన ఒక మంచి క్రమబద్ధీకరించే చెల్లింపును మనకు ఇస్తుంది. అదే సమయంలో గత జన్మలోని ఒక బలమైన సంకల్పము లేక కోరిక కూడా మన కొత్త అవతారాన్ని నిర్ణయిస్తుంది. ప్రకృతి ఈ చెల్లింపులకు తరచుగా ఒక గణిత సంబంధ దృక్పథం ఇవ్వబడింది, మన తప్పు చర్యలకు ఒక సరైన ప్రాయశ్చిత్తమును ఎదుర్కొనవలసినదిగా భావించబడింది, మనకు విధించబడిన లేదా శాసించబడిన దాని ప్రతిరూపానికి లేదా దానికి సమమైన దానిని అనుభవించడం లేదా తిరిగి చేరుకోవడం ఉంటుంది; ఒక పన్నుకు పన్ను అనే క్రూరనియమము కర్మధర్మంలో తరచుగా సంభవించే ఒక సిద్ధాంతం; ఎందుకంటే ఈ ధర్మం ఒక గణితవేత్త తన గణనఫలకంతో

ఉండటం ఒక న్యాయాధిపతి దీర్ఘకాల-గత నేరాలకు, దురాగతాలకు తన దండనల సంహితంతో ఉండటం వంటిది. ఇక్కడ ఇంకొకటి కూడా గుర్తించాలి. ఈ విధానంలో పాపపుణ్యాలకు ద్విశిక్ష, ద్విబహుమతి ఉంటాయి; పాపి మొదట నరకంలో హింసను అనుభవిస్తాడు, తర్వాత అదే పాపాలకు మరుజన్మలో ఇక్కడ వేధించబడతాడు, లేదా పుణ్యాత్ముడు స్వర్గసుఖాలను పొందుతాడు, అదే పుణ్యాలకు, మంచికి భూమిమీద కొత్త జన్మలో తిరిగి లాలించబడతాడు.

ఇవి అతి సంక్షిప్తంగా జన సామాన్య అభిప్రాయాలు. ఇవి వేదాంత తర్కానికి ఎటువంటి ఆధారాన్ని ఇవ్వవు, జీవన సార్థకత కోసం చేసే అన్వేషణకు సమాధానం, కాలేవు. ప్రపంచంనుండి బయట పడడమనే ఒకే ఒక్క చివరి అవకాశం తప్ప మరే పరిష్కారము లేని, ఒక అజ్ఞాన చక్రం మీద అంతులేకుండా తిరగడానికి ఒక ప్రయోజనకర సాధనంగా మాత్రమే ఉన్న ఒక విశాల ప్రపంచం మనగలగడానికేనిజమైన కారణం లేని ప్రపంచం, పాపపుణ్యాల పాఠశాలగా మాత్రమే పనిచేసే ఒక ప్రపంచం, కానుకలు, కొరడా దెబ్బల వ్యవస్థ ఉన్న ప్రపంచం మన మేధస్సుకు అంగీకార యోగ్యమైనదిగాదు. మనలోని అంతరాత్మ లేక అధ్యాత్మ గనుక దివ్యమైనది, అమరమైనది, లేక స్వర్గ సబంధంమైనది అయితే ఈ విధమైన మొరటు, ఆదిమజాతి సంబంధమైన కేవల నైతిక విద్యా పాఠశాలకు పంపబడదు. అది అజ్ఞానంలోనికి ప్రవేశించినట్లైతే, అజ్ఞానం ద్వారా తప్పక పనిచేయవలసిన యేదో ఒక విశాల సూత్రము లేక సంభావ్యత ఉన్నందునే అయివుంటుంది.

CWSA.21-22:835-37

నియతివాద స్థాయిలు

చర్య అనేది జీవికి గల శక్తికి ఫలితం, కానీ ఈ శక్తి ఒకే రకమైనది కాదు; అధ్యాత్మ, చిత్-శక్తి శక్తి, అనేక రకాల శక్తులలో తనను తాను అభివ్యక్తం చేసుకొంటుంది. మనస్సుకు సంబంధించిన అంతర్గత చర్యలున్నాయి. జీవత కార్యకలాపాలు, కోరిక, అభిరుచి, ప్రేరణ, శీలం, శరీర ఇంద్రియాల కార్యకలాపాలు, సత్యం జ్ఞానం, అందం, నైతికత నుండి చెడుకోసం జరిగే అన్వేషణ, అధికారం, ప్రేమ, ఉల్లాసము, సుఖం, అదృష్టం, విజయం, సంతోషము, అన్ని రకాలుగా జీవన సంతృప్తులు, జీవిత విస్తరణ, వ్యక్తిగత లేదా సామూహిక వస్తువులపై తపన, శరీరానికి కావలసిన ఆరోగ్యం, బలం, సామర్థ్యం, దేహసంతృప్తి కోసం పడే తపన, ఆత్మకు గల అనేక చర్యలు,

అన్ని అనుభవాలు ఇవన్నీ కలిసి జీవితాన్ని చాలా క్లిష్టంగా మారుస్తాయి. దాని వైవిధ్యాన్ని ఒకే సూత్రానికి అనుకూలంగా పక్కన పెట్టలేదు. ఒకే ద్వంద్వత్వంగా ఉన్న నైతిక మంచిచెడులను అనేక విభాగాలుగా విడగొట్టలేరు. మానవ నైతిక ప్రమాణాల నిర్వహణ విశ్వంపై ఏకైక ప్రవృత్తి అయి ఉండదులేదా కర్మని నిర్ణయించే ఏకైక సూత్రంగా ఉండదు. ఒకవేళ శక్తి స్వభావం ఫలితాల స్వభావాన్ని నిర్ణయించాలి అనేది నిజమైతే, ఈ వ్యత్యాసాలన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాలి, ప్రతి దానికి తగిన ఫలితం ఉండాలి. సత్యం - జ్ఞానం కోసం అన్వేషిస్తున్న శక్తి తప్పనిసరిగా దాని సహజఫలితాన్ని కలిగి ఉండాలి. దాని ప్రతిఫలం మీరు కోరుకుంటే సత్యం వైపు ఎదుగుతారు. జ్ఞానం పెరుగుతుంది; అబద్ధం కోసం ఉపయోగించే శక్తి వలన ప్రకృతిలో అబద్ధం పెరుగుతుంది. అజ్ఞానంలో మరింతలోతుకి మునిగిపోతారు. అందంకోసం తపన పడే శక్తి దాని ఫలితంగా ఇంకా అందమైన ప్రభావం. ఆనందం పెంచుతుంది లేదా, అలా నిర్దేశించినట్లయితే, జీవన ప్రకృతిలో ఉన్న అందం-సామరస్యం పెరుగుతుంది. శారీరక ఆరోగ్యం, బలం, సామర్థ్యం కోసం వెతికే క్రమంలో బలమైన వ్యక్తిగా లేదా విజయవంతమైన క్రీడాకారుడిగా గుర్తించబడతారు. మంచి కోసం చేసే సాధనలో వెలువడే శక్తి తప్పని సరిగా దాని ఫలితాన్ని లేదా బహుమతిని కలిగి ఉంటుంది. ధర్మంవైపు ఎదిగేందుకు సహాయపడుతుంది. నైతిక ఆనందం, సరళమైన సంతోషం, సహజమైన మంచితనం స్వచ్ఛంగా సమృద్ధిగా ఉంటాయి. వ్యతిరేకశక్తుల శిక్ష మరింత లోతైన చెడుకి దారితీస్తుంది. ప్రకృతిలో తీవ్ర అసమానతను, వక్రీకరణను తెస్తుంది. ఇవి మితిమీరిన సందర్భంలో ఆధ్యాత్మిక మహా వినాశనం జరుగుతుంది. అధికారము లేదా ఇతర కీలక ప్రాణాధారమైన పనులకోసం ముందుకు వచ్చిన ఒక శక్తి తప్పనిసరిగా ఈ ఫలితాలను ఆజ్ఞాపించే సామర్థ్యాన్ని పెంచడానికి లేదా కీలకబలాలను సమృద్ధిగా చేయడానికి దారితీస్తుంది. ఇది ప్రకృతిలో జరిగే సాధారణ వైఖరి, ఇది ఖచ్చితమైన న్యాయం, శక్తిసామర్థ్యాలను తగిన ప్రతిస్పందనగా కలిగి ఉంటుంది. పందెంలో బహుమతి వేగవంతమైన వారికి దక్కుతుంది; యుద్ధంలో విజయం ధైర్యవంతులకు, బలమైన వారికి నైపుణ్యం గల వారికి దక్కుతుంది, సమర్థవంతమైన మేధస్సు, శ్రద్ధగల అన్వేషకుడికి జ్ఞానపారితోషికం కేటాయించబడుతుంది. నీతిమంతులు, గౌరవప్రదంగా ఉన్నవారికి మంచి వ్యక్తులుగా ఉన్నప్పటికి నిదానంగా, బలహీనంగా, నైపుణ్యతలేమిగా, తెలివితక్కువగా ఉన్న కారణంగా ఈ

బహుమతులు, పారితోషికాలు దక్కవు. ఈ ఇతర జీవితశక్తులను కోరుకుంటే, వాటికి అర్హత సాధించాలి; సరైన శక్తిని ముందుకు తీసుకురావాలి. అర్హత లేకపోయినా ఒకవేళ ప్రకృతి అలా చేస్తే, అన్యాయం జరిగిందని ఆరోపించవచ్చు. ఈ సంపూర్ణమైన, సరైన సాధారణ అమరిక వల్ల అన్యాయం జరిగిందని నిందించడానికి ఎటువంటి కారణం లేదు. అలాగే భవిష్యత్‌జీవితం లో సమతుల్యం సరిదిద్దాలనే హక్కు లేదు. తద్వారా మంచి వ్యక్తికి అతని పుణ్యానికి ఉన్నత పదవిని, లేదా సంపదలని లేదా సంతోషకరమైన, సులభమైన, బాగా స్థిరపడిన జీవితాన్ని సహజ బహుమతిగా ఇవ్వవచ్చు. కానీ అది పునర్జన్మ ప్రాముఖ్యతను, కర్మ సిద్ధాంతానికి తగిన ఆధారం కాదు.

CWSA 21-22:841-43 *- శ్రీ అరవిందులు*

కర్మ ధర్మం నుండి స్వేచ్ఛ

గతాన్ని మర్చిపోయే మార్గం

ప్రజలు తరచుగా గతాన్ని మరచిపోవడానికి ప్రయత్నిస్తారు, కానీ అది జరగదు. ఒకసారి అది మీ జీవితంలోకి తీసుకురావడానికి ఉద్దేశించిన అన్ని పాఠాలను తీసుకువస్తుంది. (ఇది క్షీణించింది, కాబట్టి మీరు విషయాన్ని దాని లోతైన సత్యంలో చూస్తారు), దాని ప్రయోజనం పూర్తవుతుంది, అది అదృశ్యమవుతుంది. కర్మ అనేది మనం నిజమైన మార్గంలో ఉపయోగించక మనవెంట ఈడ్చుకొంటూ వస్తున్న యధార్థ విషయాలని నా నమ్మకం. మనం ప్రతి సంఘటన లేదా ప్రతి సందర్భం తీసుకువచ్చిన పాఠాన్ని పూర్తిగా స్పష్టంగా నేర్చుకున్నట్లయితే, అప్పుడు దాని ప్రయోజనం పూర్తవుతుంది.

ఇది అనుసరించడానికి, పరిశీలించడానికి ఆసక్తి కలిగించే అనుభవం.

శ్రీమాత : శిష్యునితో సంభాషణ : నవంబర్ 5, 1960

అతిమానస శక్తి కర్మ

నేను కొత్త శక్తితో, అతిమానసశక్తితో దానిని చూశాను. అది పూర్తిగా కొత్త విషయం... కర్మ ద్వారా వచ్చే పర్యవసానాలను తొలగించే శక్తి ఏదీ లేదని భావిస్తారు. వరుస చర్యల ద్వారా దాన్ని అలసిపోయేలా చేస్తే తప్ప దాని పరిణామాలు రూపాంతరం చెంది, తొలగించబడవు. అయితే

అతిమానసశక్తితో ప్రక్రియకు సంబంధించిన అగుడులన్నింటినీ వేయకుండానే చేయవచ్చు అని తెలుసుకోండి.

శ్రీమాత : శిష్యునితో సంభాషణ : నవంబర్ 20, 1958

దైవకృప కర్మ పర్యవసానాలను రద్దు చేయగలదు

ఒక వ్యక్తి తన గత తప్పులను పునరావృతం చేయనప్పుడు, దైవికశక్తి, దైవికదయ, జీవిలో వాటి పర్యవసానాలను, వాటి కర్మను రద్దుచేస్తుంది. కానీ తప్పులు పునరావృతం చేస్తుంటే మాత్రం దేనినీ రద్దు చేయలేరు. ఎందుకంటే ప్రతి నిమిషం వాటిని పునఃసృష్టిస్తారు. తొలగించాల్సిన కర్మ కూడా ఒక వ్యక్తి తీవ్రమైన తప్పు చేసినప్పుడు (ఇది తీవ్రంగా ఉండవచ్చు లేదా కాకపోవచ్చు. కానీ ప్రధానంగా తీవ్రమైన వాటి గురించి ఆందోళన చెందుతాము). అలాంటి తప్పులు జీవితంలో వాటి పర్యవసానాలను కలిగి ఉంటాయి. దైవిక కృపను మీరు ప్రార్థించనపుడు, ఆ కర్మను రద్దు చేసే శక్తి దానికి ఉంటుంది. దాని పర్యవసానాలను తగ్గించగలదు. కానీ మీరు మళ్ళీ ప్రారంభించినప్పుడు మాత్రమే దయ దీన్ని చేయగలదు. చేసిన తప్పు పునరుద్ధరించబడనప్పుడు, గతాన్ని పూర్తిగా శుద్ధి చేయవచ్చు, రద్దు చేయవచ్చు, దానిని శాశ్వత వర్తమానంగా మార్చకూడదు. నేను దానిని ఒకే వాక్యంతో చెప్పాను. కాని అదే తెలివితక్కువ తప్పును నిరవధికంగా కొనసాగించవచ్చని తద్వారా దయ నిరవధికంగా అన్ని పరిణామాలను రద్దు చేయవచ్చని ప్రజలు నమ్మాలని నేను కోరుకోలేదు. అది అలా కాదు! గతాన్ని భవిష్యత్తుపై ఎలాంటి ప్రభావం చూపని విధంగా రద్దు చేయవచ్చు. కానీ మీరు మీలో చెడుతలంపును ఆపే పరిస్థితిలో ఉండాలి. మీరు అదే తలంపును మళ్ళీ మళ్ళీ చేయకూడదు.

శ్రీమాత : శిష్యునితో సంభాషణ : జూన్ 2, 1960

ఓహ్, అన్నింటికన్నా భయంకరమైనది ఏమిటంటే, ఒకరికి బలం, ధైర్యం లేనప్పుడు ఎన్నిసార్లు వారు నాకు చెప్పడానికి వస్తారు. "నేను చనిపోవాలనుకుంటున్నాను. నేను పారిపోవాలనుకుంటున్నాను, నేను చనిపోవాలనుకుంటున్నాను" అని. 'అయితే చావండి, అప్పుడు మీరే చనిపోండి! మీ అహంకు మనుగడనివ్వమని ఎవరూ మిమ్మల్ని అడగరు! మీరు చనిపోవాలనుకుంటున్నందున మీరే చనిపోండి! మీ అహంకారానికి లోబడి మరణించడానికి అధైర్యం, నిజమైన ధైర్యం కలిగి ఉండండి'

కానీ ఇది కర్మ కాబట్టి, ప్రతి ఒక్కరు తప్ప, ఏదో ఒకటి స్వయంగా చేయాలి. కర్మ అనేది అహంకార నిర్మాణం; అహం తప్పని సరిగా ఏదో ఒకటి చేయాలి, దానికోసం ప్రతిదీ మనం చేయలేము. ఇదే, ఇదే విషయం; కర్మ అనేది అహం చర్యల ఫలితం, అహం త్యజించినప్పుడు మాత్రమే కర్మ కరిగిపోతుంది. ప్రతి ఒకరు దానికి సహాయపడగలరు, ఒకరు దానికి సహాయపడగలరు, దానికి బలాన్ని ఇవ్వగలరు, ధైర్యాన్ని ప్రసాదించగలరు, కానీ అహం దానిని ఉపయోగించుకోవాలి.

శ్రీమాత : శిష్యునితో సంభాషణ : నవంబర్ 22, 1958

సర్వోన్నత చైతన్యం మాత్రమే మీ కర్మపై ప్రభావం చూపుతుంది. మానవ చేతనలన్నింటినీ మించి ఈ చేతన స్వతంత్రంగా ఉంటుంది.

CWM 15:231 — *- శ్రీ మాత*

అనుగ్రహము : కర్మ

ఒక విధమైన విధివిలాసం కొన్ని సమయాలలో పెనుభారం అనిపిస్తుంది. భారతదేశంలో దానినే కర్మ అంటారు. అది గత జన్మల ఫలితం. నిజానికి దీనిని లేకుండా చేసుకోవాలి. ఇది వ్యక్తిపై భారంలా ఉంటుంది.

అదిలా జరుగుతుంది. చైత్యపురుషుడు ఒక జీవితం నుండి మరో జీవితానికి సాగిపోతుంటాడు. భువిపై ప్రతి జన్మ, మరింత పురోగతికి మరింత ఎదుగుదలకు ఒక సందర్భం అవుతుంది. ఇలా అవ్వవచ్చు. ఈ అంతరాత్మ ఒకానొక అనుభవం పొందడానికి ఒకానొక విషయం నేర్చుకోవడానికి, ఖచ్చితమైన అనుభవం ద్వారా ఒకానొక సామర్థ్యాన్ని యంత్రాంగాన్ని అభివృద్ధి చేయాలని జన్మ తీసుకొంటాడు. అప్పుడు ఏ అనుభవాన్ని ఆ జీవితంలో పొందాల్సి ఉందో, ఏదో ఒక కారణం చేత - చాలా కారణాలు ఉండవచ్చు - ఆ అంతరాత్మ ఖచ్చితంగా ఎక్కడయితే పడాలని అక్కడికి రాదు. ఒక రకమైన స్థానభ్రంశం జరుగవచ్చు. విరుద్ధమైన పరిస్థితులు అచట ఉండవచ్చు - అలా జరుగవచ్చు - అలాంటి స్థితిలో ఆ అవతరణ పూర్తిగా పరాజయం పాలై ఇంకొంచెం మంచి సందర్భం కోసం వేచి ఉండేందుకు ఆ అంతరాత్మ వెళ్ళిపోతుంది. కానీ మిగతా వాటి విషయంలో ఆ అంతరాత్మ తాను ఏదయితే ఖచ్చితంగా చేద్దామని కోరుకుంటుందో అది చేయడానికి అవకాశం ఉండకపోవచ్చు. తనకి తాను కొన్ని అసహ్యకర సందర్భాలలో లాగబడి ఉ

ండవచ్చు. అసహ్యం అనేది కేవలం విషయపరంగానే గాని, దాని సొంత అభివృద్ధికే తగనిది అవుతుంది. దీనివల్ల ఎప్పుడూ కొన్ని మరింత కష్టమైన పరిస్థితులలో, ఆ అనుభవాన్ని తిరిగి మొదలుపెట్టే అవసరం ఏర్పడుతుంది.


కానీ ఏదయినా జరుగవచ్చు. చూడండి, ఇప్పుడు ఈ రెండవ ప్రయత్నం కూడా ఒక ఓటమి అయితే, పరిస్థితులన్నీ ఆ చైత్యపురుషుడు ఏదయితే చేయాలని కోరుకున్నాడో అవి జరిగే అవకాశం అసాధ్యం అయినప్పుడు, ఉదాహరణకి ఒక శరీరంలో ఉండి చాలినంత సంకల్పం లేకుండా లేక ఆలోచనలో వైకల్యం ఉండి అహంకారం కూడా మొండిగా ఉంటే, ఆ ప్రయత్నం ఆత్మహత్యలో ముగుస్తుంది, అదొక భయానకస్థితి. నేను దానిని చాలాసార్లు చూచాను. అది ఒక భయంకరమైన కర్మని సృష్టిస్తుంది. ఆ అంతరాత్మ జయించగల స్థితికెదిగి, తాననుకొన్నది చేయగలగడానికి ముందు జీవితం తరువాత జీవితాన్ని తిరిగి తిరిగి తీసుకొంటూ ఉండవలసి వస్తుంది. ప్రతీసారి పరిస్థితులు చాలా కష్టంగా మారుతాయి. ప్రతీసారి కూడా గణనీయమైన పెద్ద ప్రయత్నం కావాల్సివస్తుంది. అసలు ఒకరు దానిలోనుండి బయటికి రాలేరని కొన్నిసార్లు చెప్పబడింది. నిజానికి గత ఉపచేతన జ్ఞాపకం ఈ కష్టాలని తప్పించుకోవాలనే ఒక రకమైన నిరోధించలేని కోరికను సృష్టిస్తుంది, అతను మరలా ఆ మూర్ఖత్వంతో లేక ఇంకొంచెం ఎక్కువ మూర్ఖత్వంతో సైతం మొదలుపెడతాడు. అసలే ఉన్న కష్టం చాలా పెద్దది దానికి ఇంకోటి జోడించబడింది. నీకు సహాయం చేయడానికి, బోధించడానికి, మార్గదర్శకం చేయడానికి ఎవరూ లేని క్షణాలు కూడా ఉంటాయి. క్షణాలే గాక పరిస్థితులు కూడా ఉంటాయి. నీవు పూర్తిగా ఏకాకివి. దేనికి అంటిపెట్టుకొని ఉండాలో తెలియదు. ఆ పరిస్థితి ఎంతో భయంకరంగా తయారు అవుతుంది, పరిస్థితులు చాలా హేయంగా ఉంటాయి.

కానీ ఒకే ఒక్కసారి ఆ అంతరాత్మ కనుక ఒక విజ్ఞప్తి లేక నివేదన చేసినచో, ఒకసారి భగవత్కృపతో సంబంధం ఏర్పడినచో, తదుపరి జీవితంలో, వెంటనే ఒక దెబ్బతో అన్నీ కొట్టుకుపోయే పరిస్థితులలో తనకు తాను కనుగొంటాడు. ఆ క్షణంలో నీకు కావలసినది కొన్ని సమయాలలో యదార్థప్రేమ సరిపోయినా, గొప్ప ధైర్యం, గొప్ప సహిష్ణుత అవసరం అవుతాయి. విశ్వాసం ఉంటే కనుక - కొంచెం, చాలా కొంచెం ఉంటే చాలు - అప్పుడు ప్రతీది తుడిచిపెట్టుకుపోతుంది. కానీ చాలా సందర్భాలలో నీకు కావలసినది నిష్ఠగల

ఒక గొప్ప ధైర్యం, సహించగల సామర్థ్యం, పట్టువిడువకుండడం, నిరోధించడం, ముఖ్యంగా గత ఆత్మహత్య విషయంలో ప్రత్యేకంగా ఆ మూర్ఖపు పని మళ్ళీ తిరిగి మొదలుపెట్టాలనే ప్రలోభాన్ని నిరోధించడం, ఎందువలననగా అది ఒక భయంకరమైన రూపం దాలుస్తుంది. కష్టాన్ని సూటిగా దాని మోములోనికి చూడలేకపోవడం అనేది ఒక అలవాటుగా అవుతుంది. అలా చూడటం ఉంటే పోరాటమే ఎప్పుడన్నా బాధ వచ్చినప్పుడు ఆ కష్టాన్ని గ్రహించే బదులు దాన్నే గట్టిగా పట్టుకొని కూర్చునే బదులు అంటే లోలోపల అలజడి లేకుండా, లొంగకుండా అవును, అన్నింటినీ మించి నేను ఇంక కొంచెం కూడా భరించలేను అని నీలో ఆ భావన ఏర్పడినప్పుడు లొంగకుండా ఉండాలి. నిశ్చలంగా ఉండు. ఆ చలనాన్ని అనుసరించ వద్దు, ఆ కంపనానికి శిరసు వంచవద్దు. కావలసింది అది, కేవలం అదే; దైవకృపయందు విశ్వాసం, దైవకృప అవగాహన లేనియెడల పిలుపు తీవ్రత, లేక ఇంకా ఉత్తమం ఏమిటంటే, ప్రతిస్పందన, ప్రతిస్పందన ముడివిడవడడం, ముడి భగ్నం కావడం, భగవత్కృప అద్భుత ప్రేమకు ప్రతిస్పందన.

బలమైన సంకల్పం లేకుండా అన్నిటిని మించి, ప్రాణాంతకమైన ప్రలోభాన్ని నిరోధించే సామర్థ్యం చాలా కష్టం. ఇది ఎన్నో జన్మలనుంచి పేరుకుపోయిన శక్తిగా ఉంది. ప్రతి ఓటమి దానికి కొత్త శక్తిని ఇస్తుంది. చిన్న విజయం అయినా దానిని కరిగించగలదు.

CWM.15:371-73



కార్యాచరణ

మహాదివ్యానుగ్రహము

ప్రతి వ్యష్టి లేదా సమష్టిపై దివ్యానుగ్రహము పనిచేస్తూన్న దానిని బట్టి ప్రతి అంశం, ప్రతి ఒక్క అంశం ఖచ్చితంగా అలా కాకపోయినా దాని స్థానంలో అది ఉన్నది.

విశ్వచలనంలో సమష్టిపై దివ్యకృప పనిచేసినపుడు ప్రతి అంశం విషయమూ ప్రతి సూత్రము దాని కర్మఫలితంగా దాని స్థానంలో అది ఉంటుంది. అదే మనం గమనించినప్పుడు అక్రమత గందరగోళంగా కన్పిస్తుంది.

ఒక వ్యక్తిపై దివ్యానుగ్రహం పనిచేసినపుడు అది ప్రతి వ్యక్తికీ అతడేమిటో, అతడు సాక్షాత్కరింపజేసుకొన్నదేమిటో, అది అతనికి అత్యంత గొప్ప స్థానం లభించేటట్లు చేస్తుంది.

కొంతమంది అసాధారణ వ్యక్తులలో పనిచేసే మహా దివ్యానుగ్రహం ఉంది. అది అతడు ఎలా ఉన్నాడో దానిని బట్టి గాక అతడెలా తయారవ్వాలో దానిని బట్టి అతని స్థానాన్ని నిర్ణయిస్తుంది. అంటే వ్యక్తిగత అభివృద్ధి కన్నా, వైశ్వజగత్తులోని స్థానం, ముందు ఉంటుంది.

శ్రీమాత : శిష్యునితో సంభాషణ : *నవంబర్ 22, 1958*

దైవకృప, కర్మకు పూర్తిగా వ్యతిరేకం

మనం "కర్మ గొలుసుకు బంధించబడినాము" అని చెప్పారు కదా. కానీ కొన్ని సమయాలలో దివ్యానుగ్రహం ఉంటే అది భిన్నం అవ్వవచ్చు... దివ్యానుగ్రహం కర్మతో పూర్తిగా విభేధిస్తుంది. ఎండలో పెట్టిన వెన్నలా అది కరిగిపోయేటట్లుచేస్తుంది. తెలుసా!

అదే నేను చెప్తున్నాను. ఇప్పుడు నీవు చెప్పినట్లుగా గాక నేను నీ స్థానంలో ఉండి మాట్లాడుతున్నాను. నీలో నిజంగా తీవ్ర ఆకాంక్ష, తీవ్ర ప్రార్థన ఉంటే నిజంగా నీవు పూర్తిగా మార్పు చెందే శక్తిని దేనినో క్రిందకు దించగలవు. అదే నిన్ను పూర్తిగా మారుస్తుంది. ప్రతి విషయాన్ని మార్చివేస్తుంది. ఈ విషయాన్ని బాగా అర్థం చేసుకోవడానికి ఒకఅతి చిన్న ఉదాహరణ చెపుతాను. అనుకోకుండా ఒక రాయి లేదా ఒక పెంకు వదులుగా తయారైనపుడు క్రింద పడిందనుకుందాం. అది క్రిందపడిపోతుంది కదా? కాని ఎవరైనా మానసికలేదా ప్రాణికశక్తి కలిగిన వాళ్ళెవరైనా ఆ దిశగా వెళ్తూ చేయి అడ్డుపెడితే భూమిపైగాక అది చేతిపై పడుతుంది. అక్కడ అతడు ఆ రాయి విధిని పూర్తిగా మార్చేసాడు. ఇక్కడ మరో నిర్ణాయకత చోటు చేసుకుంది. ఎవరి తలపైనో పడక చేతిపై పడుతుంది. ఎవర్నీ చంపలేదు. ఇది మరొక

స్థాయి నుండి చేతనా సంకల్పం అచేతనా యంత్రాంగంలోనికి ప్రవేశించడం ద్వారానే జరిగింది.

CWMS.90-91

కర్మపర్యవసానాలు

కనుక కర్మ ఫలితాలు కఠినంగా ఉండవు గదా?

కాదు, కానే కాదు. అన్ని మతాలలోనూ నిర్దిష్టమైన నిబంధనల నేర్పరిచారు. కానీ ఇదంతా వారిని వారు ప్రకృతికి బదులుగా తమను నిలబెట్టుకొని జనం కళ్ళేలు పట్టుకోవాలని చూచారు అని అనుకొంటున్నాను. అందుకే వారు 'నీవు చేసేదానికి తప్పనిసరియైన పర్యవసానం ఉంటుంది' అంటారు. పరిణామ క్రమంలో పూర్తిగా అచేతనా అహంకారంతో వాళ్ళేం చేస్తున్నారో తెలియక చేసే పనులను నివారించడానికి ఇలాంటి భావనలు కొంతమేరకు అవసరమే. చాలామంది ఇంకా అలాగే ఉన్నారు. చాలా ఎక్కువమందే ఉన్నారని నేను అనుకుంటున్నాను. వారు వారి భావాలనే అనుసరిస్తారు. వారు చేసే పనుల ఫలితాలను వారుగానీ ఇతరులుగాని ఎదుర్కోబోతున్నామని తమలో తామనుకోరు. ఆలోచించరు. అలాంటి వాళ్ళకు తీవ్రంగా నేరుగా చెప్పడం మంచిదే "జాగ్రత్త. నీవు చేసే పనికి చాలా రోజులవరకు వాటి ఫలితాలననుభవిస్తావు! మరి కొందరు "నీవు మరోజన్మలో అనుభవిస్తావు". అవి కల్పిత కథలైనప్పటికీ, మనుషుల మంచికోసమే. ఇంకా కొన్ని మతాలు "ఓహ్! నీవు ఆ పాపం చేస్తే ఎప్పటికీ నరకంలో ఉంటావు. ఈ హెచ్చరిక వారిని కొద్దోగొప్పో వెనక్కి తగ్గేటట్లు చేస్తుంది. ఏదైనా ప్రేరణ, సంఘటనలో కాస్త వెనక్కి తిరిగి ఆలోచించే ప్రయత్నం చేస్తారు. ఒక్కొక్కసారి కొంతకాలం తర్వాతనైనా వస్తుంది.

కచ్చితంగా ఇదింతే అనలేం. ఇవన్నీ నిజాయితీ లోపించిన మానసిక నిర్మాణాలే. విషయాలన్నింటినీ ముక్కలు ముక్కలుగా చేసి "ఇలా చేయి, అలా చెయ్యి. ఇది ఇలా కాకపోతే అలా ఉంటుంది". ఓహ్! ఇదంతా పెద్ద గందరగోళమైన జీవితం మనుషులు భయపడి పిచ్చివాళ్ళైపోతారు" ఇది అంతేనా లేక అదా? వారు ఇలానూ, అలానూ ఉండరు కానీ ఉన్నత స్థానాన్ని అధిరోహిస్తారు. కానీ ఆ అంతస్తు తలుపు తీయడానికి గది తాళం చెవి ఇవ్వాలి. తాళంచెవి కావాలి. కానీ దాన్ని తీయడానికి కావలసిన తాళంచెవి నిజాయితీ తీవ్ర ఆకాంక్ష, తీవ్ర ప్రార్థన. లేదా కానీ అని వారు కొంతమంది ఒకటిని, మరికొంతమంది మరొకటిని మెరుగుగా భావిస్తారు. రెండింటిలో ఒక నిగూఢశక్తి ఉంది దానిని ఎలా ఉపయోగించుకోవాలో నీకే తెలియాలి.

రెండింటిలోనూ అందం ఉంది. ఈ రెండూ ఎందుకు అందంగా ఉన్నాయో ఏమిటో మరొకసారి మాట్లాడతాను. కొందరు ప్రార్థన ఇష్టపడతారు. కానీ లోతుగా హృదయాల్లోకి వెళ్తే కనిపించేదంతా గర్వమే. ఇంకా చెప్పాలంటే బేలత్వం. కొందరిలో అసలు సంకల్పమే ఉండదు. ప్రయత్నిస్తారు కానీ ఆకాంక్షించరు. వారిలో ఆకాంక్ష, జ్వాల, నమ్రత జ్వాల ఉండదు.

కర్మను తొలగించాలంటే గొప్ప నమ్రత, సంకల్పము రెండూ అవసరమే.

నా ప్రియ బిడ్డలారా తిరిగి కలుసుకొనే దాకా శుభం.

CWM.5:91-92

కర్మచక్రం నుండి బయటపడాలి

కర్మచక్రం నుండి దివ్యచలనం వైపు పయనించడమే ఖచ్చితంగా యోగా ముఖ్య ఉద్దేశం. యోగంతో నిస్సహాయంగా విచారంగా అజ్ఞానబానిసలా గాక యాంత్రిక స్వభావాన్నంతా వదిలి ఉన్నత శిఖరాన్నధిరోహించి చైతన్యంతో శక్తివంతమైన పరికరంలా తయారౌతావు. ఈ చైతన్య చలనం రెండు మార్గాలననుసరిస్తుంది. ప్రప్రథమంగా ఆరోహన జరుగుతుంది. పదార్థ చైతన్యం నుండి ఉన్నత చైతన్య స్థితికి నిన్ను నీవు ఉద్ధరించుకొంటావు. కానీ నిమ్నం, ఉన్నతంలోకి జరిపే ఆరోహణ, ఉన్నతాన్ని, నిమ్నంలోనికి అవరోహించ పిలుస్తుంది. ఈ విధంగా పృథ్వికి పైగా నీవు ఉద్ధరితమైనపుడు, ఊర్ధ్వానున్న దానిని కొంత భువిపైకి తీసుకొస్తావు. అంతే వెలుగు తన పాత స్వభావాన్ని రూపాంతరీకరించే, లేక రూపాంతరీకరించడానికి మొగ్గుచూపే కొంత వెలుగును, కొంత శక్తిని క్రిందకు తీసుకొస్తావు. ఆ స్థితిలో ఒక దానికొకటి వేర్వేరుగా విడివిడిగా, సంబంధం లేనివిగా, అసదృశంగా నీలో ఉన్న ఇవన్నీ - నీలోని ఉన్నతమైనది, నిమ్నమైనది, అంతర, బాహ్యమైన నీ అస్తిత్వ, చేతన, పొరలు కలుసుకొంటాయి. అధోతలం, బాహ్యంగా అంతరంగంలో ఉన్న చైతన్యం నెమ్మదిగా ఒకదానికొకటి పూర్తిగా కలిసిపోయి, కరిగిపోయి సామరస్యతగా సత్యంగా విలీనమౌతాయి.

CWM.3:30-31 — *- శ్రీ మాత*

అహానికి మరణించడం

బలం, ధైర్యం, ఓటమినెరుగనిదేదో నీలో లేకపోవటం అత్యంత భయంకలిగించే విషయం. "నేను చనిపోవాలనుకొంటున్నాను, నేను పారిపోవాలనుకుంటున్నాను" అని ఎంత తరచుగా వారొచ్చి చెబుతుంటారో! అప్పుడు వారికి అందే సమాధానం ఇలా ఉంటుంది. "మంచిది. అయితే

నీకు నీవు మరణించు! నీ అహాన్ని జీవింపజేసుకోమని నిన్నెవరూ అడగలేదు. నీవు మరణించాలనుకుంటున్నావు. కాబట్టి నీకు నీవే మరణించు! నీ అహంకారానికి నీవు మరణించే ధైర్యం, నిజమైన ధైర్యం నీకుండాలి.

కానీ అదొక కర్మ కాబట్టి నీకు నీవే ఏదో చేసుకోవాలి. అహం, ఒక నిర్మాణమే కర్మ. అహమే ఏదో కొంతతప్పక చేయాలి, దాని కోసము ప్రతిదీ చేయడం కుదరదు. అసలు సత్యం ఇది; అహంకారపు చర్యా ఫలితమే కర్మ, ఎప్పుడైతే అహాన్ని త్యజించుతావో కర్మ కరిగిపోతుంది. అహానికి సాయం చెయ్యి, దానికి సహకరించు, దానికి క్రియాశక్తినివ్వు. ధైర్యంతో దాన్ని నింపెయ్యి, కాని అది వాటినుపయోగించుకోవాలి.

నిజంగా ప్రస్తుత మనం ఏమిటో, కొన్ని సమయాలలో నీ తల తిరిగి పడబోయేటట్లు చేసే దానికి మధ్య పెద్ద అఘాతమే ఉంది. నీ తల తిరుగుడుకి నీవు తలవంచకు. చలించకు. రాయిలాగా అది వెళ్ళిపోయే వరకూ నిశ్చలంగా ఉండు.

సాధారణంగా ఎప్పుడైతే కర్మ జయించబడే, జీర్ణం చేసుకోబడే దివ్యానుగ్రహంతో కరిగిపోయి, జయించబడే సమయం వస్తుందో, అపుడే కర్మకు కారణమైన సరైన వాస్తవాల బింబం లేక జ్ఞానం కర్మల కారణాలు. జ్ఞానం అనుభవంలోకి వచ్చి లేక అనుభవం ప్రాప్తిస్తాయి. ఆ క్షణంలో నీలో ప్రక్షాళన మొదలవుతుంది.

ఎచట సూచనలు అత్యంత బలీయమో, అత్యంత బాధామయ విషయం దగ్గర నీవు దెబ్బను భరించితీరాలి. లేనియెడల మళ్ళీ అంతా ఎప్పుడూ ఆరంభించవలసి ఉంటుంది. ఎప్పుడూ ఆరంభించవలసి ఉంటుంది.

CWM.15:373 - శ్రీమాత

కర్మధర్మం వెనుక గల మహనీయ సత్యం

కర్మ, జీవి కొనసాగింపు

జనబాహుళ్య జీవనము, జగజ్జీవనమూ కొనసాగింపు మాత్రమే గాక స్వకీయ పునర్జన్మద్వారా వ్యక్తి జీవన కొనసాగింపు కూడా ఉన్నట్లయితే, అతనికి సదా అభివృద్ధి చెందుతుండే, ఆత్మ, స్వభావం, అనుభవం అతనికున్నట్లైతే, అతని శక్తుల కార్యనిర్వహణ ఉన్నట్టుండి తెగిపోకుండా ఉండడం అతనికి అనివార్యం. కాని అతని అవిచ్ఛిన్నంగా అభివృద్ధి చెందే మనుగడలో ఎప్పుడో ఒకప్పుడు వాటి పర్యవసానాలను అతడు, భరించక తప్పదు. మానవజీవి, స్వభావం, జీవన పరిస్థితులు అతని అంతరంగ బాహ్య కార్యకలాపాల ఫలితం, ఏదో ఆకస్మికం, అకారణంగాదు; అతడినతడేమి చేసుకున్నాడో అదే అతడు; గత మానవుడే ఇప్పుడున్న మానవుని తండ్రి, ప్రస్తుతమానవుడే కాబోతున్న మానవుని తండ్రి. ప్రతి జీవి తానేది విత్తితే తిరిగి అదే పొందుతాడు. అతడు చేసిన దాని నుండి లాభం పొందుతాడు, ఏమి చేస్తే అదే బాధిస్తుంది. ఇది కర్మ నియమం, కర్మ క్రియ, ప్రకృతిశక్తి పనిచేస్తున్న గొలుసుకట్టు, ఏది ఇతర జీవిత సిద్ధాంతాల నుండి లేకుండా పోయిందో అది మన ఉనికి, స్వభావం, శీలం, క్రియల గమనం మొత్తానికి అర్థాన్నిస్తుంది. ఈ సూత్రం మీద మానవుని గత, ప్రస్తుత కర్మలు అతడి భవిష్య పునర్జన్మను, దాని సంభవతలను, పరిస్థితులను నిర్ణయించాలన్నది స్పష్టం జేస్తుంది; ఎందుకంటే ఇవి గూడా అతని శక్తుల ఫలమవాలి; గతంలో అతడుండడం, చేస్తుండడమంతా అతడిప్పుడుండటాన్ని అతని అనుభవాలను సృష్టించాయి. భవిష్యత్తులో అతడేమవుతాడన్నది ప్రస్తుతం అతడుండడం, చేస్తుండడమంతా సృజించాలి. మనిషి అతడికతడు సృష్టికర్త; అతడి విధికి గూడా అతడే సృష్టికర్త; దీన్నెంతవరకు సాగతీసినా పరిపూర్ణంగా తార్కికం, అనాక్షేపణీయం. కర్మ నియమాన్ని జగత్తు యంత్రాంగంలో ఒక వాస్తవంగా అంగీకరింపవద్దు. ఎందుకంటే - పునర్జన్మనొకసారి అనుమతించితే వ్యావహారికంగా, సంశయాతీతం, ఎంతో స్పష్టం.

CWSA.21-22:838

ఆత్మ స్వేచ్ఛ, కర్మనియమం

కర్మనియమం లేక వరుసను కేవలం ఒక బాహ్య యంత్రాగంగా మాత్రమే చూడాలని, జగత్తు దాని శీలంలో దానికదే పూర్తిగా యాంత్రికమయితే తప్ప జగత్తు జీవిత - క్రియలకది ఏకైక, పరిపూర్ణ నిశ్చితమనే ఓ ఉన్నత స్థాయికి

పైకెత్త గల్గేది గాదని మనం మొదటచూడాలి. మొత్తం ఓ నియమం, ప్రక్రియగా ఎంతో మంది అభిప్రాయపడ్డారు. జగత్తులో లేక దాని వెనుక సచేతన దివ్యపురుష లేక దైవేచ్ఛ లేదు. అలా అయితే ఇక్కడున్నది మన మానవ హేతువును, సరైన న్యాయం పట్ల మనకున్న మానసిక ప్రమాణాలను, సంతృప్తి పరచగల్గిన ఒక నియమం, ప్రక్రియ, దీనికి ఓ పరిపూర్ణ సౌష్టవత, పనిజేయడంలో ఓ గణిత ఖచ్చితత్వాలు సౌందర్యం, సత్యాలున్నవి. కాని నియమం, ప్రక్రియతో అంతా గాదు, అక్కడ దివ్యపురుష, దివ్యచేతన కూడా ఉన్నది; అక్కడ ఓ యంత్రాంగమే కాక విషయాలలోని అధ్యాత్మ, ప్రకృతి, జగత్తు నియమమే గాక జగత్తు అధ్యాత్మ మనసు, ప్రాణదేహాల స్వభావమే గాక ప్రాకృతిక జీవిలో ఒక అంతరాత్మఉన్నది. అదలా ఉండకుంటే ఆత్మకు పునర్జన్మ, కర్మనియమం కోసం ఒక క్షేత్రం ఉండగల్గేవి కావు. కాని మన మౌలిక సత్యం ఆధ్యాత్మికమే గాని యాంత్రికంగానిదైతే దాని స్వీయ పరిణామాన్ని మౌలికంగా నిశ్చయించేది మన అంతరాత్మే అయి ఉండాలి. కర్మ నియమం ఆ ఉద్దేశంకోసం ఉపయోగించే ప్రక్రియలలో ఒకటి మాత్రమే కాగలదు; మన అధ్యాత్మ, మన ఆత్మ దాని కర్మకంటే ఘనమయినదవాలి. అక్కడొక నియమమున్నది. కాని ఆధ్యాత్మిక స్వేచ్ఛ గూడా ఉన్నది. మన అస్తిత్వం ఒక పార్శ్వం. నియమం, ప్రక్రియలు అవి మన బాహ్య మనసు, ప్రాణదేహాలను పాలించుతాయి, ఎందుకంటే ఇవెక్కువగా ప్రకృతి యంత్రాంగానికి లోబడి ఉంటాయి. అయినా ఇక్కడగూడా మన దేహం, పదార్థాల మీద మాత్రమే వాటి యాంత్రికశక్తి పూర్తిగా ఉంటుంది. ఎందుకంటే నియమం ఎక్కువ క్లిష్టం తక్కువ నిర్దిష్టం అవుతుంది. ప్రాణిక దృగ్విషయం లోనికొస్తే ప్రక్రియ ఎక్కువ మృదువుగా, తక్కువ యాంత్రికమవుతుంది. మనసు, దాని సూక్ష్మతతో జోక్యం చేసుకుంటే అలా ఇదింకా ఎక్కువగా ఉంటుంది. అంతరంగ స్వేచ్ఛ అప్పటికే జోక్యం చేసుకోనారంభిస్తుంది, మనమెంత లోనికి వెళ్తే అంత ఎంపిక జేసుకునే ఆత్మ శక్తి నెక్కువగా సంవేదిస్తాము. ఎందుకంటే ప్రకృతి నియమం, ప్రక్రియల క్షేత్రం, కాని అంతరాత్మ పురుషుడు, అనుమతి నిచ్చేవాడు. కాని సాధారణంగా సాక్షీమాత్రుడుగా ఉండిపోవాలన్నా గూడా అప్రయత్నంగా అనుమతి నొదలదాలుస్తాడు. అయినప్పటికీ అతడు సంకల్పించితే ప్రకృతికి గురువు, ఈశ్వరుడు కాగలడు.

CWSA.21-22:839-40

రహస్య దైవేచ్ఛ యాంత్రికంగాదు, ఆధ్యాత్మికం

అంతరంగంలో ఉన్న అధ్యాత్మ, కర్మ హస్తాలలో ఆడే బొమ్మ అనీ, ఈ జీవితంలో దాని గత క్రియలకు అది బానిసని భావన చేయజాలం. అసలు సత్యం తక్కువ కఠినం, ఎక్కువ నమ్యమైనది. ప్రస్తుత జీవితంలో గత కర్మ ఫలితాలకు చెందిన కొంత మొత్తం రూపుదిద్దుకున్నట్లయితే ఏది దాని భువి-అనుభవాన్ని పొందే రూపం మీద అధ్యక్షత వహిస్తుందో ఆ చైత్యపురుష అనుమతి ఉండాలి. కేవలం తప్పని సరయిన బాహ్యప్రక్రియలకే గాక రహస్యసంకల్పం, మార్గదర్శకతలకు అనుమతి ఉండాలి. ఆ రహస్య సంకల్పం యాంత్రికమయింది కాదు, ఆధ్యాత్మికము. బుద్ధినుంచి మార్గదర్శకత్వం వస్తుంది. అది యాంత్రిక ప్రక్రియలనుపయోగించుకోవచ్చు. అయినప్పటికీ వాటికి లోబడదు. అది గత జన్మలనుండి అనియంత్రితంగా వచ్చి జోక్యం చేసుకొనేది గాని, లేక ఫలితాల స్వతంత్ర ఎంపికగాని, వాటి కొనసాగింపుగా గాని, లేక ఒక నూతన పురోభివృద్ధిగాని, భవిష్యత్తుకు సంబంధించిన సృష్టికి ఆలంబనాలేవైనా సరే వాటిని రూపొందించుకొనడానికి అవసరమైన ఆత్మ ప్రకటనను, అనుభవాన్ని దేహంలో తాను జన్మ తీసుకొనడం ద్వారా అంతరాత్మ కాంక్షిస్తుంది. కాని ఇక్కడున్న ప్రధాన సూత్రం ధర్మానికి సంబంధించిన ఒక యంత్రాగాన్ని తయారుచేయడం కాదు, కాని జగత్తులో అనుభవం ద్వారా కాలక్రమంలో అది అజ్ఞానం నుండి ఎదగగలిగేటట్లు అభివృద్ధి చెందడం. అందుచేత రెండు మౌలికాంశాలుండాలి. పరికరంగా కర్మ, మన: ప్రాణ దేహం ద్వారా ఉపయోగించు వానిగా లోలోపలే పనిచేసే రహస్య ఛిత్‌శక్తి, ఇచ్ఛ కూడా ఉండాలి. పూర్తిగా యాంత్రికంగా, లేక మనతోనే కూర్చబడిన, మనం తయారుచేసిన ఒక గొలుసు, విధి అనేది. అది అస్తిత్వానికి సంబంధించిన ఒక అంశం మాత్రమే. పురుష దాని చేతన, దాని సంకల్పం, ఇంకొక ప్రాముఖ్యత గల అంశం.

CWSA.21-22:840 — *శ్రీ అరవిందులు*

పునరుత్థానము

మనకు పునరుత్థానమంటే పాత చేతన పడిపోవడమని అర్థం; కాని ఇది పునర్జన్మగాక పూర్తిగా గతాన్నుండి విడిపోయిఏ ఆకస్మిక మార్పు. పాత మీరు, మీ అల్పబాహ్య స్వభావరీత్యా మీ మరణానికి, నూతనంగా ఆరంభమవడం మధ్య కొంత కొనసాగడం అనేది ఉన్నదక్కడ. పునరుత్థాన అనుభవంలో పాతజీవితాన్ని వదిలిపెడుతున్న చలనానికి దానినుండి నూతన చేతన, నూతన

బలం ఉత్పన్నమవడానికి సన్నిహిత సంబంధమున్నది. అలా త్రోసివేయబడిన దానిలో ఉత్తమమైనది దానిని దాటి నూతనంగా వచ్చిన సృష్టితో ఏకం కాగలదు. క్రిందకు దేనిలోనికి వెళ్ళి తనను పోగొట్టుకున్నదో ఆ అచేతనముండి దివ్యచేతన మేల్కొనడం అనేది పునరుత్థానపు యథార్థ విశిష్టత. మరణ ప్రపంచం, రాత్రి, అస్పష్టతలలోనికది అవరోహించినప్పటికీ మరొకసారి తనను తాను తెలుసుకుంటుందన్నది నిజమైన పునరుత్థాన విశిష్టత. ఆ అస్పష్ట ప్రపంచం మన భౌతిక రాత్రికంటే ఇంకా చీకటిగా ఉంటుంది. అస్పష్టత అసలే లేనటువంటి దైవచేతన, అతిమానస వెలుగునుండి బయటకు వచ్చిన నీకు భౌతిక సూర్యుడు నల్లగా కన్పించినట్లు అందులోనికి దూరి పైకి వస్తే నీవు అమితంగా చొచ్చుకుపోలేనట్లు రాత్రి స్పష్టమైనదిగా కన్పిస్తుంది. కాని ఆ అమిత చీకటిలోతులలో గూడా సర్వోన్నత వెలుగు దాగున్నది, ఆ వెలుగు, ఆ చేతన నీలో మేల్కొననీ, అక్కడ ఓ ఘనమయిన పునరుత్థానం జరగనీ.

CWM.3:147

దైహిక రూపాంతరీకరణ, కర్మనుండి స్వేచ్ఛ

భౌతిక దేహరూపాంతరీకరణ ఉత్తమ ఆధ్యాత్మిక పునర్జన్మవుతుంది. సాధారణ గతమంతా పూర్తిగా వదిలేస్తూ ఉంటుంది. ఎందుకంటే ముందున్న మనవయిన సంబంధాలను, పరిస్థితులను, నిరంతరం త్రోసివేయడం, ప్రతి పరిశుద్ధ క్షణాన జీవితాన్ని క్రొత్తగా ప్రారంభిస్తున్నట్లుగా జీవించడం కొనసాగించాలి. అంటే దేనిని కర్మంటున్నామో దాని నుండి, గత ప్రవాహాన్నుండి మనం విడుదలయి ఉండడం; మరొకరకంగా కారణ ఫలితమయిన ప్రకృతి సాధారణ కార్యకలాపమనే బంధాన్నుండి ఓ విడుదల. గతాన్నుండి ఈ త్రెంచివేసుకోవడమన్నదెప్పుడు చేతనలో విజయవంతంగా సాధింపబడుతుందో అప్పుడు ఏవి పునరావృతమవుతూ మన జీవిత రక్తాన్ని పీల్చుకుంటూ ఉండే జలగల వలె ఇంకా సవివరంగా మనకు పట్టివ్రేలాడుతుంటాయో ఆ అపార్థాలు, పొరపాట్లు, తప్పులు, అవివేకాలు అమిత ఆనందకరమయిన స్వేచ్ఛలో మననొదిలిపెడుతూ రాలిపోతాయి. స్వేచ్ఛ కేవలం ఆలోచనా విషయం గాదు. ఇదెంతో దృఢము, ఆచరణాత్మకము. మననేదీ బంధింపదు. ప్రభావితం జేయదు. అక్కడెటువంటి బాధ్యత ముట్టడి ఉండదు. మనం దానిని నిష్ఫలం జేయాలని, లేకుండా జేయాలని లేక మన గతాన్ని మించి అభివృద్ధి చెందాలని అనుకుంటే మనమది కేవలం పశ్చాత్తాపంతో లేక అటువంటి విషయాలతో చేయలేము; ఏది భవబంధాలన్నింటిని వదులుజేసి, ఛేదించుకున్న మనం

మార్పు చెందని గతం ఎప్పుడూ ఉన్నదని, మన ప్రదీప్తమయిన చేతనలోనికి అది ప్రవేశిస్తుందని మరచిపోవాలి. పునర్జన్మించడమంటే మనం దైవంతో ఎక్కడ ఏకమయి ఉంటామో ఆ అంతరాత్మిక చేతనలోనికి మొట్టమొదట ప్రవేశించడం, కర్మ ప్రతిక్రియల నుండి శాశ్వతంగా విముక్తమవడం, అంతరాత్మను తెలుసుకుంటూ ఉండకుండా అలా చేయడం సాధ్యపడదు; కాబట్టి ఎప్పుడూ దైవానికేది సమర్పించుకుంటుందో ఒక్కసారి ఆ మనము, మనలోని నిజమయిన ఆత్మగురించి భద్రమైన ఎరుకతో ఉంటామో బంధమంతా అపుడు లేకుండాపోయి, నిరంతరంగా జీవితం తాజాగా ఆరంభమవుతుంది; మననప్పుడు గతం ఎంతో కాలం పట్టుకునుండదు. ఆధ్యాత్మిక పునర్జన్మ ఔన్నత్యం గురించి మీకో భావాన్నివ్వడానికి ప్రతిక్షణాన యధార్థంగా కన్పించకుండా పోతుండే, ప్రతి క్షణాన నూతనంగా సృజింపబడుతూండే ఓ నిరంతర అనుభవం ప్రాప్తించే సమయం వస్తుంది.

CWM.3:176-77 — *- శ్రీమాత*



Vol. 51, No. 12
December 2021

Date of Publication
1st December 2021

Registered: PY/41/2021-23

AKHILA - Akhila Bharata Patrika (Telugu)

Registered with the Registrar of Newspapers for India: No. 23593/72 (monthly)

Matter shall reveal the Spirit's face. — Sri Aurobindo



Owner: Sri Aurobindo Society
Printer: Swadhin Chatterjee for Sri Aurobindo Ashram press
Publisher: Pradeep Narang for Sri Aurobindo Society
Published from: Society House, 11 Saint Martin Street, Puducherry - 605001
Printed from: Sri Aurobindo Ashram Press,
No. 38, Goubert Avenue, Puducherry - 605 001, India
Editor: K. V. Rao

Single copy Rs. 30 **Annual Subscription Rs. 200 (in India)**

A Monthly Published by

SRI AUROBINDO SOCIETY-605001